

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం

: fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

29-5-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 117 పేజీలు: 16 వెల: 6.50


హార్వర్డ్ వర్సిటీకి ట్రంప్ మరో షాక్ 5లో

ప్రభుత్వ ఏర్పాటుకు 44 మంది ఎమ్మెల్యేలు సిద్ధం

# 'తెలుగుదేశం'లో కార్యకర్తలే సుప్రీం

- పురుషులతో సమానంగా మహిళలు ఎదగాలి..
- వచ్చేనెల తల్లికి వందనం మొదలు
- ఎస్సీ వర్గీకరణ చేసిన ఘనత మాదే
- మొత్తం తెలుగుజాతి ఆరాధించే ఏకైక నేత ఎన్టీఆర్
- రాజకీయాలలో కొత్త ఒరవడి సృష్టించిన నేత ఆయన
- రెండో రోజు మహానాడులో సిఎం చంద్రబాబు



బుధవారం ఎన్టీఆర్ జయంతి సందర్భంగా కడప మహానాడులో దివంగత నేత విగ్రహం వద్ద నివాళులర్పించిన సిఎం చంద్రబాబు, పార్టీ నేతలు

**కడప మే 28, ప్రభాతవార్త బ్యూరో:** తెలుగుదేశం పార్టీలో కార్యకర్తలే సుప్రీమ్ అని, పార్టీకోసం వారి త్యాగాలు మరువలేనివని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. 43 సంవత్సరాలుగా పార్టీ జెండా రెపరెపలాడుతుందంటే అందుకు కారణం కార్యకర్తలేనని కొనియాడారు. వారి సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్నామని తెలిపారు. రెండవ రోజు మహానాడులో భాగంగా చంద్రబాబు ప్రసంగిస్తూ కొంత మంది కోవర్టులుగా ఉంటే ఇష్టారీతిలో హత్యా రాజకీయాలు చేస్తున్నారని అలాంటి వారిపట్ల జాగ్రత్తగా ఉండాలని చంద్రబాబు హెచ్చరించారు. వలస పక్షులు వస్తాయి పోతుంటాయని నిజమైన కార్యకర్తలు శాశ్వితంగా ఉంటారని అభిప్రాయపడ్డారు. మళ్లీ జన్మంటు ఉంటే తెలుగుజాతి కోసం ఈ గడ్డపైనే



తండ్రి చంద్రబాబుకు అభివాదం చేస్తున్న మంత్రి లోకేష్

పుడతానని పేర్కొన్నారు.

45 రోజుల్లో కోటికి పైగా సభ్యత్వం నమోదు చేసిన ఏకైక పార్టీ తమదేనన్నారు. పార్టీలో యువతకు పెద్దపీట వేస్తున్నామని గత ఎన్నికల్లో 60 మంది యువకులు మొదటిసారి ఎమ్మెల్యేలుగా గెలిచారని వారిలో కొంత మంది మంత్రుల య్యారని తెలిపారు. ఆర్థికంగా రాజకీయంగా మహిళలు పురుషులకు సమానంగా ఎదగాలని సిఎం ఆకాక్షించారు. మాజీ మంత్రి వైఎస్ వివేకా నందరరెడ్డి హత్య కేసు విషయంలో మా లాంటి నాయకులనే మోసం చేసే ప్రయత్నం చేశారని గొడ్డలిపోటుతో చనిపోతే గుండెపోటుతో చనిపోయినట్లు ప్రచారం చేసి అందరి లాగా నన్ను నమ్మించాలని వైఎస్సార్సీ నేతలు ప్రయత్నించారని ఆరోపించారు. నేరస్తులు కనికట్టు మాయచేస్తారని కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అన్నదాతకు అండగా ఉంటూ వారి సంక్షేమానికి కృషి చేస్తున్నామని అరకు కాఫీని ప్రపంచానికి పరిచయం చేసినట్లు వెల్లడించారు. ఉత్తరాంధ్ర ప్రాజెక్టును, పోలవరం పూర్తి చేసి రాష్ట్రాన్ని సశ్యాశ్యామలం చేస్తామని పేర్కొన్నారు. నిత్యం నేతలు ప్రజల్లో ఉండి వారితో సత్సంబంధాలు కొనసాగించి ఎన్నికలు ఎప్పుడు వచ్చిన గెలిచే విధంగా ఉండాలని కార్యకర్తలకు దిశ నిర్ధేశం చేశారు. ప్రజా అభిప్రాయాలకు అనుగుణంగా పాలన అందిస్తున్నామని చెప్పారు.

ఎస్సీ వర్గీకరణ చేసిన ఘనత తమదేనని 1996లో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టానని 2024లో పూర్తి చేసి వారి పట్ల మా నిజాయితిని నిరూపించుకున్నామన్నారు. గతంలో దళితులపై వివక్ష ఉండేదని జస్టిస్ కన్నయ్య కమిషన్ వేసి వివక్షతను రూపుమాపి వారికి న్యాయం చేశామని >>2

## టిడిపి జాతీయ అధ్యక్షుడిగా మళ్లీ చంద్రబాబు

**కడప మే 28, ప్రభాతవార్త బ్యూరో:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడిగా సిఎం చంద్రబాబు నాయుడు మరో సారి ఎన్నికయ్యారు. మహానాడు వేధికగా ఆయనను ఎన్నుకున్నట్లు టిడిపి నేతలు ప్రకటించారు. గత 30 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా చంద్రబాబు నాయుడు కొనసాగుతున్నారు. 1995లో మొదటి సారి ఆయన పార్టీ పగ్గాలు చేపట్టారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆయనే అధ్యక్షునిగా కొనసాగుతున్నారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పార్టీ అధ్యక్షుడిని ఎన్నుకోవడం సాంప్రదాయంగా వస్తుంది. మరోసారి తనను జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు పార్టీ నేతలందరికి చంద్రబాబు కృతజ్ఞతలు చెప్పారు.

## ఎన్టీఆర్ నుంచి ఎంతో ప్రేరణ పొందా.. -ప్రధాని మోడీ



**విజయవాడ, మే28, ప్రభాత వార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ప్రధాని మోడీ నివాళి అర్పించారు. ఆయన తెలుగు సినీ రంగంలో విశిష్ట నటుడు. దార్శనికత ఉన్న నాయకుడు అని కొనియాడారు. సినిమాల్లో ఎన్టీఆర్ పోషించిన పాత్రలను ఇప్పటికీ ప్రజలు తలచుకుంటూనే ఉంటున్నారని చెప్పారు. సమాజసేవ, పేదలు, అణగారిన వర్గాల సాధికారతకు కృషి చేశారన్నారు. ఆయన నుంచి ఎంతో ప్రేరణ పొందినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ ఆశయాలను >>2

## వరి సహా 14 పంటలకు 'మద్దతు' పెంపు

రూ. 2.5 లక్షల కోట్లు కేటాయింపు

వడ్డీ రాయితీ పథకం కింద రూ. 15వేల కోట్లు

బద్వేలు-గోపవరం హైవే ఆధునీకరణ

కేంద్ర కేబినెట్ వివరాలు వెల్లడించిన మంత్రి అశ్వనీ వైష్ణవ్



**న్యూఢిల్లీ, మే 28:** ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌కుగాను కేంద్ర ప్రభుత్వం వరి పంటకు కనీస మద్దతుధరను మూడుశాతం పెంచింది. అంటే 69 రూపాయలు పెరిగి క్వింటాలుకు 2369 రూపాయలుగా ప్రకటించింది. అలాగే పప్పుదినుసులు, నూనెగింజలకు 9శాతం చొప్పున పెంచుతున్నట్లు ప్రకటించింది. ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన జరిగిన కేబినెట్‌సమావేశం ఈమేరకు తమ నిర్ణయాలనుప్రకటించింది. నైరుతి రుతుపవనాలు సాధారణ గడువుకంటే ముందే ప్రనవేశించడంతో ఖరీఫ్ సీజన్ పనులు ప్రారంభం అవుతున్నందున ముందుగానే ప్రభుత్వం మద్దతుధరలను ప్రకటించింది. ఈసారి భారత సాలీనా ఆహారోత్పత్తులను 50శాతం పెంచాలని నిర్ణఇంచారు.

కేబినెట్ సమావేశం వివరాలను సమాచారశాఖ కేంద్ర మంత్రి అశ్వినివైష్ణవ్ మాట్లాడుతూ రైతులు సంక్షేమం కోసం రెండు కీలకనిర్ణయాలు తీసుకున్నట్లుచెప్పారు. ఖరీఫ్ పంటలకుమద్దతుధరలతోపాటు వడ్డీరాయితీ పథకాన్నికూడా పొడిగించినట్లు చెప్పారు. గడచిన 10-11 ఏళ్లలో 14 ఖరీఫ్ పంటలకు మద్దతుధరలు గణనీయంగా పెంచామన్నారు. వ్యవసాయ వ్యయాలు, ధరల పరిశీలన కమిటీ (సిఎసిపి) సిఫారసుల ప్రకారం మద్దతుధరలు పెంచుతున్నట్లు తెలిపారు. ఇతర తృణధాన్యాల్లో రాగి ధరలు రూ.596 పెరిగి క్వింటాలుకు రూ.4886లుగాను, జొన్నలు క్వింటాలుకు రూ.328 పెరిగి రూ.3699(హైబ్రిడ్) రకానికిపెంచారు. మల్దాని జొన్నల >>2

# ఎన్టీఆర్ చరిత్ర అజరామరం

అటు సినిమా, ఇటు సమాజ సేవలో బలమైన ముద్ర వేసిన నందమూరి

మహానాడు పదం వింటే గుర్తొచ్చేది తెలుగుదేశమే: డి. సిఎం పవన్



**విజయవాడ, మే28,ప్రభాతవార్తప్రతినిధి:** దివంగత నేత ఎన్టీఆర్ చరిత్ర అజరామరం అని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ అన్నారు. త్రికరణ శుద్ధితో కార్యాచరణ చేసినవారు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని 'ఎక్స్' వేదికగా కొనియాడారు. మనసు,మాట,కర్మ,అనే మూడు అంశాలను సమన్వయంచేసుకొని పనిచేయడాన్ని ఎన్టీఆర్‌లో గమనించానన్నారు. అందుకే సినిమాల్లో వేషం వేసినా.. రాజకీయాల్లో ప్రజాసేవ చేసినా...ఆయన సత్ఫలితాలు సాధించారన్నారు.నటుడిగా, రాజకీయ నేతగా, పరిపాలనా దక్షునిగా చరిత్ర పుటలు నుంచి చెరిపివేయలేని చరిత ఎన్టీఆర్‌ది అని అన్నారు. మహామనిషి, కళా రుషి ఎన్టీఆర్ జయంతి సందర్భంగా పుష్పాంజలి అర్పిస్తున్నానని పవన్ కల్యాణ్ అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్భంగా ఆయనకు నా హృదయపూర్వక నీరాజనం. ఎన్టీఆర్ తెలుగు సంస్కృతి, సినిమా, సమాజ సేవల్లో తనదైన ముద్రవేశారు. మాయా బజార్, మిస్సమ్మ వంటి అనేక చిత్రాలలో అజరామర నటనతో చిరస్థాయిగా నిలిచిపోయారు.

"సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు" అనే అక్షర సత్య ఆలోచన, రాజకీయాల పట్ల ఎన్టీఆర్ గారి దృక్కోణాన్ని తెలియచేస్తుంది. రెండు రూపాయలకు కిలో బియ్యం, మహిళలకు ఆస్తి హక్కులో వాటా, విద్యావకాశాల విస్తరణలో భాగంగా ఎంసెట్ ప్రవేశ పరీక్షను ప్రారంభించడం, ఈ రోజు మహానాడు జరిగే కడప ప్రాంతానికి నీళ్లు అందించే తెలుగుగంగ ప్రాజెక్ట్ వంటి అనేక చారిత్రక నిర్ణయాలతో ఎన్టీఆర్ ప్రజల గుండెల్లో నిలిచిపోయారు. ఆయన స్థాపించిన ఎన్టీఆర్ ట్రస్ట్, బసవతారకం కాన్సర్ ఆసుపత్రి ప్రజా సేవలో ఆయన విజన్‌ను ఈ రోజుకీ కొనసాగిస్తోంది. ఈ జయంతి సందర్భంగా ఎన్టీఆర్ గారి ఆదర్శాలను స్మరించుకుంటూ తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని, సంస్కృతిని, సమైక్యతను కాపాడుకుంటూ, ఆయన స్ఫూర్తితో ముందుకు సాగాలి అని ఆకాంక్షిస్తున్నాను.

**మహానాడు అన్న పదం విన్నా, చదివినా..**

మహానాడు అన్న పదం విన్నా, చదివినా వెంటనే గుర్తుకు వచ్చేది తెలుగుదేశం పార్టీయేనని.. అంతలా తెలుగువారి గుండెల్లో స్థిరపడిపోయింది అని జనసేన అధినేత, ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ అన్నారు. మహానాడు సందర్భంగా ఆయన సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. కడపలో అంగరంగ వైభవంగా మహానాడు చారిత్రక రాజకీయ పండుగ ప్రారంభమైన శుభవేళ నా పక్షాన, జనసేన పక్షాన టిడిపి జాతీయ అధ్యక్షుడు, సిఎం చంద్రబాబుకు, మంత్రి లోకేష్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు. చంద్రబాబు నాయకత్వంలో ఎపి, తెలంగాణ రాష్ట్రాల్లో పార్టీ అధ్యక్షులుగా సేవలు >>2



## పోలీసు కస్టడీలో నందిగం సురేష్

**విజయవాడ,మే 28,ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీ నేత, మాజీ ఎంపి నందిగం సురేష్‌ను మూడు రోజుల పోలీసు కస్టడీకి తీసుకున్నారు. గుంటూరు జిల్లా జైలునుండి తుళ్ళూరు పోలీస స్టేషన్‌కు ఆయనను తరలించారు. మూడు రోజుల పాటు సురేష్‌ను తుళ్ళూరు పోలీసులు ప్రశ్నించనున్నారు. టిడిపి కార్యకర్త ఇసుకపల్లి రాజుకు సంబంధించిన కేసులో నిందితుడిగా ఉన్నమాజీ ఎంపీ నందిగం సురేష్‌ను పోలీసులు బుధవారం కస్టడీలోకి తీసుకున్నారు. మంగళగిరి కోర్టు జారీ చేసిన ఆదేశాల ప్రకారం తుళ్లూరు పోలీసులు ఆయనను మూడు రోజుల పాటు తమ కస్టడీలో ఉంచుకుని విచారించనున్నారు.

గుంటూరు జిల్లా సబ్ జైలులో రిమాండులో ఉన్న నందిగం సురేష్‌ను విచారణ నిమిత్తం తుళ్లూరు పోలీసులు తమ అదుపులోకి తీసుకున్నారు. ఆయన్ను తుళ్లూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. రాబోయే మూడు రోజులపాటు లోతుగా ప్రశ్నించి, ఆయన వాంగ్మూలాన్ని నమోదు చేయనున్నారు. నందిగం సురేష్‌ను మే 18వ >>2



## వర్షపాతం ఎక్కువే

దేశవ్యాప్తంగా రుతుపవనాల ప్రభావం ముమ్మరం

పలు ప్రాంతాలకు భారీ వర్షసూచన

**విజయవాడ,మే28,ప్రభాతవార్తప్రతినిధి:** నైరుతి రుతుపవనాల ప్రభావంతో ఈ సారి దేశంలో పుష్కలంగా వర్షాలు కురుస్తాయని భారత వాతావరణం విభాగం (ఐఎండి) అంచనా వేస్తోంది. జూన్ నెలలో సాధారణం కంటే ఎక్కువ వానలు కురిసి,గరిష్ట ఉష్ణోగ్రతలు తగ్గే అవకాశం ఉందని వెల్లడించింది. దీర్ఘకాలిక సగటు (166.9 మి.మీ.,)తో పోలిస్తే 108% వర్షాలు కురుస్తాయని తెలిపింది. జూన్ నుండి సెప్టెంబరు మధ్య సగటు (87 మి.మీ) కంటే 106% వర్షపాతం నమోదవుతుందని పేర్కొంది.

మధ్యప్రదేశ్, చత్తీస్‌గడ్, మహారాష్ట్ర, ఒడిశా, చుట్టుపక్కల ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువగా వాయవ్య భారతదేశంలో సాధారణంగా, ఈశాన్య రాష్ట్రాల్లో తక్కువగా వర్షాలు పడతాయని తెలిపింది. మధ్య,దక్షిణ ద్వీపకల్ప ప్రాంతాల్లో కూడ సాధారణ సగటుకు మించిన వానలు పడతాయని ఐఎండి డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మహాపాత్ర తెలిపారు. మరోవైపు పసిఫిక్ ప్రాంతంలో ఎల్‌నినో తటస్థంగా ఉంది. ఈ సారి రుతుపవనాలపై ఎల్‌నినో ప్రభావం చూపబోదని ఐఎండి >>2

## వచ్చే ఫిబ్రవరిలో ఫ్లీట్ రివ్యూ

వివిధ దేశాల నౌకాదళాలతో సంబంధాల మెరుగుకు చర్యలు

పర్యాటక పరంగా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు

**విజయవాడ, మే28,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖపట్నంలో వచ్చే ఏడాది ఫిబ్రవరి మూడవ వారంలో భారత నౌకాదళం ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ జరగనుంది.ఫ్లీట్ రివ్యూ అనేది వివిధ దేశాల నౌకాదళాలతో సంబంధాలను మెరుగు పర్చుకునేందుకు నిర్వహించే అంతర్జాతీయ సముద్ర వ్యాయామ ప్రక్రియగా పేర్కొన వచ్చును.ఈమేరకు బుధవారం విశాఖపట్నం తూర్పు నావికా దళం చీఫ్ ఆఫ్ స్టాప్ వైస్ అడ్మిరల్ సమీర్ సక్సేనా రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో సమావేశమై త్వరలో జరిగే అంతర్జాతీ ఫ్లీట్ రివ్యూ మరియు మిలాన్ నిర్వహణపై సమీక్షించారు. ఈసందర్భంగా సిఎస్ కె విజయానంద్ మాట్లాడుతూ త్వరలో జరిగే ఫ్లీట్ రివ్యూకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తరపున అవసరమైన సహాయ సహకారాలను పూర్తిస్థాయిలో అందించి ఈవెంట్ విజయవంతం చేసేందుకు అన్నివిధాలా తోడ్పాటును అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ ఫ్లీట్ రివ్యూ నిర్వహణతో అంతర్జాతీయంగా భారత దేశానికే కాకుండా ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేకంగా విశాఖపట్నానికి మంచి గుర్తింపు వస్తుందని పేర్కొన్నారు.అదే విధంగా పర్యాటక పరంగా కూడా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వస్తుందన్నారు.

ఈఫ్లీట్ రివ్యూకు భారత రాష్ట్రపతి,ప్రధానమంత్రి సహా వివిధ దేశాల నావికాదళ అధికారులు,ఇతర ప్రముఖులు హాజరు కానున్నందున అందుకు అనుగుణంగా తగిన ఏర్పాట్లు చేయాల్సి ఉందని సిఎస్ చెప్పారు.ఫ్లీట్ రివ్యూ నేపథ్యంలో విశాఖపట్నం నగరాన్ని అన్ని విధాలా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యంగా రహదారులను మెరుగు పర్చడం,సుందరీకరణ, విద్యుత్ దీపాలు ఏర్పాటు వంటి అంశాల్లో చర్యలు తీసుకోవాలని విశాఖ కలక్టర్, విఎంఆర్డిఏ, విశాఖ పోర్టు ట్రస్ట్,నేషనల్ హైవే అధారిటీ ఆఫ్ ఇండియా, తూర్పు నావికాదళం అధికారులకు సూచించారు. ప్రస్తుతం ప్రగతిలో ఉన్న వివిధ సివిల్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. సుందరీకరణ ఇతర మౌలిక సదుపాయాలు మెరుగు పర్చేందకు ఆకాశమేహద్దుగా తగిన చర్యలు తీసుకోవాలని విశాఖపట్నం జిల్లా కలెక్టర్ హరీంద్ర ప్రసాద్ కు సిఎస్ విజయానంద్ సూచించారు.

ఈసమావేశంలో తూర్పు నావికాదళం వైస్ అడ్మిరల్ సమీర్ సక్సేనా మాట్లాడుతూ వచ్చే ఫిబ్రవరి 14 నుండి 24 వరకూ విశాఖపట్నంలో భారత నావికాదళం ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ మరియు మిలాన్ 2026 ఈవెంట్లు జరగనున్నాయని తెలిపారు.ఈఫ్లీట్ రివ్యూకు భారత రాష్ట్రపతి,ప్రధాన మంత్రి సహా ఇతర ప్రముఖులు హాజరు కానున్నారనిచెప్పారు. ఈఫ్లీట్‌రివ్యూకు 145 దేశాలనుఆహ్వానించామని ఆయాదేశాలకుచెందిన నావల్ >>2



## మహానాడు ఒక డ్రామా

హీరోయిజం అంటే కడప జిల్లాలో మహానాడు పెట్టడమా: మాజీ సిఎం జగన్

**విజయవాడ,మే28,ప్రభాతవార్తప్రతినిధి:** మహానాడు కార్యక్రమం ఒక పెద్ద డ్రామా అని, ఆ కార్యక్రమంలో చంద్రబాబు ఫోజులిస్తూ బిల్డప్ ఇస్తున్నారని, ఈ ఏడాదిలో ఏం చేశామన్నది చెప్పలేకనే ఈ హంగామా చేస్తున్నారని మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్సీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. కడపలో మహానాడు నిర్వహణ హీరోయిజమ్ కాదన్న ఆయన, జగన్‌ను తిట్టడం హీరోయిజం కాదని.. అసలు హీరోయిజం అంటే హామీలు అమలు చేయడమని వెల్లడించారు. కానీ ఇచ్చిన ఏ హామీని చంద్రబాబు నెరవేర్చలేదని పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం జరిగిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట మున్సిపాలిటీ, అన్నమయ్య జిల్లా మదనపల్లె మున్సిపాలిటీ, కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు నగర పంచాయతీ, శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ మండలం వైఎస్సార్సీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో సమావేశంలో గుర్తుచేశారు. సమావేశంలో ప్రజలకు మనం చేసినమంచి ఎక్కడకూ పోలేదు. చంద్రబాబు పాలనకు, మన పాలనకు తేడా స్పష్టంగా కనిపిస్తోందని జగన్ అన్నారు. రెండు ప్రభుత్వాల మధ్య తేడాను ఇప్పుడు ప్రజలు గమనిస్తున్నారు. ఇవాళ్టికీ గర్వంగా చెబుతున్నాను. వైయస్సార్‌సీపీకి చెందిన ఏ కార్యకర్త అయినా, ఏ నాయకుడు అయినా రాష్ట్రంలో ఏ ఇంటికి నా వెళ్లి గర్వంగా తలెత్తుకుని చిక్కటి చిరునవ్వుతో ఫలానా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వాళ్లం అని చెప్పే ధైర్యం ఉంది,ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేశామని మహానాడు వేదిక నుంచి చెప్పే ధైర్యం మీకుందా?. అలాగే రాష్ట్రంలో ఏ ఇంటికైనా వెళ్లి తాము ఈ పని చేశామని టిడిపికి చెందిన ఏ కార్యకర్త అయినా ధైర్యంగా చెప్పుకోగలరా?. టిడిపి కార్యకర్తలు ఏ ఇంటికి వెళ్లినా ఆ ప్రతిఇంట్లో వాళ్లు ఇచ్చిన మేనిఫెస్టోలు, బాండ్లు, కరపత్రాలు ఇప్పటికీ ఉన్నాయి. ప్రతి ఇంటికి వెళ్లి వీళ్లు చెప్పిన మాటలు ప్రజలకు ఇవాళ్టికీ గుర్తు ఉన్నాయి. అందుకే వాళ్లు ఏ ఇంటికైనా వెళ్లి ఆశీర్వదించమని కోరితే.. ప్రతి ఇంటిలోనూ చిన్నపిల్లల నుంచి ప్రశ్నించడం మొదలవుతుంది. నా రూ.15 వేలు ఏమయ్యాయని అడుగుతారు. అదే ఇంట్లో నుంచి వాళ్ల అమ్మ, చిన్నమ్మ వచ్చి నాకు ఇస్తామన్న రూ.18 >>2



విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ బుధవారం వాషింగ్టన్‌లో అమెరికా మంత్రి జాఫ్రీ కెస్లర్‌తో భేటీ అయిన దృశ్యం

## ఫ్లీట్ రివ్యూ

>>చీఫ్‌లు ఇతర ప్రతినిధులు పెద్దఎత్తున పాల్గొంటారని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం తరపున పూర్తిసహాయ సహకారాలు అందించాలని సిఎస్‌కు విజ్ఞప్తి చేశారు.
ఈసమావేశంలో రాష్ట్ర సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా,మున్సిపల్ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్ కుమార్, ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ కమోడోర్ అబి మాథ్యూ,ఎపి నావల్ ఆఫీసర్ ఇన్చార్జి కమోడోర్ రజనీష్ శర్మ, సివిల్ మిలటరీ లైజన్ అధికారి వైకె కృష్ణారావు పాల్గొన్నారు. అలాగే విశాఖపట్నం జిల్లా కలెక్టర్ హరీంద్ర ప్రసాద్, విఎంఆర్డిఏ,పోర్టు ట్రస్టు తదితర అధికారులు వర్చువల్ గా పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ లావాదేవీలపై సైబర్ నేరగాళ్ల నజర్

## ఏమాత్రం ఏమరపాటుగా వున్నా డబ్బులు హాంఫట్

## జాగ్రత్తలు పాటించాలంటున్న సైబర్ నిపుణులు


**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** ఫేస్ బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్‌లలో తక్కువ పెట్టుబడులతో ఎక్కువ లాభాలు వస్తాయని ప్రకటనలు ఇస్తూ అమాయ కులను టోకరా వేస్తున్న సైబర్ నేరగాళ్ల నేరాలు ఇటీవల పెరిగాయి. ఆన్‌లైన్‌లో లావాదేవీలు ఎక్కువగా నిర్వహించే వ్యక్తులను సైబర్ నేరగాళ్లు టార్గెట్ చేసుకుని ఈ తరహా మోసాలకు పాల్పడుతున్నట్లు సైబర్ క్రైం పోలీసుల పరిశీనలో తేలింది. ఈ తరహా మోసాలపై అందరు జాగ్రత్తగా వుండాలని సైబర్ నిపుణులు కో రుతున్నారు.

సైబర్ నేరగాళ్ల దోపిడీలు కొత్త పంథాకు మారాయి. ఇప్పటి వరకు అనేకరకాలుగా అమాయకులను టార్గెట్ చేసిన సైబర్ నేరగాళ్లు ఇప్పుడు ఆన్‌లైన్‌లో లావా దేవీలు సాగించే వారిని టార్గెట్ చేసుకోసాగారు. ప్రపంచ వ్యాప్తంగా డిజిటల్ వాడకం పెరిగిపోవడంతో 90 శాతం మంది నగదు లావాదేవీలకు బదులు ఆన్‌లైన్ చెల్లింపుల వైపు మళ్లడంతో సరిగ్గా ఇదే అదనుగా సైబర్ నేరగాళ్లు ఈ తరహా లావాదేవీలు సాగించే వారి వివరాలు తెలుసుకుని వారి సెల్‌ఫోన్లకు అనేక రకాలుగా మెసేజ్‌లు పంపుతున్నారు. ముఖ్యంగా ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రాం, వాట్సాప్‌ల కు వస్తున్న మెసేజ్‌లు ఆన్‌లైన్‌లో లావాదేవీలు సాగించే వారిని ఆకట్టుకుంటున్నాయి. ఆన్‌లైన్‌లో లావాదేవీలు సాగిస్తున్న మీరు మా కంపెనీ వస్తువులు తక్కువ ధరకు కొనండి, వీటిని మార్కెట్లో ఎక్కువ ధరకు అమ్మించే పూచీ మాది అంటూ సైబర్ నేరగాళ్ల తరపున ప్రకటనలు వస్తున్నాయి. వీటిని ఎవరైనా నమ్మి క్లిక్ చేస్తే మొదట వెయ్యి రూపాయల వరకు వస్తువులకు ఆర్డర్ చేయమని సైబర్ నేరగాళ్లు అడుగుతారు. ఇందుకు అమాయకులు సరే అని వెయ్యి రూపాయలు పంపగా 1300 రూపాయల విలువ చేసే వస్తువులు ఇంటికి వస్తాయి. ఇలా రెండు మూ డు దఫాలు రెండేసి, మూడేసి వందల లాభాలు చూపుతారు. ఆ తరువాత లక్ష రూపాయల వస్తువులకు ఆర్డర్ చేయమంటారు. నేరగాళ్లు చెప్పినట్లు చేయగానే అవతలి వ్యక్తుల ఫోన్‌లు స్విచాఫ్ అవుతాయి. ఈ తరహా మోసాలు దేశ వ్యాప్తంగా గడచిన కొన్ని నెలల కాలంలో వేల సంఖ్యలో జరిగినట్లు సైబర్ క్రైం పోర్ట ల్‌లో వున్న గణాంకాలు చెబుతున్నాయి. తెలంగాణ వర కు వస్తే పది వరకు జరిగాయని తేలింది. ఈ తరహా మోసాలు పల్లెల నుంచి పట్టణాల వరకు అంత టా సాగుతుండడం గమనార్హం. ఆన్‌లైన్ లావాదేవీలతో పాటు లోన్ యాప్‌ల పేరిట కూడా సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారు. రుణం కోసం లోన్ యాప్ డౌన్‌లోడ్ చేసుకుంటే పలురకాల ఫీజుల పేరిట లక్ష రూపాయల వరకు వసూలు చేసి ఆ తరువాత సెల్ ఫోన్లు స్విచాఫ్ చేస్తున్నారు.

**సైబర్ నిపుణుల సూచనలు ఏమిటంటే...**

ఆన్‌లైన్‌లో వ్యాపారం పేరిట వచ్చే ప్రకటనలను ఎవరూ గుడ్డిగా నమ్మవద్దని సైబర్ నిపుణులు కోరుతున్నారు. ముఖ్యంగా ఫేస్ బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ లలో తక్కువ పెట్టుబడులతో ఎక్కువ లాభాలు వస్తాయని ప్రకటనలను అసలు నమ్మవద్దని వారు కోరుతున్నారు. సైబర్ నేరగాళ్లు ఓఎల్ఎక్స్, స్నాప్ డీల్ ద్వా రా ఈ తరహా నేరాలకు పాల్పడుతున్నట్లు నిపుణులు చెబుతున్నారు. తమకు తెలియని వైఫైల ద్వారా ఆన్‌లైన్‌లో ఎలాంటి నగదు బదిలీలు చేయకూడదని వారు చెబుతున్నారు. వ్యక్తిగత రుణాలు, ఉద్యోగాలు కల్పిస్తామని వచ్చే ఫోన్లు, లింకులకు స్పందించ వద్దని వారు కోరుతున్నారు. డెబిట్ కార్డు, ఫోన్ హ్యాక్ అయిందనే అనుమానం వచ్చిన వెంటనే ఆన్‌లైన్ కొనుగోళ్లను ఆపివేయాలని వారంటున్నారు. గుర్తు తెలియని వ్యక్తులకు ఫోన్ పే లేదా గూగుల్ పే ద్వారా నగదు పంపడం లేదా తీసుకోవడం చేయవద్దని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ విషయంలో ఏమాత్రం అనుమానం వచ్చినా, ఎవరైనా మోసపోయినా వెంటనే టోల్ ఫ్రీ 1930 లేదా సమీప పోలీసు స్టేషన్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని నిపుణులు కోరుతున్నారు.

# భూమికి దూరమవుతున్న చంద్రుడు..



**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** భూమికి చంద్రుడు దూరంగా జరుగు తున్నాడని జర్మనీ, అమెరికా శాస్త్ర వేత్తల అధ్యయనంలో తేలింది. దీని కారణంగా భవిష్యత్తులో భూమిపై ఇప్పుడు న్నట్లుగా 24 గంటలు కాకుండా 25 గంటలు పెరిగే వీలుందని ఇరు దేశాల శాస్త్రవేత్తలు చెబు తున్నారు. భూమి తన చుట్టూ తాను తిరిగే వేగం క్రమంగా మందగిస్తోందని జర్మనీలోని మ్యూనిక్ టెక్నికల్ యూనివర్సిటీ, అమెరికాలోకి విస్కాన్సిన్ మాడిసన్ విశ్వవిద్యాలయానికి చెందిన పరిశోధకులు తమ పరిశీలనలో వెల్లడించారు. భూమికి సహజ ఉపగ్రహమైన చంద్రుడు ప్రతీ సంవత్సరం సుమారు 3.8 సెంటీమీటర్ల చొప్పున భూమి నుంచి దూరంగా జరుగుతున్నాడని ఆ పరిశోధనలో వెల్లడయ్యింది. దీనివల్ల భూమి, చంద్రుడి మధ్య వున్న గురుత్వాకర్షణ బలాల్లో మార్పులు చోటుచేసుకుంటున్నాయి. చంద్రుడి ప్రభావంతో సముద్రాల్లో ఏర్పడే ఆటుపోట్ల తీరుకూడా మారుతోందని, వీటికి వాతావరణ పరిస్థితులలు కూడా తోడై భూభ్రమణ వేగం తగ్గుతోందని శాస్త్రవేత్తలు విశ్లేషిస్తున్నారు. భూమిలో దాదాపు 20 అడుగుల లోతులో అమర్చిన ప్రత్యేకమైన రింగ్ లేజర్ టెక్నాలజి సహాయంతో ఈ సూక్ష్మమైన మార్పులను గుర్తించినట్లు వారు తెలిపారు. కాగా భూభ్రమణ వేగంలో మార్పులు రావడం, తద్వారా రోజులోని గంటల వనయవధి మారడం అనేది ఇదే మొదటిసారి కాదని శాస్త్రవేత్తలు గుర్తు చేస్తున్నారు. సుమారు 140 కోట్ల సంవ్స రాల క్రితం చంద్రుడు భూమికి చాలా దగ్గరగా ఉన్నపుడు, భూభ్రమణ వేగంగా జరిగి రోజుకు కేవలం 18 గంటలు మాత్రమే ఉండేవని వారు వివరిస్తున్నారు. కాలక్రమేణా చంద్రుడు దూరమవుతున్న కొద్దీ భూభ్రమణ వేగం తగ్గి రోజు నిడివి పెరుగుతూ వస్తోందని వారంటున్నారు.

## భవిష్యత్తులో రోజుకు 25 గంటలు!

**25 గంటల రోజు ఎప్పుడంటే...?**

రోజుకు ప్రస్తుతం 24 గంటలు వుండగా చంద్రుడు భూమికి దూరమవుతున్న వేళ ఇది 25 గంటలకు పెరగనుందని శాస్త్రవేత్తలు అంటున్నారు. అయితే ఇది తక్షణమే సంభవించేది కాదని పరిశోధకులు అంటున్నారు. ఈ మార్పు రావడానికి సుమారు 20 కోట్ల సంవత్సరాలు పట్టవ చ్చని వారు చెబుతున్నారు. అప్పటికీ మానవ నాగరికత ఎలా వుంటుందనేది చెప్పలేమని, క్యాలెండర్లలో తేదీల లెక్కింపులు మొదలుకొని, గ్లోబల్ పొజిషనింగ్ సిస్టంలోని (జిపిఎస్) అటామిక్ క్లాక్ వరకు, విమానయాన సమయపాలన వంటి అనేక వ్యవస్థలలో కీలక సర్దుబాట్లు చేయాల్సి వుంటుందని శాస్త్రవేత్తలు అంటున్నారు.

# 14 పంటలకు 'మద్దతు' పెంపు

>> రకానికి రూ.3749లుగా నిర్ణయించారు. మొక్కజొన్న రూ.175 పెరిగి క్వింటాలుకు రూ.2400గా నిర్ణయించారు. అలాగే సజ్జలు కూడా రూ.150 పెరిగి 2775వరకూ చేరాయి. ఇక పప్పుదినుసుల పరంగా ధరలు 5.96శాతం పెరిగాయి. నూనెగింజలు 9శాతం పెరిగినట్లు కేంద్రమంత్రి వివరించారు. దేశీయంగానే ఉత్పత్తిని పెంచి దిగుమతులను తగ్గించే లక్ష్యంతోనే మద్దతుధరలతో రైతులను మరింత ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. ఇక వేరుశెనగ ధరలు రూ.480 పెంచి క్వింటాలుకు 726, సోయాబీన్‌ను రూ.436 పెంచి క్వింటాలుకు 5329గాను నిర్ణయించారు. అలాగే పొద్దుతిరుగుడు గింజలు రూ.441 పెంచి రూ.7721గా నిర్ణయించారు. ఇక నువ్వులు రూ.579 పెంచి క్వింటాలుకు 9846గాను ఇతర తృణధాన్యాలు రూ.820పెంచి క్వింటాలుకు 9537గాను నిర్ణయించినట్లుకేంద్ర మంత్రి అశ్వినివైష్ణవ్ తెలిపారు. ఇక వాణిజ్యపంటల పరంగా పత్తి కనీసమద్దతుధరను క్వింటాలుకు 589పెంచి రూ.7710గా నిర్ణయించారు. పొడవు గింజల పత్తి క్వింటాలుకు రూ.8110గానిర్ణయించారు. దేశవ్యాప్త సగటు ఉత్పత్తి వ్యయాన్ని పరిగణనలోనికి తీసుకుని 1.5 రెట్లు కనీస మద్దతుధరలను పెంచుతున్నట్లు చెప్పారు. మొక్కజొన్నలో 59శాతం, కందులులో 59శాతం, మినుములులో 53శాతం ఉత్పత్తి వ్యయాలున్నట్లు తేలింది. మిగిలినపంటలకు ఉత్పత్తివ్యయంకూడా 50శాతం పెరిగిందని తేల్చారు. రాగి, పత్తి, నువ్వులు పంటలకు కనీస మద్దతుధరల్లో గరిష్టంగా పెంచినట్లు కేంద్రం ప్రకటించింది. అలాగే వడ్డీరాయితీకిందరూ.15,642 కోట్లు, కనీసమద్దతుధరలకు రూ.2.7 లక్షలకోట్లుకేటాయించినట్లు కేంద్ర మంత్రి వివరించారు. రూతులకు పెట్టుబడిపై 59శాతం మార్జిన్ ఉండేటట్లు నిర్ణయించామన్నారు. దేశంలో కిసాన్‌క్రెడిట్‌కార్డు దారులకు 2014లో రూ.4.24 లక్షకోట్లు ఇస్తే 2024 డిసెంబరునాటికి ఆ మొత్తం రూ.10.05 లక్షలకోట్లకు పెరిగిందని మంత్రి వివరించారు. సాలీనా వ్యవసాయ పరపతి రూ.7.3 లక్షలకోట్లనుంచి ప్రస్తుతం రూ.25.49 లక్షలకోట్లకుపెరిగిందని కేంద్ర మంత్రి తెలిపారు. ఇందుకోసం కిసాన్ రిన్ పోర్టల్‌ను కూడా ప్రారంభించినట్లు చెప్పారు. రైతులకు గ్రామీణ ప్రాంతాల్లో రుణరపతి చేరువచేయడం, రైతు రాబడులను రెట్టింపుచేసే లక్ష్యంతోనే వడ్డీరాయితీని అమలుచేస్తున్నట్లు చెప్పారు. అలాగే మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లలో ప్రయాణ సౌకర్యాలుమరింత పెంచేందుకు రవాణా వ్యయం మరింత తగ్గించే లక్ష్యంతో రెండు ప్రాజెక్టులు ప్రారంభించింది. రత్లాం నగోడా మూడు, నాలుగో లైన్, వార్ధాబలార్షా నాలుగోలైన్ ప్రాజెక్టులకు కేబినెట్ ఆమోదంతెలిపింది. మొత్తం వ్యయం 3399 కోట్లుగాఉంటుంది. ఈప్రాజెక్టులు 2029-30 కల్లాపూర్తి అవుతాయి. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లలోని నాలుగు జిల్లాలమీదుగా ఈ ప్రాజెక్టువెళుతుంది. రైల్వేలు 176 కిలోమీటర్లమేర విస్తరిస్తోంది. 784 గ్రామాలకు కనెక్టివిటీపెరుగుతుంది. మొత్తం 19.74 లక్షల జనాభాకు రైల్వే మార్గం అందుబాటులోకి వస్తుంది. బొగ్గు, సిమెంట్, క్లింకర్, జిప్సం, ఫ్లైయాష్, కంటైనర్లు, వ్యవసాయ ఉత్పత్తులు, పెట్రోలియం ఉత్పత్తులు రవాణాకు మరింత సులభం అవుతుంది. సాలీనా 18.40 మిలియన్ టన్నులు రవాణాకు వీలవుతుంది. ఈప్రాజెక్టుల ద్వారా 74 లక్షలపనిదినాలు అందుబాటులోకి వస్తాయన్నారు. అదేవిధంగా ఆర్థికవ్యవహారాల కేబినెట్‌కమిటీ రూ.3653.10 కోట్ల వ్యయంతో 108.134 కిలోమీటర్ల నిడివిగల బద్వేల్ గోపవరం గ్రామాల మధ్య ఎన్‌హెచ్ హైవేనుఆధునీకరిస్తోంది. అలాగే గురువింద పూడివరకూ కూడా ఈహైవే విస్తరిస్తున్నారు. డిజైన్ బిల్డ్ ఫైనాన్స్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్‌కింద ఈ హైవే నిర్మాణం జరుగుతుంది. సన్నచిన్నకారు రైతులకు ఎంఐఎస్ఎస్ పథకం కింద మూడు లక్షలవరకూ కిసాన్‌క్రెడిట్‌కార్డులపై పొందగలుగుతారు. దీనిపై వడ్డీ ఏడుశాతం మాత్రమే ఉంటుంది. అందులోనూ 1.5 శాతం వడ్డీరాయితీ ఉంటుంది. అర్హతపొందిన బ్యాంకింగ్‌సంస్థలు ఈ రుణాలు కేటా యిస్తాయి. క్రమం తప్పకుండా చెల్లించే రైతులకు మరో మూడుశాతం సక్రమ చెల్లింపుల ప్రోత్సాహకం కింద పొందుతారని, దీనితో కెసిసి రుణాలకు వడ్డీ కేవలం నాలుగుశాతం మాత్రమే ఉంటుందని తెలిపారు. ఇక పశుసంవర్ధక శాఖ, మత్స్యశాఖల్లో రుణాలు తీసుకునేవారికి వడ్డీ ప్రయోజనాలు రూ.2 లక్షలవరకూ ఉంటాయి. మొత్తం 7.75 కోట్లకుపైగా కెసిసి ఖాతాలున్నాయి.

## నందిగం సురేష్

>> తేదీ సాయంత్రం తుళ్లూరు పోలీసులు అరెస్ట్ చేసి, మంగళగిరి కోర్టులో హాజరు పరిచారు. విచారణ అనంతరం, న్యాయమూర్తి ఆయనకు జూన్ 2వ తేదీ వరకు రిమాండ్ విధించారు. దీంతో పోలీసులు ఆయన్ను గుంటూరు సబ్ జైలుకు తరలించారు. ఇదిలా ఉండగా, గతంలో ఓ మహిళ హత్య కేసులో నందిగం సురేశ్ మూడు నెలల పాటు జైలు జీవితం గడిపారు. ఇటీవలే ఆయన ఆ కేసులో బెయిల్ పై బయటకు వచ్చారు.ఆ వచ్చిన వెంటనే టిడిపి కార్యకర్త ఇసుకపల్లి రాజుపై దాడి చేసిన కేసులో జైలు పాలయ్యారు.

## చరిత్ర అజరామరం

>> అందిస్తున్న పల్లా శ్రీనివాస్, బక్కని నరసింహులుకు శుభాభినందనలు. ఈ మూడు రోజుల వేడుకలో చర్చించనున్న ఆరు అంశాలు ప్రశంసనీయంగా ఉన్నాయి. కార్యకర్తే అధినేత, యువగళం, స్త్రీ శక్తి, సామాజిక న్యాయం, పేదల ప్రగతి, అన్నదాతకు అండ వంటి అంశాలపై చర్చించి తగినవిధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని నిర్ణయించడం అభినందనీయం. ఈ వేడుక విజయవంతంగా జరగాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని పవన్ కల్యాణ్ ఎక్స్‌లో పేర్కొన్నారు.

## ప్రేరణ పొందా..

>> సాధించేందుకు కృషి చేస్తోందని వివరించారు. ఎన్టీఆర్ పేద ప్రజల పక్షాన నిలిచారన్నారు. ఆయన నటుడిగానే కాకుండా ఆపదలో అండగా ఆపద్బాంధవునిగా ప్రజలు గుర్తించి అధికారం అందించారన్నారు.ఒక ముఖ్యమంత్రి ఆయన సేవలు మరువలేమన్నారు.

## వర్షపాతం ఎక్కువే

>> తెలిపింది.

**బంగాళాఖాతంలో అల్పపీడనం..**

వాయవ్య బంగాళాఖాతంలో ఒడిశా తీరానికి సమీపంలో మంగళవారం అల్పపీడనం ఏర్పడింది. దానికనుగుణంగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. అల్పపీడనం పశ్చిమ బెంగాల్ వైపు కదులుతూ గురువారంలోగా తీవ్ర అల్పపీడనంగా బలపడుతుందనిఅంచనా. గురువారం నాటికి వాయుగుండంగా బలపడొచ్చని కొన్ని మోడళ్ళు సూచిస్తున్నాయి. దీని ప్రభావంతో బుధ,గురువారాల్లో రాష్ట్రం లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలకు అవకాశముంటుందని ఐఎండి తెలిపింది. మంగళవారం ఉదయం నుండి రాత్రి 7 గంటల వరకు శ్రీకాకుళం జిల్లా రావివలసలో 80 మి.మీ.,విజయనగరం జిల్లా రాజంలో 87.25 మి.మీ వర్షం కురిసింది.రాష్ట్ర వ్యాప్తంగా జూన్-సెప్టెంబరు మధ్య కాలంలో సాధారణం కంటే ఎక్కువ వర్షాలకు అవకాశముందని ఐఎండీ తెలిపింది. ఉమ్మడి అనంతపురం, చిత్తూరు, ప్రకాశం, గుంటూరు,తూర్పు గోదావరి,పశ్చిమ గోదావరి, విశాఖపట్నం, విజయనగరం జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తోంది.

## వారం - వర్జ్యం

తేది : 29-05-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
జ్యేష్ఠ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, శుక్ల పక్షం
తదియ రా.11.23
ఆరుద్ర రా.10.43
వర్జ్యం ఉ.10.09-11.40
దు.ఉ.9.55-10.47, 2)మ.3.08-4.00
శుభసమయం: ఉ.5.20-6.00
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు. వస్తులాభం

**వృషభం :** కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**మిథునం:** ఋణ వత్తిడులు ఎదురై చికాకులు పెడుతాయి. శ్రమ పెరుగు తుంది. ఇంటా బయటా అనుకూలంగా వుంటుంది.

**కర్కాటకం :** కొత్త విషయాలు తెలుసుకుంటారు. దూర ప్రాంతాల నుండి శుభ ఆహ్వానాలు అందుతాయి.

**సింహం:** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. వృత్తి వ్యాపారాలు సత్తనడకన సాగుతాయి.

**కన్య :** కుటుంబ బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**తుల :** కొత్త మిత్రులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. సభలు, సమావేశాలలో పాల్గొంటారు.

**వృశ్చికం:** భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. బాకీలు వసూలవుతాయి. వస్త్రలాభం.

**ధనుస్సు:** నూతన పరిచయాలు పెరుగు తాయి. సోదరుల నుండి శుభ వర్తమానాలు అందుకుంటారు.

**మకరం:** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**కుంభం:** పెట్టుబడులలో తొందరపాటు వద్దు. శత్రువులు సమస్యలను సృష్టించి చికాకులు పెడతారు.

**మీనం:** ఉద్యోగాలలో స్థాన మార్పులు వుంటాయి. వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



టిడిపి జాతీయ అధ్యక్షుడుగా ఎన్నికైన సిఎం చంద్రబాబుకు ధ్రువీకరణ పత్రం అంజేస్తున్న వర్ల రామయ్య

# కార్యకర్తలే సుప్రీం

>> చెప్పారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు పెమ్మసాని చంద్ర శేఖర్, రామ్మోహన్ నాయుడు, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎం. శ్రీనివా సులు, మంత్రులు అనిత, రామ్‌ప్రసాదరెడ్డి, అచ్చం నాయుడు, బిసి జనార్ధన్‌రెడ్డి, సవితమ్మ, టిజి భరత్, నారాయణ, అనగాని సత్యప్రసాద్, ఎంపిలు, ఎమ్మెల్యేలు, పలువురు నామినేటేడ్ చైర్మెన్‌లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొ న్నారు.

**తెలుగు జాతీ ఆరాధించే నాయకుడు ఎన్టీఆర్...**

తెలుగు జాతీ మొత్తం ఆరాధించే ఏకైక నాయ కుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఎన్టీఆర్ జయంతి అంటే తెలుగు జాతికి పండుగ లాంటిదని ఒకే వ్యక్తి అటు సిని, ఇటు రాజకీయ రంగాల్లో రాణించి చరిత్ర సృష్టించాడని కొనియాడారు. నీతి, నిజాయితీ, పట్టుదలే ఆయుధాలుగా చేసుకొని తెలుగు సిని చరిత్రలో చెరగని ముద్ర వేసుకున్నారని సిఎం పునరుద్ఘాటించారు. ఎన్టీఆర్ అంటే పేద వాడికి బరోసా, రైతులకు నేస్తం అని అధికారం అంటే బాధ్యత, పదవి అంటే సేవా అని నిరూపించిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్ అని చెప్పారు. అంతే కాక సంక్షేమం అభివృద్ధి సుపరిపాలనతో కొత్త ఒరవడి సృష్టించాడని స్పష్టం చేశారు.

## చరిత్ర సృష్టించిన చిరస్మరణీయుడు ఎన్టీఆర్ : సిఎం చంద్రబాబు

**విజయవాడ,మే28,ప్రభాతవార్తప్రతినిధి:** యుగపురుషుడు, విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు,తెలుగు వారి ఆరాధ్య దైవం, సంక్షేమానికి కొత్త బాట చూపిన సంఘ సంస్కర్త 'అన్న' నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు 'ఎక్స్' వేదికగా తెలిపారు. పేద ప్రజలకు కూడు,గూడు,దుస్తులు అనే మూడు అవసరాలను తీర్చడమే తన జీవితాశయంగా భావించిన ధీరోదాత్తుడు అని కొనియాడారు. 'సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో ప్రజాస్వామ్యానికి కొత్త అర్థం చెప్పిన దార్శనికుడు ఎన్టీఆర్,అన్నగా ఆడబిడ్డలకు ఆస్థి హక్కు ఇచ్చారు. మండల వ్యవస్థతో పాలనారంగాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లారు. పక్కా ఇళ్ల నిర్మాణంతో పేదలకు అండగా నిలిచారు. కిలో రెండు రూపాయలకే బియ్యాన్ని అందించి పేదల ఆకలి తీర్చారు. ఏది చేసినా ఆయన మనసులో ఉన్నది ఒక్కటే. నా తెలుగు జాతి సగౌరవంగా తలెత్తుకు నిలబడాలి అనే సంకల్పమే చరిత్రలో స్థానం సంపాదించుకోవడం కాదు. చరిత్రనే సృష్టించిన చిరస్మరణీయుడు అన్న ఎన్టీఆర్.ఈ నాటికీ తెలుగుదేశం ఉజ్వలంగా ప్రకాశిస్తోందంటే అది ఆయన ఆశీర్వాదబలమే. ఆ మహనీయుడి సంకల్పాన్ని నెరవేర్చేందుకు అహర్నిశలూ కష్టపడుతూనే ఉన్నాం. సమ సమాజాన్ని సాధింప దిశగా సాగుతున్నాం. అనితరసాధ్యమైన ఎన్నో పనులు చేసిన అన్న నందమూరి తారకరామారావుకు మరోసారి ఘన నివాళి అర్పిస్తున్నాను అని తెలిపారు.

## సుప్రీంకోర్టును ఆశ్రయించిన మంచు విష్ణు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే28:** సినీ నటుడు మంచు విష్ణు తనపై 2019 సార్వత్రిక ఎన్నికల సమయంలో నమోదైన ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన కేసును రద్దు చేయాలని కోరుతూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై బుధవారం విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు, ప్రతివాదులకు నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచారణను వాయిదా వేసింది. 2019 సాధారణ ఎన్నికల సందర్భంగా మంచు విష్ణు ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారనే ఆరోపణలతో ఆయనపై కేసు నమోదైంది. ఈ ఆరోపణల నుంచి తనను విముక్తుడిని చేయాలని అభ్యర్థిస్తూ మంచు విష్ణు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. జస్టిస్ బీవీ నాగరత్న నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటిషన్‌పై ప్రాథమిక విచారణ జరిపింది. అనంతరం, ఈ కేసుకు సంబంధించి ప్రతివాదులుగా ఉన్నవారికి నోటీసులు జారీ చేయాలని ఆదేశాలు ఇచ్చింది.ఈ కేసులో తదుపరి విచారణను జులై 15వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు సుప్రీంకోర్టు ధర్మాసనం ప్రకటించింది. ఆ రోజున జరిగే విచారణలో కేసు పూర్తి వివరాలు, సమర్పించిన ఆధారాలు, ప్రతివాదుల వాదనలను న్యాయస్థానం పరిశీలించే అవకాశం ఉంది. సుమారు ఐదేళ్ల క్రితం నాటి ఈ కేసు ఇప్పుడు సుప్రీంకోర్టు వరకు చేరడం సినీ, రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపుతోంది.

## జైల్లో రాజ్ కెసిరెడ్డిని విచారించిన ఇడి అధికారులు

**విజయవాడ,మే28,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసులో కీలక నిందితుడు రాజ్ కెసిరెడ్డి వాంగ్మూలాన్ని ఇడి అధికారులు బుధవారం నమోదు చేశారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇడి అధికారులు జైల్లో రాజ్ కెసిరెడ్డి నుంచి సమాచారం రాబట్టారు. మద్యం కేసులో నగదు అక్రమ రవాణాపై కెసిరెడ్డిని ప్రశ్నించారు. ఇద్దరు ఇడి అధికారులు ఏడు గంటల పాటు రాజ్ కెసిరెడ్డి ద్వారా మద్యం కుంభకోణం నగదు లావాదేవీలు సమాచారాన్ని తెలుసుకున్నారు. ఇడి అధికారులు సుమారు 100 ప్రశ్నలను అడిగి స్టేట్‌మెంట్ రికార్డ్‌చేసినట్లు సమాచారం. మద్యం కుంభకోణంలో నెట్‌వర్క్ ద్వారా కమిషన్ రూపంలో వసూలు చేసిన నగదు ఎక్కడెక్కడ పెట్టుబడులు పెట్టారు? ఏ రంగాల్లో ఎంతెంత ఇన్వెస్ట్ చేశారు? ఎన్ని బ్యాంక్ ఖాతాలను వినియోగించారు? ఏ విధంగా నగదును అక్రమ రవాణా చేశారు? మద్యం కుంభకోణంలో వచ్చిన నగదుతో ఎక్కడెక్కడ ఆస్తులు కొనుగోలు చేశారు? అంతిమ లబ్ధిదారునికి నగదును ఎలా చేరవేశారు? అనే విషయాలకు సంబంధించి ప్రశ్నలను సంధించి రాజ్ కెసిరెడ్డి నుంచి వాంగ్మూలం తీసుకున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే మద్యం స్కాంలో జరిగిన అక్రమ లావాదేవీలపై మనీ లాండరింగ్ యాక్ట్ ప్రకారం ఈడీ కేసు నమోదు చేసింది.

**పైలా దిలీప్ బెయిల్ పిటిషన్ కొట్టేసిన కోర్టు**

మద్యం కేసులో నిందితుడు పైలా దిలీప్ బెయిల్ పిటిషన్‌ను విజయవాడ ఎసిబి కోర్టు కొట్టేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దిలీప్ మద్యం కేసులో ఏ30గాఉన్నారు. ఈ కేసులో అరెస్టయి ప్రస్తుతం విజయవాడ జిల్లా జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు. ఈ కేసులో బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ ఏసీబీ కోర్టులో దిలీప్ పిటిషన్ దాఖలు చేశారు. విచారణ జరిపిన కోర్టు ఆయన పిటిషన్ ను కొట్టేసింది. ఇక ఈ కేసులో 33వ నిందితుడిగా ఉన్న గోవిందప్ప బాలాజీకి ఇనుప మంచం, దిండు, పరుపు ఇచ్చేందుకు ఏసీబీ కోర్టు అనుమతించటంతో, ఈ రోజు జైల్లో వాటిని నిందితునికి అందించారు. తనకు ఇంటి నుంచి ఆహారం తెచ్చుకునేందుకు అనుమతినివ్వాలని కోరుతూ గోవిందప్ప బాలాజీ దాఖలు చేసిన పిటిషన్‌పైనేడు విజయవాడ ఏసీబీ కోర్టు విచారణ జరిపింది. తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేసింది.

## మహానాడు ఒక డ్రామా

>> వేలు ఏమయ్యాని ప్రశ్నిస్తారు. అంతటితో ఆగకుండా ఆ తల్లుల అమ్మలు, అత్తగారు వచ్చి 50 ఏళ్లకు పెన్షన్ అన్నావ్. మా రూ.48 వేల సంగతేంటని నిలదీస్తారు. కండువా కప్పుకున్న ప్రతి రైతూ ఎన్నికలప్పుడు నీకు రూ.26 వేలు అన్నావు. వాటి సంగతేంటని అడుగుతాడు. అదే ఇంట్లో నుంచి ఉద్యోగం కోసం వేచి చూస్తున్న 20 ఏళ్ల యువకుడు నాకు ఇస్తానన్న రూ.36 వేలు పరిస్థితి ఏంటని నిలదీస్తాడు. మహానాడు కార్యక్రమం ఒక పెద్ద డ్రామా. ఆ కార్యక్రమంలో చంద్రబాబు ఫోజులు ఇస్తున్నాడు. హీరోయిజం అంటే కడప జిల్లాలో మహానాడు పెట్టడం కాదు. హీరోయిజం అంటే ఇచ్చిన హామీలను నెరవేర్చడం. అంతే తప్ప సత్తా అంటే కడపలో మహానాడు పెట్టడం కాదు. కడపలో మహానాడు పెట్టి.. జగన్‌ను తిట్టడం హీరోయిజం ఎలా అవుతుంది? చంద్రబాబూ గుర్తు పెట్టుకో. మీ కార్యకర్తను ఇంటింటికీ తిప్పే సత్తాఉందా? అని ప్రశ్నిస్తున్నాను. మనం జూన్‌లో ప్రమాణ స్వీకారం చేస్తే.. కొద్ది నెలలకే మార్చికల్లా కోవిడ్‌ను చూశాం. రాష్ట్ర చరిత్రలో ఇలాంటి విపత్తును ఎప్పుడూ చూడలేదు. కోవిడ్ లాంటి మహమ్మారి వస్తే రాష్ట్రం ఎలా ఉంటుందన్నది ఎవరి ఊహకూ అందలేదు. రాష్ట్ర ఆదాయాలు తగ్గాయి. మరోవైపు అనుకోని ఖర్చులు పెరిగాయి. అన్ని రకాలుగా రాష్ట్రంలో ఇబ్బందికర పరిస్థితులున్నా, ఏ రోజూ ప్రభుత్వానికున్న ఇబ్బందులను సాకుగా చూపి ప్రజలకు చేయాల్సిన మేలు జరక్కుండా పక్కన పెట్టిన పరిస్థితి లేదు. ఎన్నికల వేళ మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాం. మేనిఫెస్టోలో చెప్పినవాటిలో 99శాతం హామీలను అమలు చేసిన పాలన వైయస్సార్సీ హయాంలోనే జరిగిందన్నారు.

29-05Pg3fV.qxd:29-05Pg3fV.qxd 1/1/02 7:14 AM Page 1



# చిన్నారులపై అఘాయిత్యాలు ఇంకా ఎంతకాలం?

## డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్



**- మూడేళ్ల చిన్నారిపై అత్యాచారం, హత్య ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి**
**- బంధువే ఈ దారుణానికి పాల్పడటం సమాజానికి సిగ్గుచేటని ఆవేదన**

**విజయవాడ,మే28,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్ఆర్ కడప జిల్లా మైలవరం మండలం కంబాలదిన్నె గ్రామంలో నాలుగు రోజుల క్రితం జరిగిన మూడేళ్ల చిన్నారిపై అత్యాచారం, హత్య ఘటనపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అభం శుభం తెలియని పసిమొగ్గపై బంధువుగా చెప్పబడుతున్న వ్యక్తే ఈ ఘాతుకానికి పాల్పడటం సభ్య సమాజం సిగ్గుతో తలదించుకోవాల్సిన విషయమని ఆయన బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ వార్త తన హృదయాన్ని తీవ్రంగా కలచివేసిందని, సమాజంగా మనం ఎక్కడ విఫలమవుతున్నామనే ప్రశ్న మన ముందు నిలిచిందని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నారులపై అఘాయిత్యాలు ఇంకా ఎంతకాలం? యావత్ సమాజం తలదించుకునే ఆకృత్యానికి పాల్పడిన అటువంటి నరరూప మృగాళ్ళను కఠినంగా శిక్షించాలి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటన వివరాలను అధికారుల ద్వారా తెలుసుకున్నట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. "గతంలో కథువాలో ఆసిఫా అనే చిన్నారిపై జరిగిన దారుణమైన అఘాయిత్యం, హత్య ఘటన నన్ను తీవ్రంగా కలచివేసింది. అప్పుడు కూడా రోడ్డుపైకి వచ్చి పోరాటం చేశాను. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదని బలంగా కోరుకున్నాను. అయినా మళ్లీ ఇలాంటి దారుణాలు జరుగుతున్నాయంటే, నిందితుల్లో చట్టం నుంచి తప్పించుకోవచ్చనే ధీమా కారణం కావొచ్చు" అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ దారుణానికి పాల్పడిన కిరాతకుడిని పోలీసులు ఇప్పటికే అరెస్టు చేసి, పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి పూర్తిస్థాయి దర్యాప్తు చేస్తున్నారని పవన్ కల్యాణ్ వెల్లడించారు. నిందితుడికి అత్యంత కఠినంగా శిక్ష పడేలా చూడాలని, భవిష్యత్తులో ఇలాంటి పైశాచిక చర్యలకు పాల్పడాలంటేనే భయం పుట్టేలా చర్యలు తీసుకోవాలని న్యాయశాఖ, పోలీస్ శాఖ ఉన్నతాధికారులను, డీజీపీని, హోంశాఖ మంత్రిని ఆయన కోరారు. చిన్నారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన పవన్ కల్యాణ్, నిందితులకు కఠిన శిక్ష పడేలా కూటమి ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుంటుందని హామీ ఇచ్చారు. చిన్నారులపై జరుగుతున్న ఇలాంటి అఘాయిత్యాలకు అడ్డుకట్ట వేయడానికి సమాజం మొత్తం మేల్కోవాల్సిన అవసరం ఉందని, దోషులకు కఠిన శిక్షలు విధించడం ద్వారానే భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలను నివారించగలమని ఆయన అభిప్రాయపడ్డారు.

# సివిల్ వివాదాల్లో పోలీసుల జోక్యం తగదు : హైకోర్టు

## - పిఎస్‌సిఎఫ్ ఏర్పాటుపై ఆక్షేపణ

**విజయవాడ,మే28,ప్రభాతవార్తప్రతినిధి:** సివిల్ విదాదాల్లో పోలీసుల జోక్యాన్ని ఏపీ హైకోర్టు తీవ్రంగా ఆక్షేపించింది..భూవివాదాల్లో పోలీసుల జోక్యం సరికాదని స్పష్టం చేసింది. సామరస్యపూర్వక పరిష్కారం అనే ముసుగులో భూపంచాయతీ చేయడం సరికాదని తేల్చి చెప్పింది. భూవివాదాల పరిష్కార విషయంలో పోలీసులకు ఎలాంటి పాత్రా లేదని స్పష్టం చే సింది. వ్యక్తుల మధ్య భూవివాదం తలె త్తి తే...సివిల్ ప్రొసీజర్ కోడ్(సీపీసీ) ప్రకారం వాటిని పరిష్కరించేందుకు సివిల్ కోర్టులు న్నాయని గుర్తు చేసింది. ప్రీ లిటిగేషన్ కౌన్సిల్ ఫోరం (పీఎస్‌సీఎఫ్) ద్వారా భూవివాదాలు పరిష్కరిస్తే....కక్షిదారులను గందరగోళానికి గురిచేయడమే కాకుండా అది మరిన్ని వివాదాలకు దారి తీస్తుందని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో పీఎల్‌సీఎఫ్ లేదా మరో పేరుతో సివిల్ వివాదాలను పరిష్కరించే యత్నం చేయ వద్దని విశాఖపట్నం పోలీసు కమీషనర్, భీమునిపట్నం స్టేషన్ హౌజ్ ఆఫీసర్‌ను ఆదే శించింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వై.లక్ష్మణరావు ఇటీవల ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు. సివిల్ కోర్టులో పెండింగ్‌లో ఉన్న ఆస్థి వివాదాన్ని పరిష్కరించుకునే నిమిత్తం పీఎల్‌సీఎఫ్ పేరుతో విశాఖ పోలీస్ కమీషనర్ కార్యాలయం నుండి తనను తరచూ పిలుస్తున్నారని విశాఖ లాసన్స్ బే కాలనీకి చెందిన 74 ఏళ్ళ సీరపు శ్యామల హైకోర్టులో వ్యాజ్యం వేశారు. భీమునిపట్నం పోలీసుల తరపున ప్రభుత్వ న్యాయవాది (జీపీ) వాదనలు వినిపిస్తూ...కౌన్సిలింగ్ కోసమే పిలిచారని, హాజరుకావడానికి సుముఖంగా లేకపోతే రాకపోయినా ఇబ్బంది లేదన్నారు. భూ వివాదంలో పోలీసుల పాత్రకు తావే లేదన్నారు. సామరస్యపూర్వక పరిష్కారానికి పిటీషనర్ హాజరు కాకపోవడంతో కౌన్సిలింగ్ ప్రొసీజర్‌ను మూసివేసామన్నారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి సివిల్ వివాదాల పరిష్కారానికి యత్నించవద్దని పోలీసులను ఆదేశించారు. సొమ్మును రాబట్టుకునేందుకు ఓ వ్యక్తిపై తాను దాఖలు చేసిన దావాను ఉపసంహరించుకోవాలని పల్నాడు జిల్లా నర్సరావుపేట రెండో పట్టణ పోలీసులు బెదిరిస్తున్నారని వెన్నపూస జోసఫ్‌రెడ్డి దాఖలు చేసిన వ్యాజ్యంపై హైకోర్టు విచారణ జరిపింది. దావాను ఉపసంహరించుకోవాలని పిటీషనర్‌ను ఒత్తిడి చేయవద్దని నర్సరావుపేట రెండో పట్టణ పోలీసులను ఆదేశించింది.హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వై.లక్ష్మణరావు ఇటీవల ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు. దర్శి కోర్టులతో తాను దాఖలు చేసిన దావాను ఉపసంహరించుకోవాలని ప్రకాశం జిల్లా ముండ్లమూరు పోలీసులు తనను ఒత్తిడి చేస్తున్నారంటూ బసవపురం గ్రామానికి చెందిన కె.వెంకట్రావు దాఖలు చేసిన వ్యాజ్యంపై విచారణ జరిపిన హైకోర్టు...దావాను ఉపసంహరించుకోవాలని పిటీషనర్‌ను ఒత్తిడి చేయవద్దని పోలీసులను ఆదేశించింది.

# రాష్ట్రం మీదుగా పశ్చిమ బెంగాల్‌కు ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,మే 28,ప్రభాతవార్త** ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని రైల్వే శాఖ రాష్ట్రం మీదుగా పశ్చిమ బెంగాల్‌కు ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. బెంగళూరు నుంచి పశ్చిమ బెంగాల్‌లోని మాల్డా టౌన్ వెళ్లే నెంబర్ 06565ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ జూన్ 1 నుంచి జూన్ 29వరకు ప్రతి ఆదివారం రాత్రి 11.40గంటలకు బెంగళూరు నుంచి బయలుదేరి, మంగళవారం సాయంత్రం 4.30గంటలకు మల్డా టౌన్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో మాల్డా టౌన్ నుంచి బెంగళూరు వెళ్లే నెంబర్ 06566ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ జూన్ 4నుంచి జూలై 2 వరకు ప్రతి బుధవారం సాయంత్రం 4గంటలకు మాల్డా టౌన్ నుంచి బయలుదేరి శుక్రవారం మధ్యాహ్నం 12.45గంటలకు బెంగళూరు చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యలో రాష్ట్రంలో రేణిగుంట,గూడూరు,ఒంగోలు,విజయవాడ,రాజమండ్రి,దువ్వాడ,కొత్తవలస,విజయ నగరం,శ్రీకాకుళం, పలసలతో పాటు కర్ణాటక,తమిళనాడు,ఒరిస్సా,పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలోని ముఖ్యమైన స్టేషన్‌లలో నిలుస్తాయి.


**AMARAVATI DEVELOPMENT CORPORATION LIMITED (ADCL)**
(CIN Number: U93000AP2015SGC105535), Email: ccdmc.amaravati@gmail.com, Website: https://adcl.in
54-15-1, Venkateswara Nagar, Ring Road, Vijayawada, NTR Dist, Andhra Pradesh-520008.

**E-PROCUREMENT TENDER NOTICE**
**No.05/HOD/UG&F/ADCL/2025-26, Dt. 27.05.2025**

| S. No | Name of the work | ECV |
|---|---|---|
| 1. | Translocation of 4000 Nos of trees and establishment of instant tree nursery at Amaravati during 2025-26 | Rs.407/- Lakh |

The above bid from Sl.No.1 can be downloaded on "ap-eprocurement" portal from **29.05.2025** to **12.06.2025, 3.00 PM** and due date for submission of Bid on **12.06.2025 up to 3.30 PM**, bid opening is on **12.06.2025 @ 4.00PM**. Please refer to www.apeprocurement.gov.in for details. For any further clarifications contact. **Sri. V.S.Dharmaja, Joint Director (i/c), ADCL Limited, Vijayawada, Mobile Number: 7095599512.**
**Sd/- Chairperson & Managing Director ADCL, Vijayawada**


# ఆర్ అండ్ బి విశ్రాంత ఇఎన్‌సి గంగాధరంపై అభియోగాలు నమోదు

**విజయవాడ,మే28,ప్రభాతవార్తప్రతినిధి:** ఆర్ అండ్ బీ విశ్రాంత ఇంజనీర్ ఇన్ ఛీఫ్(ఈఎన్‌సీ) ఎం.గంగాధరంపై ఆదాయానికి మించి ఆస్థులకు సంబంధించి పభుత్వం తాజాగా అభియోగాలు మోపుతూ ఉత్తర్వులు జారీ చేసింది. ఏసిపి 2016 మార్చి 28న నమోదు చేసిన కేసులో గంగాధర్ నుంచి మరో సారి అభియోగాలను నమోదు చేసింది.వీటిపై 15 రోజుల్లో లిఖితపూర్వక వివరణ ఇవ్వాలని పేర్కొంది.కుమారుడు,కుమార్తె పేరిట ఇమాజిక్స్ పైరోలిసిస్ ప్రైవేటు లిమిటెడ్‌లో పెట్టుబడులు,సుప్రా హేచరీస్‌లో పెట్టుబడులు,రంగారెడ్డి జిల్లా షాబాద్ లోని 1.36 ఎకరాలు,శంషాబాద్ మండలం లక్ష్మారావుగూడ లోని 3.19 ఎకరాలు,లక్ష్మారావుగూడ లోని ఫౌల్ట్రీషెడ్లు,గోదాము,కార్మికులకు విశ్రాంత గదులు,చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం కల్లూరు లోని 16.20 ఎకరాలు,అక్కడే మరో చోట 2 ఎకరాలు,అల్లుడి పేరిట లక్ష్మారావుగూడలో 2.24 ఎకరాలు,కుమారుడి పేరిట ఉన్న ఎస్‌అండ్‌టీ ఫార్మ్స్ షాబాద్‌లో కొనుగోలు చేసిన 4.19 ఎకరాలు,శేరిలింగంపల్లి లోని నల్లగండ్లలో ప్లాట్లు,అల్లుడి పేరిట ఉన్న వోక్స్‌వాగన్ కారు,ద్విచక్రవాహనం తదితరాల కొనుగోలుపై మొదటి అభియోగం నమోదు చేశారు. ఇమాజిక్స్ పైరోలిసిస్,సుప్రా హేచరీస్,ఎస్‌అండ్‌టీ ఫార్మ్స్,శ్రీముఖ్ నమిత హోమ్స్,ఎస్‌వీఏఎస్ ఇన్‌ఫ్రాలలో కుమారుడు,కుమార్తె, అల్లుడి పేరిట పెట్టుబడులు పెట్టడంపై రెండో అభియోగం మోపారు. 2006 నుంచి 2016 వరకు వార్షిక ఆస్థుల వివరాలు ప్రభుత్వానికి అందచేయకపోవడంపై మూడో అభియోగం,ఆయా ఆస్థులకు సంబంధించిన వివరాలను ఏసిబీ అధికారులకు అందించడంలో విఫలమైనందుకు నాలుగో అభియోగం నమోదు చేశారు.

# 'చిరుత రహిత' ప్రాంతంగా అలిపిరి మార్గం!

## - కెమెరాట్రాఫ్‌లు, బయోఫెన్సింగ్‌ల ఏర్పాటు



**తిరుమల,మే 28ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలవాడా గోవందా...తిరుమలవాసా గోవింద అనే నామస్మరణతో తిరుమలకు కాలినడకన,ఘాట్‌రోడ్డులో వస్తున్న భక్తులకు చిరుతల బారినుండి రక్షణకు టిటిడి ,అటవీశాఖ సంయుక్తంగా చర్యలు తీసుకునే దిశగా అడుగు లేస్తోంది. ఇందుకోసం చిరుతల కదలికల జాడను గుర్తించి, యాత్రికులను, భద్రత సిబ్బందిని అప్ర మత్తం చేసేలా కెమెరా ట్రాఫ్‌లు, బయో ఫెన్సిం గ్‌లు, హైఫ్లాష్‌టార్చ్‌లు అందుబాటులోకి తీసుకు వచ్చారు. తొలుత అలిపిరి కాలినడక మార్గంలో చిరుతల సంచారం ఉన్న ప్రాంతాల్లో ట్రాఫ్ కెమెరాలు ఏర్పాటుచేశారు. బుధవారం సాయంత్రం టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యాచౌదరి, విజిలెన్స్‌వింగ్ వీఎస్ఒ ఎస్టీవిరామ్‌కుమార్, టిటిడి అటవీరేంజ్ అధికారి దొరస్వామి, డిప్యూటీ ఫారెస్టురేంజర్ మధుసూదన్, ప్రభుత్వ అటవీశాఖ అధికారులతో కలసి అలిపిరి కాలిబాట మార్గాన్ని పరిశీలించారు. నడకదారిలో ఏర్పాటుచేసిన స్టాటిక్ కెమెరాలు, మోషన్‌సెన్సార్ కెమెరాల తీరును ఆయన పరిశీలించారు. పనితీరును గమనించారు. అలిపిరి కాలినడక మార్గంలో లక్ష్మీనరసింహస్వామి ఆలయం నుండి ఏడవమైలువరకు ఉన్న అటవీప్రాంతాన్ని ఆయన తనిఖీ చేశారు. ఇక్కడ చిరుతపులులు ఎక్కడ నుండి ఎటుగా వస్తున్నాయనేది అటవీఅధికారుల నుండి తెలుసుకున్నారు. అటవీప్రాంతంలో వన్యప్రాణి,మానవ సంఘర్షణను ఎదుర్కోవడానికి తాత్కాలికంగా తీసుకోవాల్సిన చర్యలపై ఆయన సూచనలు చేశారు. అలిపిరి మెట్లమార్గంలో 2.5కిలోమీటర్లు ఏడవమైలునుండి లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు పటిష్టభద్రత, నిఘాపై ప్రత్యేక దృష్టి, దీర్ఘకాలిక చర్యలపై అటవీశాఖ సహకారం వంటివాటిపై సుదీర్ఘంగా చర్చించారు.

# పేదబడుగువర్గాల సంక్షేమానికి ఆద్యుడు ఎన్టీఆర్

## తిరుపతి టిడిపి నేతల నివాళి



**తిరుపతి,మే 28ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతి యుగంలోనూ కారణజన్ములు పుడ తారని, ఈ యుగానికి నందమూరి తారకరామారావు యుగపురుషుడని టిడిపి నేతలు పేర్కొన్నారు. బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పార్టీని స్థాపించిన ఆయన అనతికాలంలోనే ప్రజలకు చేరువ అయ్యారని అన్నారు. రాజకీయాల్లోనూ, సినీరంగంలోనూ తారాస్థాయికి ఎదిగి ప్రజలకు ఆరాధ్యదైవమయ్యారని పేర్కొన్నారు. ఎన్టీఆర్ 102వ జయంతిని పురస్కరించుకుని ఎన్టీఆర్ విగ్రహానికి కార్పొరేషన్ ఛైర్మన్ సుగుణమ్మ, తిరుపతికలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, తిరుపతి కమిషనర్ మౌర్య, డిప్యూటీ మేయర్ ఆర్‌సి మునికృష్ణ, రాయలసీమ మీడియా కోఆర్డినేటర్ బి.శ్రీదర్‌వర్మ,విజయకుమార్, వట్టికుంట శంకరనారాయణ, వి.పుష్పావతియాదవ్ తదితరులు ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు.


పౌర విమానయాన మంత్రిత్వ శాఖ
భారత ప్రభుత్వం



**బీహార్ విమానయాన సంధానంలో ఉజ్వల ఘట్టం**
**ఒక మైలు రాయి సాధించాం**
**మరొక సువర్ణ ఆవిష్కరణకు రూపకల్పన**

నూతన టెర్మినల్ భవనం
జయప్రకాశ్ నారాయణ్ అంతర్జాతీయ విమానాశ్రయం, పాట్నా

ప్రారంభోత్సవ శుభసందర్భం

**శంకుస్థాపనకు శుభారంభం**

కొత్త సివిల్ ఎన్‌క్లేవ్, బిహటా విమానాశ్రయం

ప్రయోజనాలు
- ప్రయాణ & పర్యాటక రంగాల వికాసానికి కొత్త టెర్మినల్స్ విస్తరణ, బీహార్ సుసంపన్న సాంస్కృతిక వారసత్వం మరియు ప్రాంతీయ కళలు, కళాకారులకు ప్రయోజనాలు
- విద్య, ఆరోగ్య, ఆతిథ్య రంగాలు పటిష్టత సాధించి బీహార్ ప్రజలకు కొత్త ఉద్యోగ అవకాశాల కల్పన
- బీహార్ సమగ్రాభివృద్ధి, ఆర్థిక పురోగతి చోదక శక్తిగా ప్రాంతీయ కనెక్టివిటీ వైపు ముందడుగులు

విశేష ముఖ్యాంశాలు

| కొత్త టెర్మినల్ భవనం, పాట్నా విమానాశ్రయం | కొత్త సివిల్ ఎన్‌క్లేవ్, బీహార్ విమానాశ్రయం |
|---|---|
| 68,150 చ.మీ. కొత్త టెర్మినల్ భవనం ప్రస్తుతం ఉన్నదానికంటే ఆరు రెట్లు పెద్దదిగా, వార్షికంగా ఒక కోటి ప్రయాణీకులకు సేవలు అందించటానికి రూ.1200 కోట్లతో నిర్మించబడింది | రూ.1413 కోట్లు వినియోగించి అభివృద్ధి చేస్తున్న కొత్త సివిల్ ఎన్‌క్లేవ్ వార్షికంగా 50 లక్షల ప్రయాణీకులకు సేవలందించే సౌకర్యాలతో 68,000 చ.మీ. ప్రాంతంపై నెలకొల్పబడుతోంది |
| 64 చెక్-ఇన్ కౌంటర్‌లు, 16x-BIS మెషీన్‌లు, ఐదు ఎయిరో వంతెనలు, నాలుగు బ్యాగేజి కన్వేయర్ బెల్ట్‌లు మరియు 1100 కార్ పార్కింగ్ స్లాట్స్‌తో మల్టీ లెవెల్ కార్ పార్కింగ్ సౌకర్యాలు | 64 చెక్-ఇన్ కౌంటర్‌లు, 16 స్వయం-సేవల కియోస్కులు, 14x-BIS మెషీన్‌లు, ఆరు ఎయిరో బ్రిడ్జిలు మరియు ఆరు బ్యాగేజి కన్వేయర్ బెల్ట్‌లు |
| విమానాశ్రయ ఆపరేషనల్ సామర్థ్యం పెంపుదలకు ఒకేసారి 11 విమానాలు పార్కింగ్‌కు శక్తివంతమైన యాప్రాన్ | 10 విమానాలు ఉండే అనుకూలతగా డిజైన్ చేయబడిన యాప్రాన్ డైరెక్ట్ కనెక్టివిటీకి దోహదం చేస్తుంది |

**గౌ॥ నరేంద్ర మోదీచే**
భారత ప్రధాని

ఘనమైన వీరి సమక్షంలో

ఆరిఫ్ మొహమ్మద్ ఖాన్ - గవర్నర్, బీహార్
నితీష్ కుమార్ - ముఖ్యమంత్రి, బీహార్
రామ్‌మోహన్ నాయుడు కింజారపు - పౌర విమానయాన కేంద్ర మంత్రివర్యులు
సామ్రాట్ చౌదరి - ఉప ముఖ్యమంత్రి, బీహార్
విజయ్ కుమార్ సిన్హా - ఉప ముఖ్యమంత్రి, బీహార్
మురళీధర్ మొహొల్ - పౌర విమానయాన & సహకార సహాయ కేంద్ర మంత్రివర్యులు
రవి శంకర్ ప్రసాద్ - పార్లమెంట్ సభ్యులు (లోక్‌సభ)
మిషా భారతి - పార్లమెంట్ సభ్యులు (లోక్‌సభ)
అమరేంద్ర ధారి సింగ్ - పార్లమెంట్ సభ్యులు (రాజ్య సభ)
సంజీవ్ చౌరసియా - శాసన సభ్యులు
భాయ్ వీరేంద్ర - శాసన సభ్యులు

గురువారం, 29వ మే 2025 | సా.04.30 గం.కు | JPNI విమానాశ్రయం, పాట్నా, బీహార్





DD న్యూస్‌పై కార్యక్రమాన్ని వీక్షించండి

CBC 03111/15/0004/2526

వార్త

ఒక విషయాన్ని గురించి తెలిసినా, తెలియకపోయినా ఫ్రెంచి పౌరుడు ఎప్పుడూ మాట్లాడుతూనే ఉంటాడు, ఆంగ్లేయుడు తనకు తెలియని విషయాన్ని గురించి మౌనం వహించడమే మంచిదని భావిస్తాడు.

- శామ్యూల్ జాన్సన్

# ఆత్మహత్యలే పరిష్కారమా!?


పరీక్షల్లో తప్పామని, అనుకున్న మార్కులు రాలేదని, సాటి వారికన్నా వెనుకపడ్డామని, అనుకున్న స్థాయిలో లక్ష్యాన్ని చేరుకోలేకపోయామని భావించిన వారంతా ఎంతో కొంత కుంగుబాటుకు గురయ్యామని భావించడం సహజం. అలా అని తనువుచాలిస్తే, వారు కన్నవాళ్లకు కడుపుకోతే మిగిలేది. ఆ మాత్రం ఇంగిత జ్ఞానం లేకుండా ఈ కాలపు పిల్లల్లో కొంతమంది ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడడం దురదృష్టకరం. లక్ష్యాన్ని సాధించలేకపోవడం తప్పేమీ కాదు. అది మరో మంచి ప్రయత్నానికి శుభ ప్రారంభం అనుకోవాలి తప్ప, అదే తనజీవితానికి చివరిరోజుగా భావించి ఆవేశంలో ఆత్మహత్యలకు పూనుకోవడం అవివేకమే అవుతుంది. అంతేతప్ప ఏడుస్తూ కూర్చుంటేనో, ఉసురుతీసుకుంటేనో సమస్యకుపరిష్కారంకాదు. ఇలాంటి ఆలోచనలు ఓ నిండుప్రాణాన్ని కోల్పోతాం. తనపై ఆశలు పెట్టుకున్న అమ్మా నాన్నలకు కడుపుకోత మిగిల్చిన వైనం వ్యక్తిగత చరిత్రలో ఉండిపోతుంది. ఇప్పుడదే జరిగింది రాజస్థాన్‌లోని కోటలో జరిగిన ఆత్మహత్యలన్నీ ఈకోవకు చెందినవారని తేలింది. దీనికంతకూ కారణం విద్యాసంస్థ లేనని చెప్పలేం. కానీ జరిగింది విషాదమే. ఇలాంటివి విన్నప్పుడు అయ్యో! అనకుండా ఉండలేం. గతంలో నుండి తరచూ ఇలాంటి ఉదంతాలు వింటూనే ఉన్నాం. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ఇద్దరు, రాజస్థాన్‌లోని కోటలో ఇద్దరు, తాజాగా కోటలో విద్యార్థుల వరుస ఆత్మహత్యలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ హత్యల పరంపర ఉన్నత న్యాయ ధర్మాసనానికి ఆగ్రహం కూడా తెప్పించింది. దేశంలో విద్యార్థుల ఆత్మహత్యలు తీవ్ర ఆందోళన కలిగించే రీతిలోనే వున్నాయి. రాజస్థాన్ నడిబొడ్డున ఉన్న కోట అంటేనే దేశంలో అతి ప్రధానమైన కోచింగ్ రాజధానిగా ప్రసిద్ధికెక్కింది. అత్యంత ప్రతిష్ఠాకర ఐఐటీ, ఎయిమ్స్, ఇంజినీరింగ్, వైద్య ప్రవేశ కోర్సుల కోచింగ్‌కు పెట్టిందిపేరు. కోటలో 248 కోచింగ్ సెంటర్లు ఉంటాయి. రోజుకు 10గంటలకు పైగా వివిధ తరగతులుంటాయి. ఇలా ఒత్తిడి కలిగించి ఉండచ్చు. మే 23న కోటలోనే విద్యార్థులు ఎందుకు బలవన్మరణానికి పాల్పడుతున్నారో ప్రభుత్వం తెలుసుకోకపోవడం, పోలీసులు కనీసం ప్రాథమిక సమాచార నివేదికను కూడా నమోదు చేయకపోవడంపై సుప్రీంకోర్టు తీవ్రంగా మందలించింది. ఆ తర్వాత కూడా ఆత్మహత్యలు ఆగలేదు. 2023లో ఇదే కోట పట్టణంలో 23మంది కోచింగ్‌కి వచ్చిన విద్యార్థులు చనిపోయారు. అధికారిక సమాచారం తెలిసేవరకు మిలియన్ డాలర్ల ప్రశ్నే. కానీ భవిష్యత్తు కోసం ర్యాంకుల కోసం కోచింగ్‌కి వచ్చే విద్యార్థుల మనోభావాలు తెలుసుకుంటే తప్ప, ఏమీ చెప్పలేం. అయితే ఇక్కడ కోచింగ్ తీసుకునేవారికి అత్యధిక మార్కులు వస్తాయని నమ్మకం. అందుకే కోట అంటేనే అత్యున్నత కోచింగ్ కేంద్రాలుగా భాసిల్లుతున్నాయి. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో ప్రకారం విద్యార్థులఆత్మహత్యలు 2022లో 13వేల కంటే ఎక్కువ నమోదయ్యాయి. పరిస్థితి చూస్తే ఆందోళన కలిగించే విషయమే. దేశంలో ప్రతిరోజూ సుమారు 35 మంది విద్యార్థుల ఆత్మహత్యలు జరుగుతున్నాయి. అంటే ప్రతి 42 నిమిషాలకు ఒక ఆత్మహత్య నమోదవుతోంది. 2021లో 13,089 మంది విద్యార్థుల ఆత్మహత్యలు, 2022లో 13,044కి స్వల్పంగా తగ్గినప్పటికీ, మొత్తం ఆత్మహత్యల రేటు పెరిగినట్లులెక్క. విద్యార్థుల ఆత్మహత్యలకు కారణాలను తరచి చూస్తే తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల నుండి అధిక అంచనాలు వారిలో అధిక ఒత్తిడికి గురిచేస్తాయి. పరీక్షలలో బాగారాణించాలనే ఒత్తిడికి దారి తీస్తాయి. ఉన్నతవిద్య అధికఖర్చు విద్యార్థుల ఆత్మహత్య లకు దారిచేస్తాయి. కుటుంబవిభేదాలు, సామాజికమద్దతు లేని సందర్భాలలో కుంగుబాటుకు లోనవుతారు. ఇలాంటివి మహారాష్ట్ర, తమిళనాడు, మధ్యప్రదేశ్‌లలో ఎక్కువ. ముఖ్యంగా రాజస్థాన్ కోటలో నీట్ పరీక్షల కోచింగ్‌కు వెళుతున్న విద్యార్థులు పిట్టల్లా రాలుతున్నారు. తాజాగా కాశ్మీర్కు చెందిన ఓ అమ్మాయి బలవన్మరణం చెందింది. గతంలో ఐఐటి వల్ల వరుసగా ఆత్మహత్యలు కలవర పెట్టేవి. ఈసంవత్సరం కోటాలో జరిగిన 14 ఆత్మహత్య లకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటోందని సుప్రీం కోర్టు ప్రశ్నించింది. ఈ విషయాన్ని తేలికగా తీసుకోకూడదని, తీవ్రంగా పరిగణించాలని కూడా చెప్పింది. వాటిని ఉపయోగించడం వల్ల ఫ్యాన్ నూసైడ్ మారణాలను అరికట్టవచ్చని తెలిపింది. కానీ ఈ విధానాన్ని అక్కడి వారు పాటించక పోవడం కూడా వారి మరణాలకు మరింత అవకాశాలు పెరుగుతున్నాయని పలువురు వాపోతున్నారు. ఒత్తిడి వల్ల ఆత్మహత్యలు చేసుకుంటున్నారా లేక మరేదైన కారణం ఉందా అన్నది అంతు చిక్కడం లేదు. ఇప్పటి విద్యార్థులకు పరీక్షలు వాటి ఫలితాలు జీవన్మరణ సమస్యలుగా మారాయి. నూటికి నూరుశాతం మార్కులు, అత్యుత్తమ ర్యాంకులు కొల బద్దలుగా నిలిచాయి. వెలుగు చూడనివి ఇంకొన్ని ఉండవచ్చు. పోటీ ప్రపంచంలో విద్యార్థుల చదువులు చూస్తే అది వారి పట్ల మరణశాసన మోతోంది. విద్యార్థులలో ఆత్మస్థైర్యం పెంచేలా బోధనలు సాగాలి. ర్యాంకులు రాకుంటే జీవితం లేదన్న భావన నుంచి బయటపడే యాలి. ఇలాంటి సందర్భాలలో విద్యార్థులకు నిరంతర మానసిక విద్యాబోధన కూడా అవసరం. తరచూ వారికి కౌన్సిలింగ్ ఇప్పించే విధానాన్ని ప్రభుత్వ పరంగా ప్రవేశపెట్టడం వలన సత్ఫలితాలు ఉంటాయి.

ప్రవర్తన చెట్టు వంటిది కాగా, ఖ్యాతి నీడ లాంటిది. నీడ మన ఊహ అయితే చెట్టు యదార్థమైనది.



అబ్రహం లింకన్

పంచదార పేరు చెప్పినంత మాత్రాన నాలుకకు దాని రుచి తగలదు. కనుక దైవానుభవం లేకుండానే నానా ప్రసంగాలు చేయకూడదు.



తుకారాం

## ప్రజావాక్కు



### తారా స్థాయికి చేరుతున్న అవినీతి

తెలంగాణరాష్ట్రంలో అవినీతి తారాస్థాయికిచేరింది తమకు వచ్చే వేతనంతో సరిపెట్టుకోకుండా లక్షలు కోట్లకు పడగలెత్తి ధనవంతులు కావాలనే ఉద్దేశ్యంతో లంచాలకు మరుగుతున్నారు ప్రతిరోజు ఏదో ఒక ప్రాంతంలో ప్రభుత్వ ఉద్యోగులు అవినీతికి పాల్పడుతూ ఏసీబీకి చిక్కడం చర్చనీయాంశంగా మారుతుంది తాజాగా ఒకేరోజు ముగ్గురు అధికారులు ఎసిబికి చిక్కడం అందర్నీ షాక్ గురి చేసింది సికింద్రాబాద్ జోనల్ టౌన్ ప్లానింగ్ ఏసిపి కామారెడ్డిలో అసిస్టెంట్‌పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెద్ద శంకరంపేట ఇంచార్జి ఎంపీడీవో ముగ్గురు ఏసీబీకి చిక్కడం ఏవిధంగా అవినీతి ఉందో తెలుస్తుంది ఇప్పటివరకు గత ఈ యేదాది లో సుమారు 1000మంది అధికారులు ఏసీబీకి చిక్కారు లంచం లేనిదే కార్యాలయాల్లో ఫైలు కదలలేని పరిస్థితి ఉంది ఏసీబీ అధికారులు ఎన్ని దాడులు చేసిన లంచగొండి అధికారుల ప్రవర్తనలో మార్పడం రావడం లేదు ఏసీబీ అధికారులు మరిన్ని దాడులు చేసి లంచగొండి అధికార్ల భరతం పట్టాలి వారిని సర్వీస్ నుంచి శాశ్వతంగా తొలగించాలి ప్రజలలో అవినీతి నిరోధక శాఖ చేస్తున్న కార్యక్రమాల మీద అవగాహన కల్పించాలి ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్స్ గ్రామాల వారిగా గోడల మీద రాయించాలి

- కామిడి సతీష్ రెడ్డి జడలపేట

### తీర్థయాత్రల్లో జాగ్రత్తలు

మనదేశంలో నదులు, చెరువులు, జలపాతాలు, సముద్రాల వద్ద అనేక మంది నీట మునిగి మరణిస్తున్నారు. ఇందులో పిన్నలు, పెద్దలు, వృద్ధులు అందరూ ఉంటున్నారు. తగు జాగ్రత్తలు పాటించకపోవటం వల్ల ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయి. ఇవి నివారించతగిన మరణాలు. ఈత రాకుండా లోతైననీటిలోకి దిగటం అతి ప్రమాదకరం. అన్నీ తెలిసి కూడా కొందరు నీటిలోకి దిగి సాహసాలకు ఒడిగడుతుంటారు. సరదాకోసం చేసేపని వారి తల్లిదండ్రులకు, బంధు మిత్రులకు క్షోభను మిగులు స్తున్నాయి. ప్రభుత్వాలు ఇటువంటి సంఘటనల పట్ల ప్రజలలో అవగాహన తేవాలి. నీరుఉండే అన్ని పర్యాటకప్రదేశాలు, పుణ్యతీర్థాలవద్ద నిరంతరం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మైకులు, హెచ్చరికలు తెలిపే ఆటోమేటిక్ ప్రకటనల వ్యవస్థను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. -కప్పగంతు వెంకట రమణమూర్తి

### ఉపాధ్యాయ బదిలీల్లో సమస్యలను పరిష్కరించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ బదిలీ ప్రక్రియలో తీసుకున్న నిర్ణయాల వలన కొంత మంది ఉపాధ్యాయులు నష్టపోతున్నారు. కావున వాటిని సరిచేసి అమలు చేయాలలని ఉపాధ్యాయులు కోరుతున్నారు. ప్రస్తుత స్టేషన్లో పనిచేసిన కాలానికి 5 లేదా 8 సంవత్సరాల గరిష్ట పరిమితి ప్రభుత్వం విధించింది. గరిష్ట పరిమితి లేకుండా పనిచేసిన పూర్తి కాలానికి స్టేషన్ పాయింట్లు కేటాయించాలని ఉపాధ్యాయులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఒక డిఎస్సి ద్వారా ఎస్జిటి తత్సమాన పోస్టుకు ఎంపికై తరువాత మరో డిఎస్సి ద్వారా స్కూల్ అసిస్టెంట్‌గా ఎంపికైన ఉపాధ్యాయులకు ఎస్జీటీ తత్సమాన సర్వీసును సర్వీసు పాయింట్లకు లెక్కించడం లేదు. అటువంటి ఉపాధ్యాయులకు ఎస్జీటీసర్వీసుకు కూడా పాయింట్లు కేటాయించాలి. 8సంవత్సరాలు పూర్తి కాకపోయినా 8 అకడమిక్ సంవత్సరాల పూర్తి పేరుతో తప్పనిసరి బదిలీ చేస్తున్నందున వారికి 8 సంవత్సరాల పూర్తి స్టేషన్ పాయింట్లు కేటాయించాలి.

-వాసిలి సురేష్ నెల్లూరు జిల్లా

### కరోనాపై అసత్యపు ప్రచారాలు

ఈ మధ్యకాలంలో కొంత మంది సోషల్ మీడియా వేదికగా కరోనా వైరస్ గురించి తప్పుదారి పట్టించే అసత్యపు ప్రచారాలు జరుపుతుండటం గమనార్హం. కరోనా మళ్లీ వచ్చేస్తోంది, పాత లాక్‌డౌన్ రోజులు తిరిగివస్తాయి అంటూ భయాందోళనలు కలిగించే రీతిలో వార్తలు వ్యాపిస్తున్నాయి. జేఎన్1 వంటివారి వేరియంట్ల పేరుతో ప్రజల్లో గందరగోళం సృష్టించే విధంగా ప్రచారం చేయడం అత్యంత బాధాకరం. కరోనావ్యాప్తి పూర్తిగా తగ్గిన ఈ సమయంలో ఇటువంటి ప్రచారాలు సమాజానికి మానసిక ఒత్తిడి మాత్రమే కలిగిస్తాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం కొత్త వేరియంట్లు ఉండవచ్చునుగానీ, అవి తీవ్రంగా ప్రభావితం చేయవని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. అయినప్పటికీ, మెడికల్ మాఫియా, వ్యాపార ప్రయోజనాల కోసం కొందరు అపోహలు సృష్టిస్తున్నారు. ప్రజలు అధికారిక వేదికల నుండి వచ్చిన సమాచారం మాత్రమే నమ్మాలి. ఆరోగ్య శాఖ, డబ్ల్యూహెచ్‌ఓ వంటి సంస్థల మార్గదర్శకాలను అనుసరించడం మంచిది. అటువంటి అసత్యపు ప్రచారాలకు పాల్పడే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి. అసత్యపు ప్రచారాలను అడ్డుకునేందుకు మీడియా, స్వచ్ఛంద సంస్థలు, తమ పాత్రను బాధ్యతాయుతంగా నిర్వహించాలి.

-సి. హెచ్. ప్రతాప్.

**మన ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# 4వ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

**ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థల్లో 30.507 లక్షల కోట్ల డాలర్లతో అమెరికా ప్రథమ స్థానంలో ఉన్నది. 19.231 లక్షల కోట్ల డాలర్లతో 2వ స్థానంలో చైనా, 4.744 లక్షల కోట్ల డాలర్లతో జర్మనీ, 4.187 లక్షల కోట్ల డాలర్లతో 4వ స్థానంలో భారత్, 4.186 లక్షల కోట్ల డాలర్లతో 5వ స్థానంలో జపాన్, 3.839 లక్షల కోట్లతో యూకె 6వ స్థానం, 3.211 లక్షల కోట్ల డాలర్లతో 7వ స్థానంలో ఫ్రాన్స్, 2.422 లక్షల కోట్లతో 8వ స్థానంలో ఇటలీ, 2.225 లక్షల కోట్లతో 9వ స్థానంలో కెనడా, 2.125 లక్షల కోట్ల డాలర్లతో 10వ స్థానంలో బ్రెజిల్ దేశాలు నిలిచాయి. 2025లో ప్రపంచ అభివృద్ధి రేటు 2.8 శాతం ఉండగా, 2026లో 3 శాతానికి చేరవచ్చని తెలుస్తున్నది.**

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

ప్రపంచ దేశాల్లో నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదిగిందని నీతి ఆయోగ్ సిఇఒ బి వి ఆర్ సుబ్రహ్మణ్యం ప్రకటించడం భారతీయులకు ఒక మహాద్భుత కానుకగా నిలుస్తున్నది. నిన్నటి వరకు మొదటి స్థానంలో అమెరికా, 2వ స్థానంలో చైనా, 3వ స్థానంలో జర్మనీ, 4వ స్థానంలో జపాన్, 5వ స్థానంలో భారత్ నిలిచాయని, నేడు 4వ స్థానంలో ఉన్న జపాన్‌ను వెనక్కినెట్టి 4వ స్థానానికి భారత్ చేరడం జరిగిందని ఐఎంఎఫ్ వరల్డ్ ఎకనమిక్ అవుట్‌లుక్ నివేదిక ఆధారంగా నీతి ఆయోగ్ బాధ్యులు ప్రకటించడం హర్షదాయకం. రానున్న 2.5 నుంచి 3.0 యేండ్లల్లో, అనగా 2028 నాటికి, జర్మనీని కూడా వెనక్కి నెట్టి 5.5 లక్షల కోట్ల వ్యవస్థను నమోదు చేసుకొని 3వ స్థానానికి భారత్ ఎదగడం జరుగుతుందని అంచనా వేస్తున్నారు. 2025లో జర్మనీ వృద్ధి రేటు జీరో ఉందని, 2026లో 0.9 శాతం మాత్రమే పెరగవచ్చని అంచనా వేస్తున్నారు. 2025 ఏప్రిల్‌లో భారత జిడిపీ 4.19 లక్షల కోట్ల యూఎస్ డాలర్లకు చేరుతూ జపాన్‌ను దాటడం (4.187లక్షల కోట్ల యూఎస్ డాలర్లు) జరిగిందని ప్రకటించారు. భారత ఆర్థిక వ్యవస్థ అత్యంత వేగంగా (6 శాతం అభివృద్ధి రేటుతో) పెరుగుదలను నమోదు చేస్తున్నట్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

**భారత తలసరి వార్షిక ఆదాయం:**

ఐఎంఎఫ్ వివరాల ప్రకారం భారత తలసరి ఆదాయం 2013-14లో 1,438 యూఎస్ డాలర్లు ఉండగా 2025లో రెట్టింపు పెరిగి 2,880 డాలర్లకు చేరడం జరిగిందని స్పష్టం అవుతున్నది. ప్రైవేట్ వినియోగం, గ్రామీణాభివృద్ధి ఆధారంగా 2025-26లో భారత ఆర్థిక వ్యవస్థ 6.2శాతం వృద్ధి రేటును నమోదు చేయవచ్చని అంచనా వేస్తున్నారు. ప్రపంచ బ్యాంకు నిర్వచనం ప్రకారం పౌరుల తలసరి వార్షిక ఆదాయం 14,005 డాలర్లు ఉండాలని, భారత్‌లో కూడా తలసరి వార్షిక ఆదాయం ఆ స్థాయికి చేరి భారత్ కూడా అభివృద్ధి చెందిన దేశాల జాబితాలోకి చేరుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఆయోగ్ వికసిత్ రాజ్య ఫర్ వికసిత్ భారత్ 2047 నివేదిక ఆధారంగా 2047 నాటికి భారత్ ఆర్థిక వ్యవస్థ 30లక్షల కోట్ల డాలర్లకు చేరి వికసిత్ భారత్ 2047 లక్ష్యాలను అధిగమిస్తుందని




వివరిస్తున్నారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యాలను సుసాధ్యం మ్యాక్రోఎకనమిక్ గోల్స్, పౌరుల సాధికారత పెంచడం, సుస్థిర ఆర్థికాభివృద్ధికి చేయూత, టెక్నాలజీ ఇన్నొవేషన్ లీడర్‌షిప్, గ్లోబల్ లీడర్, విశ్వ బంధు, న్యాయపరమైన భద్రత/పాలన అందించడం లాంటివి దోహదపడతాయని అంచనా వేస్తున్నారు. ప్రపంచ దేశాల ఆర్థికవ్యవస్థల్లో 30.507 లక్షల కోట్ల డాలర్లతో అమెరికా ప్రథమ స్థానంలో ఉన్నది. 19.231 లక్షల కోట్ల డాలర్లతో 2వ స్థానంలో చైనా, 4.744 లక్షల కోట్ల డాలర్లతో జర్మనీ, 4.187 లక్షల కోట్ల డాలర్లతో 4వ స్థానంలో భారత్, 4.186 లక్షల కోట్ల డాలర్లతో 5వ స్థానంలో జపాన్, 3.839 లక్షల కోట్లతో యూకె 6వ స్థానం, 3.211లక్షల కోట్ల డాలర్లతో 7వ స్థానంలో ఫ్రాన్స్, 2.422 లక్షల కోట్లతో 8వ స్థానంలో ఇటలీ, 2.225 లక్షల కోట్లతో 9వ స్థానంలో కెనడా, 2.125లక్షల కోట్ల డాలర్లతో 10వ స్థానంలో బ్రెజిల్ దేశాలు నిలిచాయి. 2025లో ప్రపంచ అభివృద్ధి రేటు 2.8శాతం ఉండగా, 2026లో 3 శాతానికి చేరవచ్చని తెలుస్తున్నది. ఇతరదేశాలతో పోల్చితే భారత ఆర్థిక వ్యవస్థ గణనీయంగా పెరగడానికికారణాలుగా దేశీయ వినియోగం పెరగడం, ప్రభుత్వాల నిరంతర నిధులవిడుదల, సుస్థిరమైనవిదేశీ వాతావరణం, ద్రవ్యోల్బణం అదుపులో ఉండడం, ఉద్యోగకల్పనకు ప్రాధాన్యం ఇవ్వడం, పెట్టుబడులఆకర్షణ, పిఎం గతిశక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్, ఉత్పత్తి ఆధార ప్రోత్సాహాలు ఇవ్వడం లాంటి అంశాలు ప్రధానంగా దోహదపడుతున్నాయి. 2047 నాటికి యువభారతం అభివృద్ధి చెందిన దేశంగా నిలవడానికి మనదైన ప్రత్యేక నైపుణ్యత కలిగినయువశక్తిని సక్రమంగా వినియోగించుకోవాలి. 2028 కన్న ముందుగానే భారత్ 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశంగా నిలవాలని కోరుకుందాం, మనలో ప్రతి ఒక్కరం దానిని సుసాధ్యం చేయడానికి కృషి చేద్దాం. ●

# ఆకలి కేకలు పరిష్కరించలేమా ?

డి జె మోహన రావు

ఆకలి అనేది సమాజానికి పట్టిన ఒక శాపం. నాగరికత పురోగమిస్తున్నప్పటికీ ఆకలితో అలటిస్తున్న వారి సంఖ్య తగ్గడం లేదు. ఇది కేవలం కడుపు నింపే సమస్య కాదు. శారీరక, మానసిక సామాజిక జీవనాన్ని అతలాకుతలం చేసే అగ్నికీల. ఇది మానవాళి పురోగతికి అడ్డం పట్టే చేదు నిజం. ప్రపంచంలో ఆహారం పుష్కలంగా ఉన్నప్పటికీ, అదిఅందరికి చేరడం లేదు. యుద్ధాలు వాతావరణ విపత్తులు, ఆర్థిక మాంద్యాలు, లోతుగా పాతుకుపోయిన అసమానతలు ఆ ప్రధాన కారణాలు. 2004 గ్లోబల్ రిపోర్ట్ ఆన్ ఫుడ్ క్రైసిస్ ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 78.3 కోట్ల మంది ఆకలితో పోరాడుతున్నారు. 2023లో 28.2 కోట్ల మంది తీవ్రమైన ఆహార కొరతను ఎదుర్కొన్నారు. ప్రపంచ ఆహార వ్యవసాయ సంస్థ అంచనా ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా దాదాపు 42శాతం మంది ప్రజలు ఆరోగ్యకరమైన ఆహారాన్ని కొనుగోలు చేయలేకపోతున్నారు. ఇది మానవాళి సిగ్గుతో తలదించుకోవాల్సిన విషయం. అపారమైన వ్యవసాయ సంపద ఉన్న మన భారతదేశంలో ఆకలి పోషకాహార లోపం తీవ్ర సమస్యలు. గ్లోబల్ హంగర్ ఇండెక్స్, నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే 5 గణాంకాలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. మన దేశంలో సుమారు 16శాతం మంది పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. ఐదేళ్లలోపుపిల్లలలో 35.5శాతం మంది వయస్సుకి తగ్గ ఎత్తు లేరు. 19.3శాతం మంది ఎత్తుకి తగ్గ బరువు లేరు, మరియు 32.1శాతం మంది తక్కువ బరువుతో ఉన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆహార ఉత్పత్తిదారులలో ఒకటిగా ఉన్న మన దేశంలో ఈ పరిస్థితి ఆందోళన కలిగిస్తోంది. మహిళల విషయానికొస్తే ప్రపంచవ్యాప్తంగా కోటి మందికి పైగా మహిళలు, కౌమార బాలికలు పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. ఈ సంఖ్యలో మనదేశం నుంచి గణనీయమైన వాటా ఉంది. ఐదేళ్లలోపు పిల్లలలో సంభ వించే మరణాలలో దాదాపు 45శాతం పోషకాహార లోపు వల్లనే సంభవిస్తున్నాయని అంచనా. ఆకలికి ఆజ్యం పోసే కారణాలు ఆకలి సమస్యకు మూలాలు బహుముఖంగా ఉన్నాయి. వాతావరణమార్పులు, అస్తవ్యస్థమైన వర్ష పాతం, కరువులు, వరదలు, వడగాల్పులు వంటి రూపాల్లో ఆహార ఉత్పత్తిని నిరంతరం బెదిరిస్తున్నాయి. అతివృష్టి, అనావృష్టి రెండూ పంటలను నాశనం చేస్తున్నాయి. దీనికి తోడు, ఆర్థిక అసమానతలు, ద్రవ్యోల్బణం వలనపండ్లు, కూరగాయలు, పాలఉత్పత్తులు, ప్రొటీన్ అధికంగా ఉండే ఆహారాలు చాలా ఖరీదుగా మారి పేదలకు అందుబాటులో ఉండడం లేదు. ఈ ఆహార భద్రత లేమీ పేదరికాన్ని మరింత పెంచుతుం. పిల్లలను బడికి దూరం చేస్తుంది. పెద్దల పని సామర్థ్యాన్ని తగ్గిస్తుంది. సామాజికంగా, పోషకాహార లోపంతో బాధపడే పిల్లలు చదువులో వెనుకబడి జీవితాంతం తక్కువ సంపాదనతో జీవిస్తారు.



పెద్దలు అలసటతో ఏకాగ్రత లోపంతో బాధపడతారు. ఆకలి సమాజాలను రాజకీయ అస్థిరతకు, ఘర్షణలకు మరింత గురి చేస్తుంది. కడుపు నిండా తినే హక్కు ప్రతి మనిషికి ఉంది. ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల సార్వత్రిక ప్రకటన. ఆహార ప్రాథమిక మానవ హక్కుగా గుర్తిస్తుంది. కేవలం కడుపు నింపడం కాదు, ఆ కడుపు నింపే వ్యవస్థలకు ప్రాణం పోయాల్సిన సమయమిది. వ్యవస్థాగత మార్పులు ఆకలీసమస్యలకు తట్టుకుని, మళ్ళీ నిలబడేశక్తిని, బలాన్నికలిగించే వ్యవస్థలను తయారు చేయాలి. స్థితిస్థాపక ఆహార సరఫరా గొలుసులను నిర్మించడం, స్థిరమైన వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, వ్యవస్థాగత అసమానతలను పరిష్కరించడం ఇవన్నీ ఇందులో భాగం. వాతావరణ మార్పుల సుడిగుండంలో చిక్కుకుపోయి, ప్రతిరోజు బతుకు కోసం పోరాడుతున్న చిన్న రైతులకు ముఖ్యంగా మహిళలకు అండగా నిలబడాలి. స్థానిక ఆహార వ్యవస్థలకు వారే వెన్నెముక. వారికి వాతావరణ మార్పులను తట్టుకునే వ్యవసాయ పద్ధతులు, అప్పులు, సాంకేతికత మార్కెట్ అనుసంధానం మరింత సురక్షితమైన, సమానమైన ఆహార పంపిణీకి బాటలు వేస్తుంది. మహిళారైతులకు వనరులకు సమానప్రాప్యత ఉన్నప్పుడు, వ్యవసాయ ఉత్పత్తి 30శాతం వరకు పెరుగుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ప్రభుత్వ పథకాలు సమర్థ వంతమైన అమలు కీలక పాత్ర పోషిస్తాయి. మన భారతదేశం ఈసమస్యకు స్పందించే తీరులో స్వల్పకాలిక ఉపశమనం, దీర్ఘకాలిక వ్యవస్థాగత మార్పు రెండూ ఉండాలి. పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్, మధ్యాహ్న భోజన పథకం ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్మెంట్ సర్వీసెస్ వంటి పథకాలు కొంత వరకు ఫలితాలనిచ్చినా, వాటి అమలులో లోపాలు, లీకేజీలు ఇంకా అందరికి అందకపోవడం వంటి సమస్యలు ఉన్నాయి. పోషకాహార సున్నితమైన వ్యవసాయాన్ని ప్రోత్స హించడం, ఆహార వైవిధ్యాన్ని పెంచడం తక్షణ అవసరం. మూరుమూల గిరిజన ప్రాంతాలలో ఇనుము, ప్రోటీన్, సూక్ష్మపోషకాలు అధికంగా ఉండే ఆహారాలు లభించేలా చూసుకోవడం చాలా కీలకం. కేవలం ప్రభుత్వ విధానాలు మాత్రమే కాకుండా, ప్రైవేట్ రంగం కూడా ఆహార నష్టాన్ని వ్యర్థాలను తగ్గించడంలో, స్థానిక రైతులకు మద్దతు ఇవ్వడంలో పౌష్టికాహారాన్ని అందించే ఉత్పత్తులలో పెట్టుబడి పెట్టడంలో భాగస్వామ్యం వహించాలి. కరువుని తట్టుకునే, తక్కువ నీటితో పండే పంటల విత్తనాలను రైతులకు అందివ్వాలి. తక్కువ నీటిని వాడే డ్రిప్ ఇరిగేషన్ వంటి నూతన వ్యవసాయ పద్ధతులను ప్రవేశపెట్టాలి. పంటలు నష్టపోయి నా వారికి కొంత డబ్బు వచ్చేలా ఇప్పటి కంటే ఇంకా ఎక్కువ బీమాపథకాలు ఏర్పాటు చేయాలి. పండిన పంటను సరైన ధరకి అమ్ముకోవడానికి మార్కెట్లకు అనుసంధానం కల్పించాలి. చివరిగా, మన దేశంలో చాలా ఆహారం పండుతున్నా అది పేదలందరికీ సరిగా చేరడం లేదు. మధ్యలో వృథా అవుతోంది. లేదా దళారుల చేతుల్లోకి వెళ్లుతోంది. ఆహారం అందరికీ చేరేలా ఒక బలమైన వ్యవస్థ నిర్మించాలి. ఆకలి లేని రేపటి కోసం మనవంతు కృషి పేదరికం ఆకలికి దారితీసి, అది తిరిగి పేదరికాన్ని పెంచే ఈ ఆకలి చక్రాన్ని బద్దలుకొట్టాలి. ఆకలిని కేవలం ఆహార సమస్యగా కాకుండా సామాజిక, ఆర్థిక, పర్యావరణ న్యాయ సమస్యగా గుర్తించాల్సిన సమయం ఇది. మనం ప్రజలలో, ముఖ్యంగా అట్ట డుగు వర్గాల వారిలో పెట్టుబడి పెట్టాలి. ఇంకా ఉత్పాదక మైనవి మాత్రమే కాకుండా, అందరినీ కలుపుకు పోయే, సమానమైన, స్థిరమైన ఆహార వ్యవస్థలను నిర్మించాలి. ఏ బిడ్డ ఆకలితో ఉండకూడదు. ఏ తల్లి బలహీనంతో బిడ్డను కనకుండా ఏ రైతు ఒంటరిగా పోరాడకుండా చూసేందుకు మనం కట్టుబడి ఉందాం. ఎక్కడ ఆకలి ఉన్నా, అది మానవాళికి ముప్పు అని గుర్తుంచుకుందాం. మనచుట్టూ ఉన్న ఆకలి కేకలను విందాం, మనవంతు సాయం చేద్దాం. రేపటి తరం ఆకలి లేని సమాజంలో జీవించేలా మనవంతు కృషి చేద్దాం! ఈ మహత్తర కార్యంలో మనమంతా భాగమవుదాం. ●

# దివ్యాంగుల 'స్థానిక' సంక్షేమం అవసరం!

తరిగోపుల నారాయణస్వామి

భారత రాజ్యాంగం అందరికీ సమానత్వ హక్కును కల్పించినప్పటికీ, దివ్యాంగుల పట్ల సమాజం ఇంకా సంపూర్ణంగా ఆ మార్గంలో ప్రయాణించలేక పోతోంది. చట్టాలు ఉన్నప్పటికీ అవి ఆచరణలోకి రావడం చాలా ఆలస్యం అవుతోంది. కేంద్ర ప్రభుత్వం 2016లో దివ్యాంగుల హక్కుల చట్టం (The Rights of Persons with Disabilities Act, 2016)ను ప్రవేశపెట్టి, దివ్యాంగుల సమస్యలను చట్టపరంగా గుర్తించి, వారికి జీవితమంతా అవసరమైన భద్రత, హక్కులు కల్పించాలని సంకల్పించింది. ఈ చట్టం ప్రకారం దివ్యాంగుల శ్రేణులు 7 నుండి 21కి పెంచబడ్డాయి. శారీరక, మానసిక, వాక్య, ఆడిటరీ, విజువల్, బౌద్ధిక పరిమితులన్నీ ఇందులో కవర్ చేస్తూ సమగ్రతకు ప్రాధాన్యంఇచ్చారు. ఈ చట్టం ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాల్లో 4 రిజర్వేషన్, విద్యాసంస్థలలో 5 రిజర్వేషన్ కల్పించబడింది. కానీ ఈ రిజర్వేషన్లు అన్ని రాష్ట్రాల్లో సమంగా అమలవుతున్నాయా అన్నది అనుమానాస్పదం. విద్యారంగంలో దివ్యాంగుల ప్రవేశానికి ప్రత్యేక నిబంధనలు ఉన్నా, కొన్ని విశ్వవిద్యాలయాలు ఇంకా ఈ హక్కుల అమలులో వెనుకబడ్డాయి. ప్రత్యేక హాజరు మినహాయింపులు, స్కాలర్షిప్‌లు, సహాయక ఉపకరణాల కొరత స్పష్టంగా కనిపిస్తుంది. ఉపాధ్యాయుల నియామకాల్లో దివ్యాంగులకు రిజర్వేషన్ ఉన్నా, జాబితాలో పేర్లు ఉంటూ కూడా నియామకాలు జరగకపోవడం, "ఫిట్‌నెస్" అనే పేరుతో నిరాకరణలు జరగడం ఒకప్రధాన సమస్యగాఉంది. ఉద్యోగ నియామకాల విషయంలో, కొన్ని రాష్ట్రాల్లో దివ్యాంగుల కోటా ఖచ్చితంగా పాటించబడుతున్నా, మరికొన్ని రాష్ట్రాల్లో సమాచారం లోపం, అభ్యర్థుల శిక్షణలో వ్యత్యాసం, వ్యవస్థా లోపాలు వల్ల వారిని విస్మరిస్తున్నారు. బదిలీల విషయంలో, తెలంగాణ, తమిళనాడు వంటి రాష్ట్రాలు దివ్యాంగులకు స్థానికంగా ఉద్యోగం కొనసాగించే అవకాశాలు కల్పిస్తున్నా, ఆంధ్రప్రదేశ్ అలాగే ఉత్తరాది రాష్ట్రాల్లో ఇంకా నిబంధనల పటిష్టత కనిపించదు. దివ్యాంగులకు ఉద్యోగంలో బదిలీ సమయంలో కుటుంబ పరిస్థితులు, ఆరోగ్య అంశాలను పరిగణనలోకి తీసుకోవడం చట్టబద్ధమైనఅవసరం. కానీ ప్రస్తుతానికి ఇది అధికారులు ఇష్టానుసారంగా నిర్ణయించు



కుంటున్నారు. ఆరోగ్యరంగంలో దివ్యాంగుల అవసరాలను తీర్చేందుకు ప్రత్యేక కేంద్రాలు అవసరం. కానీ గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సదుపాయాలు, వైద్యుల అవగాహన లోపించడం వల్ల వారు అనారోగ్యంతో నిర్లక్ష్యగా జీవిస్తున్నారు. ఆస్తులరక్షణ విషయంలో దివ్యాంగుల పట్ల అసహనం, దుర్వినియోగం కనిపిస్తోంది. కొందరు వారిని మానసికంగా బలహీనులుగా అర్థం చేసుకుని వారిపై అక్రమ ఆస్తి ఆక్రమణలకు పాల్పడుతున్నారు. దివ్యాంగులపై శారీరక, మానసిక దాడులపై చట్టం కఠినంగా వ్యవహరించాల్సి ఉన్నా, పోలీస్ వ్యవస్థ స్పందన శీఘ్రంగా ఉండడం లేదు. విచారణలో నిర్లక్ష్యం ప్రధాన సమస్యలు. ఉపాధి అవకాశాల విషయానికి వస్తే, దివ్యాంగులకు ప్రత్యేకంగా వృత్తిపరమైన శిక్షణ కేంద్రాలు, సబ్సిడీలతో ఉపకరణాలు అందించాల్సిన అవసరం ఉంది. కానీ చాలా చోట్ల అవి హక్కులుగా కాక, దాతృత్వంగా చూపబడుతున్నాయి. పాఠశాలలు, కాలేజీలు, ప్రభుత్వ కార్యాలయాలు భౌతికంగా ప్రాప్తించదగినవిగా ఉండాలన్నది చట్టం స్పష్టంగా చెబుతోంది. కానీ అందులో చాలాచోట్ల ర్యాంప్‌లు, లిఫ్ట్‌లు, ప్రత్యేక టాయిలెట్లు లేవు. కేంద్రం రూపొందించిన నేషనల్ పాలసీ ఫర్ పర్సన్స్ విత్ డిసెబిలిటీస్ దేశవ్యాప్తంగా సమానంగా అమలుకావాలంటే, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. కానీ కొన్ని రాష్ట్రాలు ఇంకా నిబంధనల రూపకల్పన దశలోనే ఉన్నాయన్నది నిజం. అనేక మార్గాలలో చట్టాల అమలు విఫలమవుతున్నప్పటికీ, కొన్ని రాష్ట్రాలు మంచి మోడల్‌గా నిలుస్తున్నాయి. కేరళ, తమిళనాడు, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలు దివ్యాంగుల సంక్షేమంలో ముందున్నాయని చెప్పొచ్చు. చట్టం అమలు కంటే మించినది సమాజంలో మార్పు. సామాజిక అవగాహన పెరగాలి. కుటుంబ సభ్యులు, ఉద్యోగులు, ప్రజలు దివ్యాంగులను ఒక పౌరునిగా గౌరవించే దిశగా దృష్టి మార్చాలి. పత్రికలు, మీడియాలో దివ్యాంగుల సమస్యలను కవర్ చేయడం, పరిష్కార మార్గాలను చర్చించడం వల్ల ప్రభుత్వాలపై ఒత్తిడి ఏర్పడుతుంది. ఇది ప్రజా అవగాహన పెంచడానికి ఉపయోగపడుతుంది. "దివ్యాంగుల కోసం కాదు-దివ్యాంగులతో పాటు" అనే దృక్పథం మన చట్టాలలో, విధానాలలో, వ్యవహారాలలో నిబద్ధంగా ఉంటేనే ఈ దేశం నిజంగా సమానతకు నిలు వెత్తు ఒక మంచి సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తుంది. ●

# ప్రభుత్వ ఏర్పాటుకు 44 మంది ఎమ్మెల్యేలు సిద్ధం



## గవర్నర్‌కు వినతిపత్రం

## మణిపూర్‌లో కొత్త రాజకీయం

**ఇంఫాల్, మే 28:** మణిపూర్‌లో తీవ్రతరం అవుతున్న ఆర్థిక, రాజకీయసంక్షోభం రోజుకో కొత్తమలుపు తిరుగుతోంది. మణిపూర్ ప్రభుత్వం పేరును చెరిపివేసిన భద్రతా బలగాల చర్యలతో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలకు తాళాలు వేసారు. మరోపక్క మణిపూర్ సిఎం బీరేన్‌సింగ్ రాజీనామాతో ప్రస్తుతం రాష్ట్రపతి పాలన కొనసాగుతోంది. ఇపుడు ఒక్కసారిగా రాజకీయాలు మారిపోయాయి. 44 మంది ఎమ్మెల్యేలు మణిపూర్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని రాష్ట్రగవర్నర్ అజయ్‌కుమార్ భల్లాను కలిసి వినతిపత్రం ఇచ్చారు. బిజెపిఎమ్మెల్యే థోక్‌చోమ్ రాధేశ్యాంసింగ్ తాము ప్రభుత్వం ఏర్పాటుచేస్తామని గవర్నర్‌ను కలిసి తెలిపారు. బిజెపినుంచి ఎనిమిదిమంది ఎమ్మెల్యేలు, మేఘాలయ సిఎం కోన్రాడ్ సంగ్మా ఎన్‌పిపినుంచి ఒకరు, మరొకరు స్వతంత్ర ఎమ్మెల్యేకూడా ఉన్నారు సపమ్ నిషికాంతసింగ్ స్వతంత్ర ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ పాపులర్‌ప్రభుత్వం ఏర్పాటుకోసం గవర్నర్‌ను కలిసి విజ్ఞప్తిచేసినట్లు తెలిపారు. మణిపూర్ శ్రేయస్సుకోసమే ఎమ్మెల్యేంతా కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు సిద్ధం అవుతున్నారని చెప్పారు. 22 మంది ఎమ్మెల్యేలు సంతకాలున్న పత్రాన్ని గవర్నర్‌కుఇచ్చామని తెలిపారు. ప్రధాని నరేంద్రమోడీకి సైతం ఇదే పత్రం ఇచ్చామన్నారు. ఇక్కడ అందరూ లేకపోయినా అందరూ మాతోనే ఉన్నారని అందరూ తమకు మద్దతు తెలుపుతారని వీరంతా కూడా పాపులర్ ప్రభుత్వం ఏర్పాటుకావాలని, మణిపూర్‌ప్రజల శ్రేయస్సు కోసం ఈ ప్రభుత్వం ఏర్పాటుకావాలని కోరుతున్నారని స్వతంత్ర ఎమ్మెల్యే చెప్పారు. 60 మంది సభ్యులున్న అరుణాచల్ అసెంబ్లీలో 44 మంది ఎమ్మెల్యేలు ప్రభుత్వం ఏర్పాటుకు మద్దతిచ్చేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. బిజెపి సిఎం ఎన్ బీరేన్‌సింగ్ గవర్నర్‌ను రాజ్‌భవన్‌లో కలిసిన తర్వాత ఈ పరిణామాలు చోటుచేసుకున్నాయి. సింగ్ గవర్నర్ భల్లాను కలిసి రాష్ట్రంలో కొనసాగుతున్న అశాంతిపై చర్చలుజరిపారు. రెండురోజుల ముందు మైయిటీ గ్రూప్ కోఆర్డినేటింగ్ కమిటీ ఆన్ మణిపూర్ ఇంటిగ్రిటీ కోకోమి గవర్నర్‌ను బాయ్‌కాట్‌చేయాలని పిలుపునిచ్చింది. ఈ పిలుపును అనుసరించి ప్రజలు ర్యాలీలు, కొవ్వొత్తుల ర్యాలీలు నిర్వహించారు. అలాగే కొన్ని చోట్ల బైఠాయింపు జరిపి నిరసనలు తెలిపారు. ప్రభుత్వరంగంలోని బస్సులపైపేర్లను తొలగించాలని చెప్పడంపై వీరంతా భగ్గుమంటున్నారు. రాష్ట్రప్రభుత్వం ఈసంఘటనపై దర్యాప్తునకు ఆదేశించింది. కోకోమి ఈ సంఘటన వెనుక ఉన్నట్లు గుర్తించారు. గవర్నర్ వెంటనే క్షమాపణలు చెప్పాలని, ప్రధాన కార్యదర్శి పికెసింగ్, భద్రతా సలహాదారు కుల్‌దీప్ సింగ్, డిజిపి రాజీవ్‌సింగ్ ఈ సంఘటనలకు బాధ్యత వహించి రాజీనామాచేయాలని కోరారు. గడచిన ఫిబ్రవరి 13నుంచి రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన కొనసాగుతున్న సంగతి తెలిసిందే. 2023 మే 3వ తేదీనుంచి ఉధృతంగా జరుగుతున్ననిరసనలు 250 మందివరకూ చనిపోగా 60వేలమందికిపైగా నిరాశ్రయులయ్యారు.



### 51వ రాష్ట్రంగా చేరితే

# కెనడాకు గోల్డెన్‌డోమ్ ఫ్రీ!

## ట్రంప్ భారీ ఆఫర్

**వాషింగ్టన్, మే 28:** భూమి, అంతరిక్షం నుంచి అమెరికా గగతలంపై నిఘా ఉంటేందుకు అత్యంత ఆధునిక రక్షణ కవచం గోల్డెన్ డోమ్‌ను రెడీ చేసేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలోనే ఈ ప్రాజెక్ట్‌లో చేరేందుకు కెనడా కూడా ఆసక్తి కనబర్చింది. దీనిపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందిస్తూ, 51వ రాష్ట్రంగా చేరితే, గోల్డెన్ డోమ్‌ను ఉచితంగా పొందొచ్చని పేర్కొన్నారు. లేదంటే 61 బిలియన్ డాలర్లు ఖర్చు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ విషయాన్ని తన సొంత సోషల్‌మీడియా ట్రూత్ సోషల్‌లో పోస్ట్ చేశారు.

మా అద్భుతమైన గోల్డెన్‌డోమ్ వ్యవస్థలో భాగం కావాలంటే కెనడాకు 61 బిలియన్ డాలర్లు ఖర్చు అవుతుందని చెప్పా. కానీ, అమెరికాకు 51వ రాష్ట్రంగా మారితే దీనికి జీరో డాలర్లు ఖర్చువుతాయి. వారు ఈ ఆఫర్‌ను పరిశీలుస్తున్నారని ట్రంప్ పోస్ట్ చేశారు. ట్రంప్ వ్యాఖ్యలపై కెనడా నుంచి ఎటువంటి స్పందన రాలేదు. గోల్డెన్ డోమ్‌కు 175 బిలియన్ డాలర్లు ఖర్చు అవుతుంది. గోల్డెన్ డోమ్ వ్యవస్థ భూమి, అంతరిక్షం నుంచి అమెరికా గగనతలంపై నిఘా ఉంచుతుంది. తమ దేశం వైపు వచ్చే క్షిపణులు, ఇతర ముప్పులను ముందుగానే గుర్తిస్తుంది. చాలావరకు అవి టేకాఫ్ అవ్వక ముందే లేదా మార్గమధ్యలోనే వాటిని ధ్వంసం చేసే సత్తా గోల్డెన్ డోమ్ వ్యవస్థకు ఉంటుంది. ఈ వ్యవస్థలో అంతరిక్షం నుంచి ప్రయోగించే ఇంటర్ సెప్టర్ల నెట్‌వర్క్ అత్యంత కీలకం. వీటిల్లో లేజర్ ఆయుధాలు కూడా ఉండే అవకాశాలు ఉన్నాయి.

ఇదొక రకంగా రోనాల్డ్ రీగన్ ప్రతిపాదించిన స్టార్ వార్స్ వ్యవస్థ లాంటిదే. యూఎస్ విశాలమైన దేశం కాబట్టి అన్ని నగరాలు గోల్డెన్ డోమ్ కింద కవర్ అవ్వాలంటే అంతరిక్షంలో ఇంటర్‌సెప్టర్లతో ఓనెట్‌వర్క్‌నే సృష్టించాల్సి ఉంటుందని బ్రూకింగ్స్ ఇన్‌స్టిట్యూట్‌లో ఫారెన్ పాలసీ ప్రోగ్రామ్ పరిశోధన విభాగం డైరెక్టర్ మిషెల్ ఓ హన్‌లోన్ వెల్లడించారు. లేజర్లను అంతరిక్షంలోకి పంపడం అంత తేలికైన విషయం కాదన్నారు. అందుకోసం భారీగా ఇంధనం, అద్దాలు, ఇతర సామగ్రిని భారీ మొత్తంలో అంతరిక్షంలోకి పంపాల్సి ఉంటుందన్నారు.

కాగా, గోల్డెన్ డోమ్‌ను చైనా, రష్యా, ఇరాన్, ఉత్తర కొరియా నుంచివచ్చే ముప్పులను ఎదుర్కోవడం కోసమే రెడీ చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌ను చైనా, రష్యా తీవ్రంగా వ్యతిరేస్తున్నాయి. ఇవి తీవ్రస్థాయిలో అస్థిరతలను సృష్టిస్తాయని, అంతరిక్షాన్ని యుద్ధ క్షేత్రంగా మార్చేస్తుందని ఆయా దేశాలు మండిపడుతున్నాయి.

# హార్వర్డ్ వర్సిటీకి ట్రంప్ మరోషాక్

## 100 మిలియన్ డాలర్ల కాంట్రాక్టు రద్దు

**వాషింగ్టన్, మే 28:** హార్వర్డ్ యూనివర్సిటీకి డోనాల్డ్ ట్రంప్‌నేతృత్వంలో అమెరికా ప్రభుత్వం వరుస షాక్‌లు ఇస్తోంది. ఇప్పటికే వర్సిటీపై పలు ఆంక్షలు విధించిన ట్రంప్ సర్కారు తాజాగా సంచలన నిర్ణయం తీసుకుంది. హార్వర్డ్ విశ్వవిద్యాలయంతో కుదుర్చుకున్న 100 మిలియన్ డాలర్ల విలువైన కాంట్రాక్ట్‌లను రద్దు చేసుకోవాలని ట్రంప్ యంత్రాంగం ఆదేశించినట్లు ఓ సీనియర్ అధికారి తెలిపారు. కాంట్రాక్ట్‌లను సమీక్షించి ప్రత్యామ్నాయ సంస్థలను ఎంపిక చేయాలని సాధారణ పరిపాలన శాఖ ఒక ముసాయిదా లేఖను పంపిందని చెప్పారు. హార్వర్డ్ విశ్వవిద్యాలయంతో తొమ్మిది ఏజెన్సీలు 30 కాంట్రాక్ట్‌లు కుదుర్చుకున్నట్లు మరో అధికారి తెలిపారు. అందులో డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్‌కు చెందిన అధికారులకు ఎగ్జిక్యూటివ్ శిక్షణ కాంట్రాక్ట్ కూడా ఉందని చెప్పారు. కాంట్రాక్ట్‌ల విలువ 100 మిలియన్ డాలర్లు వరకు ఉంటుందని తెలిపారు. ఇప్పటికే ట్రంప్ సర్కార్ హార్వర్డ్, కొలంబియా, బ్రౌన్ సహా తొమ్మిది ప్రముఖ విశ్వవిద్యాలయాలకు 2.6 బిలియన్ డాలర్ల ఫెడరల్ గ్రాంట్లను రద్దు చేసింది.

# మోడీకి చెంచాగిరీ చేస్తున్న శశిథరూర్

## కాంగ్రెస్‌నేత ఉదిత్‌రాజ్ ధ్వజం



**న్యూఢిల్లీ, మే 28:** కాంగ్రెస్ సీనియర్ నేత, తిరువనంతపురం ఎంపీ శశిథరూర్ ఇప్పుడు సొంత పార్టీ నేతల నుంచే తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటున్నారు. అఖిలపక్ష బృందానికి సారథి హోదాలో ఆయన ప్రస్తుతం విదేశాల్లో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా తాజాగా పనామా సిటీలో థరూర్ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ నేత ఉదిత్ రాజ్ ఖండించారు. 26 మంది భారతీయ మహిళల సిందూరాన్ని పాక్ ఉగ్రవాదులు చెరిపేశారు. అందుకే భారత ప్రధాని మోడీ ఆపరేషన్ సిందూర్ చేపట్టారు. చెరిగిపోయిన భారతీయ మహిళల సిందూరపు రంగును హంతకులు, ఉగ్రవాదులు, కుట్రదారుల రక్తపు రంగుతో సమం చేసేందుకే ఆ ఆపరేషన్‌ను నిర్వహించారని పనామా సిటీలో శశిథరూర్ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలను ఉదిత్ రాజ్ తప్పుపట్టారు. శశి థరూర్ బిజెపికి సూపర్ స్పోక్స్‌పర్సన్‌గా మారిపోయారని కాంగ్రెస్‌నేత ఉదిత్‌రాజ్ ధ్వజమెత్తారు. మోడీజీకి చంచాగిరి చేసే విషయంలో బిజెపి నాయకులను శశిథరూర్ మించిపోయారని విమర్శించారు. మిలిటరీ ఆపరేషన్లు, సర్జికల్ స్ట్రైక్‌లు చేసినప్పుడు గత కేంద్ర ప్రభుత్వాలు ఏంచేసేవో థరూర్‌కు తెలుసా, ఇప్పటి మోడీ ప్రభుత్వమైతే ఆర్మీ ఏం చేసినా తానే క్రెడిట్ తీసుకుంటోంది. దానిపై పెద్దఎత్తున ప్రచారం చేసుకుంటోంది. బిజెపి చేస్తున్న ఈ ప్రచార విన్యాసాలకు శశిథరూర్ ప్రతినిధిగా మారిపోయారని ఉదిత్ రాజ్ అన్నారు.. ఉదిత్ రాజ్ ఒక మాజీ ఎంపీ. ఆయన గతంలో బిజెపిలోనే ఉండేవారు. మన దేశం దాదాపు గత నాలుగు దశాబ్దాలుగా ఉగ్రదాడులనుఎదుర్కొంటోంది. వాటివల్ల మనం ఎంతో బాధపడ్డాం.

ఎన్నో నష్టాలకు గురయ్యాం. వీటి గురించి అన్ని దేశాలకు చెప్పుకుంటే పెద్దగా ప్రయోజనమేం ఉండదు. భారత్‌లో ఉగ్రదాడులు చేయించేందుకు కుట్రపన్నుతున్న వాళ్లపై ప్రత్యక్ష ఒత్తిడిని పెంచాలి. ఇప్పటి వరకు జరిగిన ఉగ్రదా డుల్లో భాగస్తులైన తీవ్రవాదులను గుర్తించి శిక్ష పడేలా చేయాలని కామెంట్స్ చేశారు. భారత్‌లో ఉగ్రదాడికి పాల్పడితే వెంటనే తగిన మూల్యాన్ని చెల్లించుకోవాల్సి వస్తుందని పాకిస్థాన్ ఉగ్రవాదులు గ్రహించారు.

# వర్షాకాల సమావేశాల్లోనే జస్టిస్ వర్మపై అభిశంసన తీర్మానం!



**న్యూఢిల్లీ, మే 28:** జడ్జి ఇంటిఆవరణలో నోట్లకట్టల కేసుకు సంబంధించి ప్రధాన బాధ్యుడిగా ముగ్గురుసభ్యుల కమిటీ నిర్ధారించిన జస్టిస్ యశ్వంత్‌వర్మపై ఎన్డీయే సర్కారు అభిశంసన తీర్మానానికి ప్రతిపాదనలు సిద్ధంచేస్తోంది. రానున్న వర్షాకాల సమావేశాల్లోనే ఈ అభిశంసనను ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. తన అధికార నివాసంలో నోట్లకట్టలు లభించాయన్న తీవ్రస్థాయి ఆరోపణలు రావడంతో ఆయనపై విచారణజరిగిన సంగతి తెలిసిందే. అలహాబాద్ హైకోర్టుకు ఆయన్ను తిరిగి పంపించడం, ఆయనకు ఎలాంటి కీలక బాధ్యతలు అప్పగించకపోవడంవంటి సంఘటనలు జరిగాయి. అంతేకాకుండా ఆయనపై విచారణకు నియమించిన ముగ్గురుసభ్యుల కమిటీ, సుప్రీంకోర్టు అప్పటి సిజెఐ సంజీవ్‌ఖన్నా సిఫారసులు కూడా కేంద్ర న్యాయశాఖకు వెళ్లాయి. అలాగే జస్టిస్ వర్మ స్పందించకపోవడాన్ని కూడా త్రీమెన్ కమిటీ పరిగణనలోనికి తీసుకుంది. వీటన్నింటిన నేపథ్యంలో ప్రభుత్వం పదవీచ్యుతికి అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెడుతోంది. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్, హోంమంత్రి అమిత్‌షాలు ఇటీవలే రాష్ట్రపతి ద్రౌపది ముర్మూతో సమావేశం అయ్యారు. దీనితో జడ్జిపై అభిశంసన తీర్మానం ప్రతిపాదిస్తున్నారన్న వార్తలు గుప్పుమన్నాయి. జస్టిస్‌వర్మకు ముగ్గురు సభ్యుల కమిటీ క్లీన్‌చిట్ ఇవ్వలేదు. ఫోటోలు, కాలిన నోట్లు ఉన్న విడియోలు జడ్జి నివాసం నుంచే స్వాధీనం చేసుకున్నారు. జస్టిస్ వర్మ రాజీనామాచేయకపోవడం, ఎఫ్ఐఆర్ ఇప్పటికీ నమోదుకాకపోవడం వంటి అంశాలు జస్టిస్ వర్మపై అభిశంసనకు మార్గం వేసాయి.

# ఎంఎన్ఎం అధినేత కమల్‌హాసన్ రాజ్యసభకు

## అధికారిక ప్రకటన చేసిన డిఎంకె పార్టీ!



**చెన్నై, మే 28:** మక్కల్ నీది మయ్యం పార్టీ అధినేత, ప్రముఖ నటుడు కమల్‌హాసన్ రాజ్యసభకు వెళ్లనున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో డిఎంకెతో కుదిరిన ఒప్పందం ప్రకారం ఎంఎన్ఎంకు ఎగువసభ స్థానం కేటాయించారు. ఈ విషయాన్ని డిఎంకె-ఎంఎన్ఎం ఖరారు చేశాయి. ఎనిమిది రాజ్యసభ స్థానాలకు జూన్ 19న ఎన్నికలు జరగనున్నాయి. తమిళనాడులో ఆరు, అస్సాంలో రెండు సీట్లు వీటిల్లో ఉన్నాయి. తమిళనాడుకు చెందిన అన్బుమణి రామదాస్, ఎం.షణ్ముగం, ఎన్ చంద్ర శేఖరన్, ఎం.మహమ్మద్ అబ్దుల్లా, పి.విల్సన్, వైగో ఎగువసభ పదవీకాలం జులై 25తోముగుస్తుంది. ప్రస్తుతం ఆరాష్ట్ర అసెంబ్లీలో డిఎంకెకు 134 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. దాంతో నాలుగు స్థానాలను ఆ పార్టీనే దక్కించుకుంటుందని తెలుస్తోంది. ఇదిలా ఉంటే విపక్ష ఇండియా కూటమిలో ఎంఎన్ఎం భాగం. గతేడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తమిళనాడులో డిఎంకె, కాంగ్రెస్ కూటమికి మద్దతు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఒప్పందంలో భాగంగా రాష్ట్రంలోని 39 లోక్‌సభ స్థానాలు, పుదుచ్చేరిలోని ఒకస్థానంలో ఎంఎన్ఎం ప్రచారం చేసింది. 2025 ఎగువసభ ఎన్నికల్లో ఎంఎన్ఎం పార్టీకి రాజ్యసభ స్థానం ఇచ్చేందుకు డిఎంకె నేతృత్వంలోని కూటమి అంగీకరించింది. ఆయన 2018లో ఎంఎన్ఎం పార్టీని స్థాపించారు. అవినీతి వారసత్వ రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాడేందుకు, గ్రామాల సాధికారత కోసం దీనిని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అన్నాడిఎంకెకు ప్రస్తుతం తమిళనాడు అసెంబ్లీలో ఉన్న ఎమ్మెల్యేల బలంతో ఒక్క రాజ్యసభ ఎంపి గెలుస్తుంది. ఒకవేళ మరో అభ్యర్థిని కూడా గెలిపించుకోవాలని భావిస్తే అది బిజెపి, పిఎంకె ఎమ్మెల్యేల సహకారం తీసుకోవాల్సి ఉంటుంది. బిజెపి ప్రస్తుతం అన్నాడిఎంకె పక్షానే ఉంది.



## త్రైపాక్షిక చర్చలైనాసరే

# మేం సిద్ధమే

### ట్రంప్‌తోపాటు పుతిన్‌తో కూడా చర్చలకు జెలెన్‌స్కీ రెడీ

**కీవ్, మే 28:** రష్యా ఉక్రెయిన్ మధ్య కాల్పుల విరమణకు ప్రయత్నాలు జరుగుతున్న తరుణంలో పుతిన్‌సేనలు మాత్రం ఉక్రెయిన్‌పై విరుచుకుపడుతున్నాయి. ఈదశలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తాజా ప్రతిపాదనలు చేసారు. ద్వైపాక్షిక చర్చలు పుతిన్‌కు ఇష్టం లేకపోతే త్రైపాక్షిక చర్చలైనా పర్వాలేదని, ఏ తరహా సమావేశానికి అయినా నేను సిద్ధమేనని జెలెన్‌స్కీప్రతిపాదించారు. తనతోపాటు పుతిన్ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ కలిసి చర్చల్లో పాల్గొనాలనే ఉద్దేశంలో ఆయన పిలుపునిచ్చారు. అలాగే శాంతి ఒప్పందానికి రాకుండా ముందుకువెళుతున్న రష్యాపై ఆంక్షలు విధించాలని డిమాండ్ చేసారు. పుతిన్ దూకుడుపై అమెరికా అధ్యక్షుడు కూడా అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఆయన నిప్పుతో చెలగాటం ఆడుతున్నారన్నారు. ఇక్కడ నేను లేకుండా ఉండి ఉంటే రష్యాకు చాలా విఘాతం కలిగి ఉండేదని, చాలా నష్టంజరిగేదని అన్నారు. ఈ విషయం పుతిన్ తెలుసుకోవడంలేదని ట్రంప్ అన్నారు. ఉక్రెయిన్‌పై రష్యా అతిపెద్ద వైమానిక దాడిచేసినవైనంపైనా ట్రంప్ తీవ్రస్థాయిలో స్పందించారు. పుతిన్‌తో తనకు మంచి సంబంధాలే ఉన్నాయని, కానీ కొన్నిసార్లు ఆయనకు ఏం అవుతుందో అర్థం కావడంలేదని, పూర్తిగా పిచ్చిపట్టినట్లు వ్యవహరిస్తున్నారని, అవసరం లేకపోయినా అనేకమందిని చంపేస్తున్నారన్నారు. కేవలం సైనికులగురించి మాత్రమే కాదని, కారణం లేకపోయినా ఉక్రెయిన్ నగరాలపై క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడుతున్నారని ఉక్రెయిన్‌లో కొంతభూభాగం కాదు ఆ దేశం మొత్తం స్వాధీనంచేసుకోవాలని కోరుకుంటున్నాడని ధ్వజమెత్తారు. ఇది రష్యా పతనానికే దారితీస్తుందని హెచ్చరించారు. రష్యా ఉక్రెయిన్‌ల మధ్య తక్షణమే కాల్పుల విరమణ చర్చలు ప్రారంభం అవుతాయని కొన్ని రోజులక్రితమే ట్రంప్‌ప్రకటించారు. అయితే అందుకు తగినట్లుగా అడుగులు పడలేదు.

# సౌదీ పర్యటనలో గులాం నబీకి అస్వస్థత!



**రియాద్(సౌదీ)మే 28:** ఉగ్రవాదానికి వెన్నుదన్నుగా నిలుస్తున్న పాకిస్థాన్ తీరును అంతర్జాతీయ వేదికలపై ప్రపంచ దేశాలకు తెలియజేసేందుకుగాను ఎంపిల బృందాలు విదేశాల్లో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ కమిటీల్లో ఒకకమిటీ సౌదీ అరేబియాలో పర్యటిస్తోంది. ఎంపిల బృందంలో సీనియర్‌నేత గులాం నబీ ఆజాద్ అస్వస్థతకు గురయ్యారు. దీనితో ఆయనను రియాజ్‌లోని ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. ఎంపి ఆజాద్‌కు అస్వస్థతపై కమిటీ సభ్యుడు పాండా మాట్లాడుతూ ఆయన ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందన్నారు. ఆయన వైద్యులపర్యవేక్షణలో ఉన్నారని వివరించారు. మరికొన్ని పరీక్షలు చేయాల్సి ఉందని వైద్యులుచెప్పారని బైజయంత్ పాండా తెలిపారు. బహ్రెయిన్, కువైట్ పర్యటనల్లో ఆయన ఎంతో కృషిచేసారని పాండా చెప్పారు. అయితే సౌదీ అలాగే అల్జీరియాల్లో నిర్వహించే సమావేశాలకు ఆజాద్ హాజరు కాలేరని ఎంపిపాండా వివరించారు. కాగా తన పర్యటనల్లో పాకిస్థాన్‌పై గులాంనబీ ఆజాద్ ఘాటైన విమర్శలుచేసారు. ప్రపంచ వ్యాప్తంగా నివసిస్తున్న ఉగ్రవాదులకంటే పాకిస్తాన్‌లో అత్యధికంగా ఉగ్రవాదులున్నారన్నారు. భారత్‌లో ఉద్రిక్తతలు, అశాంతిని రేకెత్తించేందుకు పాకిస్తాన్ ప్రయత్నాలుచేస్తోందన్నారు. ఉగ్రవాదంపై పాకిస్థాన్ తప్పుడు సమాచారంవ్యాప్తిచేస్తోందని మండిపడ్డారు. ఇదే ఆదేశం అసలు వైఖరి అన్నారు. తమ పర్యటనలవల్ల పాక్‌ప్రచారం పూర్తిగా అవాస్తవమని ప్రపంచదేశాలకు అర్థం అయిందని ఆజాద్ అన్నారు.

# ఇరాన్‌లో ముగ్గురు పంజాబీలు మిస్సింగ్!



**న్యూఢిల్లీ, మే 28:** పంజాబ్‌లోని సంగ్రూర్‌నుంచి హోషియార్‌పూర్; ఎస్‌బిఎస్‌నగర్‌లనుంచి ఇరాన్‌కువెళ్లి ముగ్గురు భారతీయుల ఆచూకీ గల్లంతయింది. టెహ్రాన్‌లోని భారత దౌత్యకార్యాలయం ఈసమాచారాన్ని ధృవీకరించింది. అత్యవసరంగా వారిని గుర్తించేందుకు గాలింపు ముమ్మరం చేసినట్లు ప్రకటించింది. హుషన్‌ప్రీత్ సింగ్, జస్‌పాల్‌సింగ్, అమృత్‌పాల్ సింగ్‌లు ఈ ముగ్గురూ కూడా పంజాబ్‌లోని సంగ్రూరు, జస్‌పాల్‌సింగ్, హోషియార్‌పూర్‌లనుంచి ఇరాన్‌కు వచ్చినట్లు తేలింది. ఈనెల ఒకటవ తేదీనుంచి కూడా వారు అదృశ్యం అయ్యారు. టెహ్రాన్‌లో వారు ల్యాండ్ అయినప్పటినుంచి కూడా కనిపించడంలేదని తేలింది. కుటుంబసభ్యులు ఎంబసీ అధికారులకు సమాచారం అందించారు. ఇరాన్‌కు వెళ్లిన తమ సభ్యులు కనిపించడంలేదని, వారి ఆచూకీ వివరాలు వెంటనే చెప్పాలని కోరాయి. ఇరాన్ యంత్రాంగంతో భారత్ ఎంబసీ అధికారులు అత్యవసర సమస్యగా లేవనెత్తారు. వారికి పూర్తి భద్రత కల్పించాలనికూడా ఇరాన్‌ను కోరారు. పంజాబ్‌లో ఒక ఏజెంట్ ఈ ముగ్గురికి ఆస్ట్రేలియా పంపిస్తానని దుబాయి ఇరాన్ రూటులో వారిని ఆస్ట్రేలియం పంపిస్తానని చెప్పాడు. మార్గమధ్యంలో ఇరాన్‌లో బస చేయాల్సి ఉంటుందని చెప్పాడు. ఈనెల 1వ తేదీ ఇరాన్‌లో ల్యాండ్ అయిన వెంటనే వారు కిడ్నాప్‌కు గురయ్యారు.

వారిని కిడ్నాప్ చేసారని కోటి రూపాయలు ఇవ్వాలని బెదిరిస్తున్నారని చెప్పారు. పసుపు రంగు తాళ్లతో కట్టివేసి, వారి మోచేతులనుంచి రక్తం కారుతున్న విడియోలను చూపించారని, వారు కోరిన సొమ్ము పంపించకపోతే ముగ్గురినీ హత్యచేస్తామని బెదిరించారన్నారు.

కిడ్నాపర్ల ఫోన్లతోనే వారు కుటుంబీకులతో మాట్లాడగలుగుతున్నారు. ఈనెల 11వ తేదీ నుంచి ఈ కుటుంబాలతో మళ్లీ వారి పిల్లలు కాంటాక్టులోకి రాలేదు. వీరిని ప్రలోభపెట్టి ఆస్ట్రేలియా పంపిస్తానని చెప్పిన ఏజెంట్ కూడా పరారీలో ఉన్నట్లు తేలింది.

## చెన్నై ఎయిర్‌పోర్టులో ఎయిర్ ఇండియా

# విమానానికి తప్పిన ముప్పు

**చెన్నై, మే 28:** చెన్నై విమానాశ్రయంలో బుధవారం ఉదయం ప్రమాదం తృటిలో తప్పింది. సింగపూర్ నుంచి 180 మంది ప్రయాణికులతో వస్తున్న ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానం ల్యాండింగ్ సమయంలో సమస్యలు తలెత్తడంతో ఒక్కసారిగా ఉత్కంఠ నెలకొంది. అయితే, పైలట్ల సమయస్ఫూర్తితో విమానం సురక్షితంగా ల్యాండ్ అవ్వడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. సింగపూర్ నుంచి బయలుదేరిన ఎయిర్‌బస్ విమానం బుధవారం ఉదయం 10:15 గంటలకు చెన్నై విమానాశ్రయంలో ల్యాండ్ కావాల్సి ఉంది. అయితే, ల్యాండింగ్‌కు సిద్ధమవుతున్న సమయంలో విమానం వేగంగా కిందికి దిగడం, అదే సమయంలో ప్రతికూల గాలులు బలంగా వీయడంతో పరిస్థితి అదుపు తప్పుతున్నట్లు పైలట్లు గుర్తించారు.

రన్‌వేకు కేవలం 200 అడుగుల ఎత్తులో ఉన్నప్పుడు, ప్రమాదాన్ని పసిగట్టిన పైలట్లు వెంటనే ల్యాండింగ్‌ను రద్దు చేసుకుని గో అరౌండ్‌ప్రక్రియను చేపట్టారు. దీంతో విమానం తిరిగి గాల్లోకి లేచి, విమానాశ్రయం చుట్టూ చక్కర్లు కొట్టింది. సుమారు 30 నిమిషాల తర్వాత రెండో ప్రయత్నంలో విమానం సురక్షితంగా ల్యాండ్ అయింది. ఈ ఘటనతో ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. విమానం ల్యాండింగ్‌ను రద్దు చేసుకున్న విషయాన్ని ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు ధృవీకరించారు. రన్‌వేలోని సెయింట్ థామస్ మౌంట్ వైపు ల్యాండింగ్ సమయంలో విమానం అస్థిరంగా ఉందని తెలిపారు.

సురక్షితమైన ల్యాండింగ్ కోసం విమానం కిందికి దిగే వేగం నియంత్రణలో ఉండాలి, సరైన వేగంతో పాటు రన్‌వేకు అనుగుణంగా ఉండాలి. ఈ సందర్భంలో, విమానం చాలా వేగంగా కిందికి దిగింది, అదే సమయంలో గాలుల వేగంలో ఆకస్మిక మార్పు వచ్చిందని ఓ అధికారి తెలిపారు.

ఈ ఘటన చెన్నై విమానాశ్రయంలో ఇటీవలి ల్యాండింగ్ సంబంధిత సమస్యలపై మరోసారి ఆందోళనలను రేకెత్తించింది. గత ఏడాది అక్టోబర్‌లో జైపూర్ నుంచి వచ్చిన ఇండిగో విమానం కూడా ఇలాంటి కారణాలతోనే టచ్ అండ్ గో చేయాల్సి వచ్చింది. అలాగే, ఈ ఏడాది మార్చిలో ముంబైచెన్నై విమానం ల్యాండింగ్ సమయంలో తోక భాగానికి నష్టం వాటిల్లింది.

# సెప్టిక్‌ట్యాంక్‌లో బంగారంకోసం వెళ్లి నలుగురు మృతి

## రాజస్థాన్‌లో ఘటన!

**జైపూర్, మే 28:** సెప్టిక్‌ట్యాంక్‌లో పేరుకుపోయిన బంగారం మడ్డినీ తీసుకురావడానికి అందులోకి వెళ్లి నలుగురు కూలీలు ప్రాణాలు పోగొట్టుకున్న ఘటన రాజస్థాన్‌లోని జైపుర్‌లో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జైపుర్‌లోని ఒక జ్యువెలరీ షాపు యజమాని వికాస్ మెహతా బంగారం, వెండిని తమ సిబ్బంది ప్రాసెసింగ్ చేస్తున్న సమయంలో అందులో కొంత మొత్తం సెప్టిక్ ట్యాంక్‌లో పేరుకుపోయినట్లు గుర్తించారు. వాటిని బయటకు తీయాలని అతడు ఎనిమిది మంది కూలీలను అడగగా మొదట వారు నిరాకరించారు.

బంగారు రజను తీసుకువస్తే అదనంగా డబ్బులు ఇస్తామని షాపు యజమాని ఆశ చూపడంతో చివరికి అంగీకరించారు. సెప్టిక్ ట్యాంక్‌లోకి దిగేటప్పుడు ఎటువంటి భద్రతా పరికరాలు తీసుకెళ్లకపోవడంతో గాలింపు సమయంలో ఊపిరాడక ఎనిమిది మంది కార్మి కులు స్పృహకోల్పోయారు.

వారిని బయటకు తీయగా ఉత్తరప్రదేశ్‌కు చెందిన రోహిత్ పాల్, సంజీవ్ పాల్, హిమాంగ్షుసింగ్, అర్పిత్ యాదవ్ అనే నలుగురు కూలీలు మృతి చెందినట్లు పోలీ సులు తెలిపారు. మరో నలుగురు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఫోరెన్సిక్ నిపుణులు ఘటనాస్థలాన్ని పరిశీలించారు. ఎటువంటి భద్రతా చర్యలులేకుండా భూగర్భ సెప్టిక్ ట్యాంక్‌లోకి కార్మికులను పంపడంపై దర్యాప్తు చేస్తున్నామని అన్నారు. అందులో నిజంగానే బంగారు రజనుఉందా అనే విషయాన్ని పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఆభరణాలషాపు యజమాని, కాంట్రాక్టర్లపైనా చర్యలు తీసుకుంటామన్నారు. దీనిపై మాజీ ముఖ్యమంత్రి అశోక్‌గహ్లోత్ స్పందిస్తూ సెప్టిక్ ట్యాంకులలోకిదిగి పారిశుధ్య కార్మికులు మరణిస్తున్న ఘటనలు రాష్ట్రంలో వరుసగా చోటుచేసుకుంటున్నాయని, వాటిని శుభ్రపరిచేందుకు యంత్రాలను కొనుగోలు చేస్తా మని ప్రభుత్వం ప్రకటించినా చర్యలు తీసుకో లేదని విమర్శించారు. పారిశుధ్య కార్మికుల భద్రతపై రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు.

## సినీ, రాజకీయ రంగాల్లో .. చెరగని సంతకంగా మారిన యుగపురుషుడు ఎన్టీఆర్




మాధవధార :మే 28 ప్రభాతవార్త

సినీ, రాజకీయ రంగాల్లో .. చెరగని సంతకంగా నందమూరి తారక రామారావు ఉన్నారని,తెలుగువారికి నందమూరి తారక రామారావు సేవలు చిరస్మరణీయమని 50వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధికార ప్రతినిధి సనపల వరప్రసాద్ అన్నారు.నందమూరి తారకరామారావు జయంతి సందర్భంగా స్థానిక 50వ వార్డులో సనపల వరప్రసాద్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా 50వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద గల ఎన్టీఆర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా టీ షర్టులను ఆవిష్కరించి టిడిపి నాయకులకు,కార్యకర్తలకు పంపిణీ చేశారు .ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ తెలుగువారికి ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయం అని,ఎన్నో సంస్కరణలకు ఎన్టీఆర్ నాంది పలికారని, 'ఎన్టీఆర్ యుగపురుషుడు. ఆయన నెలకొల్పిన తెలుగు దేశంపార్టీ ఓ ప్రభంజనం. ప్రజాసంక్షేమాన్ని ప్రవేశపెట్టిన మొదటి సీఎం ఎన్టీఆర్. నటనలో తొలి పది స్థానాలు ఆయనవే' అని అన్నారు.తెలుగుదేశం పార్టీని స్థాపించి అధికారంలోకి వచ్చాక బడుగు, బలహీన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించి, అప్పటివరకూ రాజ్యాధికారానికి దూరంగా వున్న కులాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అంటూ తెలుగు రాజకీయ రంగంలో తనదైన ముద్రవేసిన ప్రజానేత ఎన్ టి ఆర్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సనపల రామచంద్రరావు, గోవిందరాజు, అజయ్,చక్రి, పరమేష్,పప్పల గౌరి,నంబాల నాగరాజు,మోహన్,టిఎస్ఎన్ రాజు,పెంటకోట వెంకటరావు, నాయుడు,నంబాల వదంతరావు,కూర్మారావు, శేఖర్, శ్రీను,ఎన్టీఎస్ కుమార్, నంబాల సత్యనారాయణ, రామరాజ్యం,శాంతి, అంజలి, గ్యాస్ నాయుడు,భాను ప్రకాష్ అప్పలనాయుడు,సనపల మురళి,సనపల సత్తిబాబు ఉన్నారు.

## 13వ వార్డులో మహా అన్నదానం



ఆరిలోవ, మే 28, ప్రభాతవార్త

జీవీఎంసీ 13వ వార్డులో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రివర్యులు నందమూరి తారకరామారావు 102 వ జయంతి వేడుకను బుధవారం తూర్పు నియోజకవర్గం ఆరిలోవ వేర్నీ దుర్గానగర్, రామకృష్ణాపురం శ్రీ కృష్ణాపురం, జే.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం కాలనీ లో వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. అనంతరం కార్పొరేటర్ కార్యాలయం వద్ద వెలగపూడి ప్రతాప్ రుద్ర, వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ, 18 వ వార్డు కార్పొరేటర్ గొలగాని మంగవేణి పోలారావు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ తురకపూడి బాలస్వామి, సంజీవరావు, నల్లని వరలక్ష్మి, అడ్డూరి వెంకటరమణ, రామకృష్ణ, కనకల శీను పైడిరాజు, శ్రీరాములు, రాధమ్మ, బిజెపి నాయకులు కోటేశ్వరరావు, సతీష్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ ఖాన్ శాస్త్రీయ పరిశోధన కథనాలకు అరుదైన గౌరవం




ఆరిలోవ, మే 28 , ప్రభాతవార్త

ఈ ఏడాది సెప్టెంబర్ లో స్పెయిన్ లోని మెడ్రిడ్ లో ఎస్ ఐ సి ఓ టి ( ఇంటర్నేషనల్ సొసైటీ ఆఫ్ ఆర్థోపెడిక్ సర్జరీ అండ్ ట్రోమోటాలజీ ) ఆర్థోపెడిక్ ఓల్డ్ కాంగ్రెస్ లో ప్రొఫెసర్ అండ్ హెచ్ ఓ డి డాక్టర్ అబ్దుల్ డి ఖాన్ సమర్పించిన 3 శాస్త్రీయ పరిశోధన కథనాలు ఆమోదించి ఎస్ ఐ సి ఓ టి కాంగ్రెస్ ఓ లేఖను పంపినట్లు డాక్టర్ అబ్దుల్ డి ఖాన్ ఓ ప్రకటనలో తెలిపారు. శాస్త్రీయ కథనాలలో మన రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా డాక్టర్ ఖాన్ చేసిన అరుదైన మరియు వినూత్న శస్త్ర చికిత్సలు ఉన్నాయి. భుజం స్నాయువు రీజనటీన్ బయో ఇంప్లాంట్, మోకాలి పాక్షిక ( ఏ సి ఎల్ ) చీలిక కోసం ఆర్ ఎఫ్ టి ఎస్ ఆర్థోస్కోపిక్ శాస్త్ర చికిత్సలు చేయించుకున్న రోగులు, మోకాలి ఆస్టియో ఆర్థరైటిస్ కోసం బిఎంఏ సి ఇంజక్షన్లు చేయించుకున్న రోగులు ఉన్నట్లు తెలిపారు. శాస్త్ర చికిత్స అనంతరం రోగులు కోలుకొని అదేరోజు డిశ్చార్జ్ అయినట్లు తెలిపారు.

## ఘనంగా వాడ వాడల ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు



గాజువాక,మే 28, ప్రభాతవార్త:

తెదేపా వ్యవస్థాపకులు, విశ్వవిఖ్యాత, నటసార్వభౌమ, పద్మశ్రీ,ఉమ్మడిరాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి,స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు 102వ జయంతి వేడుకలను గాజువాకలోని వాడ వాడలా బుధవారం ఘనంగా నిర్వహించారు. తెదేపాశ్రేణుల ఆధ్వర్యంలో జరిగిన ఈవేడుకల్లో పలు వార్డులలోఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు,చిత్రపటాలకు పూలమాలలువేసి ఘనంగా నివాళులుఅర్పించారు. ఈ సందర్భంగా పలువురు తెదేపా నేతలు మాట్లాడుతూ సినీ పరిశ్రమలో ధ్రువతారలా వెలుగుతున్న సమయంలోనే ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో 1983లో తెలుగుదేశం పార్టీని స్థాపించి, కేవలం తొమ్మిది నెలల్లోనే ప్రభుత్వాన్ని స్థాపించిన ఘనత ఎన్టీఆర్ కు దక్కుతుందన్నారు. పార్టీ నేతలు, కార్యకర్తలకు క్రమశిక్షణకు శిక్షణనిచ్చేవారని, ప్రతీ కార్యకర్త ఆనాటి నుండి నేటి వరకు ఎంతో క్రమశిక్షణతో మెలుగుతున్నారని, అవినీతికి తావు లేకుండా ప్రజాసేవ చేస్తున్నారని అన్నారు. ఎన్టీ రామారావు కార్యకర్తల శ్రేయస్సుకోసం బీమా సౌకర్యాన్ని తీసుకువచ్చారన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను నేడు చంద్రబాబు ముందుకు తీసుకువెళ్తున్నారని అన్నారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అని నమ్మి ప్రజాసేవ చేసిన మహానుభావుడు, యుగ పురుషుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఆయనకు భారత రత్న ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు ,కార్యకర్తలు, మహిళలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు. జీవీఎంసీ జోన్ -6కార్యాలయంలో..... గాజువాక జోనల్ కమిషనర్ శేషాద్రి ఆధ్వర్యంలో గాజువాక జోనల్ కార్యాలయంలో మాజీ ముఖ్య మంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతి వేడుకను అధికారికంగా నిర్వహించారు.ఎన్టీఆర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ఎన్టీఆర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ లోని రెవెన్యూ,ప్రజారోగ్య , విద్యుత్ పట్టణ ప్రణాళిక విభాగం యూసీడీ విభాగం తదితర విభాగాలకు చెందిన అధికారులు ఎ ఎం హెచ్ ఓ కిరణ్ కుమార్,వెంకట్రావు,వరప్రసాద్,లక్ష్మి, పద్మ,రామారావు,నర్సింగరావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జయంతి వేడుకలు

## బీచ్ రోడ్, కలెక్టరేట్లో జరిగిన కార్యక్రమాల్లో నివాళులర్పించిన జిల్లా కలెక్టర్



విశాఖపట్టణం, మే 28, ప్రభాత వార్త :

ఆంధ్రప్రదేశ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు జయంతి వేడుకలు బుధవారం జిల్లాలో అట్టహాసంగా జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ప్రభుత్వ కార్యాలయాల్లో, పబ్లిక్ ప్రదేశాల్లో వేడుకలను జిల్లా యంత్రాంగం అధికారికంగా నిర్వహించింది. దీనిలో భాగంగా ఆర్కే బీచ్ లో ఉన్న స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో భాగస్వామ్యమై ఎన్టీఆర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, ఇతర అధికారులు ఎన్టీఆర్ కు నివాళులర్పించారు. వివిధ పాఠశాలల నుంచి వచ్చిన చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు సేవలను కొనియాడారు. ఆయన అత్యంత క్రమశిక్షణ కలిగి జీవితంలో ఉత్తమ స్థానాలకు చేరుకున్నారని, రాష్ట్ర ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్నారని పేర్కొన్నారు. ఉద్యోగ, కళా, రాజకీయ రంగాల్లో తనదైన ముద్ర వేసి ఘన కీర్తిని సొంతం చేసుకున్నారన్నారు. అనేక పౌరాణిక, జానపద, సాంఘిక చిత్రాలలో వైవిధ్యభరితమైన పాత్రలెన్నో పోషించి మెప్పించారని, రాముడు, కృష్ణుడు వంటి పౌరాణిక పాత్రలతో తెలుగు వారి హృదయాలలో శాశ్వతంగా, ఆరాధ్య దైవంగా నిలచిపోయారని పేర్కొన్నారు. 1994లో కిలో బియ్యం రెండు రూపాయలు, సంపూర్ణ మద్య నిషేధం, వంటి హామీలు ఇవ్వటమే కాకుండా ఆచరణలో పెట్టి ప్రజల హృదయాలను గెలుచుకున్నారన్నారు. ముప్పైమూడేళ్ళ తెర జీవితంలోను, పదమూడేళ్ళ రాజకీయ జీవితంలోను నాయకుడిగా వెలిగిన ఎన్టీఆర్ చిరస్మరణీయులని, ఒక్క మాటలో చెప్పాలంటే ఆయన ఒక వ్యక్తి కాదు... శక్తి... మనందరికీ స్ఫూర్తి అని కలెక్టర్ అన్నారు. విశ్వ విఖ్యాత నటసార్వభౌముడుగా బిరుదాంకితుడైన రామారావు, తన 44 ఏళ్ళ సినిమా జీవితంలో 13 చారిత్రికాలు, 55 జానపద, 186 సాంఘిక, 44 పౌరాణిక చిత్రాలు చేసారని గుర్తు చేశారు. ఆయన సేవలను గుర్తించి 1968లో భారత ప్రభుత్వం పద్మశ్రీ, 1978లో ఆంధ్రా విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేటు అందించిందని గుర్తు చేశారు. సినీ, రాజకీయ రంగాలలో చెరగని ముద్ర వేసిన నందమూరి తారక రామారావు శత జయంతి సందర్భంగా రాష్ట్రపతి చేతుల మీదుగా ఎన్.టి.ఆర్ 100 రూపాయల స్మారక నాణేన్ని 2023 ఆగస్టు 28న విడుదల చేసినట్లు వివరించారు. పట్టుదలకూ, క్రమశిక్షణకు మారుపేరైన అలాంటి వ్యక్తి అడుగు జాడల్లో మనమంతా నడవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమాల్లో జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, ప్రత్యేక ఉపకలెక్టర్లు మధుసూదన రావు, శేషశైలజ, సీఎంవో నరేష్ కుమార్, పలువురు జోనల్ కమిషనర్లు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### అతిథి దేవో భవ" పదానికి ఆంధ్రప్రదేశ్‌ను నిర్వచనంగా మారుస్తాం

బోటు టూరిజం పునరుద్ధరణ, అరకు "చలి" ఉత్సవం, బారువ బీచ్ ఫెస్టివల్ ఇవి అన్నీ ఒక్క ఏడాదిలోనే సాధించగలిగిందంటే, చంద్రబాబు నాయకత్వం ఎలా ఉండేదో అర్థమవుతుందని పేర్కొన్నారు.

**రాయలసీమ టూరిజాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు వార్షిక టూరిజం ఫెస్టివల్ కేలండర్**

రాయలసీమ ప్రాంతం ఎప్పటికీ మెరుగైన పర్యాటక లక్ష్యంగా మారాలనే సంకల్పంతో, ఏడాదిపాటు పర్యాటక ఉత్సవాల కోసం ప్రత్యేక కేలండర్ తీసుకువస్తున్నామని ప్రకటించారు. దీన్ని తీర్మానంగా సభలో ప్రవేశపెట్టి, సభ ఆమోదించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఐదేళ్లలో టూరిజం రంగంలో పెట్టుబడులను ఆకర్షించి, కనీసం 25 వేల మందికి ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందని అన్నారు. "చెప్పడం కాదు, చేసి చూపించడం టీడీపీకి కొత్త కాదు" అని స్పష్టంచేశారు

## పార్టీకి బలోపేతానికి యువత పాత్ర కీలకం

కింద స్థాయి కార్యకర్త ద్వారా స్థానికంగా ఉన్న ప్రజలకు లబ్ధి చేకూర్చే విధంగా కార్యచరణ ఉంటుందని అన్నారు. మనం అధికారంలో ఉన్నప్పుడు రెండు సంవత్సరాలు కరోనాతో ఇబ్బంది పడ్డామని.. మనం ఏ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన కోర్టు కేసులు వేసేవారని , ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ ఇవ్వాలన్న కోర్టు కేసులు, ఒక మెడికల్ కాలేజ్ తీసుకురావాలన్న కోర్టు కేసులు, కొత్తగా ఏ కంపెనీ తీసుకురావాలన్న కోర్టు కేసులు వేసేవారని, న్యాయ వ్యవస్థలో ఉన్న లొసుగులను ఆసరాగా తీసుకొని అభివృద్ధి కార్యక్రమాలకు అడ్డుపడేవారని అన్నారు. పార్టీ మళ్లీ అధికారంలోకి రావాలంటే పార్టీకి యువత పాత్ర చాలా అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చెన్నా జానకిరామ్,పి.వి సురేష్,ఉరుకూటి చందు,ఇమ్రాన్,రవి రెడ్డి,వాసు,రాయుపురెడ్డి అనిల్,ముప్పల సంతోష్,ఎల్లపు శ్రీను,వార్డు యూత్ ప్రెసిడెంట్లు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌కి "భారతరత్న" ప్రకటించాలి

చేశారు. వృద్ధులకు 35 రూపాయల పెన్షన్ ప్రారంభించి, ఈరోజు కూటమి ప్రభుత్వం దానిని ?4,000 వరకు పెంచిందని తెలిపారు. ఇది దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతోందని పేర్కొన్నారు. రైతులకు వడ్డీ మాఫీ చేసి, వారి సంక్షేమానికి కృషి చేసిన నేత ఎన్టీఆర్ అని కొనియాడారు. మహిళల కోసం తిరుపతిలో పద్మావతి మహిళా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసిన ఘనతను గుర్తు చేశారు. ఈ సందర్భంగా నర్సీపట్నం వార్డ్ కౌన్సిలర్లు, పార్టీ ఇన్చార్జిలు కలిసి ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పళ్ళు, బ్రెడ్ పంపిణీ చేశారు. అనంతరం సబ్ జైల్లో ఖైదీలకు కూడా పళ్ళు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, వార్డ్ కౌన్సిలర్లు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళల పట్ల ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు..

డిగ్రీ కళాశాల లారస్ కంపెనీ ద్వారా అదనపు తరగతులు నిర్మించడానికి త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. రాష్ట్రంలోనే ఎలమంచిలి గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని ఇక్కడ చదువుకోవడానికి సీటు కావాలంటే ఎంతో పోటీ ఉందని అలాంటి డిగ్రీ కళాశాలలో తరగతుల గదులు సరిపోకపోవడంతో లారస్ కంపెనీ ద్వారా తరగతుల నిర్మించడానికి ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. పట్టణంలో గల క్రీడామైదానంలో కొంతమంది వళ్ళ ఇబ్బందులు ఏర్పడుతున్నాయని వాళ్ళు వాళ్ళంతట వాళ్లే తప్పుకుంటే మంచిదని లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎలమంచిలి పట్టణంలో హెల్త్ సిటీ ఆసుపత్రికి త్వరలోనే పత్రిక సమావేశం ఏర్పాటు చేసి శంకుస్థాపన తేదీని కూడా ప్రకటిస్తామని తెలిపారు. ఎలమంచిలి గాజువాక బైపాస్ రోడ్డుకు విస్తరణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని రోడ్డు విస్తీర్ణంలో భాగంగా రోడ్డు పక్కన ఉన్న షాపులైన ఏమైనా తొలగించడానికి వెనుకాడమని అలాంటి వారు ఏమైనా ఉంటే ముందుగా తొలగించుకోవాలని సూచించారు. ఎలమంచిలి, మునగపాక, అచ్యుతాపురం, రాంబిల్లి మండలాలలో ఎవరైనా నివాసాలలో అద్దెకు దిగినచో వారి వివరాలను సంబంధిత పోలీస్ స్టేషన్కు ఇవ్వాలని సూచించారు . తెలియని వారికి అపరిచితులకు నివాస స్థలములు అద్దెకు ఇవ్వరాదని సూచించారు.ఎలమంచిలి నియోజకవర్గ అభివృద్ధికి అందరూ పాలుపంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి పట్టణ జనసేన పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ రాజాన శేషు, జనసేన నాయకురాలు కర్రి ఝాన్సీ, జనసేన నాయకులు పిట్టా శ్రీనివాసరావు, లాలం సోమనాయుడు,ఉటకూటిరమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, గంధం శివ, లాలం సోమనాయుడు, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహానాడులో ఉత్తరాంధ్ర నాయకుల హవా


జిల్లాల నుంచి ఈసారి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛంధంగా కదలడం విశేషం. అలాగే ఉత్తరాంధ్ర నుంచి కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, కింజరాపు అచ్చెన్నాయుడు, హోం మంత్రి వంగలపూడి అనిత, విశాఖ ఎంపీ శ్రీభరత్ ఉపన్యాసాలు పార్టీ శ్రేణులను ఆకట్టుకున్నాయి. ఎంపీ శ్రీభరత్ స్పీచ్ ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలవడమే కాకుండా ఆలోచింపచేసేదిగా ఉంది.



మహానాడు వేదికపై పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు కు ఎన్టీఆర్ విగ్రహాన్ని బహుకరించిన మాజీ శాసనమండలి సభ్యులు బుద్ద నాగ జగదీశ్. పక్కన కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు.

## సోషల్ మీడియాలో పోలీసుల విజ్ఞప్తిగా వస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)




గత కొన్ని రోజులగా పలు సామాజిక మాధ్యమాలు వేదికగా పోలీస్ విజ్ఞప్తిగా వస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని విశాఖ సిటీ పోలీస్ అధికారులు బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు..అత్యవసర పరిస్థితుల్లో తప్ప చిన్న చిన్న పనుల మీద 3, 4 రోజులు వరకూ ఇళ్లను వదిలి బయటికి రావద్దని అలాగే నగర పరిధిలో అనుమానాస్పద కదలికలు జరుగుచున్నాయని దయచేసి పోలీసులకు, ఆర్మీ బలగాలకు సహకరించాలని వివిధ ప్రదేశాలలో ప్రజలు సంచరించడం నిషిద్ధం అని వస్తున్న ప్రకటనలో వాస్తవం లేదని పోలీసులు స్పష్టం చేశారు.. పోలీసులు అటువంటి ఎలాంటి ప్రకటన విడుదల చేయలేదని పేర్కొన్నారు.. అంతేకాకుండా ఇటువంటి వార్తల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. దయచేసి ప్రజల మధ్య ఆందోళన కలిగించే ఇటువంటి అవాస్తవ ప్రకటనలు ప్రచారం చేయవద్దని ఆవిధంగా చేసినట్లైతే చట్టపరంగా తగు చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు..

## ఎన్టీఆర్ యుగ పురుషుడు




గోపాలపట్నం, మే 28, ప్రభాతవార్త:

కళా రంగంలో, రాజకీయ ప్రస్థానంలో తనకంటూ ఒక ప్రత్యేకమైన ముద్ర వేసుకొని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు పాటుపడిన స్వర్గీయ నందమూరి తారక రామారావు యుగపురుషుడని తెలుగుదేశం పార్టీ విశాఖ జిల్లా ఉపాధ్యక్షుడు నందవరపు సోములన్నారు. 92 వ వార్డు పరిధి పద్మనాభ నగర్ లో ఎన్టీఆర్ 102 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోములు మాట్లాడుతూ తెలుగు ప్రజల గొప్పతనాన్ని ప్రజలకు చాటిచెప్పిన ఘనత ఎన్టీఆర్కు మాత్రమే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు రొట్టెలు, పాలు, మిఠాయిలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డు ఉపాధ్యక్షుడు అండిబోయిన శ్రీనివాస్, కంపర కనకరాజు, అమర పిన్ని నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## లారీని ఢీకొట్టిన వ్యాన్

### దుక్కవానిపాలెం టోల్ ప్లాజా వద్ద రోడ్డు ప్రమాదం వ్యాన్ డ్రైవర్ దుర్మరణం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త) :



ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధి దుక్కవానిపాలెం టోల్ ప్లాజా వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యాన్ డ్రైవర్ మృతి చెందాడు..ఆనందపురం మండలం దుక్కవాని పాలెం టోల్ ప్లాజా మీదుగా టిష్యు పేపర్ లోడుతో పెందుర్తి నుండి వస్తున్న ఐచర్ వ్యాన్ ఎదురుగా వెళ్తున్న లారీని బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో ఐచర్ వ్యాన్ ముందు భాగం బాగా దెబ్బతినడంతో పాటు క్యాబిన్లోని డ్రైవర్ నేతాజీ సు (30) ఇరుక్కొని మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారని సమాచారం. సమాచారం అందుకున్న ఆనందపురం ట్రాఫిక్ ఎస్ఐ పాపారావు, లా అండ్ ఆర్డర్ ఎస్ఐ సంతోష్, సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి ఈ ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు

### కాకి పోలిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



గాజువాక,మే 28,ప్రభాతవార్త:

జింక్ఆంజనేయస్వామి ఆలయ మాజీట్రస్టి, జిల్లా తెదేపా నాయకులు కాకిపోలిరెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి టీడీపీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 102వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జీవీఎంసీ 61వ వార్డ్ మల్కాపురం ప్రధాన రహదారి వద్ద బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాకిపోలిరెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ లాంటియుగ పురుషుడు మన తెలుగు నేల మీద జన్మించడం మన తెలుగువారి అదృష్టం అనీ తెలుగు జాతి ఉన్నంతవరకు ఎన్టీఆర్ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. నేటి ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలకు అధ్యుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు అని ఆయన అడుగుజాడల్లో నడవాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, యువ నాయకులు నారా లోకేష్ మార్గదర్శకంలో ప్రతీ కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు ఎస్ శ్రీనివాసరావు,పైడిరాజు, పాల్గొన్నారు.

## సామాజిక సేవా కార్యక్రమాలకి రూ.150 కోట్లు

### ఎమ్మెల్యే వంశీకృష్ణకు అందజేసిన మల్బార్




విశాఖపట్నం మే 28 ప్రభాతవార్త

వ్యాపారం చేసుకుంటూ సామాజిక కార్యక్రమాల్లో పాల్గొని వాటికి సహాయ సహకారాలు అందించిన మల్బార్ నీ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కొనియాడారు. బుధవారం జరిగిన కార్యక్రమంలో వంశీకృష్ణ శ్రీనివాస్ కు మలబార్ సంస్థ 150 కోట్ల రూపాయలు సామాజిక సేవలు కోసం ఉపయోగించేందుకు చెక్కును అందజేశారు. భారతదేశంలోని ప్రముఖ వ్యాపార సంస్థ, మలబార్ గోల్డ్ డైమండ్స్ యొక్క మాతృ సంస్థ అయిన మలబార్ గ్రూప్ తమ సి.ఎస్.ఆర్ కార్యక్రమాల కోసం 2025-26 సంవత్సరానికి గాను రూ.150 కోట్లు కేటాయించింది. ఈ మేరకు నగరంలోని మలబార్ స్టోర్ లో జరిగిన కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మలబార్ స్టోర్ హెడ్ అహ్మద్ మాట్లాడుతూ ఆరోగ్య సంరక్షణ, విద్య, ఆకలి తీర్చడం %ѕ% పేదరిక నిర్మూలన, మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ మరియు పేదలకు గృహ నిర్మాణం వంటి అంశాల్లో తమ సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తుందని తెలిపారు. తమ ప్రధాన సామాజిక సేవ కార్యక్రమం 'ది హంగర్ ఫ్రీ వరల్డ్' కింద, భారతదేశం, జాంబియా దేశాల్లోని నిరుపేదలకు, ప్రతిరోజు 70,000 భోజనాలు పంపిణీ చేయడానికి మలబార్ గ్రూప్ నిర్ణయించిందన్నారు. 2025-26 సంవత్సరంలో మొత్తం 2.50 కోట్ల భోజనాలు అందించబడతాయన్నారు. గత 3 సంవత్సరాలలో మొత్తం 2.5 కోట్ల భోజనాలు అందించగా, కేవలం ఈ ఏడాదిలోనే అన్ని భోజనాలు అందించాలనే నిర్ణయం గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. నిరుపేదలకు ఆహార భద్రత కల్పించడం పట్ల మలబార్ గ్రూప్ యొక్క బలమైన నిబద్ధతను సూచిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి.అహ్మద్, మలబార్ గ్రూప్ వైస్ చైర్మన్ కె.పి. అబ్దుల్ సలాం, మలబార్ గోల్డ్ %ѕ% డైమండ్స్ ఇండియా ఆపరేషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఓ. ఆషర్,ˇ ప్రముఖులు పాల్గొన్నారని చెప్పారు.

## చందనోత్సవంలో గోడ కూలిన ఘటనలో ముద్దాయిల బెయిల్ పిటిషన్లను కొట్టేసిన జిల్లా కోర్టు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



సింహాచలం

చందనోత్సవం సమయములో గోడకూలి ఏడుగురు మరణించి, పలువురు గాయపడిన కేసులో నేరస్తుల ముందస్తు బెయిల్ పిటిషన్ లను జిల్లా ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు కొట్టివేశారు. జిల్లా కోర్ట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కాంద్రేగుల జగదీశ్వరరావు అందించిన వివరాల ప్రకారం ఏడాది ఏప్రిల్ 30వ తేదీ ఉదయం 3 గంటలకు సింహాచలం చందనోత్సవం సమయములో, 300 క్యూలైన్ వద్దగోడకూలి ఏడుగురు మరణించగా, పలువురు గాయపడ్డారు.ఈ మేరకు ఈ ఘటన పై గోపాలపట్నం పోలీసులు కేసును ఆల్టర్ చేసి, దండు గణపతి శ్రీనివాసరాజు (సింహాచలం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్), కలిమి రమణ (ఏపీటీడీసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్), కె.లక్ష్మీ నారాయణ ( కాంట్రాక్టర్ ) లను జరిగిన ఘటనకు బాధ్యులుగా నిర్ధారించారు. ఈ కేసులో ముద్దాయిలు జిల్లా ప్రధాన న్యాయ స్థానంలో ముందస్తు బెయిల్ కొరకు పిటిషన్ వేశారు. కాగా పోలీసుల తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ కాంద్రేగుల జగదీశ్వరరావు వాదనలు వినిపించగా, న్యాయస్థానం పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలతో ఏకీభవించి ముద్దాయిల ముందస్తు బెయిల్ పిటిషన్ లను కొట్టి వేశారు.

## శభాష్ కంచరపాలెం క్రైమ్ పోలీసులు

### పోయిన నగదును కొద్ది క్షణాల్లోనే చేదించి అప్పగించిన క్రైమ్ పోలీసులు

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త) :



పోయిన నగదును కొద్ది క్షణాల్లో చేదించి బాధితునికి అప్పగించి కంచరపాలెం క్రైమ్ పోలీసులు శభాష్ అనిపించుకున్నారు. స్థానిక మర్రిపాలెం ప్రాంతానికి చెందిన రాజారావు, తన కుమారుని ఆపరేషన్ కోసం రూ. 1,20,000లను పట్టుకొని బుధవారం సాయంత్రం హైదరాబాద్ కని ఇంటి వద్ద నుండి ఆటోలో బయలుదేరాడు. రైల్వేస్టేషన్ లో ఆటో దిగి రైలు ఎక్కుతుండగా ఆటోలో బ్యాగ్ మర్చిపోయిన విషయాన్ని రాజారావు గుర్తించారు. వెంటనే కంచరపాలెం క్రైమ్ పోలీసులకు 112 ద్వారా రాజారావు ఫిర్యాదు చేయగా పశ్చిమ క్రైమ్ సిఐ నిమ్మకాయల శ్రీనివాసరావు నేతృత్వంలో ఎస్సై సూర్యనారాయణ రంగంలోకి దిగారు. ఆటోను గుర్తించి అందులోని నగదును స్వాధీనం చేసుకొని బాధితుడు రాజారావుకి, ఎస్ఐ సూర్యనారాయణ, బ్లూ కోల్ట్ కానిస్టేబుల్ రాంబాబు, కానిస్టేబుల్ తులసి కలిసి అప్పగించారు. నగదు పోయిన కొద్ది క్షణాల్లో క్రైమ్ పోలీసులు స్పందించి అప్పగించినందుకు బాధితుడు రాజారావు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## టాయ్ దుకాణం లూటీ!

### పోలీసుల్ని ఆశ్రయించిన బాధితుడు - కేసు నమోదు.. దర్యాప్తు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



షాప్ యజమాని లేని సమయం చూసి ఇంటి యజమాని టాయ్ షాపు ను లూటీ చేసి, నగదు సత్కరించిన విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. బాధితుని సమాచార మేరకు. భానోజీనగర్‌కు చెందిన అంధవరపు స్వామి డాబాగార్డెన్స్‌లోని దిగుమర్తి మారుతీ కుమార్, జాహ్నవిల నుంచి 2017లో రెండస్తుల భవనాన్ని అద్దె నిమిత్తం తీసుకున్నాడు. 'లోటస్ టోయ్ వరల్డ్' పేరిట దుకాణం ఏర్పాటు చేసుకున్నాడు. అందుకు నెలకు రూ.30వేల అద్దె, రూ.2లక్షలు అడ్వాన్స్ అంటూ ఒప్పందం కుదుర్చుకున్నారు. అయితే భవన పునర్ నిర్మాణం పేరిట 2019లో మోడలింగ్ చేయగా అద్దె రూ.60వేలు, రూ.5లక్షల అడ్వాన్సు అంటూ మారుతీ దంపతులు డిమాండ్ చేసినట్టు బాధితులు తెలిపాడు.. ఆ తర్వాత కూడా క్రమేపీ అద్దె పెంచుతూ వచ్చారనీ, అలా ఇప్పటి వరకు నెలకు అద్దె రూ.72,600, అడ్వాన్సు సొమ్ము రూ.5లక్షల్కెందన్నారు. ఇదిలా ఉంటే ఎక్కడా లేని విధంగా తమకు నగదు రూపంలోనే అద్దె చెల్లించాలంటూ ఒత్తిడి చేయడంతో అలాగే చెల్లించినట్టు తెలిపారు. ఈ క్రమంలో స్వామి మూడు నెలలుగా అద్దె చెల్లించలేకపోయాడు. అంతేకాకుండా భార్య అనారోగ్యం, ఇతర వ్యక్తిగత అవసరాల నిమిత్తం నెలన్నర పాటు ఇతర ప్రాంతానికి వెళ్లాల్సి వచ్చింది. అయితే గత మార్చిలో దిగుమర్తి మారుతీ కుమార్, జాహ్నవి తాను లేని సమయం చూసి దుకాణం బోర్డులు పీకేశారని, తాళాలు బద్దలుకొట్టి దుకాణంలోని రూ.20లక్షల స్టాకును మాయం చేసేశారని, క్యాష్ కౌంటర్‌లో ఉండాల్సిన నగదు రూ.1లక్ష కనిపించడం లేదని స్వామి పోలీసుల్ని ఆశ్రయించారు. భవనం నవీకరణ చేస్తున్నప్పుడల్లా సుమారు రూ.18లక్షల మేర ఫర్నిచర్ కోసం ఖర్చు చేశానంటూ తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. తనకు జరిగిన అన్యాయం కోసం ప్రశ్నించగా మారుతీ కుమార్, జాహ్నవి తనను చంపేస్తామ%శీ%టూ బెదిరించారని పోలీసుల ఎదుట బాధితుడు చెప్పాడు. కొన్నాళ్ల పాటు దుకాణం మూసేయాల్సి వచ్చింది కాబట్టి ఇబ్బందయిందని, అయినా తనవి అడ్వాన్స్ కింద వారి వద్ద రూ.5లక్షల సొమ్ము ఉన్నప్పటికీ రకరకాలుగా వేదించేవారని తెలియజేశాడు. పలుమార్లు చర్చలు జరిపినా ఫలితం లేకపోవడంతో పోలీసుల్ని ఆశ్రయించానని స్వామి తెలిపాడు. అయితే తమకు సరిగా అద్దె చెల్లించడం లేదని, అడుగుతుంటే పట్టించుకోలేదని ఆ ఇంటి యజమానులు చెప్పినట్టు పోలీసులు తెలిపారు. తాము కూడా న్యాయస్థానంలో పోరాడతామని వివరించారని తెల్సింది. బాధితుడిచ్చిన ఫిర్యాదు మేరకు ఈ నెల 23న కేసు నమోదు చేశామని, దర్యాప్తు చేపట్టినట్టు ఎస్ఐ కె.సతీష్ తెలిపారు.



## అట్టహాసంగా మాజీ ముఖ్యమంత్రి
# ఎన్టీఆర్ జయంతి వేడుకలు
### బీచ్ రోడ్, కలెక్టరేట్లో జరిగిన కార్యక్రమాల్లో నివాళులర్పించిన జిల్లా కలెక్టర్

వివరాలు 6లో..




# పార్టీకి బలోపేతానికి యువత పాత్ర కీలకం
### వైసీపీ విశాఖ జిల్లా యువజన విభాగం సమన్వయ సమావేశం లో కె.కె రాజు



**విశాఖపట్నం , మే 28, ప్రభాత వార్త :**
జిల్లా పార్టీ కార్యాలయంలో విశాఖపట్నం జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఉరుకూటి చందు ఆధ్వర్యంలో జిల్లా యువజన విభాగం "సమన్వయ సమావేశం" జరిగింది.ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు,విశాఖ ఉత్తర నియోజకవర్గ ఇంచార్జ్ కె.కె రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీ కార్యకర్తలు,నాయకులపై చేస్తున్న దాడులకు గాని కుట్రలకు గాని మనం ఎవరు కూడా భయపడే అవసరం లేదని తప్పకుండా పార్టీ ప్రతి ఒక్కరికి తోడుగా నిలుస్తుందని అన్నారు. మన ప్రియతమనేత వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఎప్పుడు కింద స్థాయి కార్యకర్తలు పట్ల అభిమానం,ప్రేమ కలిగిన నాయకుడని..ఆయన గుండెల్లో ప్రతి కార్యకర్తను గొప్పగా నిలబెట్టాలని ఆలోచన ఉంటుందని అన్నారు. 2029లో పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత నూటికి నూరుశాతం పార్టీకోసం కష్టపడిన ప్రతి ఒక్క కార్యకర్తకు న్యాయం చేకూరే విధంగా జగన్ 2.0 పరిపాలన ఉంటుందని.. అధికారంలోకి వచ్చాక ఏ కార్యక్రమం చేపట్టినా

తరువాయి 6లో..

# మహానాడులో ఉత్తరాంధ్ర నాయకుల హవా
### రాష్ట్ర అధ్యక్షుడు పల్లాకు ప్రసంశలు
### ప్రసంగాలతో ఆకట్టుకున్న ఎంపీ శ్రీభరత్, అనిత, పల్లా, రామ్మోహన్



**విశాఖపట్నం, మే 28, ప్రభాత వార్త :**
కడపలో నిర్వహించిన మహానాడు విజయవంతం అయింది. పెద్ద సంఖ్యలో రాష్ట్రం నలుమూలల నుంచి నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. ముఖ్యంగా ఈసారి ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి మహానాడు కు పోటెత్తారు. మహానాడు విజయవంతం కావడంతో రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్ర అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టాక అతి పెద్ద ఈవెంట్ మహానాడు కావడం, రెండు రోజుల పాటు విజయవంతం కావడం, ఎక్కడా ఎటువంటి లోటుపాట్లు లేకుండా సక్సెస్ కావడంతో పార్టీ అధినేత తో సహా మంత్రులు, ఎమ్మెల్యేలు పల్లాను ప్రసంశలు ముంచెత్తారు. ఉత్తరాంధ్ర

తరువాయి 6లో..





# అతిథి దేవో భవ" పదానికి ఆంధ్రప్రదేశ్‌ను నిర్వచనంగా మారుస్తాం
### పర్యాటకంగా ఆంధ్రప్రదేశ్ ను మరింత అభివృద్ధి చేస్తాం - మహానాడులో ఎంపీ శ్రీభరత్



**కడప, మే 28, ప్రభాత వార్త :**
అంగరంగ వైభవంగా జరుగుతోన్న మహానాడు లో విశాఖ ఎంపీ శ్రీభరత్ ఆంధ్ర ప్రదేశ్ పర్యాటక అభివృద్ధి మరియు తీర్మానం గురించి ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్‌ను పర్యాటక రంగంలో అత్యున్నత శిఖరాలకు తీసుకెళ్లే దిశగా టీడీపీ ప్రభుత్వమే తొలి అడుగు వేసిందని, "అతిథి దేవో భవ" భావనకు నిజమైన రూపం ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నామని విశాఖ ఎంపీ శ్రీభరత్ మహానాడు వేదికగా స్పష్టం చేశారు. పర్యాటక రంగ అభివృద్ధిపై ఆయన ప్రవేశపెట్టిన తీర్మానం సభను ఆకట్టుకుంది. 2014లో 9 కోట్ల నుంచి 2019కి 23 కోట్ల పర్యాటకులు టీడీపీ గర్వించదగిన ఘనత అని అన్నారు. రాష్ట్ర విభజన అనంతరం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టితో తీసుకున్న చర్యల వల్లే పర్యాటక రంగంలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకున్నాయని శ్రీభరత్ పేర్కొన్నారు. విశాఖ ఉత్సవ్, అరకు కాఫీ లాంటి కార్యక్రమాల ద్వారా అంతర్జాతీయ గుర్తింపు తెచ్చిన ఘనత టీడీపీదేనన్నారు. వైసీపీ హయాంలో ఒక్క రుషికొండ ఎత్తి చూపితే చాలు %-% పర్యాటక అభివృద్ధి ఎలా నాశనం అయిందో తెలుస్తుందని ఎద్దేవా చేశారు. ప్రజల ఆదాయం పెంచే టూరిజం రంగాన్నే పక్కనపెట్టి, ప్రజల డబ్బుతో తమ అవసరాల కోసం రుషికొండపై 'పాలెస్'లు కట్టించుకున్నారని మండిపడ్డారు. "500 కోట్లతో రుషికొండ ను నాశనం చేయకపోతే, దాదాపు 25 వేల మందికి ఉపాధి కల్పించేవాళ్లం," అని ఆయన అన్నారు.

**రాష్ట్రాన్ని మరోసారి టూరిజం హబ్‌గా తీర్చిదిద్దుతున్నాం**

మరోసారి అధికారంలోకి వచ్చాక ఒక్క ఏడాదిలోనే ప్రభుత్వ రంగం పర్యాటక అభివృద్ధికి పునాదులు వేసిందన్నారు. సరికొత్త టూరిజం పాలసీ, విశాఖ, విజయవాడ వంటి నగరాల్లో రాత్రి 12 గంటల వరకు హోటళ్లు, రెస్టారెంట్లకు అనుమతి, అంతర్జాతీయ పెట్టుబడుల కోసం 1200 కోట్ల రూపాయల ఒప్పందాలు, శ్రీశైలం- నాగార్జునసాగర్

తరువాయి 6లో..

# ఎన్టీఆర్‌కి "భారతరత్న" ప్రకటించాలి
## స్పీకర్ అయ్యన్నపాత్రుడు తీర్మానం

**విశాఖపట్నం, మే 28, ప్రభాత వార్త :**
స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి 102వ జయంతి సందర్భంగా నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మహానాడుకు వెళ్లి ఎన్టీఆర్ కి నివాళులర్పించేవాడినని, కానీ ఈ సంవత్సరం స్పీకర్ పదవిలో ఉండటంతో మహానాడుకు వెళ్లలేకపోయినందుకు విచారం వ్యక్తం చేశారు. "ఈ స్థాయిలో ఈ రోజు ఉన్నానంటే, దానికి కారణం ఎన్టీఆర్ " అని స్పీకర్ పేర్కొన్నారు. ఎన్టీఆర్ కి ఎటువంటి విషయంలోనూ ఎవ్వరూ సాటి కాదని కొనియాడారు. ఆయనతో కలిసి పని చేసిన రోజులను గుర్తుచేసుకుంటూ, తనకు తొలిసారిగా ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిన ఘనత ఎన్టీఆర్ దేనని, తరువాత పలు మార్లు మంత్రిగా ఆయనతో కలిసి పని చేసిన అనుభవాన్ని పంచుకున్నారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటించిన మహానటుడు, విజినరీ నాయకుడు నందమూరి తారకరామారావు కి "భారతరత్న" బిరుదును ప్రకటించాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఈ సందర్భంగా కీలక తీర్మానం చేశారు. తెలుగు ప్రజల గౌరవాన్ని కాపాడిన ఎన్టీఆర్ సేవలు అభిమానం కాకుండా దేశం మొత్తం గుర్తించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎన్టీఆర్ ఒక మహానటుడిగా, ప్రజల మనసుల్లో దేవుడిగా నిలిచారు. ఆయన నటనతో, పాత్రల ఎంపికతో తెలుగు సంస్కృతిని ప్రపంచానికి పరిచయం చేశారు. అంతేకాకుండా, ఒక సామాన్య నటుడిగా రాజకీయాల్లోకి వచ్చి, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి, పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి జీవితాల్లో వెలుగులు నింపారు. ఈ మేరకు ఆయన చేసిన సేవలు భారత దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయి. "ఎన్టీఆర్ వంటి సినీనటుడు దేశంలో లేరు, ఉండలేరు. ఆయన ఒక లెజెండ్. తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి నిలువెత్తు రూపం. ఆయనకు 'భారతరత్న' ఇవ్వడం ద్వారా దేశం అతనిపై గౌరవాన్ని చాటుతుంది. ఇది కేవలం తెలుగు వారి కోరిక మాత్రమే కాదు, దేశంలోని కళామతల్లి పట్ల ఒక గౌరవప్రదమైన ఒప్పుకోలు అవుతుంది" అని అన్నారు. ఇటు ప్రధాని నరేంద్ర మోదీ కి ఈ తీర్మానాన్ని తెలియజేస్తూ, ఎన్టీఆర్ జీవితానికి, సేవలకు న్యాయం చేసే విధంగా భారతరత్న బిరుదును ప్రకటించాలని కోరారు. పేదల కోసం రూ.2 కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టిన నేత ఎన్టీఆర్ అని, మహిళలకు తండ్రి ఆస్తిలో సమాన హక్కు కల్పించిన ఘనత ఆయనకే చెందిందని పేర్కొన్నారు. ఇళ్ల పట్టాలను మహిళల పేరుపై ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడమే కాకుండా, పక్కా ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన మహోన్నత నేతగా ప్రశంసించారు. ఎన్టీఆర్ హయాంలో యువతకు ప్రాధాన్యత, ఉద్యోగాల్లో మహిళలకు రిజర్వేషన్లు, రాజకీయాల్లో 33% రిజర్వేషన్లు కల్పించడం వంటి అంశాలను గుర్తు

తరువాయి 6లో..






# విశాఖలో డబుల్ డెక్కర్ బస్సులు
## జూన్ 10 నుండి పరుగులు



**విశాఖపట్నం, మే 28 ప్రభాతవార్త**
విశాఖ రహదారులపై డబుల్ డెక్కర్ బస్సులు పరుగులు పెట్టనున్నది.స్టీల్ ప్లాంట్ సీఎస్సార్ నిధులతో ఓ బస్సును సమకూరుస్తుండగా, మరో రెండు బస్సుల్ని జీవీఎంసీ కొనుగోలు చేయనున్నట్లు తెలుస్తోంది. బస్సుల కొనుగోలుకు సంబంధించి ఆర్ఎఫ్ఎఫ్పీ రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్ టెండర్లను జీవీఎంసీ ఇప్పటికే ఆహ్వానించింది. బస్సుల్ని నగరంలో సింహాచలం, కైలాసగిరి, తొట్లకొండ తదితర ప్రాంతాల్లో నడిపేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. వచ్చే నెల జూన్ 10వ తేదీ నాటికి ఒక్క బస్సునైనా అందుబాటులోకి తీసుకొచ్చేందుకు సన్నాలు చేస్తున్నారు,ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ప్రారంభించాలని ఇంఛార్జి కమిషనర్ హరేంధిరప్రసాద్ అధికారులను ఆదేశించారు.దీనితో ప్రణాళిక సిద్ధమైనట్లు సమాచారం

# కేకే లైన్‌లో పట్టాలు తప్పిన గూడ్స్ రైలు
### తప్పిన పెను ప్రమాదం..

వార్త 10లో..



# ఎన్టీఆర్ ఆదర్శాలను, ఆశయాలను కొనసాగించాలి



**విశాఖపట్నం, మే 28, ప్రభాత వార్త :**
తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ను భావితరాలు ఆదర్శంగా తీసుకుని ఆయన ఆశయాలను కొనసాగించాలని వీఎంఆర్డీయే మెట్రోపాలిటన్ కమిషనర్ విశ్వనాధన్ అన్నారు. ఎన్టీఆర్ 102వ జయంతిని రాష్ట్ర పండుగగా జరపాలని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో వీఎంఆర్డీయే సమావేశ మందిరంలో ఆ మహానేతకు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మ గౌరవాన్ని, తెలుగు భాష ఖ్యాతిని దశ దిశలా వ్యాప్తి చెందేలా చేసిన వ్యక్తి అని, అదేవిదంగా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని, ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన మహోన్నత నేత అని అన్నారు . పేదలకు కిలో రెండు రూపాయలకే బియ్యం అమలు చేశారని, అందరికి ఇల్లు, మహిళలకు ఆస్తిలో సమాన వాటా కల్పించిన, సంక్షేమ పథకాలన్నీ ఆడవారి పేరుమీదే ఇవ్వాలన్న గొప్ప ఆదర్శవాదని కొనియాడారు. మహిళలకు రాజకీయాల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయం తీసుకొన్న ప్రప్రథమ వ్యక్తని అన్నారు. ప్రాంతీయ పార్టీలను సంఘటితం చేసి ముందుకు నడిపిన వ్యక్తని పొగిడారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కమీషనర్ రమేష్ , కార్యదర్శి మురళీకృష్ణ, ప్రధాన ప్రణాళికాధికారి శిల్పా, ప్రధాన ఇంజనీర్ భవానీ శంకర్, డీఎఫ్.వో. సుజాతా శివానీ, ఎస్టేట్ అధికారి దయానిధి, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### మహిళల పట్ల ఎవరైనా అసభ్యకరంగా
# ప్రవర్తిస్తే కఠిన చర్యలు..
### ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్..



**ఎలమంచిలి, మే 28 ,ప్రభాతవార్త:**
పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ పత్రికా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ ఎలమంచిలి అన్ని విధాల అభివృద్ధి చేసే విధంగా కృషి చేస్తున్నానని ఇందులో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోను మండల పరిధిలోను ఇంటింటికి కులాయిలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జలజీవన్ మిషన్ ద్వారా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం యానాద్రి కాలువ పూర్తిస్థాయిలో నిర్మాణం చేపట్టే విధంగా కొద్ది రోజుల క్రితమే నిర్మాణ పనులు చేపట్టామని దీనివల్ల ఎలమంచిలి పట్టణ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కారం అవుతుందని తెలిపారు. మహిళల పట్ల ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తించిన కఠిన చర్యలు తీసుకుంటామని, ఏ పార్టీ ఏ వ్యక్తి అయినా సంబంధం లేకుండా ఆ వ్యక్తి మీద కఠిన చర్యలు తీసుకోవడానికి వెనుకాడనని తెలిపారు. రాష్ట్రంలోనూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికై కృషి చేస్తున్నారని వారికి అనుగుణంగా నడుచుకుంటామని తెలిపారు. ప్రభుత్వ

తరువాయి 6లో..

## ప్రభుత్వ ఆక్రమణలు తొలగించాల్సిందే....

### తహసీల్దారు ఏ. సత్యనారాయణ

**జడ్డంగి జాతీయ రహదారి ఇరుప్రక్కల భవనాలకు రెండోసారి మార్కింగ్..**





**రాజవొమ్మంగి, మే 28, ప్రభాతవార్త**

మండలంలో గల ప్రభుత్వ భూములు, స్మశానాలు, కాలువలు ఆక్రమణలను జిల్లాకలెక్టర్ ఆదేశాలు ప్రకారం ఖచ్చితంగా తొలగించాల్సిందేనని రాజవొమ్మంగి తహసీల్దారు అల్లు సత్యనారాయణ వెల్లడించారు. బుధవారం జడ్డంగి గ్రామంలో జాతీయ రహదారి ఇరుప్రక్కల ఉన్న ఇళ్ళు, దుకాణాలకు వీఆర్వో సీతారపు నానాజీ, సర్వేయర్లు అప్పన్నరెడ్డి, రాంబాబు మార్కింగ్ వేశారు. జాతీయ రహదారి విస్తరణ పనులకు ముందు మార్కింగ్ ఇవ్వడంతో తొలగించారు. జాతీయ రహదారి నిర్మాణం పూర్తి అయ్యింది. ఇప్పుడు మరలా మార్కింగ్ ఇచ్చారు. ఈవిషయం పై తహసీల్దారుని ప్రభాతవార్త ఫోన్ లో వివరణ కోరగా ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురైనాయని ఇప్పుడు మార్కింగ్ ఇస్తున్నట్లు తహసీల్దారు అల్లు సత్యనారాయణ అన్నారు. రాజవొమ్మంగి మండల కేంద్రంలో 160 మందికి నోటీసులు ఇచ్చామని, ఇంకా నోటీసులు ఇస్తామన్నారు. జడ్డంగి లో రెండోసారి మార్కింగ్ పట్ల ప్రజలు, వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు.

## యోగాతోనే నిత్యారోగ్యం.. నిత్యానందం..!

### కొయ్యూరు ఐసిడిఎస్ పిఓ విజయకుమారి



**కొయ్యూరు, మే 28 ప్రభాతవార్త :**

నిత్య అనారోగ్యాలకు లోనవుతున్న నేటి కాలంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్య వంతమైన జీవనానికి యోగా అలవర్చుకోవాలని సిడి పి ఓ విజయకుమారి అన్నారు. యోగాంధ్ర కార్యక్రమం లో భాగంగా బుధవారం స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద పి వో విజయకుమారి ఆధ్వర్యంలో అంగన్వాడీ సూపర్వైజర్స్, కార్యకర్తలు యోగ నిర్వహించారు. ప్రస్తుతం యోగ దైనందిన జీవితంలో అంతర్భాగం కావాలన్నారు. ఈ సందర్భంగా సిబ్బంది తో పలు ఆరోగ్యకరమైన యోగాసనాలను వేయించారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో పిల్లలు, మహిళాలతో యోగా పై వివరిస్తూ రోజు ఇళ్ల వద్ద సెంటర్ల లో యోగా సనాలు అలవాటు చేసి ఒక ప్రత్యేక తరగతిగా తీసుకోవాలని పి ఓ సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు సునీతా, కొండమ్మ, మహాలక్ష్మి, బాలామణి, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు మందలించారని బాలిక ఆత్మహత్య.



**చింతపల్లి మే 28 ప్రభాతవార్త.**

తల్లిదండ్రులు మందలించారని ఓ బాలిక ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నది. అన్నవరం ఎస్సై వీరబాబు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం వివరాలిలావున్నాయి. మండలంలో లోతుగెడ్డ పంచాయ తీ రామారావుపాలెం గ్రామానికి చెందిన బాలిక(13) వంగసార బాలికల ఆశ్రమ పాఠశాలలో ఎనిదోవ తరగతి పరీక్షలు రాసి వేసవి సెలవులకు గృహానికి వచ్చింది. బాలిక తండ్రి పాంగి బిట్లు, తల్లి కుమారి వ్యవసాయ కుటుంబం. సెలవులకు వచ్చిన బాలిక అధిక సమయం ఖాళీగా ఉంటుంది. పుస్తకాలు తీసి చదవడంగాని, తల్లిదండ్రుల పని పాట్లు లో సహాయంగాని చేయడంలేదు. దీంతో రెండు రోజుల క్రితం తల్లి. దండ్రులు ఖాళీగా ఉండవద్దు. పనుల్లో సహాయం చేయాలని మందలించారు. బుధవారం ఉదయం మరో సారి బాలికలను మందలించారు. దీంతో ఉదయం సుమారు ఎనిమిది గంటల సమయంలో పంట పొలా ల సమీపంలోనున్న ఓచెట్టుకి ఉరివేసుకుని బాలిక ఆత్మహత్య చేసుకున్నది. పది గంటలకు పంట పొలా లకు వెళ్లిన స్థానికులు బాలిక ఉరి వేసుకుని కనిపించడంతో కుటుంబ సభ్యులకు తెలియజేశారు. దీంతో బాలికలను కిందకు దించి పోస్టుమార్టం నిర్వహించేందుకు చింతపల్లి ఏరియా ఆస్పత్రికి తీసుకొచ్చారు. ఈఘటనపై కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్న ఎస్సై తెలిపారు.

## అనారోగ్యంబారిన మండల వైసీపీ అధ్యక్షుడు 'బిడిజన'


**మల్లవరంలో జ్వరాలతో పలువురు గిరిజనులు**

**కొయ్యూరు, మే 28, ప్రభాతవార్త:**



మండల వైసిపి అధ్యక్షులు, డౌనూరు ఎంపీటీసీ బిడిజన అప్పారావు తీవ్ర మలేరియా టైఫాయిడ్ జ్వరంతో బాధపడుతున్నారు. రెండు రోజులుగా జ్వరం బారిన పడిన ఆయన స్థానికంగా వైద్యం పొందినప్పటికీ నయం కాకపోవటంతో నర్సీపట్నంలోని ఓ ప్రైవేట్ హాస్పటల్ లో చికిత్స పొందుతున్నట్లు వైసిపి ఐ టి విభాగపు జిల్లా అధ్యక్షులు నీలాపు సూరిబాబు తెలిపారు. మండలంలోని మల్లవరంలో రెండు రోజులుగా పలువురికి జ్వరాలు ప్రబలి ఉన్న నేపథ్యంలో ఆ గ్రామానికే చెందిన బిడిజన అప్పారావు తోపాటు, జోడిమామిడి కి చెందిన ఆశ వర్కర్, గెమ్మిలి లీలా, ఇదే గ్రామంలో మరో ఐదుగురు తీవ్ర జ్వరాలతో బాధపడుతూ వీరంతా ప్రవేట్ హాస్పటల్ లో వైద్యం పొందుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం వర్షాలు విరివిగా కురవటంతో పాటు సీజనల్ జ్వరాలు ప్రబలుతున్నట్టు మల్లవరం గ్రామస్తులు తెలిపారు. వైసిపి పార్ట్ అధ్యక్షులు బిడిజన అప్పారావు కు ప్రస్తుతం జ్వర తీవ్రత తగ్గుముఖం పట్టినట్టు వైసిపి నాయకులు నిలాపూ సూరిబాబు, కుటుంబ సభ్యులు తెలిపారు. మల్లవరం గ్రామంలో జ్వరాలు ఉన్న వారిని వైద్య పరీక్షలు నిర్వహించి వైద్యం అందిస్తున్నారు.

## నూతన ఎంపిడిఓ గా నాగమణి..



**ఎటపాక: మే 28 ( ప్రభాత వార్త )**

: మండల పరిషత్ కార్యాలయంలో ఏవో గా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న బి.నాగమణి గారికి ఉన్నత అధికారులు ఎంపీడీవో గా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించడంతో నేడు ఆమె బాధ్యతలు స్వీకరించారు. దాంతో మండల పరిషత్ కార్యాలయంలో పనిచేస్తున్న తోటి ఉద్యోగులు ఎంపీడీవో నాగమణి గారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు.



**హుకుంపేట, మే,28, ప్రభాత వార్త:**

మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు102 జయంతి వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించి కేక్ కట్ చేసి జోహార్ ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు ఈరోజు రెండు పూటల తిండి తింటున్న రంటే ఆ మహానుభావుని చలవేనని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం నిత్యం పరితపిస్తూ తన ప్రాణాల సైతం సమర్పించిన అటువంటి మహానుభావుడని అలాంటి వ్యక్తి మన ముందుకు రాలేరని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన ప్రాంతం అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేక జీవులను తీసుకొచ్చి అభివృద్ధి పదంలో నడిపించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఆయన ఆశయ సాధన కోసం మనం అందరం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు శెట్టి లక్ష్మణుడు, కొర్ర తులసిరావు, మండల మహిళా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సిరగం సూర్యకాంతం, పార్టీ నాయకులు కామేష్, పాడి బాలన్న, మహిళా కార్యకర్తలు అమర, ఉమామహేశ్వరి, ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.



## విశాఖ ఉక్కు అధికారి కుమారుడుకి సివిల్స్ ర్యాంక్

**గాజువాక,మే 28,ప్రభాతవార్త:**

విశాఖ ఉక్కు కర్మాగారం బ్లాస్ట్ ఫర్నేస్ విభాగంలో డిజిఎం గా పనిచేస్తున్న పవన్ కుమార్ గుప్తా కుమారుడు బిపుల్ గుప్తా 2024 సంవత్సరంలో యూపీఎస్ సి నిర్వహించిన సివిల్స్ పరీక్షలో368 వ ర్యాంక్ సాధించారు. రెండవ ప్రయత్నం లోనే గుప్తా సివిల్స్ లో ర్యాంక్ సాధించడం విశేషం. అదేవిధంగా 2024 లో యుపి ఎస్ సి నిర్వహించిన ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ పరీక్షలో కూడా 12 వ ర్యాంక్ సాధించడం విశేషం.కాగా,బిపుల్ గుప్తా 2016 వ సంవత్సరం లో ఉక్కునగరం లో గల ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో 10 వతరగతి చదివారు.2022 లో ఐఐటి మద్రాస్ లో బి టెక్ లో ఉత్తీర్ణులయ్యారు. బిపుల్ గుప్తా టీక్ ఒండొ లో క్రీడలో బ్లాక్ బెల్ట్ హోల్డర్ కావడం మరో విశేషం.బిపిల్ గుప్తా తండ్రి పవన్ కుమార్ గుప్తా విశాఖ ఉక్కు కర్మాగారంలో డిజిఎం గా పనిచేస్తుండగా,తల్లి డాక్టర్ దీపా గుప్తా ఫేమస్ యూ ట్యూబర్.సోదరుడు మృదుల్ గుప్తా ఐఐటీ మద్రాస్ లో బి టెక్ చదువుతున్నారు.బిపుల్ గుప్తా సివిల్స్ లో ర్యాంక్ సాధించడం పట్ల ఆయన కుటుంబ సభ్యులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## కంచరపాలెం కప్పరాడలో గంజాయి మూకల హల్చల్

### చోద్యం చూస్తున్న పోలీసులు

**(విశాఖ క్రైమ్-ప్రభాత వార్త):**



కంచరపాలెం కప్పరాడలో గంజాయి మూకల హల్చల్ చేసిన సంఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. దీనిపై ఫిర్యాదు అందిన, పోలీసులు పట్టించుకోకుండా చోద్యం చూస్తూ ఉండడం విశేషం. స్థానిక కప్పరాడలో నివాసముంటున్న ఎం హరి, మంగళవారం సాయంత్రం సమయంలో సులభ కాంప్లెక్స్ సమీపంలో నడుచుకొని వెళ్తుండగా, అక్కడ కొంతమంది యువకులు గంజాయి మద్యం సేవిస్తూ ఉండడాన్ని గుర్తించి వారిని మందలించాడు. నీకెందుకంటూ మత్తులో ఉన్న గంజాయి మూకలు అతనిపై రాళ్లతో విచక్షణ రహితంగా దాడి చేయడంతో పాటు గాయపరిచారు. దీంతో బిత్తర పోయిన అతను ప్రాణ భయంతో పరుగులు తీయగా, వారంతా వెంటపడి అతనిని చంపడానికి ప్రయత్నించారు. అనంతరం చేసేది లేక బాధితుడు హరి కంచరపాలెం పోలీసులకు ఫిర్యాదు చేయగా, గంజాయి మూకలతో నీకు పని ఏంటి అంటూ అక్కడి పోలీసులు తనను మందలించడం ఆశ్చర్యానికి గురిచేసిందని బాధితుడు ఆరోపించాడు.. ఇలాగైతే గంజాయి మూకలపై ఎవరు చర్య తీసుకుంటారని బాధితులు, కాలనీవాసులు వాపోయారు. ఇదిలా ఉండగా ఫిర్యాదుదారుల పట్ల అక్కడి పోలీసులు సరిగా స్పందించకపోవడం ఇప్పటికే విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి.

## గంజాయి నిర్మూలనే లక్ష్యంగా డ్రోన్ తనిఖీలు

**గోల్కొండ మే 28 ప్రభాతవార్త**



గంజాయి అక్రమ రమణా ను అడిగే అరికట్టేందుకు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు కృష్ణాదేవిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం డ్రోన్ తనిఖీలు నిర్వహించారు. రేవతమ్మ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమంగా డ్రోన్ సహాయంతో ఏజెన్సీకి అనుకున్న గ్రామాలపై వాహనాల రాకపోకలు నమోదు చేశారు. డ్రోన్ సహకారంతో భీమవరం పోలీస్ చెక్ పోస్ట్ పరిసర గ్రామాలు బంగారంపేట , పాతకృష్ణదేవిపేట, పల్లా ఊరు తోపాటు గ్రామ శివారులలో గంజాయి అక్రమ రవాణా నిర్మూలన కొరకు డ్రోన్ తో ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఈనెల 30వ తేదీన ఎల్ పురం లో నిర్వహిస్తున్న ఆదివాసి సామూహిక వివాహ వేడుకకు బందోబస్తు ఏర్పాట్లు కూడా ఈ సందర్భంగా పరిశీలించారు.సిఐ రేవతమ్మ మాట్లాడుతూ గత వారం రోజులు గా ప్రత్యేక తనిఖీలు నిర్వహించి నాలుగు బెల్ట్ షాపులపై దాడి చేసి 4 కేసులు నమోదు మన్నారు. అలాగే వారపు సంత కృష్ణా దేవి పేటకు కు వస్తున్న ఆటోలు, ఓవర్ లోడ్, రేస్ డ్రైవింగ్ కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరచడం కూడా జరిగిందన్నారు. ఇకపై ప్రతివారం తనిఖీలు ఉంటాయని డ్రైవర్లు గమనించి అతివేగం తగ్గించి వాహనాల నడపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ తారకేశ్వరరావు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉమ్మడి విశాఖ జిల్లాలో హర్షం వ్యక్తం చేసిన ఆర్ బి ఎస్ జనరల్ సెక్రెటరీ విస్సు

**చోడవరం, మే 28, ప్రభాతవార్త:**



తెలుగుదేశం పార్టీ కడపలో నిర్వహించిన మహానాడులో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బ్రహ్మశ్రీ వేమూరి ఆనంద్ సూర్య గారు రాష్ట్రంలో నిర్వహించిన మహా నాడులో అక్కడి ముఖ్య నాయకులకు అందజేసిన బ్రాహ్మణ సంక్షేమ తీర్మానాలను మహానాడులోని ముసాయిదా తీర్మానాలలో ఏర్పాటు చేసినందుకు యావత్ బ్రాహ్మణ సామాజిక వర్గం నుంచి మేము జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు గారికి, యువ నాయకులు లోకేష్ బాబు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటు న్నాము ఈ విషయం మీద Mvsr Murthy (విస్సు )%RBS% ఉమ్మడి విశాఖ జిల్లా జనరల్ సెక్రటరీ.. చోడవరం నియోజకవర్గం మరియు బ్రాహ్మణ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి.!



**(నక్కపల్లి ,ప్రభాతవార్త)**

నక్కపల్లి జాతీయ రహదారిపై బుధవారం ఉదయం వ్యాన్ ఢీ కొట్టిన సంఘటనలో ఒక వ్యక్తి మృతి చెందగా, మరో వ్యక్తి గాయపడ్డాడు. నక్కపల్లి పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కాగిత గ్రామంలో పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం చెందిన పప్పుల సత్యనారాయణ (42), హెట్టిరో లో పనిచేస్తూ అక్కడ నివాసం ఉంటున్నాడు. బుధవారం ఉదయం అదే గ్రామానికి చెందిన కోల్నాటి లక్ష్మణరావు లతో కలిసి ద్విచక్ర వాహనంపై నక్కపల్లి వైపు వస్తుండగా అదే రహదారిలో వస్తున్న వ్యాన్ వెనుక నుంచి ఢీకొట్టడంతో రోడ్డుపై పడి తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన పప్పుల సత్యనారాయణ విశాఖపట్నం తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. లక్ష్మణరావు కి గాయాలయ్యాయి. ఎస్ఐ సన్ని బాబు కేసు నమోదు చేస్తున్నారు.

## బెన్నవోలులో ఉచిత నేత్ర వైద్య శిబిరం





**చోడవరం, మే 28, ప్రభాతవార్త:**

చోడవరం మండలం బెన్నవోలు బుధవారం ఎక్కువ గాజువాక కిరణ్ విజన్ వారి సహకారంతో సర్పంచ్ మూడెడ్ల శంకరరావు ఆధ్వర్యంలో ఉచిత నేత్ర చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో గల అనేకమంది నేత్ర రోగులు ఈ శిబిరానికి హాజరై తనిఖీలు అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు అందజేశారు. గ్రామంలో గల నేత్ర రోగుల సౌకర్యం ఈ కార్యక్రమం నిర్వహించామని సర్పంచ్ తెలిపారు.

## పి ఆర్ టి యు ఆధ్వర్యంలో వచ్చే నెల 1న డీఎస్సీ మోడల్ టెస్ట్

**చోడవరం, మే 28, ప్రభాతవార్త:**



ఉమ్మడి విశాఖ జిల్లా పి ఆర్ టి యు టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వచ్చేనెల ఒకటిన ఉచితంగా డీఎస్సీ మోడల్ టెస్ట్ నిర్వహించనున్నట్లు చోడవరం మండల పిఆర్టియు అధ్యక్షుడు ఎమ్ వి స్వామి, కార్యదర్శి కేవీఎన్ గణేశ్వరరావు బుధవారం తెలిపారు. గోపాలపట్నం హై స్కూల్, అనకాపల్లి, ఎం జి హెచ్ ఎస్, నర్సీపట్నం, పాడేరు హై స్కూల్లో ఈ మోడల్ టెస్ట్ పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు.డీఎస్సీ అభ్యర్థులు ఈ మోడల్ పరీక్షకు హాజరవ్వాలని కోరారు. మరిన్ని వివరాలకు 9985055099... 9849367678 నెంబర్స్ ని సంప్రదించాలన్నారు.

## చోడవరంలో రేపు దుర్గమ్మ తల్లి జాతర



**చోడవరం, మే 28, ప్రభాతవార్త:**

చోడవరం పంచాయతీ పరిధిలో గల అన్నవరం వెంకయ్య గారి పేటలో గ్రామ దేవత శ్రీ దుర్గమ్మ తల్లి జాతర ఈనెల 29న అత్యంత వైభవంగా నిర్వహించినట్టు ఉత్సవ కమిటీ బుధవారం తెలిపారు. ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ అమ్మ జాతర చాలా ఏళ్లుగా నిర్వహించలేదు. దీంతో సుమారు 13 సంవత్సరాల తర్వాత మరల అమ్మ జాతరను నిర్వహించేందుకు గ్రామస్తులు నిర్ణయించారు. దీంతో గురువారం అమ్మవారి జాతరను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఉదయం నుంచి సాయంత్రం వరకు పసుపు కుంకుమలు సమర్పించి మొక్కులు తీర్చుకుంటారని తెలిపారు సాయంత్రం అమ్మవారి తిరువీధి ఉత్సవం నిర్వహిస్తామన్నారు ఈ సందర్భంగా వివిధ రకాల పోటీలు సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్టు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు కాబట్టి చోడవరం పరిసర ప్రాంతాల ప్రజలు హాజరై అమ్మవారిని దర్శించుకుని ఉత్సవాన్ని జయప్రదం చేస్తారని విజ్ఞప్తి చేశారు.

# జడ్డంగి గ్రామంలో గ్రామదేవత పండుగ

**రాజవొమ్మంగి, మే 28, ప్రభాతవార్త**



జడ్డంగి గ్రామ వాల్మీకినగర్ లో గ్రామదేవత దూబాలమ్మతల్లి పండుగలు బుధవారంతో ఘనంగా ముగిసాయి. మూడు రోజులు పాటు వాల్మీకినగర్ లో వాల్మీకి విగ్రహం ఎదురుగా ఉన్న దూబాలమ్మతల్లి ఆలయం వద్ద ప్రతీ రోజూ దీప, దూప, నైవేద్యాలతో పూజలను చేశారు. పూజలకు ముందుగా గ్రామపెద్ద కొంగర బాబ్జిదొర ఇంటికి అమ్మవారి ఘటాలు, గరగలుతో వెళ్లి అక్కడ పూజలు తరువాత అమ్మవారి ఆలయానికి చేరుకొని మూడు రోజులు పాటు పూజలను చేశారు. ప్రతీ రోజూ ఆలయం వద్ద కొలాటం వేయడం జరిగింది. మూడో రోజు అమ్మవారి ఘటాలు, గరగలు, డప్పులతో గ్రామ పొలిమేర్లలో గల దూబాలమ్మతల్లి ఆలయానికి చేరుకొని పూజలను చేసి మొక్కులను తీర్చుకొన్నారు. గ్రామ ప్రజలు అందరూ సుఖసంతోషాలతో ఉండాలని దూబాలమ్మతల్లిని కోరుకొన్నారు. ఈకార్యక్రమంలో మఠం సత్తిబాబు, భారంగి సూర్యప్రకాశరావు, ముంగారి అమ్మన్న, బారంగి రాజబాబు, మాజీ వార్డు మెంబర్ పులిమెట్ల వెంకటరమణ, బారంగి అనుదీప్, దబ్బా దివాకర్, పులిమెట్ల రమణ, కమలాబత్తుల రాధాకృష్ణ, రావుల జవహర్ లాల్ బాబు, తలారి అమ్మన్న, పులిమెట్ల పెదబాబులు, బారంగి సూరిబాబు, మహిళలు, చిన్నారులు, యువకులు పాల్గొన్నారు.

## ముంచంగిపుట్టు మండల కేంద్రంలో ఘనంగా ఎన్టీఆర్ 102 వ జయంతి

**నిరుపేదలకు 2 రూపాయలకే కిలో బియ్యాన్ని అందించిన మహోన్నత వ్యక్తి నందమూరి తారక రామారావు...**

**వనభసింగి పంచాయతీ సర్పంచ్ వి. లక్ష్మణ్......**

**ముంచంగి పుట్టు మే 28 (ప్రభాతవార్త):**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిరుపేద కుటుంబాలను ఆర్థికంగా సామాజికంగా అన్ని విధాల ఆదుకోవాలని లక్ష్యంతో పేదవారి కోసం పార్టీ పెట్టాలనే లక్ష్యంతో స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని, నిరుపేద కుటుంబాలకు కూడు, గూడు, గుడ్డ తో పాటు కిలో రెండు రూపాయలకే బియ్యాన్ని అందించిన మహోన్నత వ్యక్తి అని వనబసింగి సర్పంచ్ వి లక్ష్మణ్ అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గ ముంచంగిపుట్టు మండల కేంద్రంలో బుధవారం , తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు 102 వ జన్మదిన వేడుకలు మండల తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.. మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు నాయకు ఈ కార్యక్రమానికి హాజరై ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు ఎన్టీఆర్ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా వనబసింగి సర్పంచ్ వి లక్ష్మణ్ తో పాటు పార్టీ శ్రేణులు నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్టం లో పేద వారి కోసం టీడీపీ పార్టీ పెట్టాలని, వారికీ గూడు, కుడు,గుడ్డ, పేద వారికీ 2రూపాయలకు కిల్లో బియ్యం అందించాలని, గిరిజన ప్రాంతంలో నూరుశాతం గిరిజనులకు ఉద్యోగం ఉండాలని 275 జీవో తీసుకోని వచ్చింది అన్న నందమూరి తారకరామారావేనని, వారన్నారు. గిరిజనులకు ఐటిడిఏ స్థాపించి అందించే కార్యక్రమం, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కోసం ఆయన పరిపాలన లో తీసుకు వచ్చిన సంస్కరణలను కొనియాడారు.అదేవిదంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా. చంద్రబాబు నాయుడు కొనసాగిస్తున్న పథకాలు, పరిపాలన విధానం పై వక్తలు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమం లో టీడీపీ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కె జాగత్రాయ్, వానభసింగి. సర్పంచ్ వి లక్ష్మణ్, క్లస్టర్ ఇంచార్జ్ లు మజ్జి చిన్ని బాబు, బి రామారావు, యూనిట్ ఇంచార్జ్ బి గోపాలరావు,వార్డు నెంబర్ కె బలరాం,టి శేఖర్, పి మహేష్,జి వెంకటేష్ ,బి కొములు పార్టీ కార్యకర్తలు,పార్టీ నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# 30 కేజీల గంజాయి పట్టి వేత

## ఇద్దరు వ్యక్తుల అరెస్ట్.



**చింతూరు మే 28 ప్రభాతవార్త.**

గంజాయి రహిత సమాజం కోసం ఏపీ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుటుంది. పోలీస్ శాఖ గంజాయి రవాణా పై ఉక్కు పాదం మోపుతున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఐ పి ఎస్, చింతూరు అడిషనల్ ఎస్పి పంకజ్ కుమార్ మీనా ఆదేశాల మేరకు గంజాయి అక్రమ రవాణా పై నిఘా కఠినతరం చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అన్ని పోలీస్ స్టేషన్ల ను అప్రమత్తం చేశారు. ఈ మేరకు చింతూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ టీ. దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో చింతూరు బస్ స్టేషన్ లో తనిఖీలు నిర్వహిస్తుండగా ఇద్దరు అనుమానితులు చింతూరు ఎస్ఐ రమేష్ పట్టుబడ్డారు. చింతూరు బస్టాండ్ లో మంగళవారం రవాణా చేయడానికి సిద్ధంగా ఉన్న గంజాయితోపాటు, ఇద్దరు అనుమానిత వ్యక్తులను స్టేషనకు తరలించి ప్రశ్నించగా సంచుల్లో ఉన్న 30 కేజీల గంజాయి ని స్వాధీనం చేసుకున్నారు. వారి వద్ద ఉన్న మొబైల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు.



పట్టుబడ్డ గంజాయి విలువ 1,50,000 ఉంటుందని తెలిపారు. ఈ కేసులో చిత్తూరు జిల్లాకు చెందిన గుండ్ల ఘటం రవిచంద్రన్ విజయ్, కండిగ రాజశేఖర్ లను అరెస్ట్ చేశారు. చింతూరు ఎమ్మార్వో చిట్టిబాబు, వీఆర్ఓ సోడే సుబ్బారావు, సుజాత సమక్షంలో పంచనామా నిర్వహించారు. నిందితులపై యన్ డి పీసీ యాక్ట ప్రకారం కేసు నమోదు చేసి , అనంతరం నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గంజాయి కలిగి ఉండటం, ఉపయోగించటం, వ్యాపారం చేయటం, రవాణా చేయటం చట్టరీత్యా నేరమని, యువత గంజాయి జోలికి వెళ్ళవద్దని చింతూరు అడిషనల్ ఎస్ పి ఒక ప్రకటనలో తెలిపారు.

## 30 న మెడికవర్ క్యాన్సర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**అరకులోయ, మే 28, ప్రభాతవార్త :-**

అరకలోయ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఈనెల 30 న విశాఖ ఆరిలోవ మెడికవర్ క్యాన్సర్ హాస్పిటల్ ఆధ్వర్యం లో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు డాక్టర్ ప్రసాద్ తెలిపారు. బుధవారం విలేకరుల ఆయన మాట్లాడుతూ ఈ ఉచిత వైద్య శిబిరంలో సికిల్ సెల్ ఎనీమియా, ఇతర రక్త క్యాన్సర్ల పై వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్స అందించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని గిరిజన ప్రాంతంలోని ప్రజలు రోగ గ్రస్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 3గంటల వరకు ఆస్పత్రిలోని 4 నెంబర్ రూములో వైద్య శిబిరం నిర్వహించబడుతుందన్నారు. వివరాల కై 7330 694545, 8184880 729,79971 50470 నెంబర్లకు ఫోన్లో సంప్రదించగలరని ఆయన తెలిపారు.

## వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలో కంట్రోల్ రూములు

### జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

**పాడేరు,మే28, ప్రభాతవార్త:**

రానున్న 48 గంటలలో కొన్ని ప్రాంతాలలో విస్తారంగా, కొన్ని ప్రాంతాలలో భారీగా వర్షాలు పడే అవకాశం ఉందని, అదేవిధంగా గంటకు 60 కిలో మీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిందని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా ప్రధాన కేంద్రంలో 24 గంటలు పని చేసే విధంగా 08935-293448 నంబరుతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసామని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా మూడు ఐటిడిఎల ఫరిధిలో గల సబ్ కలెక్టర్ కార్యాలయాలలో కూడా కంట్రోల్ రూములు ఏర్పాటు చేశామన్నారు. పాడేరు సబ్ కలెక్టర్ కార్యాలయం ఫోన్ నంబరు 08935-250228, రంపచోడవరం సబ్ కలెక్టర్ కార్యాలయం ఫోన్ నంబరు 6300772025, చింతూరు సబ్ కలెక్టర్ కార్యాలయం ఫోన్ నంబరు 8121729228. ఆయా నంబర్లలో సిబ్బంది షిఫ్టుల వారిగా 24 గంటలు విధులు నిర్వర్తించాలని, అవాంచనీయ, అనుకోని సంఘటనలను ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులకు తెలియజేయాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు వారి వారి ప్రధాన కేంద్రాలలో అందుబాటులో ఉంది ఎటువంటి అవాంచనీయ సంఘటనలనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలెవ్వరూ గెడ్డలు, వాగులు దాటరాదని, వర్షం. గాలుల సమయంలో పాడుబడిన భవనాలు, చెట్ల కింద వేచి ఉండరాదని కలెక్టర్ సూచించారు.

## రూ. 14 లక్షలు విలువైన సోలార్ లైట్లు, వస్తువులు పంపిణీ



**రాజవొమ్మంగి, మే 28, ప్రభాతవార్త**

రాజవొమ్మంగి మండలం చికిలింత సచివాలయం వద్ద బుధవారం చికిలింత, కొమరాపురం గ్రామాలకు చెంది పోలాల్లో నివసిస్తూ కనీస విద్యుత్ సౌకర్యం లేని 20 కొండరెడ్డి కుటుంబాల వారికి రూ. 14 లక్షలు విలువైన సోలార్ లైట్లు, సామాగ్రి ని సర్పంచ్ కోండ్ల సూరిబాబు పంపిణీ చేశారు. ఏ. పి. ఇ. పి. డి. సి. ఎల్ వారి నివేదిక ప్రకారం సోలార్ సిస్టమ్ కంపెనీ వారు ఇవ్వడం జరిగిందని సోలార్ సిస్టమ్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు. ఈసౌకర్యంలో భాగంగా ఒక్కో కుటుంబానికి ఐదు బల్బులు, ఒక ఇన్విర్టర్, ఒక స్థాండ్ ఫ్యాన్, 300 వాట్స్ సామర్థ్యం గల ఒక సోలార్ ప్యానల్, రెండు ఎక్స్టెన్షన్ బాక్సులు, సోలార్ సౌకర్యం ఏర్పాటుకు స్ట్రక్చర్ ఇచ్చామన్నారు. వై.రామవరం మండలంలో కూడా 30 కుటుంబాల వారు అర్జీ చేసుకొన్నారని అన్నారు. పి. యం. జన్ మన్ పథకంలో ఇప్పటికే విద్యుత్ సౌకర్యం ఏర్పాటు అయితే ఇవ్వడం జరగదని శ్రీనివాస్ వెల్లడించారు. దరఖాస్తు దారులు చనిపోయిన ఇవ్వడం జరగదని శ్రీనివాస్ వెల్లడించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కోండ్ల సూరిబాబు, సీనియర్ ఇంజనీర్ శ్రీనివాస్, సచివాలయ ఏనర్జీ అసిస్టెంట్ బీరబోయిన ప్రసాద్, కార్యదర్శి కోనేటి రాంబాబు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బైక్ దొంగలు ఇద్దరు అరెస్టు.- ఆరు వాహనాలు స్వాధీనం.

### ఏస్సై వెంకటేశ్వరరావు.



**చింతపల్లి మే 28 ప్రభాతవార్త.**

ద్విచక్రవాహనాలను దొంగిలిస్తున్న ఇద్దరు పాత నేరస్తులను అరెస్టు చేసి, ఆరు వాహనాలను స్వాధీనం చేసుకున్నామని స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ వి. వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం విలేకరుల సమావేశం లో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నెల రోజులుగా మండలంలో మూడు ద్విచక్రవాహనాల దొంగతనాలు జరిగాయన్నారు. దీంతో వాహనాల దొంగలపై ప్రత్యేక నిఘా పెట్టామన్నారు. వాహన తనికి లీలను విస్తృతం చేశామన్నారు. బుధవారం ఉదయం డిగ్రీ కళాశాల సమీపంలో వాహన తనిఖీలు నిర్వ హిస్తుండగా ఇద్దరు బైక్ దొంగలు పట్టుబడ్డాన్నారు. నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా ఒక వ్యక్తిపై పాడేరు, మాకవరపాలెం, కొయ్యూరు, జి.మాడుగుల పోలీసు స్టేషన్లో బైక్ దొంగతనాల కేసులు అరు. మరో వ్యక్తిపై మూడు కేసులు ఉన్నాయన్నారు. నిందితుల నుంచి ఆరు ద్విచక్రవాహనాలను స్వాధీ సం చేసుకున్నామన్నారు. మూడు చింతపల్లి, ఒకటి నర్సీపట్నం ప్రాంతానికి చెందిన వ్యక్తుల వాహనా లుగా గుర్తించామన్నారు. మరో రెండు వాహనాలు వివరాల కోసం విచారణ చేపడుతున్నామన్నారు. చిం తపల్లి పోలీసు స్టేషన్ పరిధిలో దొంగిలించబడిన మూడు వాహనాలను రికవరీ చేశామన్నారు. వాహనా లను న్యాయ స్థానం ద్వారా బాదితులకు అప్పగిస్తామన్నారు.



## అన్న ఎన్టీఆర్‌కు ఘన నివాళి

**చింతూరు మే 28 ప్రభాత వార్త.**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని చింతూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ శిలా విగ్రహానికి పూలమాలలు వేసి ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎలా చిన్నారెడ్డి మాజీ మండల అధ్యక్షుడు ఎండి జహంగీర్ ఓబుల్నేని రామారావు చౌదరి మండల ప్రధాన కార్యదర్శి మల్లెల వెంకటేశ్వరరావు సురేష్ చౌదరి నరసింహారావు చౌదరి శ్రీరామ్ రామారావు, అసిఫ్, సాల్మన్ రాజ్ రియాజ్ జానీ మంగ వేణి తదితరులు పాల్గొన్నారు

## సుకూరుపుట్టు లో అహల్యాబాయి హోల్కర్ జయంతి

**పాడేరు,మే28,ప్రభాతవార్త:**



అహల్యాబాయి హోల్కర్ జయంతి సందర్భంగా పాడేరు మండలం సుకూరుపుట్టు గ్రామంలో హిందూ బంధువులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు మఠంశాంతకుమారి,మహిళ మోర్చా అధ్యక్షురాలు తాంగుల సత్యవతి, పాంగిలక్ష్మీ, జిల్లా ఉపాధ్యక్షులుశరభ వేమనబాబు, సల్లా రామకృష్ణ, విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు రామకృష్ణ పరమహంస,, మహిళ మోర్చ నాయకురాలు సూర్య, యువమోర్చ స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ గోపాల పాత్రుడు పాల్గొన్నారు.

## కూనవరం మండలంలో పిడుగులు, మెరుపులతో భారీ వర్షం..!

**నాలుగు పశువులు, విద్యుత్ మీటర్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు ధ్వంసం**



**కూనవరం, మే 28, ప్రభాతవార్త :**

కూనవరం మండలంలో మంగళవారం రాత్రి భారీ వర్షంతో పాటు, పిడుగుల శబ్దంతో భయానక వాతావరణం చోటుచేసుకుంది. సుమారు గంట సేపు భారీ వర్షంతో పాటు పిడుగుల శబ్దంతో ప్రజలు భీ తిల్లారు. పలు గ్రామాలలో భారీ వర్షంతో పిడుగులు పడటం జరిగింది. విద్యుత్ షాక్ కు గురై పశువులు మృతిచెందగా, పలు గ్రామాల్లో విద్యుత్ మీటర్లు, విద్యుత్ పరికరాలు ధ్వంసం అయ్యాయి. మండలంలో టేకుబక గ్రామంలో విద్యుత్ షాక్ తో నాలుగు పశువులు మృతి చెందాయి. చనిపోయిన పశువులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని సంబంధిత రైతులు అరవా పుల్లయ్య, సోడియం సీతయ్య, దానే భద్రం, దానే నీ లప్ప కోరుతున్నారు. ఇది ఇలా ఉండగా.. స్థానికంగా షేక్ ఉస్మాన్ ఇంటి విద్యుత్ సర్వీసు పై పిడుగు పడటంతో మీటర్ తో పాటు ఇంటిలోని విలువైన ఎలక్ట్రానిక్ పరికరాలు ధ్వంసం అయ్యాయి. అలాగే స్థానికంగా అనేక ఇండ్లలో ఎలక్ట్రానిక్ పరికరాలు ధ్వంసం అయ్యాయి. మండలంలో పలు గ్రామాల్లో చెట్లపై పిడుగులు పడినట్లు సమాచారం. ముల్లూరు గ్రామంలో తాడి చెట్టు పై పిడుగు పడి అగ్నికి ఆహుతి అయింది. కాలిపోయిన విద్యుత్ మీటర్ స్థానంలో కొత్త విద్యుత్ మీటర్ ఏర్పాటు చేయాలని బాధితులు కోరుతున్నారు. ఏది ఏమైనా సుమారు గంటపాటు భారీ శబ్దాలతో పిడుగులు పడటం, భారీ వర్షం పడటంతో ప్రజలు భయాందోళనలు చెందారు.




# విద్య, సంక్షేమ పథకాల సంస్కరణలకు ఆద్యుడు ఎన్టీ రామారావు

- జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

**అనకాపల్లి, మే 28, ప్రభాతవార్త**

విద్య, సంక్షేమ పథకాల అమలులో సంస్కరణలు తీసుకువచ్చి, అమలు చేసిన వ్యక్తి నందమూరి తారక రామారావు అని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. బుధవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వర్గీయ ఎన్.టి.రామారావు చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి, పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఉపాధ్యాయులు ఎస్. ఉమామహేశ్వర ఎన్.టి.రామారావు జీవిత చరిత్రను తెలియజేయగా, భాగవతుల శిరీషారాణి వారి శ్రీ సాయి నాటక అకాడమీ విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ స్వర్గీయ పద్మశ్రీ నందమూరి తారక రామారావు జీవితం మనకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. కళారంగంలో కృష్ణుడు, కర్ణుడు వంటి పాత్రలకు ప్రాణంపోసి నటనలో అగ్రస్థానానికి చేరుకొని పద్మశ్రీ బిరుదుపొందారని తెలిపారు. 60 సంవత్సరాల వయస్సులో రాజకీయ ప్రవేశం చేసి పార్టీ స్థాపించిన ఆరు నెలలలో ఎన్నికలలో గెలుపొంది, ప్రభుత్వం ఏర్పాటుచేసి చరిత్ర సృష్టించిన వ్యక్తి నందమూరి తారక రామారావు అన్నారు. పరిపాలన వ్యవస్థలో సంస్కరణలు తీసుకువచ్చి స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రజల వద్దకే పరిపాలన తీసుకువస్తూ మండల వ్యవస్థ ఏర్పాటు, విద్యా రంగంలో గురుకుల పాఠశాలలు ఏర్పాటు, ప్రజలకు రెండు రూపాయలకే కిలోబియ్యం, పేదవానికి గృహనిర్మాణం వంటి పథకాలను ప్రవేశపెట్టి, సంక్షేమ పథకాలు అమలులో దేశంలో ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకంగా నిలిచారన్నారు.ఎన్.టి.రామారావు జీవితం మనకు స్ఫూర్తిదాయకమని, 60 సంవత్సరాల వయస్సులో రాజకీయాలలో ప్రవేశించి విజయం సాధించి, విజయానికి,పట్టుదలకు మారు పేరుగా నిలిచారని, వారిని స్ఫూర్తిగా తీసుకొని లక్ష్యం సాధనకు ప్రతి ఒక్కరు కృషిచేసి, జీవితంలో విజయం సాధించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు మాట్లాడుతూ కుమారుడితో పాటు కుమార్తెకు కూడా తండ్రి ఆస్తిలో వాటా కల్పిస్తూ చట్టం తీసుకువచ్చి అమలు చేసి, స్త్రీలకు ఆర్థిక స్వాతంత్ర్యం అందించిన ఘనత నందమూరి తారక రామారావు కే దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.డి.సి. సుబ్బలక్ష్మి, మనోరమ, జిల్లా గణాంకాధికారి (సి.పి.ఒ.) జి.రామారావు, జిల్లా సహకార అధికారి కె.ఎల్. ఎన్.మూర్తి, కలెక్టరు కార్యాలయ పరిపాలనాధికారి బి.వి.రాణి, కలెక్టరు కార్యాలయ సూపరింటెండెంట్లు, కలెక్టరు కార్యాలయ ప్రాంగణంలోని కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.



## భూమి రికార్డులు,పాస్ పుస్తకాలపై విలేజ్ మ్యాప్ పరిశీలించిన ఎమ్మెల్యే సుందరపు

**ఎలమంచిలి, మే 28, ప్రభాతవార్త**



పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయంలోని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ బుధవారం భూమి రికార్డులు, పాస్ పుస్తకాలపై విలేజ్ మ్యాప్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎలమంచిలి మున్సిపాలిటీ, మండలంలోని ఉన్న రైతుల సమస్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. గ్రామాలలో ఒకటో తారీకు నుండి రేషన్ డిపోల వద్ద రేషన్ సరఫరా సంబంధించి ఎమ్మార్వో తో చర్చించారు. ఈ సందర్భంగా అధికారులతో గ్రామాలలో రేషన్ కార్డులు, రైతుల భూమికి సంబంధించిన పాసుపుస్తకాలు పనులు వేగవంతంగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి బిజెపి నాయకులు పాల్గొన్నారు

## తెలుగు ప్రజల ఆత్మగౌరవం అన్న ఎన్టీఆర్

**గొలుగొండ, మే 28, ప్రభాతవార్త**



తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచ అనుమల నలుమూలల ఇనుమడింప జేసిన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని కొనియాడారు. నందమూరి తారకరామారావు 102 పుట్టినరోజు వేడుకలు మండలంలోని గ్రామాల్లో గ్రామ పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలుగుజాతి ఉన్నంతకాలం అన్న ఎన్టీఆర్ చిరస్మరణీయుడని అన్నారు. పార్టీ స్థాపించినట్టు నుండి నేటికీ కూడా క్రమశిక్షణ కలిగిన పార్టీగా కార్యకర్తలే వెన్నెముకగా నిలిచారన్నారు. సినిమా రంగంలోనే ఉన్నత శిఖరాలను అధిరోహించి ప్రజాసేవకు అంకితమై పార్టీని స్థాపించి తొమ్మిది నెలల్లోనే అధికారం చేపట్టిన ఘనత దేశ చరిత్రలో ఒక్క తెలుగుదేశం పార్టీకే ఉందని అది నందమూరి తారక రామారావుకి సాధ్యమైంది అన్నారు. పేదవాడికి పట్టెడను తలదాచుకునేందుకు గూడు ద్యూటీ నుండి బట్టలు నినాదంతో పార్టీ ఆవిర్భవించిందని తెలిపారు. మండల కేంద్రంలో గ్రామ పార్టీ అధ్యక్షులు పోతిన లోవరాజు, ఏఎల్పురంలో బొడ్డు జమీలు, కొమిరలో కర్రీ నాయుడు ఆధ్వర్యంలో పి టి ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. 43 ఏళ్ల చరిత్ర కలిగిన నీకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాలెపల్లి నాగేశ్వరరావు, చిట్టిబాబు, రాయపరెడ్డి జమీలు, గణేష్, బూతు కన్వీనర్లు పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## యోగాంధ్రాలో.. శిక్షణ కార్యక్రమం

**గొలుగొండ మే 28, ప్రభాతవార్త**



యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఐదు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో యోగ నిర్వహణ విధానంపై శిక్షణ ఇచ్చి యోగ డే సందర్భంగా ప్రతి పంచాయతీలో యోగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇందుకుగాను యోగా శిక్షణా తరగతులు మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఐదు రోజులపాటు సచివాలయం సిబ్బందికి, కార్యదర్శులకు, అంగన్వాడి, ఆశ సిబ్బందికి ఎక్కడ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఈ శిక్షణను ఎంపీడీవో మేరీ రోజ్ ఆధ్వర్యంలో ఆయుష్ విభాగ డి హేమలత శిక్షణ ఇస్తున్నారన్నారు. ట్రైనర్గా దీపక్, శ్రీనివాసరావు అమన్యోగా విధానంలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

## ఉపమాకలో యోగా శిక్షణకు విశేష స్పందన


**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని ఉపమాక శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద బుధవారం యోగాంధ్ర మండల స్థాయి ప్రోటోకాల్ యోగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఎంపీడీవో డీ సీతారామరాజు, ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ కే. రఘు,ఎంఈవో కె.నరేష్ యోగాంధ్ర కార్యక్రమం గురించి వివరించారు. ప్రోటోకాల్ యోగా శిక్షణా తరగతులను ఉద్యోగులు సద్వినియోగపరచుకుని, ఒక్కొక్కరు 50మందికి శిక్షణ ఇవ్వాలన్నారు. యోగా గురువు దవరసింగి రాంబాబు, మాస్టర్ యోగా ట్రైనర్లు సీ హెచ్ ప్రసాద్,ఆదిత్య రుత్విక్, ఉద్యోగులకు యోగాసనాలు, ప్రాణాయామంపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఉపమాక ఆలయ మాజీచైర్మన్ కొప్పిశెట్టి కొండబాబు,ఉపాధ్యాయులు సీహెచ్ సత్యనారాయణ,అప్పలరాజు పాల్గొన్నారు

## మహానాడులో తెలుగు తమ్ముళ్లు

**నక్కపల్లి, ప్రభాతవార్త**





కడపలో అత్యంత ప్రతిష్టాత్మంగా జరుగుతున్న టిడిపి మహానాడు పాయకరావుపేట, గాజువాక నియోజకవర్గాలకు చెందిన టిడిపి నాయకులు పెద్దఎత్తున హాజరయ్యారు. పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, గాజువాకకు చెందిన జగదీష్, కురం దాసు శ్రీను ఉన్నారు.

## రైతులతో భూ సేకరణపై చర్చించిన ఎస్డిసి "అనిత"


**నక్కపల్లి, ప్రభాతవార్త**



బల్క్ డ్రగ్స్ పార్కు సంబంధించి ఏపీఐఐసీ సేకరించే భూముల్లో భాగంగా మండలంలోని పెద్ద తీనార్ల ప్రాంతాలకు చెందిన రైతులతో తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి ఆధ్వర్యంలో ల్యాండ్ డిప్యూటీ కలెక్టర్ (ఏపీఐఐసీ )అనిత స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో బుధవారం చర్చించారు. ముందుగా రైతుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. వారి అభిప్రాయాలు మేరకు జిల్లా కలెక్టర్తో మాట్లాడుతామని అని రైతులకు తెలిపారు. డిటి నారాయణ ,సర్వేర్ సత్తిబాబు తదితరులు ఉన్నారు.

## అనకాపల్లి పట్టణ యాదవ సంఘం నూతన కార్యవర్గం

**అనకాపల్లి, మే 28, ప్రభాతవార్త**



జిల్లా యాదవ సంక్షేమ సంఘం ప్రధాన కార్యాలయంలో బుధవారం సర్వసభ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అనకాపల్లి పట్టణ అధ్యక్షులు, కార్యదర్శి, మిగతా అనుబంధ సంఘాలను ఏకగ్రీవంగా సంఘ సభ్యులు ఎన్నుకున్నారు.పట్టణ కొత్త అధ్యక్షులు కారుకొండ కన్న యాదవ్ పట్టణ ప్రధాన కార్యదర్శి కోన ఉమా యాదవ్ పట్టణ గౌరవ అధ్యక్షులు పాత్రపల్లి కనక అప్పలరాజు అనకాపల్లి నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ బర్కి కాన రాము,పట్టణ యూత్ ప్రధాన కార్యదర్శి నేమాల రమేష్ యాదవ్ ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ కొత్త అధ్యక్షులు కన్నా యాదవ్ మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని, సంఘ సభ్యులు సమస్యలు పరిష్కరిస్తానని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో. సంఘం జిల్లా అధ్యక్షులు భరణికాన బాబురావు, కార్యదర్శి కరక సోమినాయుడు,గౌరవ అధ్యక్షులు భరణి కాన నరసింహమూర్తి,నియోజకవర్గ ప్రెసిడెంట్ పంచదార సూరిబాబు. కార్యదర్శి ఒమ్మి రాము యాదవ్.మండల ప్రెసిడెంట్ పంచదార కన్నారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ముల్లి నాగు పాల్గొన్నారు.

# అట్టహాసంగా నక్కపల్లిలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**నక్కపల్లి, ప్రభాతవార్త**

టిడిపి వ్యవస్థాపకులు, ఆంధ్రప్రదేశ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతి వేడుకలు బుధవారం మండలంలో పలుచోట్ల టిడిపి శ్రేణులు అట్టహాసంగా నిర్వహించారు. నక్కపల్లి ,ఉద్దండ పురం ప్రాంతాల్లో అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపమాక దేవస్థానం మాజీ చైర్మన్ సి హెచ్ ఆర్ ఎస్ ఎన్ రాజు( పెంకుల రాజు), టిడిపి మాజీ అధికారి ప్రతినిధి కర్రీ వెంకట సత్యనారాయణ (కే.వి )లు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు సేవలను కొనియాడారు. ఆయన అత్యంత క్రమశిక్షణ కలిగి జీవితంలో ఉత్తమ స్థానాలకు చేరుకున్నారని, రాష్ట్ర ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్నారని పేర్కొన్నారు. ఉద్యోగ, కళా, రాజకీయ రంగాల్లో తనదైన ముద్ర వేసి ఘన కీర్తిని సొంతం చేసుకున్నారన్నారు. అనేక పౌరాణిక, జానపద, సాంఘిక చిత్రాలలో వైవిధ్యభరితమైన పాత్రలెన్నో పోషించి మెప్పించారని, రాముడు, కృష్ణుడు వంటి పౌరాణిక పాత్రలతో తెలుగు వారి హృదయాలలో శాశ్వతంగా, ఆరాధ్య దైవంగా నిలచిపోయారని పేర్కొన్నారు. 1994లో కిలో బియ్యం రెండు రూపాయలు, సంపూర్ణ మద్య నిషేధం, వంటి హామీలు ఇవ్వటమే కాకుండా ఆచరణలో పెట్టి ప్రజల హృదయాలను గెలుచుకున్నారన్నారు. ముప్పైమూడేళ్ళ తెర జీవితంలోను, పదమూడేళ్ళ రాజకీయ జీవితంలోను నాయకుడిగా వెలిగిన ఎన్టీఆర్ చిరస్మరణీయులని, ఒక్క మాటలో చెప్పాలంటే ఆయన ఒక వ్యక్తి కాదు.. శక్తి... మనందరికీ స్ఫూర్తి అని అన్నారు. ఆయన స్థాపించిన తెలుగుదేశం పార్టీలో కార్యకర్తగా పనిచేయడం మన అందరి అదృష్టమని అన్నారు పేదవాడికి ఎటువంటి సేవ చేయాలో ఏ విధంగా అండగా నిలవాలో అనేది





నేర్పిన మహనీయుడని అన్నారు రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో టిడిపి పాయకరావుపేట నియోజకవర్గ పార్టీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ , టిడిపి మండల శాఖ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు ల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో టిడిపి నాయకులు పట్టణ అధ్యక్షులు అడ్డూరి లోవరాజు, మీగడ సత్యనారాయణమూర్తి, నడిగట్ల వెంకటరమణ, బీసీ నాయకులు కొల్నాటి శ్రీనివాసరావు ,నున్న కాశీ విశ్వనాథ్ ,పచ్చిపులుసు నాగేశ్వరరావు , వాసుపల్లి సత్యం, మాజీ సర్పంచ్ మీసాలు బాబులు ముస్లిం నాయకులు అజీమ్, సకురు దుర్గ, దేవవరపు లోవరాజు తదితరులు ఉన్నారు.

## పరదేశమ్మ తల్లి అమ్మవారి భూములకు రక్షణ ఉందా..

- దేవాదాయ శాఖ వారు ఇప్పటికీ ఆ స్థలంలో బోర్డులను ఏర్పాటు చేయలేదు..

**ఎలమంచిలి, మే 28, ప్రభాతవార్త**

మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రవరం 31 గ్రామంలో పరదేశమ్మ గ్రామ దేవత ఆలయం సంబంధించిన ఎర్రవరం రెవెన్యూ గ్రామ ఖాతా నెంబర్ 945 సర్వేనెంబర్ 1712 లో నాలుగు ఎకరాలు 27 సెంట్లు బైపాస్ రోడ్డుకు అనుకొని పూర్వం నుండి అమ్మవారికి సంబంధించిన



భూమి కలదు. కానీ ఈ భూమికి సంబంధించి ఇప్పటివరకు దేవాదాయ శాఖ అధికారులు కూడా దేవాదాయ శాఖ సంబంధించినదని బోర్డును కూడా ఆ ప్రదేశంలో ఏర్పాటు చేయ లేదు. దీంతో కొందరు ఆ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు అనుమానం వ్యక్తం చేయడంతో గత సంవత్సరం డిసెంబర్లో తహసిల్దార్ కార్యాలయంలోనూ ఆర్డిఓ కార్యాలయమునకు గ్రామ దేవత అయిన పరదేశమ్మ ఆలయం తరఫున గ్రామ ప్రజలు అర్జీని పెట్టుకున్నారు. ఇప్పటికైనా దేవాదాయ శాఖ అధికారులు స్పందించి ఆ భూమి అమ్మవారికి సంబంధించినదిగా బోర్డులను ఏర్పాటు చేయవలసిందిగా అక్కడ ప్రజలు కోరుకుంటున్నారు.

## ప్రతి ఒక్క టిడిపి కార్యకర్త గర్వపడాలి:" దేవవరపు కొండలరావు"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ప్రతి ఒక్క కార్యకర్త కార్యకర్త టిడిపిలో ఉన్నందుకు గర్వపడాలని టిడిపి సీనియర్ నాయకులు దేవరపు కొండలరావు గొల్ల అన్నారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయనతోపాటు ఎంపీటీసీ సభ్యులు మెరుగు నాగేశ్వరావు, మాజీ సర్పంచ్ మీసాల ఉమామహేశ్వరరావు, కర్రీ వెంకట సత్యనారాయణ( కే.వి) ,అడ్డూరి భూషణం, దేవరపు లోవరాజు, అల్లాడ తాతారావు, సన్యాసిరావు, కొప్పిశెట్టి వీరబాబు, బీసీ నాయకుడు కోసూరి శ్రీను, తదితరులు ఉన్నారు.

# విపత్తులపై జిల్లా ఎస్పీ ప్రత్యేక సమీక్ష

**అనకాపల్లి, మే 28, ప్రభాతవార్త**

అత్యవసర పరిస్థితుల్లో సమర్థవంతమైన ప్రతిస్పందన ద్వారా ప్రజల రక్షణకు కట్టుబడి ఉన్న అనకాపల్లి జిల్లా పోలీసు శాఖ, విపత్తుల నివారణపై మరింత బలమైన చర్యలు చేపడుతోంది. పారిశ్రామిక ప్రమాదాలు, అగ్నిప్రమాదాలు, గ్యాస్ లీకేజీలు, విద్యుత్ షార్ట్సర్క్యూట్లు వంటి ప్రమాదాలకు సంబంధించి, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఆధ్వర్యంలో సమీక్షా



సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, విపత్తుల సందర్భంలో పోలీస్ అధికారులు స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ప్రకారం సమన్వయంతో స్పందించాల్సిన అవసరాన్ని వివరించారు. బాధితులకు తక్షణ సహాయం అందించేందుకు జిల్లావ్యాప్తంగా సమగ్ర చర్యలు చేపట్టాలని సూచించారు.గతంలో అచ్యుతాపురం, పరవాడ ప్రాంతాల్లో జరిగిన ఘటనలను పరిశీలించి రూపొందించడమైందని అన్నారు. జిల్లా ఎస్పీ పర్యవేక్షణ అధికారిగా ఉంటూ విపత్తు తీవ్రత ఆధారంగా విధులు పంపిణీ చేస్తూ క్రైసిస్ మేనేజ్మెంట్ గ్రూప్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రమాద స్థలానికి జోనల్ కమాండ్లు వెంటనే చేరుకునే విధంగా చర్యలు, అగ్నిమాపక శాఖ, వైద్య బృందాలు, ఎస్.డీ.ఆర్.ఎఫ్./ఎన్.డీ.ఆర్.ఎఫ్. మరియు స్థానిక పోలీసులు కలిసి సమిష్టిగా స్పందన ఉంటుందని అన్నారు. ప్రమాదం సంభవించిన వెంటనే పరవాడ డీఎస్పీ వి.విష్ణు స్వరూప్ స్పందనతో చర్యలు చేపడతారని, కమాండ్ కంట్రోల్ రూమ్కు సమాచారం పంపి బాధితుల వివరాలు సేకరణ, అంబులెన్సుల ద్వారా బాధితులను సమీప ఆసుపత్రులకు తరలించి, తక్షణ వైద్యం అందించనుందని తెలిపారు. క్యూఆర్టీ బృందాలు, ఆర్మ్ రిజర్వ్ సిబ్బందిని రైట్ గేర్తో సంఘటన స్థలానికి పంపించి భద్రత కల్పిస్తారని, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రజలలో ఆందోళన తలెత్తకుండా అవగాహన చర్యలు చేపడతారని అన్నారు. జవహర్లాల్ నెహ్రూ ఫార్మాస్యూటికల్స్ మాన్యుఫ్యాక్చరింగ్ అసోసియేషన్ సహకారంతో, సి.ఎస్.ఆర్ నిధుల ద్వారా పోలీసులకు అత్యాధునిక ఫైర్ సేఫ్టీ పరికరాలు అందజేసామన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహనరావు, పరవాడ డివిజన్ డీఎస్పీ వి.విష్ణు స్వరూప్, ట్రైనీ డీఎస్పీ ఎం.వి.కె.చైతన్య, ఇన్స్పెక్టర్లు లక్ష్మణమూర్తి, బెండి వెంకటరావు, బాల సూర్యారావు, లక్ష్మి, గఫూర్, రమేష్, రామకృష్ణ, మన్మధరావు, సంజీవరావు, పరవాడ ఇన్స్పెక్టర్ ఆర్.మల్లికార్జున రావు, అచ్యుతాపురం ఇన్స్పెక్టర్ ఎన్.గణేష్, రాంబిల్లి ఇన్స్పెక్టర్ సి.హెచ్.నరసింగరావు, అనకాపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటనారాయణ,అనకాపల్లి రూరల్ సీఐ అశోక్కుమార్, ఎలమంచిలి సిఐ ధనుంజయ రావు, పాయకరావుపేట ఇన్స్పెక్టర్ కుమార్ స్వామి, పాయకరావుపేట ఇన్స్పెక్టర్ అప్పన్న ఇతర జిల్లాఅధికారులు పాల్గొన్నారు.

# జనవాణి కార్యక్రమానికి విశేష స్పందన..

- స్వయంగా అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్కుమార్

**ఎలమంచిలి, మే 28, ప్రభాతవార్త**

పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం జనవాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పాల్గొని ప్రజల వద్ద నుండి స్వయంగా అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా స్వీకరించిన అర్జీలను అప్పటికప్పుడే పరిష్కరించే వాటిని పరిష్కరించారు. ఏదేమైనా సమస్య ఉంటే అక్కడే ఉన్న అధికారులను ఈ అర్జీలను సత్వరమే పరిశీలించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలోని మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీలక్ష్మి, మున్సిపల్ డి ఈ, రెవెన్యూ వివిధ సంబంధించిన అధికారులు, వైస్ ఎంపీపీ రాజాన శేషు, పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు బొద్దపు శ్రీనివాసరావు, పిట్టా శ్రీనివాసరావు,వి. రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, గంధం శివ, లవుడులోవరాజు, మైదానం రమేష్, సతీష్, ప్రజలు జనసేన పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మత్స్యకారులకు ప్యాకేజీ వర్తింప చేయాలి.. సమైక్యవేదిక దృష్టికి పలు సమస్యలు

**నక్కపల్లి, ప్రభాతవార్త**

తీరప్రాంతపు మత్స్యకారులకు వేట నిషేధిత సమయంలోనే కాకుండా విస్తరిస్తున్న పరిశ్రమల కారణంగా ప్రత్యేక ప్యాకేజీ వర్తింపచేయాలని మత్స్యకారు నాయకులు విక్కీ కోదండరావు కోరారు బుధవారం విజయవాడలో జరిగిన తీర ప్రాంత మత్స్యకారుల సమైక్యవేదిక చర్చ వేదికలో మత్స్యకార నాయకుడు పిక్కి కోదండరావు మత్స్యకారులకు సంబంధించిన జీవనస్థితిగతులు పాయకరావుపేట నియోజకవర్గం లో విస్తరిస్తున్న పరిశ్రమల కారణంగా మత్స్యకారులకు జరుగుతున్న నష్టాన్నిఆ వేదిక దృష్టికి తీసుకువచ్చారు. రౌండ్ టేబుల్ సమావేశంలో కోదండరావు మాట్లాడుతూ మత్స్యకారులకు డబ్బై శాతం సబ్సిడీతో ఇంజిన్లు, వలలు అందజేయాలన్నారు. రాష్ట్రంలో ఇచ్చాపురం నుండి నెల్లూరు జిల్లా తడ వరకు మత్స్యకారులు అనేక ఇబ్బందులు గతంలో గురయ్యామని ఆయన అన్నారు .ఈ కూటమి ప్రభుత్వం మత్స్యకారులు మొరను విని ఆ దిశగా అభివృద్ధి చేయాలన్నారు. తీరంలో పరిశ్రమల ఏర్పాటుతో మత్స్యకారులు పూర్తిగా జీవన భృతికి నష్టం వాటిల్లుతుందని సముద్రాన్ని నమ్ముకుని జీవిస్తున్న మత్స్యకారులను తరలిస్తే ప్రత్యేకంగా ప్యాకేజీ అందజేయాలని కోదండ కోరారు. ఇచ్చాపురం నుండి తడవరకు మత్స్యకారులందరినీ ఏకం చేసి వారందరిని ఒకే తాటిపైకి తెచ్చి మత్స్యకారుల ఐక్యత ఏంటో సాటి సభ దృష్టికి తీసుకువచ్చారు. మత్స్యకారుల అభివృద్ధికి మత్స్యకార నాయకులందరూ సమిష్టి కృషితో రామన్న కాలంలో కృషి చేయాలని అందుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోదండ తెలిపారు. అనంతరం సమైక్యవేదిక కన్వీనర్ కు పలు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు.





## ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం

### జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్




పాడేరు,మే28, ప్రభాతవార్త:

ఎన్ టి ఆర్ ఆశయాలను ముందుకు తీసుకు వెళ్ళాల్సిన భాద్యత మనందరిపై ఉందని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరు తారక రామారావు 102వ జయంతి వేడుకలను కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానుభావుడనీ, ఆయన సినీ రంగంలో నటించిన పౌరాణిక, చారిత్రక పాత్రలు తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలిచాయని కొనియాడారు. రాజకీయాలలోనూ ఆయన బాగా రాణించారని తెలిపారు. 1982లో తెలుగు దేశం పార్టీని స్థాపించిన ఎన్టీఆర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజకీయ చైతన్యాన్ని నూరిపోశారని, "తెలుగు వారికి ఆత్మగౌరవం కావాలి" అనే నినాదంతో ఆయన అత్యల్ప సమయంలో కేవలం తొమ్మిది నెలల్లోనే ప్రజల విశ్వాసాన్ని పొంది ఎన్నికల్లో అఖండ విజయం సాధించి ముఖ్యమంత్రి అయ్యారని వివరించారు. అదేవిధంగా రేషన్ బియ్యాన్ని రూ. 2కి ఇవ్వడం, మహిళా అభివృద్ధికి ప్రత్యేక పథకాలు, పేదలకు గృహ నిర్మాణ పథకాలు, విద్యార్థులకు సౌకర్యాల కల్పన, ప్రజల వద్దకే పాలన లాంటి అంశాలు నేటికీ ఆదర్శంగా ఉన్నాయని వివరించారు. నందమూరి తారక రామారావు జయంతి నాడు వారిని స్మరించుకోవడం మాత్రమే కాదు, వారి ఆశయాలను ఆచరణలో పెట్టే అవకాశం కూడా ఉన్నందున ఆయన జయంతి సందర్భంగా మనం కలసి ఆయన ఆశయాల బాటలో నడవాలని సూచించారు. ముందుగా ఎన్ టి ఆర్ చిత్ర పటం వద్ద జ్యోతి ప్రజ్వలన గావించి చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. అన0తరం మా తెలుగు తల్లికి మల్లె పూదండ పాటతో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ముఖ్యంగా పాడేరు ప్రభుత్వ మెడికల్ కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థిని ఎం. శశిముఖి ఆమె చెల్లి సాయిశ్రీ అన్నమయ్య సినిమాలో విన్నపాలు వినవలె వింత వింతలూ పాటకు చేసిన నృత్యం, ఓం శాంతి, రాజయోగ మెడిటేషన్ సెంటర్ బాలికలు సంయుక్త0గా చేసిన నృత్యం, మేజర్ చంద్రకాంత్ సినిమా నుండి ఉపాధ్యాయుడు బాష్కర్ పాడిన పుణ్యభూమి నా దేశం అనే పాట హృదయాలలో దేశ భక్తిని, సంస్కృతీ సంప్రదాయాల్ని నింపాయి. ఈ సందర్భంగా వారికి కలెక్టర్ ఘనంగా సన్మానించారు. అనంతరం జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగిసి0ది. ఈ కార్యక్రమమంలో జేసి, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి డా. ఎం జే అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, డిఆర్ఓ కే. పద్మలత, జిల్లా అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గిరిజనుల అభివృద్ధి,సంక్షేమం కోసం

# సీఎం చంద్రబాబు కృషి

### మహానాడులో రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్




పాడేరు,మే28, ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీకడప లో నిర్వహిస్తున్న మహానాడులో రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహానాడు వేదికపై రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధికి సీఎం చంద్రబాబు నాయుడు ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గిరిజనుల అభివృద్ధి సంక్షేమ దిశగా ఎన్నో పథకాలు అమలు చేసిన ఘనత చంద్రబాబు దని 2019 తరవాత జగన్ రెడ్డి గిరిజన సబ్ ప్లాన్ నిధులు దారిమళ్లించి దోచుకెన్నారని జగన్ రెడ్డి ప్రభుత్వం గిరిజన ప్రాంతాన్ని పూర్తిగా గాలికి వదిలేశారని శ్రావణ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అలాగే గిరిజనుల కొండ కాయలంటి జీవో నెం. 3 పై కనీసం రివ్యూ పిటిషన్ వేయలేని పరిస్థితి వైసీపీ ప్రభుత్వంలో ఏర్పడిందన్నారు. గిరిజన ప్రాంత ఖనిజ సంపదను జగన్ ముఠా దోచుకుందని కాని 2025 చంద్రబాబు ప్రభుత్వం తిరిగి అధికారంలో వచ్చిన ఏడాదిలోనే గిరిజన ప్రాంత అభివృద్ధికి 8000 కోట్ల రూపాయలు కేటాయించారని, 1000 కోట్ల రూపాయలతో మారుమూల కనీసం అంబులెన్సు వెళ్లలేని ప్రాంతంలో రోడ్లు, త్రాగునీరు అందించిన ఘనత చంద్రబాబు కే దక్కుతున్నారు. గిరిజన ప్రాంత నిరుద్యోగులకు జీవో నెం.3 కి ప్రత్యామ్నాయ జీవో తీసుకొస్తామని.. టి ఏ సి కమిటీ ని కూడ చంద్రబాబు ప్రభుత్వం ఏర్పాటు చేసారని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు.

## శిరగం పంచాయతీ రోడ్డు మరమ్మతుకు

# మోక్షం ఎప్పుడో..?

### పట్టించుకోని పాలకులు , అధికారులు వాహనదారులకు తప్పని ఇక్కట్లు



అరకు రూరల్, మే 28 (ప్రభాత వార్త): -

అరకు లోయ మండల కేంద్రం మారుమూల ప్రాంతమైన శిరగం పంచాయతీ కేంద్రానికి వెళ్లే రోడ్డు పూర్తిగా దెబ్బతిని అధ్వానంగా తయారయ్యిందంతో వాహనదారులు అనేక అగచాట్లు పడుతున్నారు. ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని ప్రయాణించాల్సిన దుస్థితి. కంకర రాళ్లు తేలి గుంతలు ఏర్పడటంతో ఈ రోడ్డు విస్మయానికి గురిచేస్తోంది. దీంతో పంచాయతీ వాసులు , వాహనదారులకు ఇక్కట్లు తప్పడం లేదు. రోడ్డు మరమ్మతులు చేపట్టాలని ప్రజా ప్రతినిధులు , సంబంధిత అధికారులకు పలు పలుమార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేదని పంచాయతీ ప్రజలు ఆరోపిస్తున్నారు. కోడిపుంజు వలస గ్రామం నుంచి మొదలుకొని శిరగం పంచాయతీకి వెళ్లే రోడ్డు అభివృద్ధి పట్ల తీవ్రమైన నిర్లక్ష్యం ప్రదర్శింపబడుతుంది. గత ఏడిమిదేళ్ళ గా ఈ రోడ్డు మరమ్మతులకు నోచుకోక ఇదే పరిస్థితి కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు పాలకులు , అధికారులు మారుతున్నా రోడ్డు దుస్థితి మాత్రం మారడం లేదని వాపోతున్నారు. కంకర రాళ్లు తేలి గుంతలు పడిన రోడ్డు పై నిత్యం రాకపోకలు సాగిస్తున్నామని కొన్ని సమయం లో ప్రమాదాలు సంభవించి హాస్పటల్ పాలౌతున్నామని ఆందోళన చెందుతున్నారు. అలాగే వాహనాలు సైతం మెకానిక్ షెడ్లకు పరిమితమౌతున్నాయని గగ్గోలు పెడుతున్నారు. అనారోగ్యం పడిన వ్యాధిగ్రస్తులు , గర్భిణులు బాధలు వర్ణనాతీతం వారి కోసం అంబులెన్స్ వాహనాలకు ఫోన్ చేసిన రోడ్డు బాగులేని కారణంగా సకాలంలో రాలేని పరిస్థితి. ట్రాక్టర్లు , ఇతర వాహనాల్లో వ్యవసాయ ఉత్పత్తుల్ని తీసుకెని వెళ్లలేక పోతున్నా మంటూ విచారం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు వేసి సుమారు 17 యేళ్ళ కావస్తోందని ఇప్పటికి కనీసం ఒక్కసారైనా రోడ్డు మరమ్మతు చేపట్టలేదని అంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని పంచాయతీ ప్రజలు వాహనదారులు కోరుతున్నారు.

## ఎన్టీఆర్‌కు రాష్ట్ర కార్యదర్శుల ఘన నివాళులు..

పాడేరు,మే28, ప్రభాతవార్త:



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు శ్రీ.శ్రీ.ఎన్టీఆర్ జయంతి సందర్భంగా మహానాడు వేడుకలు జరుగుతున్న కడప లో ఎన్ టి ఆర్ సర్కిల్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూల దండలు వేసి తెలుగుదేశం పార్టీ కార్యదర్శి బొర్రా నాగరాజు ఘన నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ కు నివాళులు అర్పించిన వారిలో తెలుగుదేశం మహిళా విభాగం రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి బొర్రా విజయరాణి, లగిశపల్లి సర్పంచ్, తెలుగు మహిళ నాయకురాలు లకేహిశెట్టమ్మ, అయిలాపురం పార్లమెంటు మహిళ అధ్యక్షురాలు పెద్దింటి వరలక్ష్మి మాకిరెడ్డి, ఏవినేవ్ పూర్ణిమ, రాష్ట్ర మీడియాకో-ఆర్డినేటర్, దండిక వనిత, రాష్ట్ర అధికార ప్రతినిధి తదితరులు పాల్గొన్నారు.

# మాతా శిశు మరణాల నివారణకు మెరుగైన వైద్య సేవలు

### ఐటిడిఏ ఇంచార్జి పిఓ డా.ఎం.జె. అభిషేక్ గౌడ

పాడేరు,మే28, ప్రభాతవార్త:



ఏజెన్సీలో మాతా శిశు మరణాల నివారణకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఐటిడి ఏ ఇంచార్జి పి ఓ, జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ పేర్కొన్నారు. ఐటిడిఏ పరిధిలోని 35 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, మలేరియా అధికారులు, ట్రైబల్ సెల్ వైద్యులతో బుధవారం ఐటిడి ఏ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భవతు నమోదులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. గర్భవతులను ప్రసవ సమయానికి వారం రోజులు ముందుగానే గర్భిణీ స్త్రీల వసతి గృహలకు తరలించి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. హైరిస్క్ గర్భవతుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి నిరంతరం పర్యవేక్షించాలన్నారు. గత నెలలో జరిగిన ఆసుపత్రి ప్రసవాలు, గృహ ప్రసవాలపై ఆరా తీసారు. గిరిజన శిఖర గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని, ఆసుపత్రి ప్రసవాలే సురక్షితమని మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి మూడు వైద్య బృ%శీ%దాలను ఏర్పాటు చేసి ఆసుపత్రి పరిధిలోని గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఇంటింటికి వెళ్లి నవజాత శిశువులకు వైద్యం అందించాలని చెప్పారు. కెజిహెచ్ అనంతగిరి మండలం పెదకోట పంచాయతీ మద్రేబు గ్రామానికి చెందిన బాలుడు మృతికి గల కారణాలను అడిగి తెలుసు కున్నారు. ఈదుల పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మలేరియా కేసులు నమోదవుతున్నాయని అన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధుల భాగ స్వామ్యంతో దోమల మందు పిచికారీ పనులు పూర్తి చేయాలన్నారు. మొదటి విడత పిచికారీ పనులు నిర్దేశించిన సమయానికి పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఏజెన్సీలో వర్షాలు కురుస్తున్నాయని మలేరియా జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. క్షేత్ర స్థాయి సిబ్బంది గ్రామాల్లో పర్యటించి వైద్య సేవలు అందించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు క్లోరోక్విన్ మాత్రలు అవసరమైతే జిల్లా మలేరియా అధికారి కార్యాలయం నుండితీసుకోవాలన్నారు. టిబి ముక్త భారత్ అభియాన్ కింద టిబి వ్యాది గ్రస్తుల సర్వే చేసి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అరకు వ్యాలీ మండలం గన్నెల, పాడేరు మండలం ఈదుల పాలెం, మినుములూరు, గోమంగి, రూడ కోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో ఆసుపత్రి ప్రసవాలు, గృహ ప్రసవాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో ఐటిడి ఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వేంకటేశ్వరరావు, అదనపు జిల్లా వైద్యాధికారి డా. టి. ఎన్. ప్రతాప్, జిల్లా మలేరియా అధికారి తులసి, కన్సల్టెంట్ శ్రీనివాస్, 35 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ట్రైబల్సెల్ వైద్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు

ఎటపాక: మే 28 ( ప్రభాత వార్త ):



రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి సూచనలు మేరకు మేరకు ఎటపాక మండలం తోటపల్లి గ్రామంలో ఈరోజు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారకరామారావు 102 వ జన్మదిన వేడుకలు త్రిపురపెంటవీడు గ్రామ కమిటీ అధ్యక్షుడు దుద్దుకూరి సతీష్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు గ్రామస్తులందరూ పూజలు చేసి పూలమాలలతో నివాళులర్పించడం జరిగింది . తదనంతరం కేక్ కటింగ్ చేసి వికలాంగులకు పండ్లు పంచి పెట్టి 100 మందికి అల్పాహారం ఏర్పాటు చేయడం జరిగింది. తెలుగుజాతి మనుగడ ఉన్నంతవరకు ఎన్టీ రామారావు గారి పేరు చిరస్థాయిగా అందరి మనసులో నిలుస్తుందని ఆయన ప్రవేశపెట్టిన పథకాలు దేశానికే ఆదర్శం ఈ సందర్భంగా నాయకులు మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు , సీనియర్ నాయకులు కడియాల వెంకటేశ్వరరావు మాజీ మండల ప్రధాన కార్యదర్శి పూరేటి వెంకన్న నలజాల శ్రీనివాస్ రావి విజయ్ తుమ్మలపల్లి రవి కుసుమరాజు రత్నం కుచ్చులపాటి పెద్దోడు కొయ్యల బుల్లయ్య బైరు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## పీరియడ్స్ సమస్య కాదు.... పట్టించుకోకపోవడమే సమస్య.

### ఎంపీపీ కోరాబు అనూష దేవి.

చింతపల్లి మే 28 ప్రభాతవార్త.




స్త్రీలకు పీరియడ్స్ సమస్య కాదని, దానిని పట్టించుకోకపోవడం పెద్ద సమస్య అని ఎంపీపీ కోరాబు అనూష దేవి అన్నారు. మినిస్ట్రవల్ హైజిన్ డే(వి ఎం ఎం) ప్రోగ్రాం కోఆర్డినేటర్ సుబ్బారావు ఆధ్వర్యంలో శ్రీనిధి కార్యాలయం చింతపల్లిలో మినిస్టర్ వెల్జిన్ డే పై ప్రభావంతమైన అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ అనూష దేవి మాట్లాడుతూ కిషోర్ బాలికలకు సురక్షిత రుతు శుభ్రతపై అవగాహన కల్పించారు. ప్రకృతిలో భగవంతుడు స్త్రీకి ప్రకృతి ధర్మానుసారంగా రుతుక్రమానుసారాన్ని ఇచ్చారని దీనిని పరిశుభ్రత పాటించడంతో అధిగమించవచ్చునన్నారు. దీనివల్ల ఎవరికి ఎటువంటి నష్టం, అరిష్టము ఉండదన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పరిశుభ్రతలపై కిషోర్ బాలికలు అవగాహన కలిగి ఉండాలన్నారు. రుతు విరామంపై ఉన్న అపోహలను తొలగించుకోవాలని స్పష్టం చేశారు. అనంతరం కిషోర్ బాలికలకు హైజిన్ కిట్స్ అందజేశారు. అనంతరం ఎంఎంఎస్ ఆఫీసు నుండి డిగ్రీ కాలేజ్ వరకు ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాసరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు షేక్ విద్య, గౌరవనీస విజయ్ కుమారి వాసవి మహిళా మండలి సిబ్బంది మరియు మండలంలో ఉన్న 37 మంది కిషోర్ బాలికలు హాజరయ్యారు.

## ఆదివాసులకు ఉపాధి ఉద్యోగావకాశాలు కల్పించిన ఘనత ఎన్‌టిఆర్‌దే..

### దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి

పాడేరు,మే28,ప్రభాతవార్త:



అల్లూరి జిల్లా పాడేరు కేంద్రం రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో టీడీపీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతి టీడీపీ డివిజన్ నాయకుడు దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వర్గీయ ఎన్ టి ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగాదారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో గిరిజన నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత ఎన్ టి ఆర్ దే నని దేశం లో ఎక్కడలేని పింఛన్ విధానాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలు చేశారని కూడు గూడు గుడ్డ లేని నిరుపేదలకు ఇల్లు లేని పేదవారికి ఎన్. టి.ఆర్ గృహాలు మంజూరు అలాగే కిలో రెండు రూపాయలు బియ్యం ఇచ్చి పేద ప్రజలకు ఆదుకున్న గొప్ప నాయకుడు ఎన్ టి ఆర్ నని, గిరిజన ప్రాంతంలో గిరిజనుల సాంస్కృతిక సంప్రదాయలపై అధ్యయనం చేసి గిరిజన ప్రాంతంలో ఐ టి డి ఏ లు ఏర్పాటు చేసి ఆదివాసుల అభివృద్ధికి ప్రత్యేకంగా విభజన చేసి అభివృద్ధి చేసిన గొప్ప నాయకుడని పాండురంగ స్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి రూడి త్రినాథ్,అరకు అసెంబ్లీ తెలుగు యువత ఆర్గనైజేషన్ సెక్రటరీ కర్జా అచ్చిబాబు,టీడీపీ యువ నాయకుడు తాంగుల మహేష్, క్లస్టర్ ఇంచార్జి మురళి,యువ నాయకులు దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

## కేకే లైన్‌లో పట్టాలు తప్పిన గూడ్స్ రైలు

### తప్పిన పెను ప్రమాదం..



అనంతగిరి: మే 28 ప్రభాత వార్త: -

మండలంలోని కొత్తవలస-కిరండూల్ (కేకే లైన్ )లోని బుధవారం మద్యానం టైడా- చిమిడిపల్లి రైల్వే స్టేషన్ మధ్యలోని 53/34 కిలో మీటర్ వద్ద పట్టాలపై బండరాళ్లు జారిపడడంతో అదే సమయంలో వెళు న్న గూడ్స్ రైలు బోగీలు పట్టాలు తప్పాయి దీంతో మధ్యాహ్నం నుంచి కేకే లైన్ రైళ్ల రాకపోకలు అంతరాయం ఏర్పడింది..



ఈ మధ్యకాలం ఇదే పెద్ద ప్రమాదంగా చెప్పవచ్చు.. హుటాహుటిన రైల్వే సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని, యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ పనులు చేపట్టారు.. కిరండులు నుంచి విశాఖపట్నం వెళ్లే పసింజర్ రైల్ ఎక్స్ ప్రెస్ రైల్ రాయగడ మీదుగా విశాఖపట్నం మళ్లించారు.. గురువారం కేకే లైన్ లోని రైళ్ల రాకపోకలు రైల్వే అధికారులు రద్దు చేశారు..

## శాఖ గ్రంధాలయంలో పాటల పోటీలు

డుంబ్రిగుడ రూరల్, మే28ప్రభాత వార్త :




మండలం లోని శాఖ గ్రంధాలయం లో విద్యార్థిని, విద్యార్థులకు బుధవారం శాఖ గ్రంధాలయ అధికారిని శెట్టి సునీత ద్వారా పాటల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు ఇటువంటి పోటీలో పాల్గొంటే మంచి నైపుణ్యత కలుగుతుందని ఆమె అన్నారు. సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

### వర్చువల్ గా మర్రిపాలెం మహిళా డిగ్రీ కళాశాల సిబ్బంది ఆధ్వర్యంలో...

## ఉమ్మడి రాష్ట్ర మాజీ సీఎం ఎన్టీఆర్ జయంతి వేడుకలు

కొయ్యూరు మే 28 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని మర్రిపాలెం మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా" కె. సుధ ఆధ్వర్యంలో వర్చువల్ పద్ధతిలో బుధవారం ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు నందమూరి తారక రామారావు 102 వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ- ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మ గౌరవాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషించారన్నారు. వైస్ ప్రిన్సిపల్ డా. వికేటి మహాలక్ష్మి మాట్లాడుతూ- పేదల ఆకలి తీర్చే పథకాలను ఎన్నో ప్రవేశపెట్టారన్నారు. అలాగే రాజనీతి శాస్త్ర అధ్యాపకులు ఎస్. వెంకటరమణ, చరిత్ర అధ్యాపకులు భువనేశ్వరి ఎన్టీఆర్ జీవిత చరిత్ర వివరించారు. ఈ కార్యక్రమంలోగూగుల్ మీట్ ద్వారా కళాశాల అధ్యాపకులు పాల్గొనడం జరిగింది.

## అటవీ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థల మాక్ డ్రిల్

### డివిజినల్ ఫారెస్ట్ అధికారి సందీప్ రెడ్డి

అరకు లోయ, అరకు రూరల్ మే 28: ప్రభాతవార్త: -




జిల్లాలో తరచూ అగ్ని ప్రమాదాలకు గురి అయ్యే అటవీ ప్రాంతాలను దృష్టిలో పెట్టుకుని జాతీయ, మరియు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థల బృంద సభ్యులతో అరకు వ్యాలీలో మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగిందని పాడేరు డివిజనల్ అటవీ అధికారి కె. సందీప్ రెడ్డి తెలిపారు. మంగళ, బుధ వారాలలో అరకు వ్యాలీలో నిర్వహించిన మాక్ డ్రిల్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని, అదేవిధంగా ఆపత్ సమయాలలో మెలుకువల గూర్చి వివరించడం జరిగిందని ఆయన తెలిపారు. అదేవిధంగా అటవీ సిబ్బందికి ఈ డ్రిల్ ద్వారా శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. అగ్ని ప్రమాదాల నుండి రక్షణ, నివారణ చర్యలు, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవలసిన చర్యలు గూర్చి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా అన్ని స్థాయిల వారికీ అటవీ అగ్ని నివారణపై అవగాహన పెరగడంతో పాటు, విపత్తు నిర్వహణలో సమగ్రత మరియు సమన్వయంతో పని చేయడానికి ఈ శిక్షణ మరియు అవగాహన సదస్సు దోహదపడుతుందని డిఎఫ్ఓ వివరించారు. కార్యక్రమంలో చింతపల్లి డి ఎఫ్ ఓ వెంకట నరసింహ రావు , ఎన్ డి ఆర్ ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ కిరణ్ కుమార్, సబ్ డిఎఫ్ఓ ఉమా మహేశ్వరి, ఎన్ డి ఆర్ ఎఫ్ ఇన్స్పెక్టర్లు అరుణోదయ్ ద్వివేది, నాగేంద్ర సింగ్ యాదవ్, ఎస్ డి ఆర్ ఎఫ్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఫారెస్ట్ రేంజ్ అధికారులు లావణ్య, వెంకయ్య చౌదరి, రాజ బాబు, అప్పలనాయుడు, గంగరాజు, పాడేరు మరియు మన్యం జిల్లాల అటవీ, ఎన్ డి ఆర్ ఎఫ్ సిబ్బంది, వనసంరక్షణ కమిటీలు, గ్రామస్థులు, ఎన్ జి ఓ లు, స్థానిక పరిపాలన అధికారులు పాల్గొన్నవారు.

# గిరిజనులకు అన్యాయం జరిగితే ఉపేక్షించను

### జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

పాడేరు,మే28,ప్రభాతవార్త:

గిరిజనులకు అన్యాయం జరిగితే ఉపేక్ష0చబోనని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ హెచ్చరించారు. బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశమందిరంలో జిల్లా విజిలెన్సు మరియు మానిటరింగ్ కమిటి సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అట్రాసిటి కింద నమోదు అయిన కేసులకు త్వరితగతిన పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గిరిజనుల ఆస్తుల ధ్వంసం, మోసం చేయడం, భౌతిక దాడులు లాంటి చర్యల పై నిఘా పెట్టాలని, అటువంటి ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని ఆదేశించారు. గత ఐదు నెలల్లో పిజిఆర్ఎస్ కి భూ ఆక్రమణలు, అట్రాసిటికి సంబంధించి అనేక కేసులు వస్తున్నప్పటికీ పోలీస్ స్టేషన్లలో ఎందుకు ఫైల్ కావడం లేదని ఆరా తీసారు. ఎస్సి, ఎస్టి చట్టాలు, వాటి వినియోగం, భూ ఆక్రమణలు, అట్రాసిటి, దౌర్జన్యాలు తదితర కేసులకు



సంబంధించి గిరిజనులకు పూర్తి అవగాహన కల్పించాలని, పోలీసు శాఖ అధికారులు కూడా అవగాహన పొందాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశానికి కొంతమంది ఎస్ డి పి ఓలు హాజరు కాని విషయం గుర్తించిన కలెక్టర్ హాజరు కానీ ఎస్డిపిఒ లకు షో కాజ్ నోటీస్ జారీ చేయాలని ఆదేశించారు. ప్రతి నెలలో ఒకసారి సివిల్ రైట్స్ డే నిర్వహించి గిరిజన ప్రజలకు పిఒఎ చట్టం పై అవగాహన కల్పించాలన్నారు. ప్రతి నేలా ఆఖరి శనివారం ప్రభుత్వ భూముల ఆక్రమనలు, వాటర్ బాడీలపై ప్రత్యేక దృష్టి సారించి అన్యాక్రాంతం కాకుండా చూడాలన్నారు. సమావేశానికి సరైన పూర్తి సమాచారం లేకుండా హాజరవడం, కొంతమంది అధికారులు గైరు హాజరవడం పట్ల అసహనం వ్యక్త పరిచిన కలెక్టర్ జిల్లా స్థాయి సమావేశానికి ముందుగానే సబ్ డివిజన్ స్థాయి సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. భూ ఆక్రమణలకు సంబంధించి ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా స్థానిక0గా రాజీ చేయటానికి ఉపక్రమిస్తే క్రమ శిక్షణా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, డిఆర్ఓ కె. పద్మలత, అదనపు ఎస్పీ ధీరజ్, గిరిజన సంక్షేమ డిడి ఎల్ రజని, డిఇఓ పి. బ్రహ్మాజీ రావు, కార్మిక శాఖ అధికారి టి సుజాత, కన్వీనర్ మరియు సాంఘిక సంక్షేమ అధికారి జి. జనార్ధన రావు, అనధికార సభ్యులు చెందా లోహితాసుడు, వంతల దేవదాసు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌కు పాడేరులో ఘన నివాళి

పాడేరు,మే28, ప్రభాతవార్త:



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు 102 వ జయంతి పాడేరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షు లు డప్పోడి వెంకటరమణ (బుజ్జి) ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాడేరులో ఉన్న ఎన్టీర్ విగ్రహానికి పూలదండలు వేసి నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో టిడిపి తెలుగు యువత అధ్యక్షులు డప్పోడి వెంకటరమణ (బుజ్జి), బీసీ సెల్ అధ్యక్షులు రోబ్బి రాము ,పాడేరు నియోజకవర్గం ఐటిడిపి ఇన్చార్జ్ బుద్ధ జ్యోతి కిరణ్,టిడిపి సీనియర్ నాయకులు బేరా కోటిబాబు,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా నందమూరి తారక రామారావు జయంతి



వి.ఆర్.పురం,మే 28, ప్రభాతవార్త

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత నేత నందమూరి తారక రామారావు 102 వ జన్మదిన వేడుకలను బుధవారం మండల కేంద్రం రేఖపల్లిలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. ఎన్.టి.ఆర్ విగ్రహానికి జడ్.పి.టి.సి సభ్యులు,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాళ్ళ.రంగారెడ్డి, మాజీ జడ్.పి.టి.సి సభ్యులు ముత్యాల.రామారావు, ఆ పార్టీ మండల అధ్యక్ష, కార్యాదర్శులు ఆచంట.శ్రీనివాస్ రావు, బురకా.కన్నారావులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కేక్ కత్తిరించి ఒకరి కొకరు మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి వాళ్ళ. వెంకటేశ్వరరెడ్డి, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ కార్యాదర్శి బొర్రా.నరేష్, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యాదర్శి సవలం.రాజేంద్రప్రసాద్, ఐటిడిపి కన్వినర్ ముత్యాల.సింద్దు, నియోజక వర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరక.సూర్య ప్రకాష్ రావు, ఆ పార్టీ మండల నాయకులు గొంది.చంద్రయ్య, జంగాల.మల్లికార్జునరావు, బురకా.సారయ్య, కారం సిరమయ్య, బొర్రా ఆదినారాయణ, వడ్డాణపు.సత్యనారాయణ, మామిడి.రాజు, పార్టీ నాయకులు, కార్యాకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలకు ఎన్‌పిసిఐ లింక్ తప్పనిసరి...!

### బ్యాంకుఖాతాతో ఆధార్ లింకు కోసం ప్రత్యేక శిబిరాలు

కొయ్యూరు మే 28 ప్రభాతవార్త

జూన్ నెలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేయతలపెట్టిన 'తల్లికి వందనం', 'అన్నదాత సుఖీభవ' వంటి సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు చేరాలంటే విధిగా ఎన్పీసీఐ మ్యాపర్ లో లింకు తప్పనిసరని సచివాలయ సిబ్బంది చెబుతున్నారు. ఈ మేరకు లబ్ధిదారులు తమ తమ వివిధ బ్యాంకు, పోస్ట్ ఆఫీస్ ఖాతాలతో తమ ఆధార్ నెంబర్ను విధిగా లింక్ చేయించుకోవాలని సూచిస్తున్నారు. ఖాతాలతో ఆధార్ నెంబర్ల లింకుకై పోస్ట్ ఆఫీస్ లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్టు ఉన్నతాధికారులు తెలియజేసినట్టు తెలిపారు. ప్రతి ఒక్క లబ్ధిదారుడు తమ తమ ఎన్పీసీఐ స్టేటస్ కోసం స్థానిక గ్రామ సచివాలయంలో సంప్రదించాలని సూచిస్తున్నారు. బ్యాంకు ఖాతాలతో ఆధార్ లింక్ కోసం ఈనెల 31 నుండి జూన్ 4 వరకు పోస్ట్ ఆఫీస్ ల్లో నిర్వహిస్తున్న శిబిరాల్లో సంప్రదించాలని గ్రామ సచివాలయాల సిబ్బంది తెలియజేస్తున్నారు.

## గృహ నిర్మాణాలను వేగవంతం చేయండి

### పి ఎం జన్మన్ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన ప్రత్యేక అధికారి - వెంకటరమణ



అరకులోయ, మే 28, ప్రభాతవార్త:-

అల్లూరి సీతారామ రాజు జిల్లా, అరకలోయ నియోజకవర్గ పరిధిలోని అరకులోయ, డుంబ్రిగుడ మండలాల్లో గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక అధికారి, జనరల్ మేనేజర్ ( అకౌంట్స్ మరియు ఆడిట్ ) పి వెంకటరమణ బుధవారం క్షేత్ర స్థాయి లో పర్యటించారు. దీనిలో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యం తో గృహ నిర్మాణ శాఖ ద్వారా అమలు జరుగుతున్న పిఎంఏవై ( గ్రామీణ ), అదిమజాతి గిరిజనులకు ప్రత్యేక పథకం పిఎం - జన్మన్ లో నిర్మిస్తున్న ఇండ్లను ప్రత్యేక అధికారి పరిశీలించి, లబ్ధిదారుల సమస్యలు, బాగోగులు అడిగి తెలుసుకొన్నారు. గృహ నిర్మాణం వేగవంతం చేయవలసినదిగా ఈ సందర్భంగా సూచించారు. గృహ నిర్మాణానికి ఎటువంటి నిధుల కొరత లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ బి. బాబు, డిఈఈ రాజుబాబు, ఏఈ లు క్రాంతి, నాగేశ్వర రావు అధిక సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మహానాడులో ఎన్టీర్ జయంతి..



పాడేరు,మే28, ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ డాక్టర్ నందమూరి తారక రామారావు కి 102 వ జయంతి సందర్భంగా మహానాడు 2వ రోజు సంబరాలు కడపలో నిర్వహించారు. ఈ సంబరాల్లో మాజీమంత్రి మత్స్యరాస మణికుమారి, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు కొట్టగుల్లి సుబ్బారావు, ఎంవివిఎస్ ప్రసాద్, బాకురు సర్పంచ్ బాకురు వెంకటరమణ రాజు,శోభకోట సర్పంచ్ పలాసి శశిభూషణం నాయుడు,చింతల మురళి, బీసీ విభాగం కొణతాల ప్రశాంత్, సీనియర్ నాయకులు పూసర్ల గోపి,వినోద్ నాయుడు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కూనవరంలో ఘనంగా ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు



కూనవరం, మే 28, ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత నందమూరి తారక రామారావు 102 వ జయంతి వేడుకలు కూనవరంలో బుధవారం తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. స్థానిక పాత బస్టాండ్ సెంటర్ లో నున్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పార్టీ నాయకులు ప్రసంగించారు. ఎన్టీఆర్ మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. తెలుగుదేశం పార్టీని స్థాపించిన 9 నెలల కాలంలోనే అధికారాన్ని చేపట్టి మూడు పర్యాయాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా కొనసాగి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన యుగ పురుషుడిగా కీర్తించారు. సంక్షేమ పథకాలను పేదలకు అందజేయడంలోనూ, మహిళలకు ఆస్తి హక్కు, కిలో రెండు రూపాయల బియ్యం పథకం, పక్కా గృహ నిర్మాణాలు లాంటి అనేక సంక్షేమ పథకాలను పేదలకు అందజేయడం జరిగిందని కీర్తించారు. అనంతరం కేకును మాజీ జడ్పిటిసి కన్యకా పరమేశ్వరి కట్ చేయడం జరిగింది. కోతులగుట్ట వద్దనున్న ఆసుపత్రిలోని రోగులకు రొట్టె, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బరపాటి ప్రకాశరావు, సీనియర్ నాయకులు యడవల్లి భాస్కరరావు, సోముఖ సత్యనారాయణ, పోడియం అప్పారావు, గడ్డిపాటి ప్రసాద్, నోముల సత్యనారాయణ, చిలకాని ఉమ, చదలవాడ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

29-5Pg6exHMNWJQE.qxdo/p:29-5Pg6exHMNWJQE.qxd 1/1/02 7:41 AM Page 1



# టిడిపి నాయకులు చేస్తున్న పాపాలకు అంతేలేదు : మాజీ మంత్రి పేర్ని నాని



**విజయవాడ,మే28,ప్రభాతవార్తప్రతినిధి:** అధికారం అండతో టీడీపీ నాయకులు చేస్తున్న పాపాలకు అంతేలేకుండా పోతోందని మాజీ మంత్రి,వైకాంగ్రెస్‌నేత పేర్ని వెంకట్రామయ్య(నాని) ఆరోపించారు,టీడీపీలో అంతర్గత కలహాలకు తమ పార్టీ నాయకులను బలిచేస్తున్నారన్నారు.ఆయన బుధవారం వైకాంగ్రెస్ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కేవలం రెండు ఎకరాల ఆస్తిని మాత్రమే ఇచ్చిన తాత ఖర్జూరనాయుడు, ఆయన కుమార్తెలన్నా నారా లోకేష్‌కు చిన్నచూపేనని మాజీ మంత్రి, వైయస్‌ఆర్‌సీపీ కృష్ణాజిల్లా అధ్యక్షుడు పేర్ని వెంకట్రామయ్య (నాని) మండిపడ్డారు. తాడేపల్లి వైయస్‌ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ చివరికి అమరావతి, కుప్పంలో చంద్రబాబు నిర్మించిన నారా మహల్స్ శంకుస్థాపన, గృహప్రవేశాలకు కూడా లోకేష్ తన సొంత మేనత్తలను ఆహ్వానించకుండా వారిని అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు తన ఆస్తులను రక్తంపంచుకు పుట్టిన చెల్లెళ్ళకు ఏ మేరకు పంపకం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. కుటుంబం అంటే ఏ మాత్రం ప్రేమాభిమానాలు లేని నారా చంద్రబాబు, లోకేష్‌లు ఇతరుల కుటుంబాల గురించి పెద్దమనుషులుగా మాట్లాడటం గురివింద గింజ సామెతను తలపిస్తోందని ధ్వజమెత్తారు. మహానాడు సాక్షిగా నారా లోకేష్ మాట్లాడుతూ ఎన్టీఆర్‌గారిని తన తాత అంటు, తాను ఆయన రాజకీయ వారసుడిని అని చాటుకునే ప్రయత్నం చేస్తున్నాడు. తెలుగు సంప్రదాయంలో మన తాతగారు ఎవరు అవుతారు? మన నాన్న తండ్రి తాతగారు అవుతారు. ఈ లెక్కన లోకేష్ తాతగారు ఎవరంటే అది ఖర్జూరపు నాయుడు. ఆయన పేరు చెప్పుకుంటే తప్పేముంది. ఆయన ఫొటోకు దండేసి, పూలు జల్లితే తప్పేముంది. రెండెకరాల సామాన్యుడని ఆయనపై చిన్నచూపా? నారా లోకేష్ ఈ సమాజానాకి ఏ సందేశం ఇవ్వాలనుకుంటున్నారో స్పష్టం చేశాలి. మా నాయకుడి కుటుంబం గురించి వారు మాట్లాడుతున్నారు. అసలు చంద్రబాబుగారి కుటుంబ సభ్యులు ఎక్కడున్నారు? ఆయన చెల్లెళ్లు ఎక్క? లోకేష్ తన మేనత్తల గురించి ఎప్పుడైనా పట్టించుకున్నాడా? కనీసం మొన్న అమరావతిలో నారా మహల్ నిర్మాణ శంకుస్థాపనకు పిలిచాడా? పోనీ మొన్న కుప్పంలో ఇంటికి గృహప్రవేశం పిలిచినప్పుడైనా పిలిచాడా? పోనీ లోకేష్ తన అత్తలకు, అంటే చంద్రబాబుగారు తన చెల్లెళ్లకు పంచిన ఆస్తులు ఎన్ని? అంతెందుకు తెలుగు సంప్రదాయం ప్రకారం తల్లి ఆస్తులు కూతుళ్లకు వస్తుందంటారు.., కాని తన నాయనమ్మ ఆస్తిని లోకేష్ తనపేరుమీ ఎందుకు రాయించుకున్నాడు. హైదరాబాద్‌లో ఖరీదైన మదీనాగూడ భూమి ఎలా రాయించుకున్నాడు..? సమాధానాలు చెప్పగలరా? పోనీ తన హెరిటేజ్ ఆస్తుల్లో చంద్రబాబు తన చెల్లెళ్లకు ఏదైనా ఇచ్చాడా? ఎన్టీఆర్ స్థాపించిన పార్టీని అక్రమంగా లాక్కొని, ఆయన మరణానికి కారకుడైన చంద్రబాబు గుప్పిట్లో టీడీపీ ఉందన్న సంగతి రాష్ట్రంలో చిన్న పిల్లాడిని అడిగినా చెబుతారు.కాంగ్రెస్ పార్టీ నుంచి ఎన్టీఆర్ కాళ్ల దగ్గరకి చేరిన పెద్ద కోవర్టు చంద్రబాబే. ఆ లక్షణాలనే పుణికి పుచ్చుకున్న నారా లోకేష్ ఇప్పుడు చంద్రబాబుని పార్టీ అధ్యక్ష పీఠం నుంచి లాగబోతున్నాడు. చంద్రబాబునే వెన్నుపోటు పొడిచి రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి కుర్చీ నుంచి లాగి పడేస్తాడు. ఇందతా పైనుంచి చూసి ఎన్టీఆర్ సంబరపడతారు. రాజకీయాల కోసం ప్రత్యర్థుల కుటుంబ సభ్యులపై నీచ వ్యాఖ్యలు చేయడం మానుకోవాలి.

## ఛత్తీస్‌గఢ్ సిఎస్, డిజిపి, ఐజిలపై ఎపి హైకోర్టులో న్యాయస్థాన ధిక్కారకేసు

**విజయవాడ,మే28,ప్రభాతవార్తప్రతినిధి:** మావోయిస్టు పార్టీ నేతలు నంబాల కేశవరావు, సజ్జా నాగేశ్వరరావు మృతదేహాలను బంధువులకు అప్పగిస్తామని చత్తీస్‌గఢ్ ఎజి రాష్ట్ర హైకోర్టు బెంచ్ ఎదుట హామీ ఇచ్చి ఆ తర్వాత ఇవ్వడానికి నిరాకరించారని హైకోర్టులో కోర్టు ధిక్కార కేసు నమోదైంది. ఈ మేరకు కేశవరావు తల్లి భారతమ్మ, అన్నయ్య ఢిల్లీశ్వరరావు తరపున పౌరహక్కుల సంఘం పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్ గురువారం విచారణకు రానుంది. ప్రతివాదులుగా చత్తీస్‌గఢ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అమితాబ్ జైన్, ఆ రాష్ట్ర డిజిపి అరుణ దేవ్ గౌతమ్, బస్తర్ రేంజ్ ఐజి సుందర్‌రాజ్‌ను చేర్చారు.

### దక్షిణ కాలువలో చిరుత మృతదేహం

**కలువాయి (నెల్లూరు), మే 28, ప్రభాతవార్త :** కలువాయి దక్షణకాలువ నుండి ప్రవహిస్తున్న నీటిలో చింతలాత్మకూరు సమీపంలో చిరుతపులి మృతదేహాన్ని గ్రామస్తులు గుర్తించారు. చిరుత మృతదేహాన్ని గ్రామస్తులు వెలికి తీసి అటవి శాఖ అధికారులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఫారెస్టు బీటు ఆఫీసర్ జనార్ధన్ పరిశీలించారు మండలంలోని చిరుతపులి మృతదేహం చూసిన గ్రామస్తులు భయాందోళనకు గురైయ్యారు.

# తిరుమల సమాచారం

## పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం అభివృద్ధిపై పనులు వేగవంతం



**తిరుమల,మే 28ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలో టిటిడి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో పలు అభివృద్ధిపనులు వేగవంతంచేయాలని, నిర్మాణంలోని భవనాలు, మౌళిక సదుపాయాలు ,పరికరాల వివరాలు సమగ్రనివేదిక అందించాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. ఇక్క చిన్నపిల్లల గుండె శస్త్రచికిత్సలు ,గుండె మార్పిడి తదితర వార్డులను ఆయన పరిశీలించారు. బుధవారం మధ్యాహ్నాం ఇఒ శ్యామలరావు,జెఈఒ వీరబ్రహ్మం, సిఇ సత్యనారాయణతో కలసి తనిఖీ చేశారు. పద్మావతి చిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రిని మరింతగా అన్ని రకాల వైద్యసేవలందించేదిశగా అందుబాటులోకి తీసుకురావాలని ఆయన సూచించారు.

## గోవిందరాజస్వామి బ్రహ్మోత్సవాలకు టిటిడి ఛైర్మన్ నాయుడుకు ఆహ్వానం



**తిరుమల,మే 28ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆద్వర్యంలోని తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలో జరగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు విచ్చేయాలని ఆలయ అర్చకులు ఆహ్వానించారు. బుధవారం ఉదయం తిరుమలలోని ఛైర్మన్ క్యాంపు కార్యాలయంలో ఛైర్మన్ బిఆర్‌నాయుడును గోవిందరాజస్వామి ఆలయ ఇఒ విఆర్‌శాంతి, అర్చకులు ఆహ్వానపత్రిక అందజేశారు. అనంతరం వేదాశీర్వచనం చేశారు. స్వామివారి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించాలని అధికారులకు నాయుడు సూచించారు.

## రాజ్యసభ సభ్యునిగా పాకా వెంకట సత్యనారాయణ ఢిల్లీలో ప్రమాణ స్వీకారం

**విజయవాడ,మే28,ప్రభాతవార్తప్రతినిధి:** రాజ్యసభ సభ్యునిగా పాకా వెంకట సత్యనారాయణ దిల్లీలో ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్ ఖడ్ పాకా సత్యనారాయణతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ నుంచి ఖాళీ ఏర్పడిన ఒక రాజ్యసభ స్థానానికి పాకా సత్యనారాయణ ఒక్కరే నామినేషన్ దాఖలు చేయడంతో కూటమి అభ్యర్థిగా పాకా సత్యనారాయణ ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో రాజ్యసభలో పాకా సత్యనారాయణ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి బీజేపీ పార్లమెంటరీ బోర్డు సభ్యులు, రాజ్యసభ సభ్యులు కె.లక్ష్మణ్ కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తదితరులు హాజరయ్యారు. వెనుకబడిన వర్గాలకు చెందిన పాకా వెంకటసత్యనారాయణ స్వస్థలం భీమవరం. న్యాయవాద వృత్తిలో కొంతకాలం కొనసాగారు. 1976 లో ఆర్‌ఎస్‌ఎస్ లో చేరి క్రియాశీలకంగా వ్యవహరించారు. 1978లో భీమవరం డీఎన్‌ఆర్ కళాశాల ఏబీవీపీ కాంపస్ ఇన్‌ఛార్జ్‌గా సేవలందించి 1980లో బీజేపీలో చేరారు. అప్పటినుంచి పార్టీలో చురుగ్గా పనిచేస్తూ వస్తున్నారు. బీజేపీ జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా, బీజేపీ మేనిఫెస్టో కమిటీ సభ్యునిగా, బీజేపీ ఉపాధ్యక్షునిగా, పార్టీ క్రమశిక్షణ సంఘం ఛైర్మన్‌గా వివిధ హోదాల్లో పనిచేసిన పాకా వెంకటసత్యనారాయణ ఇటీవల జరిగిన పార్టీ సంస్థాగత ఎన్నికల అధికారిగా వ్యవహరించారు.

## యోగాంధ్రకు మంచి స్పందన

**- వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డాక్టర్ ముఖ్వా తిరుమల కృష్ణబాబు**

**- 12 జిల్లాల్లో లక్ష్యానికి మించి నమోదు, లక్ష్యానికి చేరువగా మరో 8 జిల్లాలు**

**విజయవాడ,మే28,ప్రభాతవార్తప్రతినిధి:** యోగాంధ్ర మొదటి వారంలోనే వచ్చిన ప్రజాస్పందన ఎంతో ఆశా జనకంగా ఉందని ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డాక్టర్ ముఖ్వా తిరుమల.కృష్ణబాబు తెలిపారు. మొదటి వారం ప్రగతిపై శ్రీ ఎం.టి.కృష్ణబాబు నివేదికను బుధవారం విడుదల చేస్తూ నెల రోజుల పాటు సాగే యోగాంధ్రాలో మొత్తం 2 కోట్ల మంది నమోదు లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్ధారణ చేసిందన్నారు. ఇందులో మొదటి వారంలో 26,66,666 రిజిస్ట్రేషన్ల టార్గెట్లుగా పెట్టుకోగా ఈ నెల 27నాటికి అనుకున్న లక్ష్యానికి మించి 28,55,048 మంది పేర్లు నమోదు చేసుకున్నారన్నారు.అంటే 107 శాతం మేర రిజిస్ట్రేషన్లు జరిగినట్లు వివరించారు. మొదటి వారంలో 2,600 మంది మాస్టర్ ట్రైనర్ల నమోదు లక్ష్యమనుకుంటే 10,609 మాస్టర్ ట్రైనర్లు(408 శాతం) నమోదైనట్లు తెలిపారు. వంద శాతం మేర 1,25,000 మంది ట్రైనర్ల నమోదయ్యారన్నారు.

మొత్తం 2,600 మాస్టర్ ట్రైనర్ల శిక్షణ లక్ష్యం నిర్దేశించుకోగా, 5,353 మంది మాస్టర్ ట్రైనర్ల(206 శాతం) శిక్షణ పూర్తి అయిందన్నారు. జిల్లాకొక ఇతివృత్తం ఆధారంగా మొత్తం 26 జిల్లాల్లో నెల రోజుల పాటు కార్యక్రమాలు 9 పర్యాటక కేంద్రాల్లో యోగా కార్యక్రమాలు చేపట్టాల్సి ఉండగా 8 చోట్ల నిర్వహణ జరుగుతుందన్నారు.

# ఆన్‌లైన్ లావాదేవీలపై సైబర్ నేరగాళ్ల నజర్

**ఏమరపాటుగా ఉంటే డబ్బులు హాంఫట్**

**జాగ్రత్తలు పాటించాలంటున్న సైబర్ నిపుణులు**

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** ఫేస్‌బుక్,ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్‌లలో తక్కువ పెట్టుబడులతో ఎక్కువ లాభాలు వస్తాయని ప్రకటనలు ఇస్తూ అమాయకులను టోకరా వేస్తున్న సైబర్ నేర గాళ్ల నేరాలు ఇటీవల పెరిగాయి. ఆన్‌లైన్‌లో లావాదేవీలు ఎక్కు వగా నిర్వహించే వ్యక్తులను సైబర్ నేరగాళ్లు టార్గెట్ చేసుకుని ఈ తరహా మోసాలకు పాల్పడుతున్నట్లు సైబర్ క్రైంపోలీసుల పరిశీనలో తేలింది. ఈ తరహా మోసాలపై అందరు జాగ్రత్తగా వుండాలని సైబర్‌నిపుణులు కోరుతున్నారు.

సైబర్ నేరగాళ్ల దోపిడీలు కొత్త పంథాకు మారాయి. ఇప్పటి వరకు అనేకరకాలుగా అమాయకులను టార్గెట్ చేసిన సైబర్ నేరగాళ్లు ఇప్పుడు ఆన్‌లైన్‌లో లావా దేవీలు సాగించే వారిని టార్గెట్ చేసుకోసాగారు. ప్రపంచ వ్యాప్తంగా డిజిటల్ వాడకం పెరిగిపోవడంతో 90శాతం మంది నగదు లావాదేవీలకు బదు లు ఆన్‌లైన్ చెల్లింపుల వైపు మళ్లడంతో సరిగ్గా ఇదే అదనుగా సైబర్ నేరగాళ్లు ఈతరహా లావాదేవీలు సాగించే వారి వివరాలు తెలుసుకునివారి సెల్‌ఫోన్లకు అనేక రకాలుగా మెసేజ్‌లు పంపుతున్నారు. ముఖ్యంగా ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రాం, వాట్సాప్‌లకు వస్తున్న మెసేజ్‌లు ఆన్‌లైన్‌లో లావాదేవీలు సాగించే వారిని ఆకట్టుకుంటున్నాయి. ఆన్‌లైన్‌లో లావాదేవీలు సాగిస్తున్న మీరు మా కంపెనీ వస్తువులు తక్కువ ధరకు కొనండి, వీటిని మార్కెట్లో ఎక్కువ ధరకు అమ్మించే పూచీ మాది అంటూ సైబర్ నేరగాళ్ల తరపున ప్రకటనలు వస్తున్నాయి. వీటిని ఎవరైనా నమ్మి క్లిక్ చేస్తే మొదట వెయ్యి రూపాయల వరకు వస్తువులకు ఆర్డర్ చేయమని సైబర్ నేరగాళ్లు అడుగుతారు. ఇందుకు అమాయకులు సరే అని వెయ్యి రూపాయలు పంపగా 1300 రూపాయల విలువ చేసే వస్తువులు ఇంటికి వస్తాయి. ఇలా రెండు మూ డు దఫాలు రెండేసి, మూడేసి వందల లాభాలు చూపుతారు. ఆ తరువాత లక్ష రూపాయల వస్తువులకు ఆర్డర్ చేయమంటారు. నేరగాళ్ల చెప్పినట్లు చేయగానే అవతలి వ్యక్తుల ఫోన్‌లు స్విచాఫ్ అవుతాయి. ఈ తరహా మోసాలు దేశ వ్యాప్తంగా గడచిన కొన్ని నెలల కాలంలో వేల సంఖ్యలో జరిగినట్లు సైబర్ క్రైం పోర్ట ల్‌లో వున్న గణాంకాలు చెబుతున్నాయి. తెలంగాణ వర కు వస్తే పది వరకు జరిగాయని తేలింది. ఈ తరహా మోసాలు పల్లెల నుంచి పట్టణాల వరకు అంత టా సాగుతుండడం గమనార్హం. ఆన్‌లైన్ లావాదేవీలతో పాటు లోన్ యాప్‌ల పేరిట కూడా సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారు. రుణం కోసం లోన్ యాప్ డౌన్‌లోడ్ చేసుకుంటే పలురకాల ఫీజుల పేరిట లక్ష రూపాయల వరకు వసూలు చేసి ఆ తరువాత సెల్ ఫోన్లు స్విచాఫ్ చేస్తున్నారు.

**సైబర్ నిపుణుల సూచనలు:** ఆన్‌లైన్‌లో వ్యాపారం పేరిట వచ్చే ప్రకటనలను ఎవరూ గుడ్డిగా నమ్మవద్దని సైబర్ నిపుణులు కోరుతున్నారు. ముఖ్యంగా ఫేస్ బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ లలో తక్కువ పెట్టుబడులతో ఎక్కువ లాభాలు వస్తాయని ప్రకటనలను అసలు నమ్మవద్దని వారు కోరుతున్నారు. సైబర్ నేరగాళ్లు ఓఎల్‌ఎక్స్, స్నాప్ డీల్ ద్వా రా ఈ తరహా నేరాలకు పాల్పడుతున్నట్లు నిపుణులు చెబుతున్నారు. తమకు తెలియని వైఫైల ద్వారా ఆన్‌లైన్‌లో ఎలాంటి నగదు బదిలీలు చేయకూడదని వారు చెబుతున్నారు. వ్యక్తిగత రుణాలు, ఉద్యో గాలు కల్పిస్తామని వచ్చే ఫోన్లు, లింకులకు స్పందించ వద్దని వారు కోరుతున్నారు. డెబిట్ కార్డు, ఫోన్ హ్యాక్ అయిందనే అనుమానం వచ్చిన వెంటనే ఆన్‌లైన్ కొనుగోళ్లను ఆపివేయాలని వారంటున్నారు. గుర్తు తెలియని వ్యక్తులకు ఫోన్ పే లేదా గూగుల్ పే ద్వారా నగదు పంపడం లేదా తీసుకోవడం చేయ వద్దని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ విషయంలో ఏమాత్రం అనుమానం వచ్చినా, ఎవరైనా మోసపోయినా వెంటనే టోల్ ఫ్రీ 1930 లేదా సమీప పోలీసు స్టేషన్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని నిపుణులు కోరుతున్నారు.

## పంపానదిలో మునిగి యువకుడు మృతి

**మే 28 ప్రభాతవార్త** అన్నవరం పంపా నదిలో స్నానానికి దిగి యువకుడు మృతి చెందాడు. దీనికి సంబంధించి అన్నవరం ఎస్సై, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామానికి చెందిన వాసంశెట్టి వెంకటరమణ కుటుంబ సభ్యులతో తన సోదరి తుట్ట దేవి కుమారుడి పుట్టింటికిలు తీయించేందుకు అందరూ కలిసి అన్నవరం సత్యదేవుని దర్శనానికి విచ్చేశారు. ముందుగా పంపానదిలో స్నానం చేసేందుకు వెంకటరమణ కుమారులు శివ, చరణ్ తేజ్, సోదరి కుమారుడు రవితేజ నదిలో దిగారు. ఊపిరి ఆడక మునిగిపోతున్నట్టు గుర్తించిన తాత రామారావు శివ రవితేజలకు చేయి అందించి ఒడ్డుకు చేర్చాడు, చరణ్ తేజ ఊపిరి ఆడక మృతి చెందాడు. గజతగాళ్ళు మృతదేహాన్ని వెలికి తీశారు .అన్నవరం ఎస్సై శ్రీ హరి బాబు సంఘటన ప్రాంతానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గంగమ్మ తల్లి ఆగ్రహించిందా అన్నట్టు వరుస ప్రమాదాలు యువకులు మృతితో ప్రజల ఆందోళన చెందుతున్నారు. వేసవి సెలవులు కావడంతో తల్లిదండ్రులు పిల్లల్ని నదులు కాలువల్లోకి పంపవద్దని ఎస్సై కోరారు .

## పాత రైల్వే స్టేషన్ భవనంలో డిఆర్‌ఎం తనిఖీలు



గుంతకల్లు పాత రైల్వే స్టేషన్ భవనాన్ని తనిఖీలు చేస్తున్న డిఆర్‌ఎం గుప్తా

**గుంతకల్లు రైల్వే,మే 28,ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు పాత రైల్వే స్టేషన్ భవనాన్ని డిఆర్‌ఎం చంద్రశేఖర్ గుప్తా తనిఖీలు నిర్వహించారు. రైల్వే డివిజనల్ ప్రధాన కేంద్రమైన గుంతకల్లు రైల్వే స్టేషన్‌లో ఇటీవల జరిగిన దురదృష్టకర సంఘటనలో కర్నూలుకు చెందిన మణికంఠ అనే బాలుడు మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో డివిజన్‌కే ప్రధాన పరిపాలన అధికారి అయిన డిఆర్‌ఎం గుప్తా సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి స్టేషన్‌లోని పాత భవనాలను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ప్రయాణికుల భద్రతలను దృష్టిలో ఉంచుకొని స్టేషన్ అభివృద్ధికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంబంధిత ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో సంబంధిత విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు, సీనియర్ సబార్డినేట్లు తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి దేవస్థానంలో చింతపండు దొంగలు

**రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న పోలీసులు**

**అక్రమానికి పాల్పడిన ఇంటి దొంగలు**

**ప్రసాదాల తయారీ కేంద్ర ఇన్‌చార్జ్‌కి షోకాజ్ నోటీసులు జారీ**

**కేసు నమోదు చేసిన పోలీసులు**



**ప్రభాతవార్త - భువనగిరి:** దేవుడికే శఠగోపం పెట్టారు దేవస్థాన ఉద్యోగులు. ప్రసాదాల తయారీ కోసం ఉపయోగించే చిం తపండు దొంగిలించి గుట్టు చప్పుడు కాకుండా కారులో వేసు కుని వెళ్తున్న సదరు దేవస్థాన ఉద్యోగులను పోలీసులు రెడ్ హాం డెడ్‌గా పట్టుకున్న సంఘటన తెలంగాణ తిరుపతిగా విరా జిల్లుతున్న యాదాద్రి లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానంలో చోటు చేసుకుంది. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. ప్రపంచ ప్రఖ్యాత దేవస్థానంగా రూపుదిద్దుకుంటున్న యాదాద్రి లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానంలో బుధవారం దొంగతనం సంఘటన వెలుగుచూసింది. భక్తులు ముక్కున వేలువేసుకునేలా కంచే చేను మేసిందన్న చందంగా చోటు చేసుకున్న సంఘటన విస్మ యపర్చింది. ప్రసాదాల తయారీలో ఉపయోగించే ముడి సరుకుల్లో ఒకటైన చింతపండును చోరీ చేస్తూ ఉద్యోగులు పోలీసులకు రెడ్ హాండెడ్‌గా పట్టుబడిన వైనం దేవస్థానంలో భద్రతా డొల్లతనం బట్టబయలైనట్లు అయ్యింది. ఈ సంఘటన అధికారుల పర్యవేక్షణ లోపాన్ని కొట్టోచ్చినట్లు ఎత్తిచూపుతుంది. ప్రసాదాల విక్రయ శాలలో పనిచేస్తున్నటువంటి ఔట్ సోర్సింగ్ సిబ్బంది మధు, గణేష్ అనే ఇద్దరు పది బస్తాల చింతపండును కారులో వేసుకుని తరలిస్తుండగా ఎస్‌పిఎం సిబ్బంది కంట పడ్డారు. ఈసమాచారాన్ని స్థానిక పోలీసులకు సమాచారం అం దించగా హుటాహుటీగా సంఘటన స్థలికి చేరుకుని దొంగత నానికి పాల్పడిన వ్యక్తులను అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా కారులో తరలిస్తున్న చింతపండు బస్తాల గుట్టు విప్పారు. ఎపి9ఎడబ్ల్యూ 3254 నెంబర్ గల కారు నుంచి ఆరు బస్తాలు, కన్వేర్ బెల్టుపై 3 బస్తాలు స్వాదీనం చేసుకోవడం జరిగిందని, ఈ సంఘటనకు బాధ్యులైన ఔట్ సోర్సింగ్ సిబ్బంది సిహెచ్.గణేష్, పులిహోర మిషన్ ఆపరేటర్ పి.మధు, క్లీనింగ్ స్టాప్‌వారులుగా గుర్తించి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందని, ఈ సంఘటనపై ప్రసాదాయాల తయారీ గుమ్మాస్తాల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కన్పించిందని షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు ఉప కార్యనిర్వాహణ అధికారి ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.

**అందరి చూపు ఆ అధికారిపైనే:** యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో నాలుగు విభాగాలను పర్యవేక్షించే ఒక అధికారి అంతా తానై సిబ్బందిని ఇష్టానుసారంగా తన దందాకు వాడుకుంటున్నట్లు గుసగుసలు గుప్పుమంటున్నాయి. ఈ దొంగతనం సంఘట నలో అతడి పాత్రపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని స్వామి వారి భక్తులు డిమాండ్ చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లోనే ప్రసిద్ధి గాంచిన యాదగిరిగుట్ట లక్ష్మీనర్సింహస్వామి దేవాలయ సన్నిదిలోనే దేవస్థాన ఉద్యోగులే దొంగతనానికి పాల్పడిన సం ఘటన.

## ఎసిబి అదుపులో ఇబ్రహీంపట్నం ఆర్ఐ

**లక్షలలో లంచంకేసు..**

**ఇబ్రహీంపట్నం, మే 28, ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం తహసిల్దార్ కార్యాలయంలో ఏసీబీ అధి కారులుదాడులు నిర్వహించారు. మండల పరిధిలోని ఆది భట్ల రెవెన్యూ లోని సర్వేనెంబర్. 355 ఏడుగుంటల భూమి ఆన్‌లైన్‌లో నమోదు కాలేదు. ఆ భూమినీ నమోదు చేసేందుకు సంబంధిత రైతు ఇబ్రహీంపట్నం ఆర్ఐ కృష్ణను ఆశ్రయించగా డబ్బులుముట్ట చెప్పాల్సి వస్తుందని అందుకు రూ.12లక్షలు ఖర్చవుతుందని రైతును డిమాండ్‌చేశాడు. కాగా సంబంధిత రైతు తాను అంత డబ్బు ఇచ్చుకో లేనని తెలుపడంతో రూ.9లక్షలకు బేరం కుదిరించుకున్నారు. ముందుగా రూ.4.5లక్షలు ఇవ్వాలని పని పూర్తయ్యాక మిగతా డబ్బు అందజేయాలని ఇరువురి మధ్య ఒప్పందం కుదుర్చుకున్నారు.దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. బాధితుని ఫిర్యాదు మేరకు ఇబ్రహీం పట్నం ఆర్ఐ కృష్ణను బుధవారం ఏసీబీ అధికారులు తహసిల్దార్ కార్యాల యంలో అదుపులోకి తీసుకొని మధ్యాహ్నాం రెండు గంటలకు ప్రారంభమైన విచారణ రాత్రి 8గంటల వరకుకొనసాగింది. అయితే డబ్బులు డిమాండ్ చేసిన వారిలో ఉన్నతాధికారులు అన్న ప్రస్తావన రావడంతో స్థానిక ఆర్డిఓ, ఎమ్మా ర్వో, డిప్యూటీ తహసిల్దార్లను సైతం విచారించినట్లు తెలుస్తుంది. కాగా విచా రణ సమయంలో ఆర్డీవో అనంతరెడ్డి, తహసీల్దారు అనిత ఉన్నారు. ఈ మేరకు ఆర్. కృష్ణను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నామని తదుపరి ఏసీబీ కోర్టులో హాజరు పరుస్తామని ఏసీబీ డీఎస్పి తెలిపారు.

# కమాండ్ కంట్రోల్ వ్యవస్థతో ఆర్టీఏ డేటాబేస్ అనుసంధానం

**ఆర్టీఏ కమిషనర్‌తో టిజిఐసిసిసి డైరెక్టర్ భేటీ**

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** రోడ్డు రవాణా అథారిటీకి సంబంధించిన డేటాబేస్‌ను తెలంగాణ సమీకృత కమాండ్ కంట్రోల్ సెంటర్ (టిజిఐసిసిసి)తో అ నుసంధానించ నున్నారు. దీనికి సంబంధించి రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్, టిజిఐసిసిసి డైరక్టర్ కమలాసన్ రెడ్డిల మధ్య బుధవారం నాడు బంజా రాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో ఓ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టిజిఐసిసిసి అధికారులతో పాటు రవాణా శాఖ అధికారులు కూడా పాల్గొన్నారు. వాహనదారులు తప్పిదాలకు పాల్పడినపుడు పోలీసులు చలాన్లు విధించే సమయంలో కాలుష్య నియంత్రణ సర్టిఫికేట్, బీమా, వాహనాల రిజిస్ట్రేషన్ వివరాలతో పాటు రవాణా శాఖలో వాహనాలకు సంబంధించి వుండే అన్ని వివరాలు దీనివల్ల తెలుసుకునే వీలుంటుందని ఈ సందర్భంగా టిజిఐసిసిసి డైరక్టర్ కమలాసన్ రెడ్డి తెలిపారు. ఈ వివరాలు అందుబాటులో వుండడం వల్ల ట్రాఫిక్ పోలీసుల విధుల నిర్వహణ మరింత సులభతరం అవుతుందని ఆయన వెల్లడించారు. అ న్ని వాహనాలకు సంబంధించిన పూర్తి సమాచారం పోలీసుల వద్ద వుండే సింప్యూటర్స్‌లో వుంటే తప్పిదాలకు పాల్పడే వాహనదారులపై గతంలో వున్న చలాన్ల వివరాలు వెంటనే తెలుసుకునే వీలుంటుందని, వాహనాల పత్రాలలో ఏవైనా సవ్యంగా లేకుంటే వెంటనే తెలుసుకుని జరిమానా విధించే వీలుంటుందని ఆయన అన్నారు. రవాణా శాఖ వద్ద వున్న డేటాబేస్‌ను టిజిఐసిసిసితో అనుసంధానం చేయడానికి సంబంధించి ఒక ప్రత్యేక సాంకేతిక బృందాన్ని నియమిస్తున్నామని ర వాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్ ఈ సందర్భంగా వెల్లడించారు. ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా ఈ ఏర్పాట్లు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

దీంతో పాటు ఇంటిగ్రేటెడ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టం కింద వున్న పనుల గురించి కూడా ఈ సమావేశంలో చర్చించారు. ఇందులో ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రి కగ్నేషన్, పబ్లిక్ అడ్రసింగ్ సిస్టం,

డిస్‌ప్లే బోర్డుల ఏర్పాటు గురించి కూడా చర్చించారు. దీంతో పాటు టిజిఐసిసిసి వినియోగిస్తున్న సిసి కెమెరాల పనితీరును కూ డా ఈ సమావేశంలో పరిశీలించారు. ఈ సమావేశంలో రవాణా శాఖ జాయింట్ కమిషనర్లు శివ లింగయ్య, చంద్ర శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 8,9 తేదీలలో చేప ప్రసాదం పంపిణి




బుధవారం మీడియా మావేశంలో మాట్లాడుతున్న అమర్నాథ్‌గౌడ్

**హైదరాబాద్ (సైఫాబాద్), మే 28 ప్రభాతవార్త:** రెండు శతాబ్దాలుగా ఆస్తమా, ఉబ్బసం, దమ్ము, దగ్గు వంటి శ్వాస సంబంధ వ్యాధుల నివా రణకు మృగశిర కార్తె ప్రవేశించిన ఘడియాల్లో జూన్ 8వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో చేపమందు ప్రసాదం పంపిణీ చేస్తున్నామని బత్తిని గౌడ్స్ కుటుంబ సభ్యులు తెలిపారు. బుధవారం బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సర్గీయ బత్తిని హరినాథ్‌గౌడ్ తనయుడు అమర్నాథ్‌గౌడ్, ఇతర కుటుంబ సభ్యులు శివశంకర్ గౌడ్, గౌరీశంకర్‌గౌడ్, చంద్రశేఖర్‌గౌడ్, సంతోష్‌గౌడ్, శివగౌడ్ మాట్లాడుతూ ఈ చేప ప్రసాదం కోసం దేశ, విదేశాల నుంచి లక్షలాది మంది వస్తుంటారని ఇందు కోసం ఎవరికి అసౌకర్యం కలగకుండా సిఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నంప్రభాకర్ పర్యవేక్షణంలో పూర్తి సహకా రాన్ని సంబంధిత శాఖలు అందిస్తున్నాయని, అందరి సహకారంతో ఏర్పాట్లు కొనసాగుతున్నాయని,ప్రతి ఏడాదిలో వలే ఈ ఏడాది కూడా జిహెచ్‌ఎంసి, వాటర్ వర్క్స్, ఆర్టీసీ, మున్సిపాలిటి, పోలీస్, విద్యుత్ శాఖతోపాటు మత్స్యశాఖ కూడా కావాల్సినన్ని చేపలను సిద్ధం చేస్తున్నదన్నారు.

విజయనగరం వార్త
పార్వతీపురం మన్యం

## అనురాగ్ ను ఆశీర్వదించండి : మాజీ విప్ గద్దె బాబురావు

చీపురుపల్లి, మే 28 ప్రభాతవార్త: తన తర్వాత రాజకీయ రంగ ప్రవేశం చేయనున్న తన కుమారుడు గద్దె అనురాగ్‌ను తెలుగుదేశం పార్టీ అభిమానులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు ఆశీర్వదించాలని మాజీ విప్ గద్దె బాబురావు కోరారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా చీపురుపల్లి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో గల ఎన్టీ రామారావు విగ్రహానికి బుధవారం పూలమాలలు వేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గద్దె అనురాగ్ తెలుగుదేశం పార్టీ అభిమానులు నాయకులు గద్దె బాబురావు సారథ్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల అలంకరించి నివాళులు అర్పించడంతోపాటు నినాదాలు చేశారు. కనకమాలక్ష్మి, ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు రౌతు నారాయణరావు, రాయవలస సర్పంచ్ పనస మణికంఠ, ఇలాపు ఆదినారాయణ, రెడ్డిపేట లక్ష్మణరావు, వెంపడాపు లక్ష్మినాయుడు, పైల త్రినాథ్, గుంటూరు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



## కడప టీడీపీ మహానాడులో కృష్ణ



శృంగవరపుకోట, మే 28 ప్రభాతవార్త:కడపలో రెండు రోజుల పాటు నిర్వహించిన టీడీపీ మహానాడు సభకు రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధి గొంప క్రిష్ణ ఆధ్వర్యంలో నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున టీడీపీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.రాష్ట్ర టీడీపీ కార్యదర్శి రాయవరపు చంద్రశేఖర్, మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, ముఖ్య టీడీపీ నేతలు తదితరులు సభలో పాల్గొన్నారు.

## 'ఆంధ్రుల ఆరాధ్యుడుడు ఎన్టీఆర్'



శృంగవరపుకోట, మే 28 ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఆంధ్ర ప్రజలకు ఆరాజ్యుడని మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు జీఎస్ నాయుడు తెలిపారు. ప్రభుత్వ ఏరియా ఆశుపత్రిలో రోగులకు పండ్లు,రొట్టెలు పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న,మాజీ వైస్ ఎంపీపీ రమణాజీ,పట్టణ అధ్యక్షులు మల్లేశ్వరరావు,జడ్పీటీసీ అభ్యర్థి బీశెట్టి అరుణ పలువురు టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి



బొబ్బిలి, మే 28 ప్రభాతవార్త: మండలంలో 30 గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే సంబంగి వెంకట చిన్నప్పలనాయుడు, ఆయన సోదరుడు సంబంగి వేణుగోపాల్‌నాయుడుతో పాటు గ్రామ పెద్దలు నటరత్న నందమూరి తారక రామారావు 102 జయంతి వేడుకలు పక్కి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే వెంకట చిన్నప్ప నాయుడు మాట్లాడుతూ నాకు రాజకీయ భిక్ష పెట్టిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. ఎన్టీఆర్‌తో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం ఆయన స్థానంలోనే జరిగిందన్నారు. నేను ఏ పార్టీలో ఉన్నా ఎన్టీఆర్ నా ఆది గురువుగా ఎప్పుడు స్మరించుకుంటానని అన్నారు. గ్రామ పెద్దలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ జయంతి వేడుకలు



బొబ్బిలి, మే 28 ప్రభాతవార్త: ప్రపంచ దేశాల ప్రజలలో ఆంధ్రుల తెలుగుదనాన్ని తెలిపే వ్యక్తి దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 102 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గెంబలి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు రౌతు రామ్మూర్తి, మరో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుంకరి సాయి రమేష్ ఇతర పార్టీ నాయకులు పెద్ద ఎత్తున ఎన్టీఆర్ సర్కిల్ వెళ్లి పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు చేశారు. పట్టణ అధ్యక్షుడు ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పౌష్టికాహారం అందజేశారు.

## ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ




పాచిపెంట, మే 28 ప్రభాతవార్త: ప్రపంచ రుతుక్రమం, పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా బుధవారం పాంచాలి గ్రామంలో రుతుక్రమం మరియు ఆరోగ్య పరిశుభ్రతపై ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సూపర్వై జర్లు, అంగన్వాడి కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పిఓ అనంతలక్ష్మి మాట్లాడుతూ బాలికలు, మహిళలు వ్యక్తిగత శుభ్రత పాటించాలని, ఆరోగ్య సమస్యలు రాకుండా,రక్తహీనతకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. సూపర్వైజర్లు పార్వతి, ఇందిర, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'కుడుమూరు సాగు రైతులకు పట్టాలు పంపిణీ చేయాలి'




పాచిపెంట, మే 28 ప్రభాతవార్త: మండలంలో కుడుమూరు రెవెన్యూ పరిధిలో పరిధిలో సాగు చేస్తున్న గిరిజన రైతులకు పంపిణీ చేయాలని ఆదివాసి గిరిజన సంఘం ర్యాలీ ఎమ్మార్వో కార్యాలయం వద్ద జరిగింది. కుడుమూరు భూపోరాట కమిటీ కన్వీనర్ అప్పలస్వామి ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు జన్ని రామయ్య, మంచాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. గత ప్రభుత్వం హయాంలో ఎమ్మెల్సీ గా ఉన్న మంత్రి సంధ్యారాణి నేను ఎమ్మెల్యే అయితే మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే తప్పనిసరిగా కుడుమూరు భూములకు పట్టాలు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని కుడుమూరు భూ పోరాట కమిటీ గ్రామాలన్నీ తిరిగి చెప్పడం జరిగిందనీ నేడు ఇచ్చిన మాట తప్పకుండా అమలు చేసి పట్టాలు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్.వై.నాయుడు ,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోరాడ ఈశ్వరరావు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ రెవిన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి వెంటనే పట్టాలు మంజూరు చేసే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు గిరిజనులు సిపిఎం గిరిజన సంఘం తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 12న 'గృహప్రవేశాలు': హౌసింగ్ డీఈ అప్పియ్య

రామభద్రాపురం, మే 28 ప్రభాతవార్త: రామభద్రాపురం మండలం మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో హౌసింగ్ డీఈ పి.అప్పియ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించడమైంది. ఈయనతో హౌసింగ్ ఏఈ వెంకటేశ్వరరావు సమావేశంలో పాల్గొన్నారు. డీఈ మాట్లాడుతూ ప్రభుత్వం త్వరలోనే ఇండ్ల నిర్మాణం చేపట్టి గృహప్రవేశాలు చేపట్టియున్నారు. బొబ్బిలి నియోజకవర్గం పరిధిలో ఉన్న బొబ్బిలి మండలం, బాడంగి, తెర్లం, రామభద్రపురం మండలం 5,975 ఇండ్లు నిర్మాణం కొరకు దరఖాస్తు చేసుకోగా త్వరలో వీటికి మంజూరు చేస్తారని డీఈ అన్నారు. 2014-19 సంవత్సరములో ఇండ్లు నిర్మాణం చేపట్టి సగంలో ఆగిపోయిన ఇండ్లుకు బిల్లులు చెల్లింపులు జరుగునని ఏఈ వెంకటేష్వరరావు అన్నారు. ఈ సమావేశంకు గృహ నిర్మాణ సహాయక ఇంజనీర్లు హాజరయ్యారు. సకాలంలో అందరు త్వరలో ఇండ్లు నిర్మాణం చేపట్టాలని అన్నారు.



## 'మహానాడు'లో నాగార్జునకు అరుదైన అవకాశం



చీపురుపల్లి, మే 28 ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ కడపలో నిర్వహిస్తున్న తెలుగుదేశం మహానాడు సభలో టీడీపీ జిల్లా అధ్యక్షులు డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జునకు అరుదైన అవకాశం లభించింది. మహానాడులో టిడిపి విజయనగరం పార్లమెంట్ అధ్యక్షులు కిమిడి నాగార్జున అరుదైన అవకాశాన్ని దక్కించుకున్నారు. బుధవారం మహానాడు సభకు వ్యాఖ్యాతగా వ్యవహరించారు. యువ నాయకత్వాన్ని ప్రోత్సహిస్తూ ఆ అవకాశాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ కిమిడి నాగార్జునకు కల్పించారు. కిమిడి నాగార్జునకు ఈ అరుదైన అవకాశం లభించడం పట్ల చీపురుపల్లిలోని నాగార్జున వర్గీయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## 'కౌలురైతు కౌలుకార్డును తప్పనిసరిగా తీసుకోవాలి'

గజపతినగరం, మే 28, ప్రభాతవార్త: ప్రతీ కౌలు రైతు తప్పనిసరిగా కౌలు కార్డు తీసుకోవాలని స్థానిక వ్యవసాయ సహాయ సంచాలకులు (ఏడిఎ) కె.మహారాజన్ అన్నారు. బుధవారం మండలంలోని పాతబగ్గాము రైతు సేవా కేంద్రంలో కౌలు రైతులకు 'పంట సాగుదారుని హక్కు పత్రం' మంజూరుపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమమునకు హాజరైన ఆయన మాట్లాడుతూ, కౌలు రైతులు గుర్తింపు విధానం గురించి వివరించారు. భూమి కౌలుకు తీసుకొని పంట పండించే ప్రతీ రైతు కౌలు కార్డులు తీసుకోవాలని, తద్వారా పంట మీద వచ్చే ప్రతీ హక్కును కౌలు రైతు కలిగి ఉంటాడన్నారు. పంట ఋణం, ఈ పంట, పంటను అమ్ముకోవడం, అలాగే అకాల వర్షాల వలన పంట నష్టపోయినప్పుడు పెట్టుబడి సహాయం లాంటివి పొందవచ్చని వివరించారు. భూమి యజమాని భూమి విషయంలో ఎటువంటి అపోహలకు గురికాకుండా ఉండే విధంగా కౌలు చట్టం రూపొందించబడిందన్నారు. ఈ కార్డు కేవలం 11 నెలలు మాత్రమే పనిచేస్తుందని, కౌలుదారునికి కేవలం పంట మీద మాత్రమే హక్కు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి సిహెచ్ ధనలక్ష్మి, గ్రామ రెవెన్యూ అధికారి అప్పలనాయుడు, గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రవీణ్, లెంక చిన్నమనాయుడు, రైతులు పాల్గొన్నారు.



## యుగపురుషుడు ఎన్టీఆర్ : మంత్రి గుమ్మడి సంధ్యారాణి

సాలూరు, మే 28 ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు తెలుగు ప్రజల ఆత్మ గౌరవ శిఖరం స్వర్గీయ ఎన్టీఆర్ జయంతి అంటే తెలుగు జాతికే పండగని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి కొనియాడారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా కడపలో నిర్వహిస్తున్న మహానాడులో సంధ్యారాణి పాల్గొని ఐటీ మంత్రి నారా లోకేష్ ఇంకా హోమ్ మినిస్టర్ అనితతో కలిసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు సినీ చరిత్రలో ఎవరెస్ట్‌గా ఎదగడం అలాగే ప్రజల కోసం పార్టీ పెట్టి 9 నెలల్లో ముఖ్యమంత్రి కావడం ఒక అరుదైన రికార్డ్ అన్నారు. అంతేకాకుండా ఆయన అంటే పేదవాడికి భరోసా, రైతుకు నేస్తం, యువతకు భవిష్యత్తు, మహిళలకు అండ అన్ని వర్గాలు కీర్తించే నాయకుడని తెలిపారు. సీఎంగా ఎన్టీ రామారావు సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ల అనేది పార్టీ సిద్ధాంతంగా మార్చారని దానిని కొనసాగిస్తూ ప్రజల అభిమానాన్ని ప్రేమను చూరగొంటున్న మన అధినేత ముఖ్యమంత్రికి చంద్రబాబుకు హ్యాట్సాఫ్ అని పేర్కొన్నారు.



## 'అధికారులను అడ్డుకున్న మారిక గిరిజనులు'

వేపాడ, మే 28 ప్రభాతవార్త: మారిక గిరిజన గ్రామంలో అదానీ పవర్ ప్లాంట్‌కు ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని కోరుతూ సర్వే కోసం వచ్చిన అధికారులను గ్రామ పొలిమేరలో అడ్డుకొని గిరిజనులంతా ఐకమత్యంగా నిరసన తెలిపారు. 35 రోజులుగా మారిక గిరిజనులు మా భూములను మా గ్రామాన్ని ఆదానికి అప్పగించవద్దని కలెక్టర్ దగ్గర నుంచి సచివాలయం వరకు పలు ఆందోళనలు, విజ్ఞాపనలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం సామాజిక అధ్యయనం పేరుతో మారిక వచ్చిన తహసిల్దార్ జె.రాములమ్మ, డిప్యూటీ తహసిల్దార్ కే.సన్యాసినాయుడు, ఎంపీడీవో సిహెచ్.సూర్యనారాయణ, వల్లంపూడి ఎస్సై సుదర్శన్, రెవెన్యూ, పోలీస్ సిబ్బందిని కూడా కదలనివ్వకుండా సుమారు మూడు గంటలకు పైనే అడ్డుకున్నారు. మారిక యువకులు మాట్లాడుతూ మా గ్రామాన్ని, మా పొలాలను మా భూములను ఆదానీకు ఇచ్చే ప్రసక్తే లేదని మాకు ఎటువంటి సర్వేలు సమావేశాలు పెట్టొద్దని వచ్చిన అధికారులందరూ కొండ దిగి వెంటనే వెళ్లి పోవాలని నినాదాలు చేశారు. ఈ ఆందోళనలో మారిక గ్రామ నాయకులు జాలరి వీర్రాజు, గెమ్మెల బాబురావు, అప్పలనాయుడు, సోమేశ్, శ్రీను, ఆసు వెంకటరావు, గణేష్, ఆనంద్, శోభన్‌బాబు, బుజ్జి బాబు తదితరులు పాల్గొన్నారు.



## '30న వివిధ గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం'

గజపతినగరం, మే 28 ప్రభాతవార్త: మండలంలోని జిన్నాము విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతు పనులు, చెట్లు కొమ్మలు తొలగించుట వంటి కార్యక్రమాలు కారణంగా ఈ నెల 30వ తేదీ శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు కెంగువ రూరల్ ఫీడర్ పరిధిలో గల తుమ్మకాపల్లి, లోగీశ, కెంగువ, మల్లునాయుడుపేట గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు బొబ్బిలి కార్యనిర్వాహక ఇంజనీర్ ఏ.అనంతరావు బుధవారం తెలిపారు. ఈ గ్రామాల విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని కోరారు.

## బోరి గొటివాడ గడ్డపై బ్రిడ్జి నిర్మించాలి: సిపిఐ జిల్లా కార్యదర్శి

కురుపాం, మే 28 ప్రభాతవార్త: బోరి (బండిగూడ) గొటివాడ గడ్డపై బ్రిడ్జి నిర్మించి గిరిజన ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన అన్నారు. గిరిజన సమస్యలపై సిపిఐ ఆధ్వర్యంలో ఏజెన్సీ పర్యటన సందర్భంగా బోరి గొటివాడ గడ్డపై ఉన్నక్రల బ్రిడ్జిని సిపిఐ బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక గొటివాడ ప్రజలతో మాట్లాడడం జరిగింది అన్నారు. గొటివాడ నుండి బోరి గ్రామం మీదుగా ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు స్థానిక యువత డబ్బులు వేసుకొని చెక్కలు బ్రిడ్జి నిర్మించుకొని రాకపోకలు సాగిస్తున్నారన్నారు. గిరిజన రవాణా సౌకర్యం పట్ల ఈ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యంగా కనబడుతున్నదన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా నాయకత్వము కృషి చేయాలని గ్రామ ప్రజలు సిపిఐ బృందం నకు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సూరయ్య, జిల్లా సమితి సభ్యులు న్మన్డగి సింగన్న గుణమ్మ,కౌసల్య, మీనాక్షమ్మ తదితరులు పాల్గొన్నారు.



## సాలూరు సినిమా థియేటర్లలో తహశీల్దార్ తనిఖీ

సాలూరు, మే 28 ప్రభాతవార్త: పట్టణంలో ఉన్న సినిమా థియేటర్లను ఎమ్మార్వో ఎన్.వి.రమణ బుధవారం ఉదయం తనిఖీలు నిర్వహించారు. అందులో భాగంగా శ్రీరామ థియేటర్ ఇంకా లక్ష్మి, శ్రీలక్ష్మి థియేటర్ల వద్దకు వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే లైసెన్స్ వివిధ పత్రాల గురించి థియేటర్ యజమానులనులతో మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా ఫైర్ సేఫ్టీ ఇంకా సీటింగ్ కెపాసిటీ అలాగే క్యాంటీన్, వాహనాల పార్కింగ్ ప్లేస్ గురించి ఆరా తీశారు. సినిమా టికెట్లు రేట్లు ఇంకా క్యాంటీన్ రేట్లు చార్ట్‌పై ప్రదర్శించాలని అలాగే నిబంధనలు పాటించాలని సూచనలు చేసారు. సినిమా థియేటర్ల పనితీరు సౌకర్యాలు వివిధ అంశాల గురించి తహసిల్దార్ రెవెన్యూ అధికారులు ప్రభుత్వానికి నివేదిక పంపిస్తారని సమాచారం.



## కురుపాంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు



కురుపాం, మే 28 ప్రభాతవార్త: కురుపాం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో కురుపాం నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు నిర్వహించారు. బుధవారం ఎన్టీఆర్ 102 జయంతి సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బడుగు బలహీన వర్గాలు కోసం ఎన్టీఆర్ రూపొందించిన సంక్షేమ పథకాలు, సేవలను కొనియాడారు. తెలుగు దేశం పార్టీ స్థాపించి జాతీయ స్థాయిలో తెలుగు వారి సత్తా నలుదిశలా చాటిచెప్పిన ఘనత ఎన్టీఆర్‌దే అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బలద రామకృష్ణ, ఆకుల రమేష్, కర్రి శ్రీనివాసరావు, కొట్టు వెంకటరమణ, శ్రీను పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ పటానికి పూలమాల వేసిన వీరాభిమాని:

ఎన్టీఆర్ జయంతి సందర్భంగా వీరాభిమాని మాజీ ఉద్యగి గెంబలి నీలకంఠం తన ఇంటి వద్ద ఎన్టీఆర్ పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎన్టీఆర్ అభిమానులకు, మిత్రులకు మిఠాయిలు పంచి తన అభిమానాన్ని చాటి చెప్పారు.

## 'హమ్మయ్య... మొత్తం మీద మోక్షం కలిగింది'

### నూతన సచివాలయం రైతు సేవా కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్సీ రఘురాజు, గ్రామ సర్పంచ్

శృంగవరపుకోట, మే 28 ప్రభాతవార్త: మండలంలోని బొడ్డవర పంచాయతీలో నూతన రైతు సేవా కేంద్రం, సచివాలయం కార్యాలయానికి మొత్తం మీద మోక్షం కలిగింది. గత వైసీపీ ప్రభుత్వంలో పంచాయతీ పరిధిలోని అమ్మపాలెం గ్రామంలో రైతు సేవా కేంద్రం మంజూరై నిర్మాణం చేపట్టి సుమారు మూడేళ్ళు కావస్తోంది. అదేవిధంగా బొడ్డవర గ్రామంలో సచివాలయం నిర్మాణం చేపట్టి దాదాపు తొమ్మిది నెలలు కావస్తోంది. ఈ రెండు నిర్మాణాలు పూర్తి స్థాయిలో జరిగినప్పటికీ కొన్ని అనివార్య కారణాలు కారణంగా ప్రారంభోత్సవానికి నోచుకోలేదు.ఒకవైపు ప్రభుత్వాలు మారడం మరోవైపు ఒకసారి ఎమ్మెల్యే ప్రారంభిస్తారని మరోకసారి విశాఖ ఎంపీ ప్రారంభిస్తారని రకరకాల ఊహగానాలు వినిపించాయి. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు,గ్రామ సర్పంచ్ వన్నెపురి మీనా నూతన సచివాలయం,రైతు సేవా కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. ఇక అదేవిధంగా భవానీనగర్‌లో విలేజ్ కమ్యునిటీ భవనాన్ని కూడా ఎమ్మెల్సీ,సర్పంచ్ ప్రారంభించారు.ప్రస్తుతం ఉన్న పంచాయతీ కార్యాలయంలో సిబ్బందికి తగినట్లుగా వసతుల సౌకర్యాలు లేకపోవడంతో సచివాలయం సిబ్బంది విధులు నిర్వహించడంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎంపీపీ ఎస్.సోమేశ్వరరావు,ఎంపీటీసీ లక్ష్మి, గ్రామ వైస్ సర్పంచ్ అప్పారావు, గ్రామ పెద్దలు దేవాపురపు దేముడు, బుద్ధరాజు మురళీ మోహన్ రాజు,గ్రామ మాజీ సర్పంచ్ వల్లబరావు,కేత వీరన్న, కె.సత్యనారాయణ,డి.శ్రీరాములు,సుంకరి బుల్లి,సిడీఓ సత్యనారాయణ, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



## 'మహానాడు'లో పాల్గొన్న ఎమ్మెల్యే రాష్ట్ర కార్యదర్శి



కురుపాం, మే 28 ప్రభాతవార్త:కడపలో జరుగుతున్న రెండో రోజు మహానాడులో ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదేశ్వరి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల విరేష్ చంద్ర దేవ్, ఉమ్మడి జిల్లా నాయకులతో పాటు కురుపాం నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కాంప్లెక్స్‌లో బస్ డ్రైవర్ ఉరివేసుకొని మృతి



సాలూరు, మే 28 ప్రభాతవార్త: సాలూరు ఆర్టీసీ కాంప్లెక్స్ లో బస్సు డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న ఒక వ్యక్తి ఉరివేసుకొని మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. బుధవారం ఉదయం టౌన్ సిఐ అప్పలనాయుడు స్థానిక విలేకరులకు తెలియజేసిన వివరాలిలా ఉన్నాయి. పట్టణంలో ఉన్న రామాకాలనీలో గత కొన్నేళ్లుగా రెడ్డి అప్పలస్వామి (58) ఒంటరిగా నివాసం ఉంటూ ఆర్టీసీ బస్సు డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. అతను కుటుంబ సభ్యులకు చాలా కాలంగా దూరంగా ఉంటున్నాడని అలాగే ఆరోగ్య సమస్యలు తలెత్తడంతో చూసే దిక్కలేక మనస్థాపంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడని ప్రాథమిక విచారణలో తేలిందన్నారు. అంతేకాకుండా బంగారమ్మ కాలనీలో ఉంటున్న బంధువు రెడ్డి కృష్ణారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

## ఇలాంటి 'మహానాడు'ను ఎప్పుడూ చూడలేదు : ఎమ్మెల్యే లలితకుమారి

శృంగవరపుకోట, మే 28 ప్రభాతవార్త: కడపలో రెండు రోజుల పాటు నిర్వహించిన మహానాడు కార్యక్రమం బుధవారంతో ముగిసింది. ఈ కార్యక్రమంలో కోళ్ల లలితకుమారి పాల్గొన్నారు. రెండు రోజుల పాటు నిర్వహించిన మహానాడు కార్యక్రమానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని రెండు రాష్ట్రాలు నుంచి భారీ ఎత్తున టీడీపీ శ్రేణులు తరలివచ్చారని నా జీవితంలో ఇలాంటి మహానాడు కార్యక్రమాన్ని ఎప్పుడూ చూడలేదని గతంలో ఎన్టీఆర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్నప్పుడు పేద, బడుగు, బలహీన వర్గాలు వారికి చేసిన సేవలను ప్రజలు స్మరించుకున్నారని ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు అదే బాటలో నడుస్తున్నారని ఆయన నాయకత్వంలో రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మహిళా ఎమ్మెల్యేలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## టిడిపి 'మహానాడు'లో కొమరాడ నాయకులు



కొమరాడ, మే 28, ప్రభాతవార్త: కడపలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమానికి మండల పార్టీ కన్వీనర్, రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.ఉదయ శేఖర్ పాత్రుడు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. బుధవారం మహానాడు ప్రాంగణంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జగదీశ్వరితో కలిసి సమావేశంలో పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలకు ఆధ్యుడు ఎన్టీఆర్

నెల్లిమర్ల, మే 28, ప్రభాతవార్త: సంక్షేమ పథకాలకు ఆద్యుడు స్వర్గీయ ఎన్‌టి రామారావు అని టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి అన్నారు. దివంగత ముఖ్యమంత్రి, టిడిపి వ్యవస్థాపకుడు ఎన్ టి రామారావు 102వ జయంతి ఉత్సవాలు పార్టీ సీనియర్ నాయకుడు, విశాఖ ఉత్తర నియోజక వర్గ పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్ ఆధ్వర్యంలో బుదవారం నెల్లిమర్లలో ఘనంగా నిర్వహించారు. వనజాక్షి, రవిశేఖర్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల ప్రజలకు రాజకీయ చైతన్యం స్వర్గీయ ఎన్‌టిఆర్ చలవేనని అన్నారు. టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి, రవిశేఖర్లతో పాటు పార్టీ జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు. నెల్లిమర్ల క్లస్టర్ ఇన్‌చార్జ్ అట్టాడ శ్రీదర్, పార్టీ నాయకులు బొంతు వెంకటరమణ, రెడ్డి వేణు, గురాన చక్రధర్, వానపల్లి వీరభద్రరావు, పతివాడ పోతునాయుడు. పతివాడ శంకరరావు, బయిరెడ్డి నాగేశ్వరరావు, బయిరెడ్డి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



## 'ఎన్టీఆర్ ఆశయ సాధనకు పాటుపడాలి'



గుర్ల, మే 28 ప్రభాతవార్త: దివంగత ముఖ్యమంత్రి పేదల ఆశాజ్యోతి అన్న ఎన్టీఆర్ ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త పాటుపడాలని చీపురుపల్లి నియోజకవర్గం ఐటీడీపీ అధ్యక్షులు నాగులపల్లి నారాయణరావు అన్నారు.బుధవారం నందమూరి తారక రామారావు 102వ జయంతి వేడుకలు అచ్చుతాపురంలో ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. జిల్లా బీసీ సంఘ నాయకులు గంద్రేటి సింహాచలం, టీడీపీ నాయకులు జమ్ము చిన్నయ్య,జమ్ము సన్యాసినాయుడు. పిన్నింటి అప్పలనా యుడు. సనపతి రామారావు,వెన్నె రాజీవ్, దేబారికి అప్పలనారసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రుల ఆరాధ్య దైవం ఎన్టీఆర్ : గోపాలరాజు

గజపతినగరం, మే 28 , ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు అన్న నందమూరి తారకరామారావు ఆంధ్రుల ఆరాధ్య దైవమని ఏఎంసీ చైర్మన్ పి.వి.వి గోపాలరాజు అన్నారు. ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు బుధవారం గజపతినగరంలో టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక జాతీయ రహదారి పక్కన గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గోపాలరాజు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీని స్థాపించి తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని కాపాడిన మహనీయుడు ఎన్టీ రామారావు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గంట్యాడ శ్రీదేవి, దత్తిరాజేరు మండల పార్టీ అధ్యక్షులు చప్ప చంద్రశేఖర్, మజ్జి గోవింద, రూమ్కాన అరుణ పలువురు నాయకులు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృషి చేయాలి : జనసేన నేత గురాన అయ్యలు



విజయనగరం, మే 28 ప్రభాతవార్త: పేదల అభ్యున్నతికి కృషి చేసిన స్వర్గీయ నందమూరి ఎన్టీ రామారావు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జనసేన నేత గురాన అయ్యలు అన్నారు. తెదేపా వ్యవస్థాపకులు ఎన్టీఆర్ జయంతి సందర్భంగా కార్పొరేషన్ కార్యాలయం వద్ద వున్న ఎన్టీఆర్ విగ్రహానికి బుధవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గురాన అయ్యలు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో ఎన్టీఆర్ వల్లే రాజకీయ చైతన్యం వచ్చిందన్నారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు చిరస్థాయిగా నిలిచిపోయాయని గుర్తు చేసుకున్నారు. జనసేన నాయకులు ఎంటి రాజేష్, రంగూరి భరత్, ఎం.పవన్‌కుమార్, గొల్లపల్లి మహేష్, వజ్రపు నవీన్ కుమార్, పృథ్వీ భార్గవ్, అభిలాష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## 60 మందికి కంటి వైద్య పరీక్షలు



దత్తిరాజేరు, మే 28 ప్రభాతవార్త: శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని మరడాం గ్రామ పంచాయతీలో 60 మంది రోగులకు డాక్టర్ ఆప్తమాలజిస్ట్ జాన్సన్ కంటి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని స్థానిక సర్పంచ్ పోతల రామలక్ష్మి శంకరరావు తెలిపారు. 60 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా అందులో 23 మందికి కంటి ఆపరేషన్ పడతాయని వైద్యులు తెలిపారు. ఆపరేషన్ పని రోగులకు శంకర్ ఫౌండేషన్ వారు ఉచితంగా బస్సులో తీసుకెళ్లి కంటి ఆపరేషన్లు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వనిత క్యాంప్ సపోర్టర్ జోగారావు పాల్గొన్నారు.

## 'బాలికలు రక్తహీనత లేకుండా చూసుకోవాలి'

దత్తిరాజేరు, మే 28 ప్రభాతవార్త: బాలికలు రక్తహీనత లేకుండా చూసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్యామలత అన్నారు. మండలంలోని కే.కృష్ణాపురం అంగన్వాడి కేంద్రంలో కిషోర్ వికాసం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. తాత్కాలిక సూపర్వైజర్ అపర్ణ రాణి, అంగన్వాడి కార్యకర్త విజయలక్ష్మి, గంగమ్మ, ఆశాలు ఆయాలు కిషోర్ బాలికులు పాల్గొన్నారు.



## అకడమిక్ ఎక్చ్సేంజిపై గిరిజన విశ్వవిద్యాలయంతో ఎస్‌డిఎస్ కళాశాల పరస్పర ఒప్పందం



గరివిడి, మే 28 ప్రభాతవార్త: శ్రీరామ్‌నగర్ ఎస్.డి.ఎస్ స్వయం ప్రతిపత్తి కళాశాల అకడమిక్ ఎక్చ్సేంజికి సంభందించి కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి.వి.కట్టమని, శ్రీరాంనగర్ ఎస్.డి.ఎస్. స్వయం ప్రతిపత్తి కళాశాల కార్యదర్శి బలిజేపల్లి రవి ఇరువురు ఒప్పందంపై సంతకాలు చేశారు. పరస్పర ఒప్పందం నేపథ్యంలో వివిధ కోర్సులు, అధ్యాపక బృందం, ప్రయోగశాలలు, ఇంటర్న్‌షిప్, ఫ్యాకల్టీ అభివృద్ధి కార్యక్రమాలు, అవగాహన సదస్సులు, ఆటస్థలం తదితర అంశాల్లో పరస్పర వినియోగంపై ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇరు విద్యాసంస్థల పరస్పర ఒప్పంద కార్యక్రమంలో ఎస్‌డిఎస్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆర్‌సిహెచ్ సురేష్‌కుమార్, ఎస్.ఆర్.జె.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆటోలకు క్యూఆర్ కోడ్ స్టిక్కర్లు ఏర్పాటు

ఇచ్ఛాపురం, మే 28 ప్రభాతవార్త: రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మండలంలో గల ఆటోలకు క్యూఆర్ కోడ్ స్టిక్కర్లును ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సురక్ష పేరుతో ప్రతి ఆటో



యొక్క వివరాలతో కూడిన క్యూఆర్ కోడ్ స్కానర్లును అతికించారు. ఎవరైనా ఆటో డ్రైవర్లు అమర్యాదగా ప్రవర్తించినా, దారి తప్పినా, ప్రమాదం జరిగినా ఆ బార్ కోడ్ స్టిక్కర్లును స్కాన్ చేస్తే సమగ్ర సమాచారం తెలుస్తోందని రూరల్ ఎస్సై శ్రీనివాసరావు చెప్పారు.

## వెంకటేష్ ఐఎఎస్‌ను అభినందించిన శ్రీనివాసులు

జలుమూరు, మే 28 ప్రభాతవార్త: యుపిఎస్ 15వ ర్యాంకు సాధించిన బాన్న వెంకటేష్ ఐఎఎస్‌ను ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు అల్లాడుపేట గ్రామంలోని ఆయన స్వగృహానికి వెళ్లి



దుశ్శాలువతో సత్కరించారు. ఆయన మాట్లాడుతూ ఐఎఎస్‌గా ఎంపికైన బాన్న వెంకటేష్‌ను ఉత్తరాంధ్ర యువత ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి దానేటి కేశవ, ఇప్పిలి వేణుగోపాలరావు, పెరుమాల రాంబాబు, పాగోటి వాసుదేవరావు, పంచ రెడ్డి లక్ష్మినారాయణ, జల్లు కృష్ణారావు వెంకటేష్ ఐఎఎస్‌ను సత్కరించిన వారిలో ఉన్నారు.

## వెంగళరావు కాలనీలో ఎన్టీఆర్ జయంతి ఉత్సవాలు

ఆముదాలవలస, మే 28, ప్రభాతవార్త: పట్టణంలోని 20వ వార్డు వెంగళరావు కాలనీలో యువత మహానాడు సందర్భంగా ఎన్టీఆర్ జయంతి ఉత్సవాలను ఘనంగా బుధవారం నిర్వహించారు. వెంగళరావు కాలనీలో ఒక వర్గం ఎప్పటినుంచో స్థానిక నాయకత్వంతో భిన్నంగా ఉన్నారు. ఈ విషయం అధినేత ముందు పలుమార్లు విన్నవించినప్పటికీ సమస్యకు పరిష్కారం లభించలేదు.



ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకొని కొత్త వర్గం కాలనీలో వేడుకను ఘనంగా నిర్వహించారు. ముందుగా జెండా వందనం కార్యక్రమం నిర్వహించి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సుమారు 3000 మందికి ఎన్టీఆర్ జయంతి సందర్భంగా అన్న సంతర్పణ నిర్వహించారు. అన్ని వర్గాలకు చెందిన వారు అన్నసంతర్పణలో పాల్గొన్నారు. సీనియర్ టిడిపి నాయకులు డి.వాసు, మాజీ ఎంపీటీసీ నూక జ్యోతి, సీనియర్ నాయకురాలు పాతిన ఉమావతి, శివ, కైలాసరావు, నాయకులు పాల్గొన్నారు. అంతకుముందు ఎన్టీఆర్ విగ్రహానికి సీనియర్ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మొదలవలస రమేష్, కనితి విజయలక్ష్మి భాయ్, ఎన్ని శ్రీదేవి, రాడ విజయ్ కుమార్, గోండు రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో మోడల్ ఎల్‌టీసీగా సంతబొమ్మాళి ఎస్.డబ్ల్యూ.పి.సి: జిల్లా కోఆర్డినేటర్ ఆకస్మిక తనిఖీ

సంతబొమ్మాళి, మే 28 ప్రభాతవార్త: సంతబొమ్మాళి గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్ డబ్ల్యూ పి సి (చెత్త నుండి సంపద తయారీ కేంద్రం)ను శ్రీకాకుళం జిల్లాలో మోడల్ ఎల్‌టిసి సెంటర్‌గా ఎంపిక చేసినందున గ్రామ పంచాయతీను జిల్లా అధికారులు బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పంచాయతీ సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు మెయిన్ రోడ్డులో పారిశుధ్య కార్మికులతో ప్రత్యేక పారిశుద్ధ్యం చేపట్టారు. ఈ పంచాయతీలో జరుగుతున్న ప్రత్యేక



పారిశుధ్య కార్యక్రమాలు ఎలా జరుగుతున్నాయి పరిశీలించేందుకు , డి పిఆర్‌సి జిల్లా కోఆర్డినేటర్ నిశ్చల, డిఎల్‌పిఓ ఆర్.గోపిబాలలు పరిశీలించి పలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో సంతబొమ్మాళి మండల డిప్యూటీ ఎంపీడీవో పద్మజ, డిపిఆర్‌సి రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు. పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో సంతబొమ్మాళి, కోటబొమ్మాళి గ్రామ పంచాయతీల పారిశుద్ధ్య కార్మికులు మరియు క్లాప్ మిత్రలు సహాయంతో సంతబొమ్మాళి గ్రామ పంచాయతీలో వీధులను మరియు మురికి కాలువలో పూడికలను తీసి శుభ్రం చేయించారు.

## వాడవాడలా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

ఇచ్ఛాపురం, మే 28 ప్రభాతవార్త:తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టిరామారావు 102వ జయంతి వేడుకలు వాడవాడలా ఘనంగానిర్వహించారు. బస్టాండ్‌లోని ఎన్‌టిఆర్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



అనంతరం ఆసుపత్రిలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాళ్ల ధర్మారావు, నందికి జాని, మాజీ ఎంపీపీ దక్కత ఢిల్లీరావు, బత్తిన కృష్ణయ్య, కాళ్ల జయదేవ్‌యాదవ్, పత్రి తవిటయ్య, జన్నెల సంతోష్, దక్కత శ్రీనివాస్, దక్కత కామేష్, జిలాని, కృష్ణ,నారా యణ బెహరా, పెదిని బాబ్జీ, సాడి సహదేవరెడ్డి, మేరుగు సూర్యనారాయణరెడ్డి, కురాస్వామి కాళ్లగోపి, చంద్రశేఖర్‌రెడ్డి, వైకుంఠరావు, రంగాల శ్రీను, సంతోష్, రెయ్యి జాని, శ్రీనివాస్‌సాహు, చరణ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలో కేశుపురం పంచాయతీలో మాజీ ఎంపీపీ దక్కత ఢిల్లీరావు ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జయంతి వేడుకలు నిర్వహించాలన్న ఆదేశాలతో తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వెంకటరావు ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. డిప్యూటీ తహశీల్దార్ శ్రీహరి, చిరంజీవి, లక్ష్మి, ప్రదీప్ పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఎన్.రమేష్ ఎన్‌టిఆర్ చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. మేనేజర్ అప్పలస్వామి, కాళ్ల ధర్మారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉపేంద్ర, తిప్పన లక్ష్మణరెడ్డి, అనపాన జానకిరావు, మహేష్, పటాన మోహనరావు, తాతారావు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ చేతులమీదుగా ఘన సన్మానం

రేగిడి, మే 28, ప్రభాతవార్త: 2024-25 విద్యా సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు అలాగే ఉపాధ్యాయులకు, ప్రధానోపాధ్యాయులకు బుధవారం విజయనగరం జిల్లా కలెక్టర్ మరియు ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసరావుల చేతుల మీదుగా ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకులం, ఉంగరాడమెట్ట, రేగిడి ఆమదాలవలస మండలానికి చెందిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థి లాస రాజేష్,



అలాగే 10వ తరగతి విద్యార్థి అలికాన సాయి చరణ్‌కు అవార్డులు అందజేశారు. అలాగే శత శాతం ఉత్తీర్ణత సాధించిన ఉపాధ్యాయులు వి.శివప్రసాదరావు, జూనియర్ అధ్యాపకులు గణితం ఎస్.మృత్యుంజయరావు, పిజిటి మ్యాథ్స్ అలాగే ఈ ఫలితాలకు మూల కారణమైన కళాశాల ప్రిన్సిపాల్ పేడాడ శ్రీనివాసరావులకు ఘనంగా సన్మానించారు. సన్మాన గ్రహీత ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యే దైవంగా భావించి విద్యను అందజేసి మంచి గుర్తింపు సాధించడం జరిగిందని జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సన్మానం అందుకున్న తరువాత మరింత బాధ్యత పెరిగిందని మరింతగా కష్టపడి మరింత ఉత్తీర్ణత సాధించి పాఠశాల కీర్తి రాష్ట్ర స్థాయిలో ఉంచేలా కృషి చేస్తారని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ గురుకుల కోఆర్డినేటర్ ఎస్.రూపావతి, తదితరులు పాల్గొన్నారు.

## 'తెలుగువారి గుండె చప్పుడు ఎన్టీఆర్'

సంతబొమ్మాళి, మే 28, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి అన్న స్వర్గీయ నందమూరి తారకరామారావు తెలుగు వారి గుండె చప్పుడు అని అన్నారు. ఎన్టీఆర్ 102వ జయంతి సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో ఆయన విగ్రహానికి



తెలుగు తమ్ముళ్లు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. తెదేపా పార్టీ మండల అధ్యక్షులు జీరు భీమారావు ఆధ్వర్యంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆంధ్రుల ఆరాధ్య దైవం, తెలుగు వారి గుండె చప్పుడు అయిన అన్న ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా మన మంతా నడుచుకోవాలని ఈ సందర్భంగా పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూచెట్టి కాంతారావు, మెండ అప్పారావు, పంగ అసిరినాయుడు, చల్ల జగ్గారావు, పప్పు కృష్ణారావు, శిమ్మ గోవిందరావు, అట్టాడ తిరుపతిరావు, మోడీ రామచంద్రరావు, సూరాడ ధనరాజుప్రసాద్, పలువురు తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక అవగాహన సదస్సు

వీరఘట్టం, మే 28 ప్రభాతవార్త: స్థానిక శ్రీవెంకట సాయి భారత్ గ్యాస్ ఏజెన్సీలో బుధవారం, పాలకొండ అగ్నిమాపక శాఖ అధికారి జామి సర్వేశ్వరరావు ఆధ్వర్యంలో అవగాహన సదస్సును



నిర్వహించారు. ఈ సందర్భంగా డెలివరీ బాయ్స్ మరియు ఆఫీస్ బాయ్స్‌కు గ్యాస్ సిలిండర్‌ను డెలివరీ చేయు సమయంలో సిలిండర్‌ను సరిగా తనిఖీ చేసి, సరిగా ఉన్న సిలిండర్‌ను మాత్రమే సరఫరా చేయాలని సూచించారు. సిలిండర్లు లోడింగ్ మరియు అన్‌లోడింగ్ సమయంలో సిలిండర్‌ను పడి వేయుట చేయరాదని, ఎప్పటికప్పుడు వినియోగదారులకు లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్ నిర్వహణ మరియు అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై సూచనలు చేయాలని అన్నారు. గ్యాస్ గోడౌన్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రముగా ఉంచాలని అలాగే తగిన వెంటిలేషన్ ఏర్పాట్లు చేయాలని వారికి సూచించారు.

## వీరఘట్టం డిప్యూటీ ఎమ్డీఒ రమణమూర్తి నాయుడు మృతి


వీరఘట్టం, మే 28 ప్రభాతవార్త:వీరఘట్టం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీవోగా పనిచేస్తోన్న తూలుగు రమణమూర్తి నాయుడు(55) అనారోగ్యంతో బుధవారం



తెల్లవారుజామున మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈయన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. అయినప్పటికీ తమ విధులను మాత్రం ఎప్పటిలాగే ఎంతో సంకల్పంతో నిర్వహిస్తూ ఉండేవారు. మంచి వ్యక్తిగా, మంచి అధికారిగా మండలంలో అందరి మన్ననలను అందుకున్నారు. ఈయన మృతి పట్ల ఎంపీపీ ధమలపాటి వెంకటరమణ నాయుడు, ఎంపీడీవో బి. వెంకటరమణ, ఏవో డి.వెంకటరమణ, సీనియర్ అసిస్టెంట్ వుదయాన శ్రీనివాసరావు, కార్యాలయ సిబ్బంది, మేజర్ పంచాయతీ ఈవో బి.కోటేశ్వరరావు, కార్యదర్శులు సంఘం అధ్యక్షులు ఏ.బంగారుబాబు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు తమ సంతాపాన్ని తెలిపారు.

## మహానాడులో పాల్గొన్న మండల టిడిపి నేతలు

వీరఘట్టం, మే 28 ప్రభాతవార్త: ఎంతో ప్రతిష్టాత్మకంగా తెలుగుదేశం పార్టీ ఏర్పాటు చేసిన మహానాడు కార్యక్రమంలో పాలకొండ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గండి రామినాయుడు పాల్గొని సందడి చేశారు. మహానాడులో జరిగిన వివిధ



నాయకుల ప్రసంగాలను ఆవలింపు చేసుకోవడమే కాకుండా, ప్రముఖ నాయకులను, ముఖ్యమైన వ్యక్తులను కలుస్తూ, తమ మండల అభివృద్ధికి సహకరించవలసిందిగా అభ్యర్థిస్తున్నారు. తాజాగా బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నయనతో కాసేపు ముచ్చటించి ఆనందాన్ని పంచుకున్నారు

## కాలపర్తి సచివాలయానికి ఇంటర్నెట్ సదుపాయం కల్పించిన 'జనసైనికులు'

ఆముదాలవలస, మే 27, ప్రభాతవార్త: మండలంలోని కాలపర్తి సచివాలయం ఇంటర్నెట్ సదుపాయం జనసేన పార్టీ నాయకులు కోరుకొండ మల్లేశ్వరరావు బుధవారం అందించారు. నియోజవర్గంలో బూర్జ మండలంలో కాలపర్తి సచివాలయంలో గత ఐదు సంవత్సరాలుగా ఇంటర్నెట్ సదుపాయం లేకపోవడం వల్ల ప్రజలకు, ప్రభుత్వ సేవలు అందించడానికి చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలుసుకొని ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కోరుకొండ



మల్లేశ్వరరావు (కేఎంఆర్), మాజీ సర్పంచ్ బగాది శ్రీరామ్మూర్తి ఆధ్వర్యంలో సచివాలయం సిబ్బందికి అందించారు. ఇకనుండి ప్రభుత్వ సేవలను నేరుగా ప్రజలకు అందించడానికి అవకాశం ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కోరుకొండ రామినాయుడు, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## ఐటిడిఏలో ఘనంగా ఎన్టీఆర్ 102 జయంతి వేడుకలు

సీతంపేట, మే 28 ప్రభాతవార్త: సీతంపేట ఐటిడిఏలో ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి ఐటిడిఏ ఏపీవో జి.చిన్నబాబు పూలమాల



వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళారంగానికి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎన్టీఆర్ చేసిన సేవలను కొనియాడారు. ప్రభుత్వం ప్రతి ఏడాది మే 28న ఎన్టీఆర్ జయంతి వేడుకలను నిర్వహించాలని ప్రభుత్వం స్పష్టం చేశారు. దీనిలో భాగంగానే ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిడి అన్నదొర, పిహెచ్ఓ వెంకట గణేష్, ఏవో సునీల్, ఏఎంవో కోటిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఘర్షణపై కేసు నమోదు

కవిటి, మే 28 ప్రభాతవార్త: కవిటి మండలంలోని డి.గొనపపుట్టుగ గ్రామంలో ఎస్‌సి వర్గానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన బోనెల హరికృష్ణ, బోనెల రవికుమార్, తెంబ ధనలక్ష్మి, తెంబ సరోజినీ, భారతి, తెంబ పవన్‌ల మధ్య ఆస్తి తగాదాలు ఉన్నవి. అదే విషయంలో బుధవారం ఉదయం 7.30 గంటల సమయంలో గ్రామంలో తోటలో పడిన కొబ్బరికాయల విషయంలో గొడవ పడడం జరిగింది. ఆ క్రమంలో ఇరువురికి గాయాలు అవగా కవిటి మండలంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో జాయిన్ అవ్వగా వచ్చిన ఎంఎల్‌సి ఇంటిమేషన్ మేరకు ఇరువురి స్టేట్మెంట్లపై కవిటి ఎస్సై రవివర్మ కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## డిఇఒను కలిసిన ప్రతినిధులు

ఆమదాలవలస, మే 27 , ప్రభాతవార్త: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో వివిధ ఒకేషనల్ కోర్సుల ఫీజుల భారాన్ని తగ్గించాలని, మొదటి సంవత్సరం విద్యార్థుల ప్రవేశ రుసుము విషయంలో నెలకొన్న గందరగోళం విషయంలో స్పష్టత నివ్వాలని కోరుతూ జేఎల్స్ ప్రతినిధులు ఇంటర్ విద్యాధికారి



ఆర్.సురేష్‌కుమార్‌కు బుధవారం వినతిపత్రం అందించారు. ఒకేషనల్ కోర్సులలో ప్రవేశం పొందుతున్న మొదటి సంవత్సరం విద్యార్థుల ప్రవేశరుసుం విషయంలో కొన్ని కళాశాలల్లో ఒక విధంగానూ, మరికొన్ని కళాశాలల్లో మరోరకంగానూ పీజులు కలెక్ట్ చేస్తున్నారని ఆరోపించారు. గౌరవ కమీషనర్ ఇచ్చిన ఆదేశాల ప్రకారం వృత్తి విద్యలో చేరిన విద్యార్థులు రెండు రకాల ల్యాబోరేటరీ ఫీజులను మాత్రమే చెల్లించాల్సి ఉండగా, కొన్ని కళాశాలలు సైన్స్ విద్యార్థుల కోసం ఉద్దేశించిన గ్రూప్ డి లో పేర్కొన్న ల్యాబ్ ఫీజు రూ.495 లను అదనంగా ఒకేషనల్ విద్యార్థుల వద్ద నుండి వసూలు చేస్తున్నాయనీ డీఐఈఓ దృష్టికి తీసుకు వచ్చారు. దీనివల్ల ఒకేషనల్ అడ్మిషన్లపై తీవ్ర ప్రభావం పడుతోందన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో చేరే విద్యార్థులకు ప్రభుత్వం పుస్తకాలు, నోట్సులు, బ్యాగు, ఉచిత భోజనం అందిస్తూ ప్రవేశాలు పెరిగేందుకు కృషి చేస్తుంటే, పేద విద్యార్థులపై అదనపు ఫీజు భారం మోపడం అన్యాయమన్నారు. అదనంగా వసూలు చేస్తున్న రూ.495 వల్ల ఒకేషనల్ గ్రూప్‌లో చేరే పేద విద్యార్థులపై ఆర్థికభారం పడుతోందనీ గుర్తుచేశారు. గ్రూప్ డీ లో పేర్కొన్న సైన్స్ విద్యార్థుల లేబోరేటరీ ఫీజు నుంచి ఒకేషనల్ విద్యార్థులను మినహాయింపు ఇవ్వాలని కాంట్రాక్టు లెక్చరర్ల సంఘం ప్రతినిధి కరణం రవీంద్రనాథ్ ఠాగూర్, స్టేట్ మీడియా కోఆర్డినేటర్ దుగ్గివలస రాంప్రసాద్ డీఐఈఓని కోరారు. కమీషనర్ ఇచ్చిన ప్రొసిడింగ్స్‌పై జిల్లాలో ఉన్న అన్ని కళాశాలలకు స్పష్టమైన ఆదేశాలను ఇవ్వాలని, అదనపు రుసుంల భారం తగ్గించి, రూ.495 మినహాయింపు ఇచ్చి, ప్రభుత్వ కశాశాల్లో ఒకేషనల్ కోర్సులలో ప్రవేశాలను ప్రోత్సహించాలని వృత్తివిద్య విద్యార్థులు, తల్లిదండ్రుల తరపున రాంప్రసాద్, ఠాగూర్ కోరారు. ఈ విషయమై ఉన్నతాధికారులతో చర్చించి ఫీజు తగ్గింపుపై స్పష్టమైన ఆదేశాలు త్వరలో జారీ చేస్తామని డీఐఈఓ హామీ ఇచ్చారని తెలిపారు.

## చాపరలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

మెళియాపుట్టి, మే 28 ప్రభాతవార్త:ఇంటర్నేషనల్ యోగా డే సందర్భంగా చాపరలోని త్రిలోభవన్ ఓం శాంతి ప్రాంగణమందు యోగా డే నిర్వహించారు. ఈ కార్యక్రమంకు మెలియాపుట్టి మండల ఎంపీడీవో నరసింహప్రసాద్ పండా, తహశీల్దార్ పాపారావు హాజరయ్యారు. బ్రహ్మకుమారి ఇన్‌చార్జ్ బీకే సుధారాణి ఆధ్వర్యంలో యోగ యొక్క ప్రాముఖ్యతని తెలియజేసి యోగ ఆసనాలు గోవిందరావు



ద్వారా చేయించడం జరిగింది. అందరూ ఆరోగ్యం పట్ల అవగాహన పొందారని సంతోషాన్ని వ్యక్తం చేశారు. మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ మన దేశ సంస్కృతి మరియు యోగా యొక్క ప్రాముఖ్యతను ప్రపంచమంతా చాటేందుకు అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా బుధవారం చాలా ప్రత్యేకమైన కార్యక్రమం ఏర్పాటు చేయమైంది. చాపర, మెలియాపుట్టి, కోసమాల, వసుంధర ఇలా అనేక చుట్టుప్రక్కల గ్రామాల వాళ్లందరూ కూడా హాజరయ్యారు.

## బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్ : రమేష్

కవిటి, మే 28 ప్రభాతవార్త: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని మాజీ జెడ్పిటిసి బెందాళం రమేష్ అన్నారు. తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడు కలు కవిటి పట్టణంలో ఘనంగా నిర్వహించ బడ్డాయి. మరియు కవిటి తహసీల్దార్ కార్యాల యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వర్గీయ తారక రామారావు చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి



పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ బార్ల చిన్న బాబు, సీపాన వెంకటరమణ, రంగారావు, బెందాళం తిరుమల, ఆరంగి మధు, సదానంద రౌలో, వాసుదేవ్ యాదవ్, తెప్పల మోహన్, పుల్లట రాజు, ఆరంగి కృష్ణారావు, పుల్లట సంతోష్, హరికృష్ణ బిసాయి తదితరులు పాల్గొన్నారు.




ఆమె ఎంఎ, ఎంఇడీ, ఆయన ఎమ్మెస్సీ, బిఇడి.. ఇదీ అయిదు దశాబ్దాల కిందట. ప్రభుత్వ ఉద్యోగం సాధించినా,

# ప్రయత్నిస్తే సాధించలేనిది లేదు..

వలసవెళ్లి ప్రైవేటు కాలేజీల్లో చేరినా ఆర్థికంగా ఎలాంటి ఢోకా ఉండదు. కానీ ఆమె సాధికారత కోసం కలలు కన్నారు. ఆ విషయాన్నే భర్తతో పంచుకోగా ఆయనా మద్దతు తెలిపారు. వారు స్థాపించిన పాఠశాల స్వర్ణోత్స వాలను చేసుకుంది. తెనాలికి చెందిన రంగలక్ష్మి ఎంఏ చేసిన అనంతరం విద్యాభిలాషతో ఎండీ చేశారు. భర్త దాసరి వెంకటప్రకాశ రావు ఎమ్మెస్సీ (మాథ్స్), బీఈడీ చేశారు. ఎక్కడో ఉద్యోగాలు చేయటంకన్నా తమ ప్రాంతంలోనే పాఠశాలను ఏర్పాటు చేద్దామన్న భార్య ఆలోచనకు మద్దతునిచ్చారు ప్రకాశరావు. 1973లోనే తెనాలిలో నెహ్రూనికేతన్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలను కలిగి ఉంది. అప్పట్లో తెనాలిలో ఒకట్రెండు ప్రైవేటు పాఠశాలలు ఉండేవి. అయినా తమదైన విద్యలో పాఠశాలను నడపాలనుకున్నారు. 12 మంది విద్యార్థులతో చిన్న గదిలో స్కూలుమంది ఉన్నారు. తమతోపాటు బాగా చెప్పే మరికొందరు టీచర్లను నియమించారు. బోస్ రోడ్డులో మొదటి పాఠశాల ప్రారంభం, తర్వాత పట్టణంలోనే మరో రెండు శాఖలకు విస్తరించారు. వీళ్ల శిష్యులు వేలల్లోనే. అందులో టీచర్లు, డాక్టర్లు, ఇంజినీర్లు, ప్రభుత్వ ఉద్యోగులు వందల్లో, ప్రస్తుతం ఈ మూడింటిలో 2500 మందికి పైగా విద్యార్థులు ఉన్నారు. 200 మంది ఉపాధి పొందుతు న్నారు. విద్యా సంస్థ 2023లో స్వర్ణోత్స వ సంబరాలను పూర్తిచేసుకుంది. ఇప్పటికీ విద్యాసంస్థల నిర్వహణలో భాగమవుతున్నారు రంగలక్ష్మి. మరోవైపు తమ కుమారు లను ఉన్నత విద్యావంతులుగా ముగ్గురు తీర్చిదిద్దారు. బిట్స్ పిలానీలో ప్రొఫెసర్‌గా పనిచేసిన వీళ్లబ్బాయి మురళీకాంత్, ఆయన సతీమణి గీత ప్రస్తుతం స్కూల్



నిర్వహణను చూస్తున్నారు. భర్త, కుటుంబ సభ్యుల సహకారంతో విజయం సాధించగలిగాం. నాటితో నేడు మహిళల ప్రస్థానం చాలా మెరుగ్గా ఉంది. ప్రతి మహిళా తనకు నచ్చిన రంగంలో ముందుకు సాగాలి. ఇందుకు క్రమశిక్షణ, నమ్మకం, ప్రణాళిక, పట్టుదల ఉండాలి. కష్ట పడటంతో పాటు కుటుంబ సభ్యుల నమ్మకం, వారి సహకారాన్ని పొందటం అవసరం. ఆ విధంగా ప్రయత్నిస్తే సాధించ లేనిది లేదు అని చెబుతారు రంగలక్ష్మి. □

# పాక్ ఉగ్రవాదంపై గళమెత్తిన ధీర




పహల్గాం ఉగ్రదాడికి సమాధానంగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయవంతమైన విషయం తెలిసిందే ! ఈ క్రమంలో పాకిస్థాన్ ఓవైపు మన దేశంపై దాడులు చేస్తూనే.. మరోవైపు తమకేమీ తెలియదంటూ నక్కజిత్తులు ప్రదర్శించారు. ఇలాంటి పాక్ మోసపూరిత వైఖరిని ప్రపంచం ముందు బట్టబయలు చేశారు భారత దౌత్యవేత్త **అనుపమా సింగ్.** 'ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో)' తాజాగా జరిగిన ఓ కార్యక్రమంలో పాక్ ఉగ్రవాదంపై గళమెత్తారామె. తూటాల్లాంటి మాటలతో శత్రుదేశంపై విరుచుకుపడ్డారు. ఇలా ఆమె చేసిన ప్రసంగం ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇంతకీ ఎవరీ అనుప? తెలుసుకుందాం ..


**ఉగ్రవాదాన్ని అంతం చేసింది! ...** పాకిస్థాన్ ఉగ్రవాదానికి కేంద్రంగా మారింది. అయినా తామే బాధితులమంటూ నటిస్తోంది. ఉగ్రవాదాన్ని పెంచి పోషించడమే కాదు.. దీని ద్వారా ప్రపంచాన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోంది. పాక్‌లో శిక్షణ పొందిన ఉగ్రవాదులు ఏప్రిల్ 22న పహల్గాంపై జరిపిన దాడిలో 26 మంది అమాయక టూరిస్టులు ప్రాణాలు కోల్పోయారు. కుటుంబ సభ్యులకళ్లెదుటే వాళ్లను నిర్దాక్షిణ్యంగా కాల్చి చంపారు. ఇలాంటి ఉగ్రవాదులను మట్టుబెట్టి, వారి స్థావరాల్ని నేలమట్టం చేయడానికే భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టారు. ఈ రకమైన ఆ దేశంలోని సామాన్య పౌరులకు నష్టం, ప్రాణహాని జరగకుండా అన్ని చర్యలు తీసుకున్నాం. ఇలా ఉగ్రదాడులకు తెగబడడమే కాదు.. సింధూ జలాల ఒప్పందంపైనా కట్టుకథలు అల్లుతోంది.. అని నిర్ధారించిన తర్వాతకథనాలు ప్రచారం చేస్తోంది.

ఈ సందర్భంగా ఆమె చేసిన ప్రసంగం ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీనితో పలువురు అనుపమ స్పీచ్‌పై ప్రశంసలు కురిపిస్తు న్నారు. ఇలా ఇప్పుడే కాదు. గతేడాది మార్చిలో 'ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల మండలి (యుఎన్‌హెచ్‌ఆర్‌సి)' వేదికగా జరిగిన ఓ సదస్సులోనూ.. జమ్మూకశ్మీర్‌పై పాక్ చేసిన ఆరోపణల్ని తనదైన ప్రసంగంతో తిప్పి కొట్టారామె. అప్పుడూ ఆమె స్పీచ్ నెట్టింట్లో వైరలైంది. అధికారిక ఉద్యోగాన్ని కాదని! ఢిల్లీకి చెందిన అనుపమ చిన్నతనం నుంచి చదువు, ఇతర వ్యాపకాల్లో చురుగ్గా ఉండేది. సివిల్స్ చదవాలని, దేశానికి సేవ చేయాలని చిన్నతనంలోనే సంకల్పించుకున్న ఆమె.. మొదట్లో బీటెక్ పూర్తిచేసింది. చదువు పూర్తికాగానే ఓ ప్రకటన సంస్థలో కన్సల్టెంట్‌గా చేరిన ఆమె.. తనదైన పనితీరుతో అనతి కాలంలోనే సీనియర్ కన్సల్టెంట్‌గా పదోన్నతి పొందింది. నిజానికి ఆమె అంతిమ లక్ష్యం ఇది కాదు.. ఈ ఉద్యోగానికి రాజీనామా చేసి.. యూపీఎస్సీకి సన్నద్ధమవ డం ప్రారంభించింది.

2014లో తన కలను నిజం చేసుకున్న అనుపమ.. అదే ఏడాది 'లాల్‌బహదూర్ శాస్త్రి దౌత్యవేత్తగా పనిచేస్తోన్న ఆమె.. తనదైన పనితీరు, ప్రసంగాలతో ఎప్పటికప్పుడు ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోంది. ఫైనాన్స్ విభాగంలో ఎంబిఎ పట్టా కూడా అందుకున్న అనుపమ. సివిల్స్‌లో చేరకముందు 'ఛార్టర్డ్ ఫైనాన్షియల్ అనలిస్ట్' ప్రోగ్రామ్ పూర్తి చేసింది. కార్పొరేట్ ఫైనాన్స్ వాల్యుయేషన్, పోర్ట్‌ఫోలియోల నిర్వహణ.. వంటి అంశాల్లో అనుపమకు పట్టుది. □







# గోధుమ మెరిపిస్తుంది

ముఖాన్ని మెరిసేలా చేయగలిగే యాంటీఆక్సిడెంట్లు మరెన్నో పోషకాలు గోధుమ పిండిలో మెండుగా ఉంటాయి. మరి దీన్ని సౌందర్య సాధనంగా ఎలా ఉపయోగించాలో చూద్దామా...

చర్మం మెరుపు తగ్గినప్పుడు లేదా మృదుత్వం దూరమైనప్పుడు గోధుమపిండికి మరొక పదార్థాన్ని కలిపిన మిశ్రమంతో సమస్యను తరిమేయొచ్చు. రెండు టేబుల్‌స్పూన్ల మెత్తని గోధుమపిండి, టేబుల్‌స్పూన్ తాజా మిల్క్ క్రీమ్ తీసుకోవాలి. దానికి తగినంత గులాబీ నీటిని కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి పూత వేసి పావుగంట ఆరనివ్వాలి. ఆపై గోరువెచ్చని నీటితో శుభ్రంచేస్తే చాలు. ఇలా వారానికి రెండుసార్లు చేస్తే మెనోపాజ్ దగ్గరపడు తున్నప్పుడు ఎదురయ్యే పిగ్మెంటేషన్ సమస్య, అలాగే ఎండవల్ల ఏర్పడే మచ్చలకు నివారణ దొరుకుతుంది. చర్మ పీహెచ్ స్థాయులను సమన్వయం చేసి స్కిన్‌టోన్‌ను మెరుగుపరు స్తుంది. మృతకణాలను తొలగించడమే కాదు, మాయిశ్చరైజర్ పనిచేసి డ్రైప్యాచ్‌లను దూరం చేస్తుంది.

**మచ్చలు దూరం...** రెండు టేబుల్ స్పూన్ల చొప్పున గోధుమపిండి, పెరుగు తీసుకుని టేబుల్‌స్పూన్ తేనె, తగినన్ని నీళ్లు కలపాలి. ముఖాన్ని శుభ్రంగా ఈ మిశ్రమాన్ని రాసి పదినిమిషాలపాటు ఆరనివ్వాలి. ఆపై కడిగేస్తే సరి. చర్మం తేమగా, మృదువుగా మారుతుంది. ముఖంపై గీతలను తగ్గిస్తుంది. అలాగే రెండు టేబుల్స్పూన్ల గోధుమపిండికి చిటికెడు పసుపు, అయిదారుచుక్కల నిమ్మరసాన్ని కలిపి ముఖానికి అప్లై చేయాలి. పావుగంట తర్వాత కడగాలి. ఎండవల్ల లేదా వయసురీత్యా వచ్చే మచ్చలు, పిగ్మంటేషన్ మార్క్స్ దూరమవుతాయి. ముఖం మెరుస్తుంది. □



ఫ్యాషన్ ఫ్యాషన్

# మెడ నిండుగా రత్నాల హారం !

కాలంతో పాటు అమ్మాయిల అభిరుచులూ మారిపోతుంటాయి. ఒకప్పుడు యువతరం మెడలో కనీకనిపించని నగల్ని వేసుకోవడానికి ఆసక్తి చూపించేవారు. ఇప్పుడు మాత్రం మిగిలిన సందర్భాలు ఎలా ఉన్నా... వేడుకలూ, పండుగలప్పుడు మాత్రం సంప్రదాయంగా మెరిసిపోవాలనుకుంటున్నారు. ఆ సమయంలో పట్టుక జతగా ఆడంబరంగా ఆభరణాలు ధరించడానికి ఆసక్తి చూపుతున్నారు. అందుకే, ఇప్పుడు హెవీ జ్యుయెలరీ హవా. అందులోనూ మెడ నిండుగా కనిపించేలా రెండు మూడు వరుసల్లో చేయించుకోవడమే ట్రెండు. అసలే బంగారం రేటు పెరిగింది... మరి అంత పెద్ద పుత్తడి కొని చేయించుకోగలమా అంటారా? ఇప్పుడా అవసరం లేదు. ఎందుకంటే ఇవి బంగారు పూతతో అలంకరించిన సిల్వర్‌లోనూ, 18, 14 క్యారెట్ల పసిడి రకాలుగానూ వస్తున్నాయి. ముత్యాలు, పచ్చలు, రూబీలు, కుందన్లు... వంటి నవరత్నాలను కూడా పొదువుకొని వరుసల్లో తయారై మురిపిస్తున్నాయి. అలాంటివాటిల్లో కొన్ని డిజైన్లు ఇవి మీకు నచ్చేశాయా?















★ వెన్న కాచే టప్పుడు తాజా బంగళా దుంప ముక్క కొంచెం కర్వేపాకు వేస్తే నెయ్యి సువాసనా భరితంగా ఉంటుంది.

★ పచ్చికొబ్బరి చిప్పలు లోపలకొద్దిగా నిమ్మరసం పూస్తూ వారం రోజుల వరకు నిల్వ వుంటాయి. □

చెలి చిట్కా

# అతిగా తింటున్నారా..



తిండి మనిషిని బతికిస్తుంది. కానీ ఏది పడితే అది తింటే అదే చిన్న చిన్న మన ప్రాణాల్ని తీసేస్తుందని హెచ్చరిస్తున్నారు నిపుణులు. మరి ఆ ఆహారం ఏంటి? అధ్యయనాలు ఏం చెబుతున్నాయో తెలుసుకుందామా.. ఆరోగ్యంగా ఉండటానికి రోజూ సమతులా హారం తీసుకోవాలి. అప్పుడే ఎలాంటి అనారోగ్యాలు దరిచేరవు. కానీ ఈ మధ్యకాలంలో అందరూ రుచుల పేరుతో అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్స్‌నే ఎక్కువ ఇష్టపడు తున్నారు. వీటిని తినడం వల్ల అనేక దీర్ఘకాలిక అనారోగ్యాలు వస్తున్నాయని ఇటీవల బ్రిటిష్ మెడికల్ జర్నల్ 30 ఏళ్లపాటు జరిపిన పరిశోధనల్లో వెల్లడైంది. అయితే వీటిని ఎక్కువ రోజులు నిలువ చేయడానికీ, రుచిని పెంచడానికీ ఉపయోగించే మసాలాలు, కృత్రిమ రంగులు, ఫ్రక్టోజ్ సిరప్‌లు, టెస్టింగ్‌సాల్ట్, హైడ్రోజినేటెడ్ ఫ్యాట్స్‌ను ఎక్కువగా వాడుతున్నారు. దీంతో దీర్ఘకాలిక అనారోగ్యాల బారిన పడుతున్న వాళ్ల సంఖ్య పెరుగుతోంది. అంతేకాదు, ఈ ఆహార పదార్థాల్లో మన శరీరానికి అవసరమయ్యే విటమిన్లు, పీచుపదార్థాలు లేకపోవడంతో రోగనిరోధక శక్తి తగ్గుతుంది. ఓ అధ్యయనం ప్రకారం వారానికి రెండు లేదా అంతకంటే ఎక్కువసార్లు ఇన్‌స్టంట్ నూడుల్స్ తిన్నవారిలో టైప్-2 డయాబెటిస్, రక్తపోటు, ఊబకాయం మరింత పెరిగే అవకాశం ఉంది. గుండె పోటు వచ్చే అవకాశం 28 శాతం ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు. అందుకే చాక్లెట్లు, ఐస్‌క్రీమ్, బేకరీ ఐటమ్స్ వంటి వాటికి వీలైనంత దూరంగా ఉండాలి. వీటితో పాటు ఫ్రోజెన్ చికెన్, మటన్, సీఫుడ్‌కి దూరంగా ఉండాలి. పూర్తిగా మానేస్తే మంచిది. □

# ప్రవర్తనా లోపాలు సరిదిద్దండి

వ్యథ



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

ప్రశ్న : మా అమ్మాయి ఒక్కోసారి విచిత్రంగా ప్రవరిస్తోంది. అనవసరంగా కోపం ప్రదర్శిస్తుంది. చదువులో వెనుక బడుతున్నది. అప్పుడప్పుడు అలిగిపోతుంది. అలిగినప్పుడు తెలిసిన వారి ఇంటికో లేక బంధువుల ఇంటికో వెళ్లిపోయేది. కొద్ది వయసు వచ్చిన తరువాత ఇతరుల ఇంటికి వెళ్లడం మానేసింది. ఎవరితోను మాట్లాడకుండా తన గదిలోనే గడుపుతుంది. అయితే ఈ సంవత్సరంలో రెండు సార్లు తిరుమలకు వెళ్ళి పోయింది. అక్కడ సత్రాల్లో పడుకుని అన్నదాన క్యాంటీన్‌లో భోజనం చేసేది. రెండు సార్లు పోలీసుల సాయంతో ఆమె ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా తిరుమల వెళ్లి తీసుకుని వచ్చాము. కారణం అడిగితే సమాధానం చెప్పదు. తనకు అలా అనిపించిందని మాత్రం చెపుతుంది. ప్రస్తుతం ఆమె బి.టెక్ మూడవ సంవత్సరం చదువుతోంది. వయస్సు 20 ఏళ్ళు. ఎత్తు 160 సెంటిమీటర్లు ఉంది. బరువు మాత్రం 37 కిలోలు ఉంది. చిన్నప్పటి నుంచి చాల సన్నగా ఉంది. ఇప్పటికీ తగినంత ఆహారం తీసుకోదు. పండ్లు, కూరగాయలు తినదు. ఉదయం రెండు ఇడ్లీలు తింటుంది. మధ్యాహ్నం, రాత్రి చాల తక్కువగా తింటుంది. మల బద్ధకంతో బాధపడు తున్నది. తరచు తలనొప్పి వస్తోంది. రుతుక్రమంలో తేడాలు ఉన్నాయి. బిటెక్ మొదటి సంవత్సరం అన్ని సబ్జెక్టులు పాసైంది. రెండు సంవత్సరం ఒక సబ్జెక్టు ఫెయిల్ అయ్యింది. తరువాత పరీక్ష రాసి పాసయ్యింది. ఇప్పుడు చదువులో మరింత వెనుకబడింది. గత వారం అలిగి తిరుమలకు వెళ్ళిన సమయంలో సహాయం చేసిన పోలీసు సి.ఐ. ఆమెకు కౌన్సెలింగ్ చేయించమని సలహా ఇచ్చారు. అలిగి వెళ్ళిపోవడం, సరిగా తినకపోవడం కూడా మానసిక సమస్యలేనా? అన్న అనుమానం కలుగుతోంది. బి.టెక్ చదువుతున్న అమ్మాయికి ఆ మాత్రం జ్ఞానం ఉండదా? మామూలుగా పెద్దవారు చెపితే చాలదా? అన్న సందేహాలు ఉత్పన్నం అవుతున్నాయి. కాబట్టి మా అమ్మాయి సమస్యలు, పరిష్కార మార్గాలపై తగిన సలహాలు ఇవ్వండి. **- ఒక సోదరి, తిరుపతి.**




జవాబు : అమ్మా మీ అమ్మాయి ప్రవర్తనా లోపాలతో బాధపడు తున్నది. అలాగే మనోజనిత శారీర రుగ్మతలు ఆవహించాయి. పిల్లలు సహజ సిద్ధంగా ఉండకపోవడం లోపంగానే భావించాలి. ఆహారం, వ్యవహారం, ఆటపాటలు, చదువు, స్నేహం లాంటి అంశాలలో అసహజంగా వ్యవహరిస్తుంటే మానసిక సమస్య గానే గుర్తించాలి. ఇందులో మానసిక సమస్యలతో పాటు, ప్రవర్తనా లోపాలు ఉంటాయి. మీ అమ్మాయి సరిగా తినక పోవడం, బరువు చాల తక్కువగా ఉండటం, రుతుక్రమంలో తేడాలను బట్టి ఆమెలో మానసిక, శారీరక సమస్యలు ఉన్నట్టు భావించాలి. ఈటింగ్ డిజార్డర్ ఉన్నవారు అతిగా తినడం లేదా చాల తక్కువగా తినడం చేస్తుంటారు. ఎక్కువగా తినడాన్ని బులీమియా, తక్కువగా తిన్నడాన్ని అనోరెక్సియా నర్వోసా అంటారు. మీ అమ్మాయి వయసు, ఎత్తుకు తగినబరువు లేదు. మరీ తక్కువ బరువు ఉంది. దీని వల్ల హార్మోన్ల సమస్యలు తలెత్తుతాయి. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి లోపిస్తుంది. కోపం, చికాకు, అలక, విసుగు లాంటి ప్రవర్తనా లోపాలు తలెత్తుతాయి. సైకాజిస్టును కలిస్తే ఆమెలోని మానసిక లోపాలను సరిదిద్దు తాయి. అలాగే గైనకాలజిస్టును కలసి చికిత్స చేయించడం మంచిది. నెమ్మదిగా సమతుల ఆహారం తీసుకునేలా అలవాటు చేయండి. రోజు కొంత సమయం వ్యాయమం చేయించడం అవసరం. పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు ఎక్కువగా తినేలా శ్రద్ధ చూపండి. □

# విన్నవించని చిన్న కోరిక

అది 1917 జూలై నెల 4వ తేదీ- అంటే అది గురుపూర్ణిమ రోజు. సాయిబాబాను సద్గురువుగా ఎందరో సేవించారు ఆ రోజున ప్రత్యేకంగా. దహను గ్రామానికి చెందిన హరి భావు కార్నిక్ సాయిని ఆరాధించాడు. ఇక తన సద్గురువు వద్ద సెలవు తీసికొని ద్వారకామాయి మెట్లు దిగుతున్నాడు. ఆకస్మాత్తుగా అతనికి తన సద్గురువు సాయికి మరో రూపాయి దక్షిణగా సమర్పిద్దామనే కోరిక కలిగింది. అతనిని మెనుదిరిగి సాయి వద్దకు రావద్దని ముందుకు సాగిపొమ్మని శ్యామా సైగ చేశాడు. ఒకసారి సాయి వద్ద సెలవు తీసుకొన్ని తరువాత తిరిగి సాయిని దర్శించటం సాంప్రదాయం కాదు. అది షిరిడీలోని ఒక సాంప్రదాయం. అతడు తిరిగి రాకుండా ముందుకే వెళ్ళిపోయాడు. తన ఊరికి పోతూ నాసిక్‌కు వెళ్ళాడు. అక్కడ కాలారాం మందిరం విఖ్యాతమైనది అది పంచవటి ప్రాంతంలో ఉన్నది. శ్రీ రంగారావు ఓడేకర్ ఆ ఆలయ నిర్మాత. ఒకసారి శ్రీరాముడు స్వప్నంలో దర్శనమిచ్చి తాను నల్లని విగ్రహ రూపంలో గోదావరిలో ఉన్నాని తెలిపాడు. వెంటనే ఆ సర్దారు నల్లని 'కాలా) రాముని కొరకు అన్వేషించగా రాముని విగ్రహంతో పాటు సీతా, లక్షణుల విగ్రహాలు దొరికాయి. ఆ విగ్రహ మూర్తులు లభించిన ప్రదేశం రామకుండం అని అంటారు. తన 14 ఏండ్ల వనవాసంలో రాముడు కొద్దికాలం అక్కడ నివసించాడు. రాముడు నడయాడిన పవిత్ర స్థలంలో కాలా రాముని మందిరం నిర్మితమైంది. ఈ మందిరంతో అనేక మహనీయుల గాథలు ముడిపడి ఉన్నాయి. చక్రదర స్వామి, ఏకనాథ మహారాజ్, సమర్థ రామదాసు ప్రస్తుతం సాయి సమకాలీనులైన గజానన్ మహారాజ్, నర్సింహ మహారాజు ఈ ఆలయాన్ని దర్శించారు. నర్సింగ్ మహారాజ్ అవధూత. ఈయన జనన వివరాలు తెలియవు. ఆయన ఆ మందిరంలో ధునిని వెలిగించే వాడు. ఇతరుల నుండి ఏమి ఆశించడు. ఎవరితోనూ మాట్లాడడు. అటువంటి ఆయన హరి భావ్ కార్ణిక్ ఆ ఆలయాన్ని దర్శిస్తున్నప్పుడు కార్ణిక్ చేతి మణికట్టును పట్టుకొని ' నా రూపాయి నా కివ్వు" అని అడిగారు. మరుక్షణంలో తాను సాయికి దక్షిణ ఇద్దామనుకున్న ఆలోన జ్ఞాపకం వచ్చింది. మనసులోని సంకల్పం సాయికి చెప్పనవసరం లేదు. తన మరో రూపమైన నర్సింగ్ మహారాజ్ ద్వారా దక్షణను స్వీకరించి, హరిభావ్ కోరికను తీర్చారు సాయి. దక్షిణ ఎవరికిస్తే ఏం?!

**- యం.పి.సాయినాథ్**



ఆధ్యాత్మికం

# 'హరి హర వీరమల్లు' నుంచి 'తార తార' సాంగ్ రిలీజ్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ చారిత్రాత్మక యోధుడిగా కనువిందు చేయనున్న ప్రతిష్టాత్మక చిత్రం హరి హర వీరమల్లు. ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ.దయాకర్ రావు నిర్మిస్తున్న ఈ చిత్రానికి క్రిష్ జాగర్లమూడి, జ్యోతి కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తున్న హరి హర వీరమల్లులో బాబీ డియోల్ ముఖ్య పాత్ర పోషిస్తున్నారు. జూన్ 12న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానున్న ఈ సినిమాపై



అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, మూడు గీతాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ చిత్రం నుంచి మరో గీతం తార తార విడుదలైంది. ఈ పాట ఆవిష్కరణ కార్యక్రమాన్ని చిత్ర బృందం చెన్నైలో ఘనంగా నిర్వహించింది. తార తార గీతం మనసుని హత్తుకునేలా శ్రావ్యంగా ఉంది. పవన్ కళ్యాణ్, నిధి అగర్వాల్‌పై చిత్రీకరించిన ఈ గీతం వెండితెరపై ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచనుంది. ఇద్దరి జోడి చూడటానికి ఎంతో అందంగా ఉంది. లిరికల్ వీడియోలో భారీతనం కనిపిస్తోంది. ఎం.ఎం.కీరవాణి సంగీతం హృద్యంగా ఉంది. శ్రీ హర్ష తన సాహిత్యంతో పాటకు మరింత అందం తీసుకొచ్చారు. లిప్సిక భాష్యం, ఆదిత్య అయ్యంగార్ ఈ గీతాన్ని ఆలపించిన తీరు కట్టిపడేసింది. ప్రస్తుతం తార తార గీతం సామజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది. తార తార గీతావిష్కరణ కార్యక్రమంలో ప్రముఖ నిర్మాత ఎ.ఎం.రత్నం మాట్లాడుతూ, చెన్నైతో నాకు మంచి అనుబంధం ఉంది. పలు గొప్ప తెలుగు సినిమాలను తమిళ ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చాను. అలాగే పలు తమిళ సినిమాలను తెలుగులో ప్రేక్షకులకు అందించాను. ముఖ్యంగా ఇండియన్ చిత్రం నిర్మాతగా నాకుఎంతో పేరు తీసుకొచ్చింది. సినిమా ద్వారా వినోదంతో పాటు, ఏదో ఒక సందేశం ఇవ్వాలనేది నా తపన. 90 శాతానికిపైగా నా సినిమాలు విజయం సాధించాయి. నా కుమారుడు జ్యోతికృష్ణ గురించి ప్రత్యేకంగా చెప్పాలి. చిన్న వయసులోనే గొప్ప కథలతో ప్రముఖ దర్శకులను మెప్పించాడు. ఇప్పుడు పాన్ ఇండియా చిత్రం హరి హర వీరమల్లు బాధ్యతను క్రిష్ దగ్గర నుంచి తీసుకొని, సినిమా అద్భుతంగా రావడంలో కీలక పాత్ర పోషించాడు. ఐదు సంవత్సరాలు ఎంతో కష్టపడి ఈ సినిమాని రూపొందించాము. కీరవాణి అద్భుతమైన సంగీతం అందించారు. ఈ సినిమా కోసం ఐదేళ్లు వెచ్చించిన నిధి అగర్వాల్ కి ప్రత్యేక కృతజ్ఞతలు అన్నారు. చిత్ర సంగీత దర్శకుడు ఎం.ఎం. కీరవాణి మాట్లాడుతూ, ఎ.ఎం.రత్నం ముఖంలో నేను కోపం ఎప్పుడూ చూడలేదు. శాంతంగా, చిరునవ్వుతో ఉంటారు. ఆయన రియల్ హీరో. హరి హర వీరమల్లు సినిమా ఘన విజయం సాధిస్తుందని నేను నమ్ముతున్నాను. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సినిమా పవర్ కనిపించాలి.

# 'షష్టిపూర్తి' గొప్ప చిత్రం అవుతుంది: రాజేంద్ర ప్రసాద్

అమరావతిలో ఈ సినిమాకు సంబంధించిన మొదటి ఫంక్షన్ చేయాలని అనుకున్నాం. కానీ అక్కడ అన్ని సౌకర్యాలు లేవు. అందుకే విజయవాడలో ట్రైలర్ లాంచ్ ఈవెంట్ నిర్వహించాం. ట్రైలర్ చూస్తే ఇది ప్రతి ఇంట్లో జరిగే కథ అని అందరికీ అర్థం అవుతుంది. ప్రతీ ఒక్కరికీ కనెక్ట్ అయ్యేలా ఈ సినిమా ఉంటుంది. తెలుగు వారిని ప్రతిబింబించేలా ఈ మూవీ ఉంటుంది. నేను ఒకప్పుడు చిత్రాలు నిర్మించాను. కానీ ఇప్పుడు సినిమా నిర్మాణంలో ఎన్నో మార్పులు వచ్చాయి. ఇప్పుడున్నంత టెక్నాలజీ అప్పుడు లేదు. అయితే ఇప్పుడున్నంత డిస్ట్రబెన్స్ కూడా అప్పట్లో లేదు. నేను ఇప్పటికీ షాట్ చేసిన తరువాత మానిటర్ చూడను. నాకు ఆ అలవాటు కూడా లేదు. మానిటర్ చూసుకుని వన్స్ మోర్ అని చెప్పాల్సింది దర్శకుడు. మన పని మనం చేసుకోవాలి. అభివృద్ధిని మనం మంచి కోసం వాడుకోవాలి. ప్రస్తుతం మన తెలుగు సినిమా ప్రపంచస్థాయికి వెళ్లింది. థియేటర్లు మూసేయడం అనేది ఒక్కరి నిర్ణయంతో జరిగేది కాదు. అందరూ కలిసి సమిష్టిగా తీసుకోవాలి. కానీ తప్పుడు విధానంలో వార్త బయటకు వచ్చింది. అందుకే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆ విషయాన్ని సీరియస్‌గా తీసుకుని విచారణకు ఆదేశించారు. నేను ఇంగ్లీష్ భాషలో క్విక్ గన్ మురుగన్ అనే చిత్రంలో నటించాను. ఎమిరైట్స్ ఫ్లైట్స్‌లో నా చిత్రం ఉంటుంది. ఇప్పటికే అందులోంచి మూడు పార్టులు రావాల్సి ఉంది. రెండో పార్ట్ త్వరలోనే స్టార్ట్ కాబోతోంది. ఏఐ టెక్నాలజీని వాడి అందులో కొన్ని సీన్లను తీయబోతోన్నారు. మూడు సీన్ల కోసం నన్ను సింగిల్ మూవీకి అడిగారు. నేను చేస్తే ఆ పాత్రకు ప్రాధాన్యం వస్తుందంటే కచ్చితంగా చేస్తాను. సింగిల్ మూవీలో నా కారెక్టర్ చూసి అల్లు అరవింద్ ఫోన్ చేసి అభినందించారు. పాత్రతో పాటు పాత్రను ఎవరు పోషించారు? అన్నది కూడా ముఖ్యమని అరవింద్ గారు అన్నారు. మనం ఏ పాత్రలు పోషించినా.. ఆ పాత్రలే జనాలకు గుర్తుండాలనేది నా సూత్రం. ఇది నా ఐదో జనరేషన్. ఇప్పటికీ నా కోసం షష్టిపూర్తి లాంటి పాత్రలు రాస్తున్నారంటే అది నా అదృష్టం. పిల్లలు తల్లిదండ్రుల పెళ్లిని చూడలేరు. కానీ 60వ పెళ్లిని మాత్రం చూడగలరు. అందుకే షష్టిపూర్తికి అంత ప్రాధాన్యం. ఇలాంటి చిత్రాల్ని, పాత్రల్ని అస్సలు మిస్ అవ్వకూడదు. కళ అనేది సముద్రం. మనం సముద్రం మొత్తాన్ని తాగగలమా? ఈదగలమా?.. కళ కూడా అంతే. ఎప్పటికీ ఆకలి, దాహం తీరదు. ఎప్పటికీ నటుడిగా ఇంకెన్నో పాత్రలు పోషించాలి. షష్టిపూర్తి చిత్రంలో మూడు రకాల వేరియేషన్స్ ఉంటాయి. లేడీస్ టైలర్ మూవీ మాడ్యులేషన్, గెటప్ కావాలని దర్శకుడు పట్టుబట్టుకుని కూర్చున్నారు. కానీ నా యాటిట్యూడ్ వల్ల ఆ పాత్రను ఈజీగా పోషించాను. ఇందులో మూడు ఏజ్ గ్యాప్‌లను చూపించాం. ఇది నాకు ఛాలెంజింగ్‌గా అనిపించింది. ఇళయరాజా మాతో పోటీ పడి మరీ సంగీతాన్ని అందించారు. కీరవాణి మా కోసంపాట రాశారు. కీరవాణి పాట రాస్తున్నారా? అని రాజా కూడా షాక్ అయ్యారు. మా షష్టిపూర్తి కోసం రాజా అద్భుతమైన పాటల్ని అందించారు. చైతన్య ప్రసాద్ మంచి సాహిత్యాన్ని ఇచ్చారు. ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తలో పెద్ద పెద్ద హీరోలు, మహానుభావులంతా ఉన్నారు. మీకంటూఉన్న ప్రత్యేకత ఏంటి? అని అన్న ఎన్టీ రామారావు నన్ను అడిగారు.



## జూన్ నుంచి 'పాన్ ఇండియా ప్రాజెక్ట్' షురూ

డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్, మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి నటిస్తున్న తన అత్యంత ప్రతిష్టాత్మక పాన్‌ఇండియా ప్రాజెక్ట్‌తో అలరించడానికి సిద్ధంగా వున్నారు. ఇది పూర్తి స్థాయి మాస్, కమర్షియల్ ఎంటర్టైనర్‌గా ఉండబోతోంది. పూరి సిగ్నేచర్ స్టైల్, విజయ్ సేతుపతి మాగ్నెటిక్ స్క్రీన్ ప్రెజెన్స్ బ్లెండ్ చేసే ప్రత్యేకమైన కథాంశంతో విభిన్నంగా ఉంటుంది. పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్, చార్మీ కౌర్ ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ నిర్మిస్తున్నారు. మొత్తం కాస్ట్ అండ్ క్రూ ఇప్పటికే ఖరారు కావడంతో, టీం ప్రస్తుతం హైదరాబాద్, చెన్నై అంతటా రెక్కీ చేస్తున్నారు. మొదటి షూటింగ్ షెడ్యూల్ కోసం సరైన లొకేషన్ల కోసం వెతుకుతున్నారు. జూన్ చివరి వారంలో షూటింగ్ ప్రారంభంకానున్న ఈ ప్రాజెక్ట్ ఒక ముఖ్యమైన కొలాబరేషన్‌ని సూచిస్తోంది. పూరి జగన్నాథ్ క్రియేటివ్, టెక్నికల్ అంశాలన్నింటి లోనూ చాలా కేర్ తీసుకుంటున్నారు. ప్రత్యేకంగా ఎంచుకున్న లొకేషన్లు విజువల్ స్టోరీ టెల్లింగ్ కి వున్న ప్రాధాన్యత సూచిస్తున్నాయి. విజయ్ సేతుపతి, ఇతర ప్రధాన నటుల మొదటి షెడ్యూల్ నుంచే షూటింగ్‌లో పాల్గొనున్నారు. ఈ చిత్రంలో విజయ్ సేతుపతి నెవర్ బిఫోర్ క్యారెక్టర్ కనిపించబోతున్నారు. ఎవర్‌గ్రీన్ నటి టబు, శాండల్‌వుడ్ డైనమో విజయ్ కుమార్ ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రం తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం హిందీ భాషలలో విడుదల కానుంది. తారాగణం: విజయ్ సేతుపతి, టబు, విజయ్ కుమార్ సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: పూరి జగన్నాథ్.





# కాశీలో 'కన్నప్ప' సాంగ్ ఆవిష్కరణ

డైనమిక్ స్టార్ విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప సినిమాను జూన్ 28న రిలీజ్ చేయబోతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ప్రమోషన్స్‌లో విష్ణు మంచు కొత్త ఒరవడిని సృష్టిస్తున్నారు. ఆల్రెడీ యూఎస్‌లో కన్నప్ప టూర్‌ని ముగించుకుని వచ్చారు. తాజాగా మోహన్ బాబు మనవరాళ్లు, విష్ణు కూతుళ్లు అరియానా, వివియానా పాడిన శ్రీకాళహస్తి పాటను విడుదల చేశారు. ఇప్పటి వరకు ఈ చిత్రం నుంచి వచ్చిన ప్రతీ పాట పాజిటివ్ వైబ్స్‌ను క్రియేట్ చేసిన సంగతి తెలిసిందే. అరియానా, వివియానా పాడిన ఈ ప్రత్యేకమైన పాటను బుధవారం (మే 28) నాడు కాశీ విశ్వనాథ ఆలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నిర్మాత మోహన్ బాబు, దర్శకుడు ముఖేష్ కుమార్ సింగ్, రచయితలు తోట ప్రసాద్, ఆకుల శివ, అర్పిత్ రాంకా వంటి వారు పాల్గొన్నారు. స్టీఫెన్ దేవస్సీ స్వరపరిచిన ఈ పాట భక్తి, భావోద్వేగాలను ప్రతిబిం బించేలా ఉంది. సుద్దాల అశోక్ తేజ రాసిన ఈ సాహిత్యం శ్రీ కాళ హస్తి దైవిక వారసత్వాన్ని అందంగావివరిస్తుంది. విష్ణుమంచు కుమార్తెలు అరియానా, వివియానా ఈ పాటకు ప్రాణం పోస్తూ ప్రతీ ఒక్కరి హృదయాల్ని తాకేలా ఆలపించారు. ఇక ఈ లిరికల్ వీడియోలో అరియానా, వివియానా కనిపించిన విజువల్స్ అందరినీ ఆకట్టుకునేలా ఉన్నాయి. సుందరమైన ప్రదేశాలలో చిత్రీకరించిన ఓ విజువల్ వండర్‌గా అందరినీ మెప్పించనుంది. ఈ పాట రాబోయే తరాలకు శ్రీ కాళ హస్తి ఆలయ విశిష్టతకు చిహ్నంగా ఉంటుంది.




# 'కరాటే కిడ్' ఫ్రాంచైజ్ మరోసారి తెరపైకి

ప్రపంచ వ్యాప్తంగా అభిమానులను ఉన్న కరాటే కిడ్ ఫ్రాంచైజ్ మరోసారి తెరపైకి రాబోతోంది. మే 30న విడుదలకానున్న 'కరాటే కిడ్: లెజెండ్స్' చిత్రం కోసం లెజెండరీ యాక్షన్ హీరో జాకీ చాన్ మరోసారి మిస్టర్ హాన్గా మళ్లీ కనిపించబోతున్నారు. ఆయన శిక్షణలో ఈసారి హీరోగా కనిపించేది బెన్ వాంగ్ ఈ సినిమాకు హిందీ డబ్ ఓ విశేషం. అజయ్ దేవగణ్ తన గొంతు ఇస్తుండగా, అతని కుమారుడు యుగ్ దేవగణ్ ఈ ప్రాజెక్ట్ ద్వారా తన వాయిస్ ఓవర్ డెబ్యూ చేస్తున్నాడు. ఒకే సినిమాలో తండ్రికొడుకు కలిసి పని చేయడం ఇదే తొలిసారి! తాజాగా విడుదలకు ముందు జాకీ చాన్, బెన్ వాంగ్తో కలిసి అజయ్-యుగ్ మాట్లాడారు. అజయ్ మాట్లాడుతూ, తన తండ్రి వీరు దేవగణ్ గురించీ, తనకు మిస్టర్ మియాగిలా ప్రేరణ ఇచ్చిన గురువు అని గుర్తు చేసుకున్నారు. ఆయన కోరికే నన్ను నటుడిని చేసింది అన్నారు. దానికి జాకీ స్పందిస్తూ, నాకు ఒక్క మిస్టర్ మియాగీ కాదు, ఎందరో గురువులున్నారు. అందరికీ నేన్ ఈ రోజు కృతజ్ఞుడిని అన్నారు. యుగ్ తన తండ్రిని జీవితంలో లైట్‌గా అభివర్ణించాడు - అయన లేనిదే నేన్ ఏమీ కాదు అని తెలిపాడు. యాక్షన్ ఎలాగా మారింది? అనే ప్రశ్నకు అజయ్ చెబుతూ- మునుపటిలా కేబుల్స్ లేకుండా, గ్రాఫిక్స్ లేకుండా చేసే రోజుల్లో పని చాలా కష్టంగా ఉండేది. ఇప్పుడు టెక్నాలజీ వలన తేలికైంది. కానీ హార్డ్ వర్క్‌కి మాత్రం ఎప్పుడూ ప్రత్యామ్నాయం లేదు, అని స్పష్టంగా చెప్పారు. జాకీ చాన్ మాత్రం ఇండియాలో కంగ్ ఫూ యోగా షూటింగ్, బాలీవుడ్ స్టైల్ డ్యాన్స్ గురించిన మధుర జ్ఞాపకాల్ని గుర్తు చేసుకున్నారు. "బాలీవుడ్ డ్యాన్స్ చూసినప్పుడల్లా ఆశ్చర్యపోతా. అంతటి టైమింగ్, గ్రేస్, రిథమ్ ఉంటాయ్. ఒకసారి మాత్రం నేను ఫుల్ డ్యాన్స్ సీక్వెన్స్ చేయాలి అనిపించింది," అని నవ్వుతూ చెప్పారు. యాక్షన్ - డ్యాన్స్ రెండూ ఒకే కిందికి వస్తాయన్నారు.



# 'ఆపరేషన్ సింధూర్' సాంగ్ లాంచ్

దేశం మీద ప్రేమ కలిగి ఉండటం ఒక వంతు అయితే ఆ ప్రేమను ప్రజలందరికీ ఉపయోగపడేలా ఏదో ఒక రూపంలో బయట పెట్టడం సామాన్య విషయం కాదు. ఇటీవల కాలంలో మన దేశ పౌరులపై జరిగిన దాడికి సమానంగా మన దేశ జవాన్లు పాకిస్తాన్ టెర్రరిస్ట్ క్యాంపులపై చేసిన ఆపరేషన్ సింధూర్ ను ఇన్స్పిరేషన్‌గా తీసుకుంటూ ప్రముఖ ఆరోగ్య డైట్ లక్ష్మణ్ పూడి ఓ పాట రూపంలో తన దేశభక్తిని చూపారు. ప్రసాద్ రచించిన ఈ పాటకు రమేష్ సంగీతాన్ని అందించగా కృష్ణ సినిమాటోగ్రాఫర్‌గా చేశారు. ఉమా శంకర్ కొరియోగ్రఫీ చేసిన ఈ పాటకు మని కంట ఎడిటింగ్ చేయగా సత్య శ్రీనివాస్ సంగీత సహకారాన్ని అందించారు. లక్ష్మణ్ పూడి ఈ పాటకు స్వరాన్ని జోడించి స్వీయ దర్శకత్వంలో నటిస్తూ ఈ పాటను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. ఈ కార్యక్రమానికి జెడి లక్ష్మీనారాయణ, నటుడు అలీ, మేజర్ ఒబెరాయ్, జేఏసీ చైర్మన్ అంజిబాబు, నిర్మాత కూనిరెడ్డి శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జేడీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, మిత్రుడు లక్ష్మణ్ ఆపరేషన్ సింధూర్‌పై మన దేశ జవానుల గురించి పాట పాడటం, ఆ పాట లాంచ్ కార్యక్రమానికి నన్ను ఆహ్వానించడం ఎంతో సంతోషకరం. దేశంలోని జవాన్ల పట్ల ఆయనకు ఉన్న గౌరవాన్ని ఒక పాట రూపంలో మనకు చూపించారు. దానికి వారిని అభినందిస్తున్నాను. ఆయన ఎంత కాలం కేవలం ఆరోగ్యం గురించి డైట్ చెప్తారు అనుకున్నాను కానీ ఆయన తండ్రి కమ్యూనిస్టు పార్టీలో ఉండటం వల్ల ఆయన భావజాలాలు, దేశం కోసం ఏమైనా చేయాలి అనే తపన లక్ష్మణ్‌లో ఈ పాట ద్వారా కనిపించాయి. మనం ముఖ్యంగా రైతులకు, జవాన్లకు ప్రాముఖ్యత ఇస్తూ జై కిసాన్ జై జవాన్ అనే నినాదంతో వారిని గౌరవిస్తాము. గడియారంలో మధ్యాహ్నం 12 గంటలకు భోజనం చేసే సమయానికి ముల్లులు నమస్కరిస్తూ రైతులకు గౌరవం ఇస్తాయి. అదేవిధంగా రాత్రి 12 గంటలకు మన ప్రశాంతంగా పడుకోవడానికి గల కారణంమైన జవాన్లకు మరోసారి అదే గడియారంలోని ముల్లులు నమస్కరిస్తూ వారికి గౌరవం ఇస్థాయి. కొన్ని దేశాలలో కచ్చితంగా వారి జీవితంలోని రెండు సంవత్సరాలు మిలటరీలో ఉంటారు. అదే రూల్ మనదేశంలో కూడా ఉండాలని సూచిస్తున్నాను. అలాగే ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికి నా నమస్కారం అన్నారు. జేఏసీ చైర్మన్ అంజిబాబు మాట్లాడుతూ, ఈ కార్యక్రమానికి విచ్చేసిన జెడి లక్ష్మీనారాయణకి, ఆలీకి, ఒబెరాయ్‌కి నా నమస్కారం. నేను గతంలో ఎంతో అనారోగ్యానికి గురయ్యాను. లక్ష్మణ్ తన డైట్ ద్వారా నన్ను మళ్లీ మామూలు మనిషిని చేశారు. దేశానికి ఉపయోగపడేలా సేవా కార్యక్రమాలు చేస్తున్న జెడిని, ఒబెరాయ్‌ని నేను ఫాలో అవుతూ ఉంటాను. దేశంపై తనకున్న భక్తిని తెలిపాలా పాటను చేసి అందరి ముందుకు తీసుకువచ్చిన లక్ష్మణ్‌కి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. నటుడు అలీ మాట్లాడుతూ, మీడియా మిత్రులకు అందరికీ నా నమస్కారం. మంచి కంటే చెడు వేగంగా ప్రజల్లోకి వెళుతుంది. అలాంటిది లక్ష్మణ్ అందరికీ ఉపయోగపడేలా ఆరోగ్యాన్ని పంచుతున్నారు. నాకు తెలిసి లక్ష్మణ్ కూడా ఒకప్పుడు చాలా బరువు ఉండేవారు. కానీ ఆయన ఆ కష్టాన్ని అధిగమించి నేడు అదే మార్గంలో ఎంతో ఆరో గ్యంగా అందరికి ఉపయోగపడేలా డైట్ అందిస్తూ ఎంతో గొప్ప సేవ చేస్తున్నారు. దేశంపై భక్తితో ఆయన చేసిన పాటను లాంచ్ చేయడం కోసం రావడం జరిగింది. ఈరోజు స్టేజిపై ఉన్న రియల్ హీరోలను కలవడం మరింత సంతోషాన్ని కలగజేస్తుంది. గడియారంలో కూడా రెండు చేతులు జోడించి నమస్కరించే ఒక గొప్ప విషయాన్ని నేడు మనకు తెలియజేసిన జెడికి ప్రత్యేక ధన్యవాదాలు. లక్ష్మణ్‌లో ఒక మంచి గాయకుడున్నాడు, నటుడు ఉన్నాడు. ఆయన మీద ఉన్న అభిమానంతో ఈరోజు ఇక్కడికి రావడం జరిగింది. ఒబెరాయ్ తెలుగులో మాట్లాడుతుంటే ఎంతో గర్వంగా అనిపిస్తుంది. మీరు అనుకున్నది సాధించాలని కోరుకుంటున్నాను అన్నారు. మేజర్ ఒబెరాయ్ మాట్లాడుతూ, నేను ఆపరేషన్స్ సింధూర్ గురించి మాట్లాడినప్పుడు ప్రజలు నేను మాట్లాడిన విషయాలను బాగా యాక్సెప్ట్ చేశారు. వారి అభిమానానికి నా కృతజ్ఞతలు. లక్ష్మణ్ అందించినపాట చాలా బాగుంది. అవసరమైతే దేశంకోసం మనమంతా జవాన్లవలే ముందుకు వెళ్లాలి. ప్రపంచంలోనే మన ఆర్మీ ఎంతో బలమైనది.




# 'కృష్ణ లీల' సెకండ్ సింగిల్

యంగ్ ట్యాలెంటెడ్ దేవన్ హీరోగా ఆయన స్వీయ దర్శకత్వంలో రూపొందుతున్న సూపర్ నేచురల్ లవ్ స్టోరీ కృష్ణ లీల. తిరిగొచ్చిన కాలం అనేది ట్యాగ్ లైన్. ధన్య బాలకృష్ణన్ హీరోయిన్‌గా నటిస్తోంది. బేబీ వైష్ణవి సమర్పణలో మహాసేన్ విజువల్స్ బ్యానర్‌పై జ్యోత్స్న జి చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి కథ మాటలు అనిల్ కిరణ్ కుమార్ జి అందించారు. ఈ సినిమా టైటిల్ మోషన్ పోస్టర్, టీజర్, ఫస్ట్ సింగిల్‌కి కి అద్భుతమైన స్పందన వచ్చింది. తాజాగా జే.డి. లక్ష్మీ నారాయణ కృష్ణ లీల సెకండ్ సింగిల్ 'సూరి ఓరి సూరి సాంగ్‌ని లాంచ్ చేశారు. స్టార్ కంపోజర్ భీమ్స్ ఈ సాంగ్ ని ఎనర్జిటిక్ మోటివేషనల్ సాంగ్ కంపోజ్ చేశారు. భాస్కర భట్ల రవి కుమార్ అద్భుతమైన సాహిత్యం రాశారు. జెస్సీ గిఫ్ట్ ఎనర్జిటిక్ పాడారు. ఈ సాంగ్ ఇనిస్టెంట్ హిట్‌గా నిలిచింది. ఈ సందర్భంగా జెడి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, యువత కంఫర్ట్ జోన్ నుంచి బయటికి రావాలనే సందేశం ఈ సాంగ్‌లో ఉంది. భాస్కర భట్ల రవి కుమార్ అద్భుతమైన సాహిత్యం రాశారు. ఈ సాంగ్ సినిమాకే కాదు యువతరానికి కూడా ముందుకు తీసుకెళ్లడానికి ఉపయోగపడుతుందని భావిస్తున్నాను. ఈ సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను. హీరో, డైరెక్టర్ దేవన్ మాట్లాడుతూ, ధైర్యం, ప్రజా సేవకు ప్రతీక అయిన గౌరవనీయులైన జె.డి. లక్ష్మీ నారాయణ మా చిత్రం కృష్ణ లీల నుండి సూరి ఓరి సూరి సాంగ్ విడుదల చేయడం చాలా ఆనందంగా వుంది. ఆయన ఇక్కడకి రావడం ఈ కార్యక్రమాన్ని మాత్రమే కాకుండా, మా మొత్తం టీంకి స్ఫూర్తిని పెంచింది. తన నిర్భయ సేవ, సత్యం పట్ల నిబద్ధత ద్వారా లక్షలాది మందికి స్ఫూర్తినిచ్చిన వ్యక్తిగా, ఆయన మా పాటను ఆవిష్కరించడం మేము ఎప్పటికీ గుర్తుంచుకునే క్షణం. సూరి ఓరి సూరి పవర్ ఫుల్ మోటివేషనల్ సాంగ్. ఒక తొలి దర్శకుడిగా, తెలుగు సినిమా లెజెండ్స్ నాకు గొప్ప ప్రేరణగా నిలిచారు. వారు మనకు గొప్పగా కలలు కనడం నేర్పారు. రాజమౌళి విజన్, సుకుమార్ పొయిటిక్ నరేషన్, సందీప్ రెడ్డి వంగా రా అండ్ ఇంటెన్స్ ప్రజెంటేషన్.. ఇవన్నీ నా ప్రయాణాన్ని బలంగా ప్రభావితం చేశాయి. కృష్ణ లీల ఆ అభిమానం నుండి పుట్టింది. కృష్ణ లీల యూనిట్ తరపున మాకు మద్దతు ఇచ్చినందుకు జె.డి.లక్ష్మీ నారాయణకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. వారి ఆశీర్వాదాలతో ఈ ప్రయాణాన్ని కొనసాగించాలని ఆశిస్తున్నాము అన్నారు. నటీనటులు: దేవన్, ధన్య బాలకృష్ణన్, వినోద్ కుమార్, పృథ్వీ (పెళ్లి), రవి కాలే, తులసి, 7ఆర్ట్ సరయు, ఆనంద్ భరత్.








# నేటి నుండి ప్లేఆఫ్

## పంజాబ్‌తో బెంగళూరు ఢీ

### ఫైనల్ ఆడకుండానే రెండు జట్లు ఔట్

**న్యూఢిల్లీ:** ఐపీఎల్2025 లీగ్‌దశ మ్యాచ్‌లు పూర్తికావడంతో ఇప్పుడు ప్లేఆఫ్ మ్యాచ్‌లు జరగనున్నాయి. నాలుగు జట్ల మధ్య జరగనున్న ఈ ప్లేఆఫ్ మ్యాచ్‌లు ఈ నెల 29 నుండి ప్రారంభమవుతున్నాయి. ఈ సీజన్‌లో అద్భుతమైన ప్రదర్శన తర్వాత, పంజాబ్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు టాప్2లో చోటు దక్కించుకోగా, గుజరాత్ టైటాన్స్, ముంబై ఇండియన్స్ మూడు, నాలుగు స్థానాల్లో నిలిచి ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించాయి. ఇప్పుడు టైటిల్ రేసులో నాలుగు జట్లు మిగిలి ఉన్నాయి. రాబోయే రోజుల్లో జరగబోయే మ్యాచ్‌లు చాలా ఉత్కంఠభరితంగా ఉండబోతున్నాయి. లీగ్ దశ తర్వాత, పంజాబ్ కింగ్స్ 19 పాయింట్లు, 0.372 నెట్ రన్ రేట్‌తో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కూడా 19 పాయింట్లు సాధించింది. కానీ, 0.301 నికర రన్ రేట్ తో రెండవ స్థానంలో నిలిచింది. రెండు జట్లు 14 మ్యాచ్‌ల్లో 9 గెలిచాయి, 4 ఓడిపోయాయి. 1 మ్యాచ్ అసంపూర్ణంగా ముగిసింది. గుజరాత్ టైటాన్స్ 18 పాయింట్లు, 0.254 నెట్ రన్ రేట్ తో మూడో స్థానంలో నిలవగా, ముంబై ఇండియన్స్ 16 పాయింట్లు, 1.142 నెట్ రన్ రేట్ తో నాలుగో స్థానంలో నిలిచింది. తొలి ప్లేఆఫ్ మ్యాచ్ (క్వాలిఫయిర్-1) గురువారం పంజాబ్ కింగ్స్‌కు, రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుకు మధ్య జరగనుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు నేరుగా ఫైనల్‌కు చేరుకుంటుంది. ఓడిపోయిన జట్టుకు క్వాలిఫైయర్ 2లో మరో అవకాశం లభిస్తుంది. ఈ నెల 30న జరిగే ఎలిమినేటర్ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్-గుజరాత్ టైటాన్స్ మూడు, నాల్గవ స్థానంలో నిలిచిన జట్లు డూ ఆర్ డై మ్యాచ్‌లో ఒకదానితో ఒకటి తలపడతాయి. ఓడిన జట్టు టోర్నమెంట్ నుంచి నిష్క్రమిస్తుంది, గెలిచిన జట్టు క్వాలిఫయర్2కి చేరుకుంటుంది. ఈ ఎలిమినేటర్‌లో ముంబై ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్ తలపడతాయి. ముంబై ఇండియన్స్ నెట్ రన్ రేట్ 1.142. ఇది ముంబై దూకుడు బ్యాటింగ్, బౌలింగ్ బలాన్ని ప్రతిబింబిస్తుంది. మరోవైపు, గుజరాత్ టైటాన్స్ సీజన్ అంతటా నిలకడను ప్రదర్శించి 9 మ్యాచ్‌ల్లో గెలిచి ప్లేఆఫ్స్‌కు చేరుకుంది. ఇది డూఆర్‌డై మ్యాచ్ అవుతుంది. రెండు జట్లు తమ శాయశక్తులా ప్రయత్నిస్తాయి. ఈ మ్యాచ్‌లో ఓడిన జట్టు సీజన్ నుంచి నేరుగా నిష్క్రమిస్తుంది. ఇక జూన్ 1న జరిగే క్వాలిఫయర్2లో క్వాలిఫయర్1లో ఓడిన జట్టుకు ఎలిమినేటర్‌లో విజేత అయిన జట్టుకు మధ్య జరుగుతుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు ఫైనల్‌కు చేరుకుంటుంది. ఇక జూన్ 3న ఫైనల్ మ్యాచ్ క్వాలిఫయర్1 విజేతతో క్వాలిఫయర్2 విజేత ఢీ కొట్టనుంది. ఈ మ్యాచ్ ఐపీఎల్ 2025 ట్రోఫీని ఏ జట్టు గెలుస్తుందో నిర్ణయిస్తుంది.

## ఐసిసి మహిళల ర్యాంకింగ్స్‌లో..

# నం.1 పాక్ బౌలర్ సదియా

### రెండో ప్లేస్‌కు భారత్ స్టార్ దీప్తి




**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) మహిళల టీ 20 ర్యాంకింగ్స్‌లో పాకిస్థాన్ బౌలర్ సదియా ఇక్బాల్ అగ్రస్థానానికి ఎగబాకింది. ఇంగ్లండ్ బౌలర్ సోఫీ ఎక్లేస్టోన్‌ను కిందకుదించి టాప్ ప్లేస్‌కు చేరుకుంది. తాజాగా స్వదేశంలో వెస్టిండీస్‌తో జరిగిన సిరీస్‌లో ఎక్లెస్టోన్ పాల్గొనకపోవడంతో సదియా అగ్రపీఠాన్ని దక్కించుకుంది. సదియా ఖాతాలో 746 రేటింగ్ పాయింట్లు ఉండగా, ఎక్లేస్టోన్‌కు 734 పాయింట్లు ఉన్నాయి. దీంతో ఎక్లెస్టోన్ మూడు స్థానాలు కోల్పోయి నాల్గవ ప్లేస్ పడిపోయింది. ఇక భారత్ స్టార్ స్పిన్నర్ దీప్తి శర్మ 737 పాయింట్లతో రెండో స్థానానికి ఎగబాకగా, ఆసిస్ బౌలర్ అన్నాబెల్ సదర్‌ల్యాండ్ ఒక స్థానం మెరుగుపరచుకుని 3వ ప్లేస్‌కు చేరింది. భారత్ పేసర్ రేణుక సింగ్‌ఠాకూర్ 5వ స్థానాన్ని నిలబెట్టుకుంది. ఇంగ్లండ్ బౌలర్ లారెన్ బెల్ 6వ ప్లేస్‌కు చేరింది. మరో ఇంగ్లండ్ బౌలర్ చార్లీ డీన్, పాక్ బౌలర్ సఫ్రా సంధు, ఆస్ట్రేలియా బౌలర్ జార్జియా వేర్హమ్ 7 నుండి 9 స్థానాల్లో ఉన్నారు. ఇంగ్లండ్ బౌలర్ 10వ ప్లేస్‌కు పడిపోయింది. భారత్ బౌలర్లలో రాధా యాదవ్ 16, శ్రేయాంక పాటిల్ 21, పూజా వస్త్రాకర్ 33 స్థానాల్లో ఉన్నారు.



## సింగపూర్ ఓపెన్‌లో గాయంతో

# లక్ష్య సేన్ నిష్క్రమణ

### డబుల్స్ సాత్విక్-చిరాగ్ జోడీ గెలుపు

**న్యూఢిల్లీ:** సింగపూర్ ఓపెన్ సూపర్ 750 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో తన ప్రారంభ రౌండ్ మధ్యలో భారత నంబర్ వన్ లక్ష ్య సేన్‌కు గాయం కావడంతో టోర్నీ నుండి నిష్క్రమించాడు. అయితే భారతదేశపు అగ్రశ్రేణి పురుషుల డబుల్స్ జోడీ సాత్విక్‌సాయిరాజ్-చిరాగ్ శెట్టి, మిక్స్‌డ్ డబుల్స్‌లో రోహన్ కపూర్-గద్దె రుత్విక జంట విజయంతో తిరిగి వచ్చారు. ఇక పురుషుల డబుల్స్‌లో చిరాగ్ శెట్టి, రాంకిరెడ్డి సాత్విక్ సాయిరాజ్‌తో కలసి, 32వ రౌండ్‌లో మలేషియాకు చెందిన చూంగ్ హాన్ జియాన్-ముహమ్మద్ హైకల్‌లను 21-16, 21-13 తేడాతో ఓడించాడు. కాగా మిక్స్‌డ్ డబుల్స్‌లో రోహన్ కపూర్- గద్దె రుత్విక శివాని 35 నిమిషాల్లో అమెరికా జంట చెన్ ఝి యి-ఫ్రాన్సిస్కా కార్బెట్‌ను 21-16, 21-19 తేడాతో ఓడించి ప్రీక్వార్టర్స్‌లోకి ప్రవేశించారు. మహిళల సింగిల్స్‌లో భారత్‌కు చెందిన ఆకర్షి కశ్యప్ చైనాకు చెందిన హాన్ యు చేతిలో 21-17, 13-21, 7-21 తేడాతో ఓడిపోయింది.

## నార్వే చెస్‌లో అర్జున్ చేతిలో

# గుకేష్ చిత్తు

**న్యూఢిల్లీ:** నార్వే చెస్‌లో ప్రపంచ ఛాంపియన్, భారత్‌కు చెందిన డి గుకేష్ ఓటమిని చవిచూశాడు, ఈ టీనేజర్ నార్వే చెస్‌లో వరుసగా రెండో మ్యాచ్‌లో ఓడిపోయాడు. ఈసారి తన దేశ ఆటగాడు అర్జున్ ఎరిగైసి చేతిలో ఓడిపో యాడు. దీంతో నార్వేలోని స్టావాంజర్‌లో జరిగిన ప్రతిష్టాత్మక టోర్నమెంట్‌లో రెండు రౌండ్ల తర్వాత తన ఖాతా తెరవలేకపోయాడు. థ్రిల్లర్



లో మాగ్నస్ కార్ల్‌సెన్ చేతిలో ఓడిపోయిన ఒక రోజు తర్వాత, గుకేష్ ఎరిగైసి చేత తొం దరపడి ఇబ్బంది పడ్డాడు. దీంతో సమయం ముగిసే సమయానికి తప్పులు చేశాడు. ఎరిగైసి చివరకు 62 కదలికలలో గుకేష్‌ను ఓడించాడు, అతని ప్రత్యర్థి తన గుర్రంతో చెక్ ఇచ్చిన తర్వాత రాజీనామా చేయవలసి వచ్చింది. గురువారం నాటికి 19 ఏళ్లనిండనున్న గుకేష్, ఒక ప్రధాన టోర్నమెంట్‌లో ఎరిగైసి చేతిలో ఓడిపోవడం ఈ ఏడాది ఇది రెండోసారి.



ఆట

## ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో..

# మిక్స్‌డ్ రిలేలో భారత్ జట్టుకు స్వర్ణం

### రూపాల్, పూజకు రజత పతకాలు.. యూనస్‌కు కాంస్య పతకం

**న్యూఢిల్లీ:** ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్-2025లో భారత్‌కు పతకాల పంట పండింది. దక్షి ణ కొరియాలోని గుమిలో జరిగిన రెండో రోజు బుధవారం నాడు జరిగిన పోటీల్లో మిశ్రమ రిలేలో బంగారు పతకాన్ని గెలుచుకుంది. రూపల్, సంతోష్ కుమార్ తమిళ రసన్, విశాల్ టికె, మరియు శుభ వెంకటేశన్‌లతో కూడిన భారత జట్టు విజయాన్ని సాధించింది. ఈ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌లో, భారత్ జట్టు 4400 మీటర్ల మిశ్రమ రిలేలో 3:18.12 సెకన్ల సమయంతో ముందుండి విజయం సాధించి బంగారు పతకాన్ని గెలుచుకుంది. రూపాల్, సంతోష్ కుమార్ తమిళరసన్, విశాల్ టికె, మరియు శుభ వెంకటేశన్‌లతో కూడిన భారత జట్టు విజయాన్ని సాధించింది. ఇక చైనా 3:20.52 సెకన్లతో రజతం, శ్రీలంక 3:21.95 సెకన్లతో కాంస్య పతకాన్ని దక్కించుకుంది. పురుషుల 1500 మీటర్ల పరుగులో యూనుష్ షా కాంస్యం గెలుచుకోవడం ద్వారా రెండవ పతకాన్ని సాధించాడు. తదుపరి పూజ మహిళల 1500 మీటర్ల పరుగులో రజత పతకాన్ని సాధించింది. మహిళల 400 మీటర్ల పరుగులో, రూపాల్ 52.68 సెకన్లలో వ్యక్తిగత అత్యుత్తమ స్కోరు సాధించి రెండవ స్థానంలో నిలిచింది. ఈ రేసులో మరో భారతీయురాలు విథ్యా రామ్‌రాజ్ 53 సెకన్లతో ఐదవ స్థానంలో నిలిచింది. ఇక పురుషుల 1500 మీటర్ల రేసులో, యూనస్ ఎక్కువ భాగం ముందంజలో ఉన్నాడు కానీ చివరి దశలో 3:43.03 సమయంతో కాంస్య పతకంతో సరిపెట్టుకున్నాడు. మహిళల 1500 మీటర్ల పరుగులో పూజా తీవ్రంగా ముందుకు సాగింది కానీ 4:10.83 సమయంలో గమ్యాన్ని చేరుకుని రెండవ స్థానంలోనే సరిపెట్టుకోవలసి వచ్చింది. లిలి దాస్ 4:13.81 సమయంలో నాల్గవ స్థానంలో నిలిచింది. పురుషుల 400 మీటర్ల పరుగులో, విశాల్ టికె 45.57 సెకన్ల వ్యక్తిగత అత్యుత్తమ సమయం నమోదు చేశాడు.

# వాణిజ్యం

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 28:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు న్నప్ టికీ, బ్లాక్‌డీల్స్, ప్రైమరీ మార్కెట్లో పెరిగిన యాక్టివిటీ మూలంగా నిధులు తరలివెళ్లాయి. దీంతో వరుసగా రెండో రోజూ సూచీలు నష్టాల్లో ముగిసాయి. రోజంతా ఓ మోస్తరు స్థాయిలో ట్రేడయి, చివరికి నష్టాల్లో స్థిరపడ్డాయి. ఎఫ్ఎంసిజి షేర్ల అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఉదయం సెన్సెక్స్ 81,457.61 పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా ప్రారంభమైంది. ఇంట్రాడేలో 81,244.02-81,613.36 పాయింట్ల మధ్య ట్రేడయింది. చివరికి సెన్సెక్స్ 239 పాయింట్ల నష్టంతో 81,312.32 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 73.75 పాయింట్ల నష్టంతో 24,752.45 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.85.37గా ఉంది. ఐటిసి, ఇండస్ ఇండ్ బ్యాంకు, నెస్లే ఇండియా, అల్ట్రాటెక్ సిమెంట్, మహీంద్రా అండ్ మహీంద్రా వంటి షేర్లు ముఖ్యంగా నష్టపోయాయి. బజాజ్ ఫైనాన్స్, భారతీ ఎయిర్‌టెల్, ఐసిఐసిఐ బ్యాంకు, అదానీ పోర్ట్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ 64.61 డాలర్ల వద్ద కొనసాగింది. ఎల్ఐసి షేర్లు బుధవారం దూసుకెళ్లాయి. మార్చితో ముగిసిన త్రైమాసికంలో రూ.19,013 కోట్ల నికర లాభాన్ని కంపెనీ నమోదు చేసిన నేపథ్యంలో కంపెనీ షేర్లు 9శాతం మేర లాభపడ్డాయి. చివరికి బిఎస్ఇలో రూ.69.30 లాభంతో 7.96శాతం రూ.940 వద్ద ముగిసాయి. ఎన్ఎస్ఇలో రూ.69.50 7.98శాతం లాభంతో రూ.940.75 వద్ద స్థిరపడ్డాయి. ఐటిసిలో బ్రిటీష్ మల్టీనేషనల్ బిఎటి పిఎల్‌సి 2.3శాతం మేర తన వాటాలను బ్లాక్ డీల్ ద్వారా విక్రయించిన నేపథ్యంలో కంపెనీ షేర్లు పతనం అయ్యాయి.



## మూడో స్థానానికి దిగివచ్చిన ఓలా

**ముంబై, మే 28:** దేశీయ విద్యుత్ ద్విచక్ర వాహన మార్కెట్‌లో ఒకప్పుడు టాప్‌లో ఉన్న ఓలా ఎలక్ట్రిక్ క్రమంగా తన స్థానాన్ని కోల్పోతూ వస్తోంది. ప్రత్యర్థి కంపెనీలైన టీవీఎస్ మోటార్, బజాజ్ ఆటో విక్రయాలు జోరందుకోవడంతో ఈ పరిస్థితి తలెత్తింది. మేలో మూడో స్థానానికి పడిపోయింది. దీంతో ఇప్పటికే నియంత్రణ సంస్థల నుంచి సమస్యలు ఎదుర్కొంటున్న ఈ సంస్థకు మరో ఎదురుదెబ్బ తగిలినట్లైంది. ప్రభుత్వ వాహన్ పోర్టల్ డేటా ప్రకారం.. మే 1 26 మధ్య 15,221 ఓలా ఎలక్ట్రిక్ వాహన రిజిస్ట్రేషన్లు జరిగాయి. గతేడాది మేలో నమోదైన 37,388 యూనిట్లతో పోలిస్తే సుమారు 60 శాతం తక్కువ. ఈ ఏడాది ఏప్రిల్‌లో 22.1 శాతంగా ఉన్న మార్కెట్ వాటా మే నాటికి 20 శాతానికి పడిపోయింది. గతేడాది ఇదే సీజన్‌లో ఈవీ ద్విచక్ర వాహన విభాగంలో 50 శాతం వాటాతో అగ్రగామిగా నిలిచింది. 2025 మే నాటికి టీవీఎస్ మోటార్ 25 శాతంతో తొలి స్థానంలో నిలవగా.. బజాజ్ ఆటో 22.6 శాతంతో రెండో స్థానంలో ఉంది. ఇక ఏథర్ ఎనర్జీ వాటా 13.1 శాతంతో నాలుగో స్థానానికి పరిమితమైంది. కంపెనీ షేర్లు 0.95 శాతం లాభంతో రూ.53 వద్ద ట్రేడవుతున్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరికి గాను



వాహన్ పోర్టల్‌లో ఓలా ఎలక్ట్రిక్ రిజిస్ట్రేషన్ల సంఖ్య 8,652గా ఉంది. కంపెనీ మాత్రం 25వేల యూనిట్లు విక్రయించినట్లు ప్రకటించింది. మార్చి 20నాటికి పోర్టల్‌లో ఈ సంఖ్య 11,781గా నమోదైంది. దీంతో ఆటోమోటివ్ రీసెర్చ్ అసోసియేషన్ ఈ వాహన విక్రయ సంస్థ డేటాపై విచారణ చేపట్టింది. ఇప్పటికే వాహన నాణ్యత, సర్వీసుల్లో లోపాలపై సీసీపీఏ దర్యాప్తును ఎదుర్కొంటోంది.

## యూట్యూబ్ సిఇఒకు గూగుల్ ఆఫర్

**న్యూఢిల్లీ, మే 28:** దిగ్గజ సంస్థల్లో భారతీయ-అమెరికన్ల హవా కొనసాగుతోంది. మైక్రోసాఫ్ట్, గూగుల్ వంటి వాటిని ముందుండి నడిపిస్తున్న సంగతి తెలిసిందే. ఆ కోవకే చెందిన యూట్యూబ్ సీఈఓ నీల్‌మోహన్‌కు సంబంధించిన ఆసక్తికర విషయం వైరల్‌గా మారింది. జిరోదా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్ పాడ్‌కాస్ట్‌లో ఎంతోమంది ప్రముఖులు పాల్గొంటున్నారు. తాజాగా నీల్‌మోహన్ కూడా దానిలో మెరిశారు. ఆయనకు 2011 నాటి ప్రశ్న ఎదురైంది. ఆ సమయంలో గూగుల్ అడ్వర్టైజింగ్, యూట్యూబ్ ప్రొడక్ట్ స్ట్రాటెజీలో ఆయన కీలకంగా ఉన్నారు. మీరు వేరే సంస్థకు వెళ్లకుండా ఉండేందుకు గూగుల్ 100 మిలియన్ల ఆఫర్ చేసిందని చదివినట్లు నాకు గుర్తు. 15 ఏళ్ల క్రితం చాలా పెద్దమొత్తం కదా..? అని కామత్ అడిగారు. ఆ ప్రస్తావనను నీల్‌మోహన్ తోసిపుచ్చలేదు. 2023 నుంచి యూట్యూబ్‌కు నీల్ మోహన్ సీఈఓగా కొనసాగుతున్నారు. ఆయన స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ నుంచి ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ డిగ్రీ పొందారు. అండర్సెన్ కన్సల్టింగ్ (ప్రస్తుతం యాక్సెంచర్)లో తన వృత్తి జీవితాన్ని ప్రారంభించారు. తర్వాత నెట్‌గ్రావిటీకి మారారు. ఆ స్టార్టప్‌ను డబుల్‌క్లిక్ సంస్థ సొంతం చేసుకుంది. అక్కడే అంచెలంచెలుగా ఎదుగుతూ బిజినెస్ ఆపరేషన్స్‌లో వైస్‌ప్రెసిడెంట్ స్థాయిని అందుకున్నారు. 2007లో డబుల్ క్లిక్.. గూగుల్ పరమైంది. నాటి నుంచి దాని యాడ్ బిజినెస్‌లో కీలకంగా మారారు. గూగుల్ ప్రొడక్ట్ డెవలప్‌మెంట్ స్ట్రాటెజీలో కీలక వ్యక్తిగా ఎదిగారు. ఆయన టాలెంట్‌ను గుర్తించిన గూగుల్ 2011లో ట్విటర్ (ప్రస్తుతం ఎక్స్)లోకి మారకుండా 100 మిలియన్లు ఆఫర్ చేసి, అట్టిపెట్టుకుంది. అప్పటికే ఆయన మాజీ బాస్ డేవిడ్ రోజెన్‌బ్లాట్.. ట్విటర్ బోర్డులో చేరారు. చీఫ్ ప్రొడక్ట్ ఆఫీసర్‌గా నీల్‌ను తీసుకోవాలని ఆయన భావించారు. అప్పుడు రిక్రూట్‌మెంట్ డ్రైవ్ చేపట్టిన ట్విటర్ దృష్టి నీల్‌మోహన్ మీద మాత్రమే పడలేదు. ప్రస్తుత గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్‌ను కూడా తమ సంస్థలో చేర్చుకోవాలని భావించి ఆఫర్ ఇచ్చింది. 50 మిలియన్ డాలర్ల స్టాక్ గ్రాంట్ ఇచ్చి పిచాయ్‌ను గూగుల్ ఆపేసిందని అప్పట్లో వార్తలు వచ్చాయి. ఆ తర్వాత ఆయన ఏ స్థాయికి ఎదిగారో తెలిసిందే. 2015లో గూగుల్ సీఈఓ బాధ్యతలు స్వీకరించారు. 2019లో దాని మాతృసంస్థ ఆల్ఫాబెట్ ఇంక్ సీఈఓగా నియమితులయ్యారు.



## పెట్రోడీజిల్ అమ్మకాలకు ప్రత్యేక అవుట్‌లెట్లు



**న్యూఢిల్లీ, మే 28:** ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఒసి) అనుబంధ సంస్థగా ఉన్న చెన్నై పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (సిపిసిఎల్) రిటైల్ ఇంధన మార్కెట్లోకి ప్రవేశించడానికి పెట్రోలియం అండ్ నేచురల్ గ్యాస్ మంత్రిత్వ శాఖ నుంచి అనుమతులు లభించాయి. దీంతో సిపిసిఎల్ ప్రత్యేకంగా తన సొంత బ్రాండెడ్ అవుట్‌లెట్ల ద్వారా పెట్రోల్, డీజిల్‌ను విక్రయించనుంది. ప్రస్తుతం సిపిసిఎల్ చెన్నైలోకి మనాలిలో సంవత్సరానికి 10.5 మిలియన్ టన్నుల సామర్థ్యంతో క్రూడాయిల్ రిఫైనరీని నిర్వహిస్తోంది. ఇప్పటివరకు కంపెనీ మొత్తం ఉత్పత్తులను రిటైల్ అమ్మకాలను నిర్వహించే ఐఒసికి సరఫరా చేసింది. సొంత రిటైల్ అవుట్‌లెట్లను ఏర్పాటు చేయడం ద్వారా ఐఒసి, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, రిలయన్స్, షెల్, నయారా ఎనర్జీ వంటి ప్రధాన ఇంధన రిటైలర్లతో సిపిసిఎల్ పోటీ పడనుంది. కంపెనీ ఉత్పత్తుల పంపిణీ కోసం గతంలో ఐఒసిపై ఆధారపడిన సిపిసిఎల్ రిటైల్ రంగంలోకి ప్రవేశించడం దాని సొంతఇంధన ధరలు, అమ్మకాల వ్యూహాలను నియంత్రించడం ద్వారా లాభాలు ఆర్జించనుంది. భవిష్యత్తులో ప్రీమియం ఇంధన ఆఫర్లు, ప్రత్యామ్నాయ ఇంధన పరిష్కారాలను విస్తరించడానికి ఈ చర్యలు వీలు కల్పిస్తున్నాయి. అయితే సిపిసిఎల్ తన రిటైల్ అవుట్ లెట్ల సంఖ్యను, వాటి లొకేషన్లను ఇంకా ఖరారు చేయాల్సి ఉంది. కంపెనీ తన మార్కెట్ ఉనికిని విస్తరించడానికి ప్రధాన పట్టణ కేంద్రాలు, రహదారుల సమీపంలో వ్యూహాత్మకంగా అవుట్ లెట్లను ఏర్పాటు చేస్తుందని పరిశ్రమ వర్గాలు తెలిపాయి.

## ఐపిఒకు 'ఓయో' రెడీ

**ముంబై, మే 28:** హాస్పిటాలిటీ కంపెనీ ఓయో మళ్లీ స్టాక్ మార్కెట్‌లోకి ప్రవేశించడానికి సిద్ధమవు తోంది. ఈకంపెనీ మార్చి 2026 త్రైమాసికంలో ఐపిఒను ప్రారంభించాలని చూస్తోంది. గుర్గావ్‌కు చెందిన ఈ స్టార్టప్ కంపెనీ ఇప్పటికే రెండుసార్లు ఐపిఒ తీసుకురావడానికి ప్రయత్నించింది. కానీ మార్కెట్ పరిస్థితులు బాగాలేకపోవడంతో కంపెనీ లాభాలు ఆర్జించడంపై దృష్టి సారించింది. అందువల్ల ఐపిఒ ఆలస్యం అయింది. ఆ కంపెనీ మొదట 2021 లో ఐపీ తీసుకురావాలని ప్లాన్ చేసింది. మూలాల ప్రకారం ఈసారి ఐపిఒ ద్వారా కంపెనీ 67 బిలియన్లు సేకరించాలని లక్ష ్యంగా పెట్టుకుంది. సెప్టెంబర్ నాటికి మార్కెట్ నియంత్రణసంస్థ సెబీకి ఐపిఒ పత్రాలను దాఖలు చేయాలని ఓయో ఆలోచనచేస్తుంది. మొదటి ఐపిఒ ప్రయ త్నం నుండి ఓయో గణనీయంగా మారిందని వర్గాలు తెలిపాయి. కంపెనీ లాభాలతో పాటుగా వృద్ధిపై దృష్టి సారిస్తోంది. కంపెనీ మెరుగైన ఆర్థికపనితీరు, కంపెనీ పద్ధతులు పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని పెంచినట్లుగా తెలుస్తోంది. అందుకే కంపెనీ మళ్ళీ స్టాక్ మార్కెట్లోకి రావడానికి ప్రయత్నిస్తోంది. అయితే ఈ వార్తలపై ఓయో ఇంకా అధికారికంగా వ్యాఖ్యానించలేదు. ఓయో వచ్చే నెలలో కంపెనీ బోర్డు, దాని అతిపెద్ద వాటాదారు సాఫ్ట్‌బ్యాంక్ ప్రతినిధులతో ఐపిఒ ప్రక్రియపై కీలక చర్చలు జరపనుం దని సమాచారం. జపాన్‌కు చెందిన సాఫ్ట్‌బ్యాంక్ ఈ కంపెనీలో 40శాతం కంటే ఎక్కువ వాటాను కలిగి ఉంది. ఓయో మాతృ సంస్థ ఒరావెల్ స్టేజ్ త్వరలో మర్చంట్ బ్యాంకర్లతో చర్చలు ప్రారంభించనుంది. అధికార వర్గాల సమాచారం ప్రకారం, ఓయో అధికారులు గత నెల రోజులుగా బ్యాంకర్లతో అనధికారిక చర్చలు జరుపుతున్నా రు. ఇప్పుడు ఆ ప్రతిపాదనను అధికారికంగా వినడానికి కంపెనీ కూడా సిద్ధంగా ఉందని వార్తలు వస్తున్నాయి. ఓయో విలువ 10 బిలియన్ డాలర్ల వరకు ఉంటుందని కొన్ని బ్యాంకులు అంచనా వేసినట్లు అనధికార వర్గాలు తెలిపాయి. అయితే, ఓయో కంపెనీ విలువ 67 బిలియన్ల మధ్య ఉంటుందని విశ్వసిస్తోంది. ఆ కంపెనీ భారతీయ, అంతర్జాతీయ పెట్టుబడి బ్యాంకులతో చర్చలు జరుపు తోంది. ఆగస్టు, సెప్టెంబర్ మధ్య కంపెనీ డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్‌ను దాఖలు చేస్తుందని భావిస్తున్నారు. ఈ కంపెనీ మార్చి-ఏప్రిల్ 2026 నాటికి స్టాక్‌మార్కెట్లో లిస్ట్‌కావాలని లక్ష ్యంగా పెట్టుకుంది. ఓయో ఇంకా 2025 ఆర్థిక గణాంకాలను విడుదల చేయ లేదు. కానీ ఈ కాలంలో కంపెనీకి రూ.620 కోట్ల నికర లాభం ఉంటుందని అంచనా. ఆ కంపెనీ తన ప్రపంచ కార్యకలాపాలను క్రమబద్ధీకరించుకుంది. ఇప్పుడు కంపెనీ భారతదేశం, అమెరికా, యూరప్, ఆగ్నేయాసియా వంటి కీలక మార్కెట్లపై దృష్టిసారిస్తోంది.



## ఎఐతో తగ్గిన ఫ్రెషర్ల నియామకాలు

**ముంబై, మే 28:** కృత్రిమ మేధ (ఎఐ) సాంకేతికత ప్రతి రంగంలోనూ విప్లవాత్మక మార్పులు తీసుకొస్తోంది. దీని రాకతో ఉద్యోగాలపై తీవ్ర ప్రభావం పడుతోంది. మరీ ముఖ్యంగా టెక్ కంపెనీల్లో ఏఐ సాంకేతికత వినియోగం విస్తృతంగా పెరగడంతో ఫ్రెషర్ నియామకాలు తగ్గాయి. గత కొన్నిసంవత్సరాల్లో టాప్ టెక్ కంపెనీల్లో ఈ ట్రెండ్ కనిపిస్తోందని తాజాగా ఓ నివేదికలో వెల్లడైంది. వెంచర్ కేపిటల్ సంస్థ సిగ్నల్ ఫైర్ డేటా ప్రకారం, టాప్ టెక్‌కంపెనీల్లో ఎంట్రీలెవల్ నియామకాలు 15శాతం ఉండగా, ఇప్పుడు 7శాతానికి పడిపోయింది. గతంతో పోలిస్తే ఏకంగా 50శాతం క్షీ ణించింది. ఇది తాత్కాలికంకాదని.. టెక్ కంపెనీలు పనితీరును ఏఐ ఎలా మారుస్తుందో తెలియజెప్పేందుకు స్పష్టమైన సంకేతమని నిపు ణులు భావిస్తున్నారు.



కృత్రిమమేధ సామర్థ్యం పెరగడంతో, ఫ్రెషర్లకు జూనియర్ స్థాయి ఉద్యోగాలు కనుమరుగవుతున్నాయని అభిప్రాయ పడుతున్నారు. ఏఐ కారణం గా ఇప్పటికే పలు సంస్థలు సిబ్బందిని తొలగిస్తున్నాయి. తాజాగా ఐబీఎం ఎనిమిది వేల మందిని తొలగించింది. ముఖ్యంగా హెచ్‌ఆర్ విభాగంలో ఈ కోతలు జరిగినట్లు తెలుస్తోంది. ఆ విభాగం పనుల్ని నిర్వహించేందుకు కంపెనీలు ఏఐని ఉపయోగించడమే ఇందుకు కారణమని పలు నివేదికలు తెలుపుతున్నాయి. కొత్త టెక్ ఉద్యోగాల్లో ఈ స్కిల్స్ ఉన్న వారికే కంపెనీల ప్రాధాన్యత ఇస్తున్నాయని ది వాల్ స్ట్రీట్ జర్నల్ సర్వే తెలిపింది. దాదాపు 87 శాతం మంది రిక్రూటర్లు కృత్రిమ మేధలో అనుభవం ఉన్న అభ్యర్థుల కోసం ఎదురుచూస్తున్నారని తెలుస్తోంది. ప్రతి నాలుగు ఉద్యోగాల్లో ఒకటి ఈ నైపుణ్యంపై ఆధారపడుతోందని పేర్కొంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.